30-11Pg1exHMNWJQE.qxdo/p:30-11Pg1exHMNWJQE.qxd 1/1/02 7:29 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

30-11-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 302 పేజీలు: 16 వెల: 6.50

**అంతర్గత లోపాలవల్లే కాంగ్రెస్ ఓటమి**

**అరేబియా సముద్రంలో 500 కిలోల డ్రగ్స్ స్వాధీనం**

5లో

## పార్లమెంటును కుదిపేస్తున్న అదానీ



### తీవ్ర గందరగోళం మధ్య ఉభయసభలు సోమవారానికి వాయిదా

**న్యూఢిల్లీ, నవంబరు 29:** పార్లమెంటు ఉభయసభలు అదానీ వ్యవహారంతో అట్టుడికిపోయాయి. శుక్రవారం కూడా సభ ప్రారంభంకాగానే అవేనిరసనలు కొనసాగాయి. దీనితో రెండుసభలను సోమ వారం వరకూ వాయిదావేసారు. సభా ప్రారంభంలోనే అజెండాను ప్రారంభించబోయిన స్పీకర్‌కు విపక్ష సభ్యులు ప్రతిసారి అడ్డుతగులుతూ వస్తున్నారు. అంతేకాకుండా రాజ్యసభలో ఇచ్చిన 16 తీర్మానాలను సభాచైర్మన్ జగదీప్‌ధన్‌ఖడ్ తిరస్కరించడంతో విపక్ష సభ్యులు మరింతగా నిరసనలు వ్యక్తంచేసారు. వాయిదాతీర్మానం ప్రవేశపెట్టేందుకు నోటీసులు ఇ చ్చిన విపక్షాల ఎత్తుగడలను అటు స్పీకర్ ఓంబిర్లా, ఇటు రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖడ్ ఇరువురూ కూడా వీగిపోయేటట్లు చేయడంతో విపక్షాలు తమ నిరసన నినాదాలను సభలో మరింతగా పెంచాయి. అదాని గ్రూప్ అవినీతికి పాల్ప డిందన్న ఆరోపణలపై విచారణ జరిపించాలని, అలాగే యుపిలోని సంభాల్ మసీదు సర్వేపరంగా వెల్లువెత్తిన హింస పోలీసు కాల్పులపై చర్చలు జరపాలంటూ పట్టుబట్టారు. చైర్మన్ ఈ నోటీ సులన్నింటినీ తిరస్కరించడంతో సభ్యుల నిరసన మరింతపెరిగింది. సభా నియమాల్లోని రూల్ 267ను సభల అంతరాయం కలిగించేందుకు వాడుకోవడం విచారకరమని ధన్‌ఖడ్ వ్యాఖ్య లు చేసారు. కాంగ్రెస్ సభ్యులనుద్దేశించి ధన్‌ఖడ్ ఈ వ్యాఖ్యలు చేయడంతో విపక్ష సభ్యులు >>2

# 2047కు ఏపిని నం-1 చేస్తా

### విజన్ డాక్యుమెంట్‌పై సమీక్ష జరిపిన సిఎం చంద్రబాబు

### మేధావులు, పలు ఏజెన్సీల సూచనలతో డాక్యుమెంట్

### డిసెంబరు12న ఆవిష్కరణకు యత్నం



**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిద్ధం చేస్తున్న విజన్ డాక్యుమెంట్ పై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గత అసెంబ్లీ సమావేశాల్లో స్వర్ణాంధ్ర విజన్2047 డ్రాఫ్ట్ డాక్యుమెంట్‌ను శాస నసభ ద్వారా ప్రభుత్వం ప్రజల ముందు ఉంచింది. నీతి ఆయోగ్ తో పాటు పలు ప్రతిష్టాత్మక సంస్థల భాగస్వామ్యంతో విజన్ డాక్యుమెంట్ ను రూపొందిస్తున్నారు. ఇప్పటికే నిపుణులు, వివిధ ఏజెన్సీలు, మేధావులతోపాటు 17లక్షల మంది నుండి విజన్ డాక్యు మెంట్‌పై సూచనలు, సలహాలు ఇచ్చారు. అందరి అభిప్రాయాలు, ఆలోచనలను పరిశీలించి పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం విజన్ డాక్యుమెంట్ ను త్వరలో విడుదల చేసేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా స్వర్ణాంధ్ర విజన్ 2047ను డిసెంబర్ 12వ తేదీన విద్యార్థులు, సామాన్య ప్రజల సమక్షంలో ఈ విజన్ డాక్యు మెంట్‌ను ఆవిష్కరించనున్నారు. విజన్‌కు సంబంధించి సీఎం చంద్ర బాబు 10 సూత్రాలను ఇప్పటికే ప్రకటించారు. పేదరికంలేని సమా జం, ఉపాధికల్పన, నైపుణ్యం మానవవనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయంలో సాంకేతికత, అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు బ్రాండింగ్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్. అనే ప్రధాన సూత్రా లు, లక్ష్యాలను సీఎం ఇది వరకే వివరించారు. ఈ లక్ష్యాలను సాధించేందుకు అనుసరించాల్సిన ప్రణాళికపైనా స్పష్టంగా విజన్ డాక్యుమెంట్‌లో పొందుపరిచారు. రాష్ట్రంతోపాటు జిల్లా, నియోజ కవర్గం, మండల స్థాయి వరకు అభివృద్ధి కోసం విజన్ డాక్యుమెంట్ ను సిద్ధం చేస్తున్నారు.రాష్ట్రంలో సమృద్ధిగా పెట్టుబడుల సాధించడం ద్వారా పారిశ్రామిక అభివృద్ధిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీలు ప్రకటిస్తోంది. ఇప్పటికే 10కిపైగా పాలసీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో కొత్తగా టెక్స్ టైల్ పాలసీని తీసుకువచ్చేందుకు నిర్ణయించింది. దీనిలో భాగంగా నూతన టెక్స్ టైల్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రూ.10 వేల కోట్ల పెట్టు బడులు లక్ష్యంగా నూతన టెక్స్ టైల్ పాలసీ రూపకల్పన చేశారు. దీని ద్వారా 2లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిం చవచ్చు. కొత్త పాలసీలో ప్రోత్సాహకాలు ఇచ్చి వీవింగ్, ప్రాసెసింగ్, గార్మెంట్స్ అండ్ ఇంటిగ్రేటెడ్ యూనిట్స్‌కు ప్రోత్సాహం >>2

## సంక్రాంతి తర్వాత జనం మధ్యలోనే..

### ఉమ్మడి కృష్ణా జిల్లా ఎంపిపిలు, జెడ్పీటిసిల సమావేశంలో మాజీ సిఎం జగన్

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అరాచక పాలన నడుస్తోందని. వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయిన పరిస్థితి ఉంది అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలి పారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఎవరు పోస్టులు



చేసినా ఫార్వార్డ్ చేసినా కేసులు పెడుతున్నారని గుర్తుచేశారు. ప్రశ్నించే గొంతులను అణచివే యా లని చూస్తున్నారని సీఎం చంద్రబాబుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టాలు ఉంటాయి.. నష్టాలు ఉం టాయి. ఆ సమయంలో నన్ను గుర్తు చేసుకోండి అంటూ పార్టీ శ్రేణులకు మాజీ సీఎం జగన్ సూచించారు.

**షర్మిలమ్మ మీకు తెలుగు అర్థం కాదా? ఇంగ్లీష్ అర్థం కాదా?:** ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, మేయర్లతో శుక్రవారం వైఎస్ జగన్ సమావేశమయ్యారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సమా వేశమైన అనంతరం వారికి స్థానిక ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. ఓటమి నుంచి కోలుకుని పూర్తి ధైర్యంతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. చంద్రబాబు ప్రభుత్వంలో క్రమపద్ధిలో వ్యవస్థల నిర్వీర్యం జరుగుతోంది అని వైఎస్ జగన్ తెలిపారు. మోసమే పరమావధిగా ఉన్న వాళ్లను ప్రజలు ఏం చేస్తారో వచ్చే ఎన్నికల్లో తాము చూస్తున్నామని చెప్పారు. ఖిమనకు అబ ద్ధాలు చెప్పడం చేతగాదు. మన పాలనలో చక్క గా బట్లన్లు నొక్కాం. చంద్రబాబు కూడా అలా చేస్తాడేమోనని ఆశపడిన ప్రజలకు ఆరు నెలలు తిరగకుండానే వాస్తవం అర్థమైంది అని వివరించారు.తమ ప్రభుత్వానికి, చంద్ర >>2



## 3 కీలక శాఖల కోసం షిండే పట్టు!


### అవసరమైతే బయటి నుంచి మద్దతు ఇస్తామంటున్న షిండే వర్గీయులు

**ముంబయి, నవంబరు 29:** మహారాష్ట్ర ముఖ్య మంత్రి పదవిపై ఎడతెగని ఉత్కంఠ నెలకొం టున్నది. శుక్రవారం నిర్వహించాల్సిన మహా యుతి భేటీ రద్దుచేసి ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తన స్వగ్రామానికి వెళ్లిపోవడంపై షిండే నిరసన వ్యక్తంచేస్తున్నట్లు అర్థం అయింది. బిజెపి అత్యధికసీట్లు గెలిచినందున ముఖ్య మంత్రి పదవి బిజెపినేతకు ఇవ్వడానికి తనకె లాంటి అభ్యంతరం లేదని, అయితేవ ఝాడు కీలక కేబినెట్ పదవులు ఇవ్వాలని, హోంశాఖ, రెవెన్యూ, ఆర్థికశాఖలను తమకే ఇవ్వాలని ఆ తర్వాత తమవైపునుంచి డిప్యూటి సిఎంను నిర్ణయిస్తామని షిండే అమిత్‌షా సమక్షంలోనే స్పష్టం చేసినట్లు సమాచారం. ముగ్గురి మధ్య సఖ్యత లేకపోవడంతో అమిత్‌షా మరోసారి మహాయుతి భేటీ నిర్వహించుకుని ఒక నిర్ణ యానికి వచ్చి తనను కలవాలని చెప్పినట్లు సమాచారం. దీనితో ఢిల్లీనుంచి ముంబయి చేరు కున్న మహా సీఎం షిండే ఎలాంటి భేటీలేకుం డానే తన స్వగ్రామానికి వెళ్లిపోయారు. అసెంబ్లీ ఎన్నికలు తన నాయకత్వం >>2

## తుఫానుగా మారనున్న వాయుగుండం

### పలు జిల్లాలకు భారీ వర్ష సూచన

**విజయవాడ నవంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి :** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం వచ్చే ఆదివారం మధ్యాహ్నం తమిళనాడులోని కారైకాల్ వద్ద తీరం దాటుతుందని అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ వాయుగుండం గత 6 గంటల్లో గంటకు 8 కిలోమీటర్ల వేగంతో ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ శుక్రవారం అదే ప్రాంతంలో కేంద్రీకృతమై ఉందని వాతావరణశాఖ అధికారి కర్ణసాగర్ తెలిపారు. ఇది శ్రీలంకలోని ట్రింకోమలీకి ఉత్తర ఈశాన్యదిశగా 270 నాగపట్టణానికి తూర్పుగా 300 పుదుచ్చేరికి తూర్పు ఆగ్నేయంగా 340 చెన్నైకి ఆగ్నేయంగా 380 కిలోమీటర్ల దూరంలో ఉందన్నారు. వాయవ్య దిశగా కదిలి బలపడి రానున్న 6 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందన్నారు. ఆ తర్వాత ఇది వాయువ్య దిశగా >>2




## విశాఖ డెయిరీ అవినీతిపై విచారణకు హౌస్ కమిటీ

### స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**విజయవాడ,నవంబరు 29,ప్రభాత వార్తప్రతి నిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో విశాఖ డైరీ అవినీతి విచారణకు ప్రత్యేక హౌస్ కమిటీ ఏర్పాటు చేసారు. ఈ విషయాన్ని ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్య న్నపాత్రుడు వెల్లడించారు. అవినీతికి పాల్పడిన ఎవ్వరిపైనా ఉపేక్ష ఉండకూడదని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. అందుకే విశాఖ డైరీ అవినీతి, అక్రమాలపై విచారణ కోసం ప్రత్యేక హౌస్ కమి టీని నియమించారు. నవంబరు >>2



## 'కల్తీ' నెయ్యి బాధ్యులకు సిట్ నోటీసులు!

### చర్యలకు సిద్ధమవుతున్న దర్యాప్తు బృందం

**తిరుమల,నవంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాల తయారీకి సరఫరా జరిగిన కల్తీనెయ్యి బాగోతంలో కీలకంగా దర్యాప్తు చేపట్టిన సిబిఐ సిట్ అధికారులు బాధ్యులైన పెద్దలకు నోటీసులు జారీచేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇందుకు అవసరమైన ఆధారాలు గత వారం రోజులుగా సేకరించిన సిట్ అధికారులు నెయ్యిసరఫరాలో చోటుచేసుకున్న అక్రమాలు, అవి నీతిపై కేసులు నమోదు చేయనున్నారు. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలోని అప్పటి టిటిడి ధర్మకర్తల మండలి పెద్దలు నెయ్యిసరఫరాకు తీసుకున్న నిర్ణయాలు, రివర్స్ టెండర్లు, సరఫరా చేసిన కాంట్రాక్టర్లు చివరకు కల్తీనెయ్యి ఉదంతంపై సమగ్ర దర్యాప్తులో భాగంగా సిట్ పూర్తిస్థాయిలో సమగ్రంగా ఆధారాలు సేకరించింది. ఇప్పటికే పాత్రధారులుగా ఉన్న ప్రైవేట్ పాల డైరీలకు సంబంధించిన కొందరిని విచారణచేసిన సిట్ కీలక సమాచారం సేకరించింది. నెయ్యి సరఫరాకు టెండర్లు కేటాయించినవిధానం, డైరీల నుండి నెయ్యి సరఫరా చేసిన తీరు దర్యాప్తులో కొన్ని విస్తుబోయే విషయాలు వెలుగుచూశాయి. నెయ్యి సరఫరాకు టెండర్లు పిలవడం, నామమాత్రంగా ఆమోదించడం వంటి అం శాలలో గత టిటిడి ధర్మకర్తలమండలి కొందరు మాజీ సభ్యులను, టిటిడిలో బాధ్యతగల అధికారులను, కొనుగోళ్ళ కమిటీలో ఉన్న అధికారులను విచారణకు సోమవారం నుండి పిలవనున్నారు. టిటిడి నిబంధనలను ఉల్లంఘించి కల్తీనెయ్యి సరఫరాచేశారని టిటిడి మార్కెటింగ్ విభాగం కొనుగోళ్ళ జిఎం మురళీకృష్ణ ఏఆర్ డైరీపై తిరుపతి ఈస్టుపోలీసులకు ఆలస్యంగా ఫిర్యాదుపై కూడా సిట్ ఆరా తీస్తోంది. 10లక్షల కిలోల నెయ్యి సరఫరాకు ఏఆర్ డైరీకి ఈఏడాది మే15న ఆర్డర్ ఇచ్చామని, జూన్ 12, 20, 25 తేదీల >>2

## పంచాయతీరాజ్‌లో ఎప్పటికప్పుడు ఖాళీల భర్తీ

### కొత్త విధానం అమలు

**విజయవాడ, నవంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో ఖాళీలు ఏర్పడిన వెంటనే పదో న్న తిపై ఉద్యోగులకు ఆ పోస్టుల్లో నియ మించే కొత్తవిధానాన్ని తీస్తుకొస్తున్న >>2

## సజ్జలకు హైకోర్టులో ఊరట

**విజయవాడ నవంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి :** తెలుగుదేశం కార్యాలయంపై దాడి కేసులో ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామ కృష్ణారెడ్డికి హైకోర్టులో ఊరట కలిగింది. ఆయ నపై పోలీసులు తొందరపాటు చర్యలు తీసుకో వద్దని గతంలో ఇచ్చిన ఆదేశాలను న్యాయమూర్తి మరోసారి పొడిగించారు. తదుపరి విచారణను వచ్చే నెల9కి వాయిదా వేశారు. టీడీపీ కార్యాల యంపై దాడికి సజ్జల కీలకంగా వ్యవహరించారని టీడీపీ ఆరోపిస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయిం చింది. పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసులో ఆయనను పోలీసులు అరెస్ట్ చేస్తారనే క్రమంలో ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. గతంలోనే ఆయనపై తొందరపడి ఎటువంటి చర్యలు తీసుకో వద్దని హైకోర్టు ఆదేశించింది. తాజాగా వాటిని కొనసాగిస్తూ ఆదేశాలు ఇచ్చింది.



శుక్రవారం గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను సత్కరిస్తున్న సీఎం చంద్రబాబు

# గవర్నర్ అబ్దుల్ నజీర్, మాజీ రాష్ట్రపతి కోవింద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు విచ్చేసిన భారత పూర్వ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఏపీరాజ్ భవన్‌లో బస చేసారు.ఆయనకు గవర్నర్ అబ్దుల్ నజీర్ చక్కటి ఆతిథ్యమిచ్చారు. శుక్రవారం ఆయన అక్కడ నుంచే అమరావతిలో శివాలయంతో సహాపలు ఆలయాలు కుటుంబ సమేతంగా సందర్శించారు.ఈరోజు సాయంత్రం తరువాత గవర్నర్ అబ్దుల్ నజీర్,మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్‌ను రాజ్‌భవన్ వెళ్ళి మర్యాదపూర్వకంగా కలిసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.ఏపీకి కోవింద్ రావడం పట్ల సంతోషం ఉందన్నారు.కోవింద్, అబ్దుల్ నజీర్‌లను సీఎం చంద్రబాబు ఘనంగా సత్కరించారు. విలువైన జ్ఞాపికలు అందించారు.ఈ కార్యక్రమంలో సీఎం సతీమణి నారా భువనేశ్వరి పాల్గొన్నారు.



మాజీ రాష్ట్రపతి కోవింద్‌ను సత్కరిస్తున్న చంద్రబాబు

# నైజర్‌నదిలో పడవ మునక : 100 మందికిపైగా మృతి

**అబూజా, నవంబరు 29:** ఉత్తర నైజీరియాలోనినైజర్ నదిలో ఘోర విషాదం వెలుగులోకి వచ్చింది. 200 మంది ప్రయాణీకులతో వెళుతున్న పడవ బోల్తాపడింది. ఈ ఘటనలో 100 మంది మృతిచెందారు. మృతుల్లో ఎక్కువగా మహిళలున్నారు. కోగిరాష్ట్రంనుంచి పొరుగున ఉన్న నైజర్ రాష్ట్రానికి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. మరో 100మంది గల్లంతయినట్లు నైజర్‌స్టేట్ ఉమర్జెన్సీ మేనేజ్‌మెంట్‌ప్రతినిధి ఇబ్రహీం తెలిపారు. సామర్థ్యానికి మంచి ప్రయాణం చేయడంవల్లే ఈప్రమాదంజరిగిందని తెలుస్తోంది. లైఫ్‌జాకెట్లు, సరైన భద్రతా ఏర్పాట్లు చేయకపోవడం వల్లే ఈ ప్రమాదంజరిగింది. శుక్రవారం తెల్లవారుజామున కోగి రాష్ట్రంనుంచి నైజర్‌లో ఫుడ్‌మార్కెట్‌కు వెళుతుండగా ఈపడవ ప్రమాదానికి గురైంది. గల్లంతయిన వారిలో ఏడుగురు మృతిచెందారు. మిగిలిన వారిని రక్షించేందుకు స్థానిక డైవర్లు రంగంలోకి దిగి సహాయకచర్యలుచేపడుతున్నారు. బోటు మునిగడానికి గల కారణాలుమాత్రం వెల్లడించకపోయినా ఓవర్‌లోడ్‌కారణంగానే ఈప్రమాదం జరిగి ఉండవచ్చని అనుమానాలు పెరిగాయి.

# 2047కు ఏపిని నం-1చేస్తా

>> ఇవ్వాలని నిర్ణయించారు. కొత్త పాలసీలో భాగంగా కేపిటల్ సబ్సిడీ పెంచ నున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు మహిళలకు అదనంగా ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంపై ప్రతిపాదించారు. 201823 పాలసీ కంటే మరింత మెరుగ్గా ఈ పాలసీ ఉందాలని ముఖ్య మంత్రి అధికారులకు సూచించారు. ఈ రంగంలో వచ్చే పెట్టుబడుల ద్వారా గ్రామస్థాయిలో పెద్ద ఎత్తున మహిళలకు ఉపాధి కల్పించ చవచ్చని సీఎం అన్నారు. కొత్త పాలసీ ద్వారా వస్త్ర తయారీలో పెట్టుబడులకు రాష్ట్రం ఉత్తమ వేదిక అవుతుందని సీఎం అన్నారు. పాలసీపై డ్రాఫ్ట్ పై సంతృప్తి వ్యక్తం చేసిన సీఎం దీనికి ఆమోదం తెలిపారు. రానున్న రోజుల్లో దీన్ని క్యాబినెట్ ముందుకు తీసుకురానున్నారు.2047 నాటికి మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్ళు పూర్తవుతాయని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్‌లో భాగంగా ఏపీలో స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళికను రూపొందించామని ముఖ్యమంత్రి అన్నారు. అనాటికి తెలుగువారు దేశంలోనూ, ప్రపంచంలోనూ మొదటి స్థానంలో ఉండాలన్నదే తమ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. అంతేగాక తలసరి ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ ని దేశంలోనే మొదటి స్థానంలో నిలుపుతామని చెప్పారు. అదే విధంగా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను సంపన్న, ఆరోగ్య, సంతోషకర (Wealth, Health, Happy) రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్య ఆశయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశంలో పాల్గొన్న అందరితో రాజ్యాంగ పీఠిక పఠనం చేయించారు. మరింత కసరత్తు తరువాత లెదర్ పాలసీని ముందుకు తెల్లాలని సీఎం సూచించారు. ఈ సమీక్షలో సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్, వివిధ శాఖల సెక్రటరీలు, సీఎంఒ. అధికారులు పాల్గొన్నారు.

# 3 కీలక శాఖల కోసం షిండే పట్టు!

>> లోనే ఎమ్మెల్యేగానూ, మహిళా ఓటర్లు, మరాఠాలు, ఓబీసీలు మహాయుతికి ఓటువేసారంటే తాను ప్రవేశపెట్టిన లాడ్లీ బెహనా స్కీంవల్లనేనని, అలాగే సహకార బోర్డుల్లో రిజర్వేషన్ వ్యవస్థ కూడా మహాయుతికి కలిసొచ్చిందని షిండే వివరించినట్టు సమాచారం. మళ్లీ తానే సీఎం అవుతానన్న నమ్మకంతోనే మహారాష్ట్రప్రజలు మహాయుతికి పట్టం కట్టారని, ఇపుడు ఓటర్లు తప్పుడు సంకేతాలు వెళుతున్నాయని అమిత్‌షాకు చెప్పినట్లు సమాచారం. బీజెపి 132 సీట్లుగెలిచినందున సీఎం పోస్టు తమ పార్టీకి రావాల్సిందని అందుకే అంతకంటే మరో అవకాశం ఉండదని ఫడ్నవీస్ కూడా వాదం వాదని చెబుతున్నారు. అలాగానిపక్షంలో హోం, ఆర్థిక, రెవెన్యూ శాఖలు తమకే ఇవ్వాలని, ఫడ్నవీస్‌ను సీఎం చేసుకోవచ్చని షిండే డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది.ఈ మూడు పోర్టుఫోలియోలు శివసేనకు ఇవ్వనిపక్షంలో తమ పార్టీ మహారాష్ట్ర అసెంబ్లీలోనూ, కేంద్రంలోనూ ఎన్డీయే ప్రభుత్వంలోనూ ఉండదని, బయటినుంచి మాత్రమే మద్దతిస్తుందని కూడా అమిత్‌షాకు తెగేసి చెప్పినట్లు తెలుస్తోంది. దీనితో ఇపుడు షిండే బయటినుంచి మద్దతు ప్రతిపాదన తీసుకురావడంతో బీజెపికి మరింత చిక్కులు ఎదురవుతున్నట్లు తాజా సమాచారం తెలుస్తోంది. ఎటూ తేలకపోవడంవల్లనే షిండే తన స్వగ్రామానికి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఎప్పుడు రాజకీయంగా ట్విస్ట్ ఏర్పడినా షిండే తన స్వగ్రామానికి వెళ్లిపోతుంటారని, తరచూ అలా జరుగుతుందని షిండే వర్గీయులే పేర్కొంటూ గమనార్హం.

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

### ఆర్టీసి బస్సు బోల్తా: 9మంది దుర్మరణం, 25 మందికి గాయాలు

**ముంబయి, నవంబరు 29:** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భండారా నుంచి గోండియా జిల్లాకు ప్రయాణికులతో వెళుతున్న ఆర్టీసి బస్సు అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో తొమ్మిదిమంది ప్రయాణికులు మృతిచెందగా మరో 25 మంది గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనాస్థలి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఓ వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే క్రమంలో బస్సుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం సమయంలో బస్సులో 36 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన ప్రాథమిక వివరాల ప్రకారం తుర్రు పరిధిలోని దవ్వా గ్రామ వద్ద హైవేపై వెళుతున్న ఆర్టీసి బస్సు మరో వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ క్రమంలో బస్సుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బోల్తా పడింది. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరగ్గానే డ్రైవర్ అక్కడ నుండి పరారయ్యాడు. అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఈ ఘటనపై ఆపద్ధర్మ సీఎం ఏక్‌నాథ్ షిండే తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. గోండియా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడిన ఆయన క్షతగాత్రులకు అవసరమైన వైద్య సహాయం అందించాలని ఆదేశించారు. ఎవరికైనా అవసరమైతే ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి ప్రభుత్వ ఖర్చుతోనే ప్రత్యేక వైద్యం అందించాలని సూచించారు. బస్సు ప్రమాద ఘటనపై బిజెపి సీనియర్ నేత దేవేంద్రఫడ్నవీస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోండియా జిల్లాలోని సడక్ అర్జుని సమీపంలో చోటుచేసుకున్న ఘటన దురదృష్టకర మన్నారు. మృతులకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ ఘటనలో క్షతగాత్రులకు అవసరమైన వైద్యం అందించాలని కలెక్టర్‌ను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఉన్నతాధి కారులు ఘటనా స్థలానికి చేరుకున్నారని, సమన్వయంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఎక్స్‌లో పేర్కొన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 29/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 345820
2nd Prize Rs.7000/- 03524
3rd Prize Rs.3500/-
04587 10818 26742 52066 52898
56705 57523 70546 82654 90497
4th Prize Rs.200/-
1170 2015 2459 3169 3631
3976 4836 6672 8796 9547
5th Prize Rs.100/-
0348 1437 2012 4279 5279
5294 5392 6567 8929 9841
6th Prize Rs.50/-
0044 1613 3873 5818 7590 8965
0120 1690 3887 5927 7611 9023
0208 1886 3888 5997 7627 9039
0289 1925 3912 6036 7782 9125
0627 1930 4030 6177 7806 9131
0716 1994 4207 6336 7854 9146
0732 2408 4281 6530 7922 9219
0802 2452 4393 6572 7958 9267
0808 2533 4582 6589 8010 9273
1114 2537 4603 6649 8121 9325
1118 2577 4787 6671 8153 9499
1234 2796 4943 6745 8188 9672
1317 2852 5004 6939 8342 9694
1318 2954 5007 6997 8494 9716
1367 3214 5381 7172 8539 9871
1418 3235 5585 7370 8736
1540 3419 5736 7588 8854

SINGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 796745
2nd Prize Rs.7000/- 67586
3rd Prize Rs.3500/-
19983 21163 32757 39831 44278
48021 74878 77306 81661 95073
4th Prize Rs.200/-
0316 2444 5616 5873 6360
7394 7799 7935 8086 9937
5th Prize Rs.100/-
0223 1530 3948 5029 5663
6184 6767 6905 8612 8799
6th Prize Rs.50/-
0041 1498 3036 4929 7014 8752
0207 1499 3148 5159 7086 8878
0315 1555 3500 5323 7118 9043
0357 1611 3579 5451 7196 9072
0538 1784 3635 5661 7206 9183
0542 1889 3644 5667 7479 9229
0592 2007 3694 5869 7524 9323
0620 2016 3728 5909 7786 9345
0690 2029 3825 6052 7926 9359
0708 2167 3997 6100 7977 9365
0712 2207 4187 6173 8220 9477
0949 2343 4217 6320 8326 9586
1173 2353 4279 6642 8387 9636
1404 2438 4416 6693 8491 9695
1427 2576 4539 6855 8551 9700
1436 2728 4627 6924 8560
1442 2866 4665 6975 8597

KUIL SERIES Dr No:22
1st Prize Rs.100000/- 786978
2nd Prize Rs.7000/- 21190
3rd Prize Rs.3500/-
13780 22456 37205 49355 49530
61252 67394 84052 90235 93778
4th Prize Rs.200/-
0022 0709 0959 2262 4054
6285 6755 7443 7682 8204
5th Prize Rs.100/-
0063 0544 0931 0953 2765
2856 3749 8152 8199 8356
6th Prize Rs.50/-
0090 1551 2816 4192 6537 8389
0102 1587 2826 4231 6596 8415
0344 1677 2851 4251 6703 8571
0373 1747 2958 4295 6726 8767
0409 1763 2994 4391 6808 8772
0618 1908 3005 4414 6927 8838
0721 1920 3127 4464 7167 8904
0793 1983 3151 4722 7295 8945
0858 2045 3227 4723 7303 8999
0999 2161 3264 4909 7311 9204
1013 2236 3314 4922 7358 9248
1077 2673 3553 4977 7363 9477
1095 2681 3565 5183 7439 9567
1156 2699 3598 5188 8088 9785
1392 2777 3765 5334 8117 9998
1453 2797 3888 5362 8125
1478 2805 4127 5501 8326

ROSA SERIES Dr No:22
1st Prize Rs.100000/- 443819
2nd Prize Rs.7000/- 13933
3rd Prize Rs.3500/-
01163 04159 15918 17637 23498
51217 79221 88842 90028 94096
4th Prize Rs.200/-
0111 0535 1476 2372 4749
4905 5348 6629 7397 9178
5th Prize Rs.100/-
0211 1860 2065 2382 4264
4863 7964 8890 8990 9952
6th Prize Rs.50/-
0026 1553 2776 4308 6557 8147
0126 1584 2952 4355 6631 8188
0131 1599 3040 4383 7008 8256
0178 1733 3200 4384 7039 8297
0446 1771 3221 4502 7127 8381
0625 1915 3297 4637 7296 8557
0781 2015 3387 4712 7313 8607
0838 2017 3434 4853 7345 8624
0840 2063 3438 4890 7541 8857
0861 2078 3571 4898 7690 9075
0900 2142 3711 5103 7707 9132
1219 2259 3750 5255 7720 9141
1250 2318 3853 5418 7763 9458
1297 2419 3924 5571 7907 9621
1355 2581 4110 5871 8019 9830
1432 2647 4124 6181 8051
1449 2752 4303 6512 8123

DEAR SERIES Dr No:22
1st Prize Rs.100000/- 737112
2nd Prize Rs.7000/- 35694
3rd Prize Rs.3500/-
02650 16405 52519 55644 62239
71284 78931 87802 88336 98288
4th Prize Rs.200/-
3370 3740 7324 7688 7705
7876 8145 8247 9329 9865
5th Prize Rs.100/-
0420 2609 4311 4768 5069
7711 8109 8146 8842 9831
6th Prize Rs.50/-
0018 1370 3387 5039 7385 8991
0087 1389 3600 5135 7636 9030
0171 1406 3662 5291 7655 9096
0215 1797 3680 5340 7659 9103
0330 1915 3792 5553 7691 9119
0440 2196 3908 5729 7792 9499
0627 2200 3923 5759 7883 9503
0667 2275 3930 5791 7930 9618
0675 2474 3953 5880 7978 9626
0699 2525 4048 6200 8150 9733
0818 2599 4088 6325 8303 9765
0895 2774 4140 6480 8410 9783
0952 2930 4179 6577 8640 9784
0954 3050 4290 6747 8670 9816
1037 3263 4565 6919 8923 9961
1221 3326 4608 7262 8965
1274 3356 4940 7376 8982

THANGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 196588
2nd Prize Rs.7000/- 76402
3rd Prize Rs.3500/-
04386 09181 19884 33244 45034
56387 73378 85181 89269 99063
4th Prize Rs.200/-
0247 1667 2205 3298 4606
4877 5543 9226 9577 9669
5th Prize Rs.100/-
1237 2207 2976 5233 5726
5902 7714 8738 9274 9529
6th Prize Rs.50/-
0048 2041 3598 5173 7062 9084
0162 2166 3681 5193 7184 9129
0304 2167 3708 5351 7196 9250
0445 2168 3729 5417 7228 9257
0454 2447 3795 5610 7309 9267
0468 2534 3917 5690 7562 9418
0706 2658 3978 5825 7650 9426
0736 2672 4204 5829 7750 9483
1058 2707 4497 5899 7833 9613
1099 2777 4510 5951 7920 9646
1198 2934 4579 6088 8128 9750
1252 3037 4695 6279 8299 9767
1361 3038 4706 6316 8375 9879
1429 3217 4732 6351 8637 9963
1806 3241 4941 6624 8661 9968
1918 3258 4989 6710 8820
2011 3561 5007 6879 8848

THE GOVERNMENT OF BODOLAND
Results of 29/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 315965
2nd Prize Rs.7000/- 27162
3rd Prize Rs.3500/-
16274 36238 53600 54204 65936
81281 84052 88576 93577 95758
4th Prize Rs.200/-
0086 0870 2543 3243 3887
3954 8104 8167 8542 8871
5th Prize Rs.100/-
0156 1035 1393 2145 2190
4090 6094 7851 8440 8810
6th Prize Rs.50/-
0051 1299 2779 4728 6288 8307
0101 1348 2832 4896 6448 8397
0154 1508 2928 4944 6727 8537
0248 1533 3051 4984 6794 8574
0362 1633 3064 5047 6823 8638
0382 1711 3182 5118 6847 8652
0496 1915 3186 5365 6960 8731
0517 1960 3486 5416 7041 8861
0559 2062 3731 5461 7116 8864
0708 2076 3822 5646 7321 8877
0799 2138 3831 5815 7416 8980
0946 2341 3902 5893 7451 8991
0959 2351 3942 5921 7518 9581
0982 2365 4432 5942 7674 9889
1099 2471 4536 6206 7856 9991
1119 2649 4586 6239 8123
1297 2665 4612 6271 8182

NALLANERAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 447674
2nd Prize Rs.7000/- 52013
3rd Prize Rs.3500/-
04335 17246 22463 25177 25372
30030 57382 57887 60563 69939
4th Prize Rs.200/-
0042 2976 3549 4039 4136
6578 7424 7476 9634 9851
5th Prize Rs.100/-
3385 5885 6103 7122 8190
9082 9517 9601 9643 9658
6th Prize Rs.50/-
0037 1255 3033 4498 6351 8448
0136 1317 3282 4662 6544 8512
0247 1359 3296 4749 6647 8693
0317 1410 3384 4809 6745 8788
0330 1419 3456 4894 6860 8823
0446 1595 3577 4935 6890 8980
0648 1652 3612 5226 7010 8981
0670 2000 3789 5359 7056 9189
0730 2021 3801 5520 7063 9303
0782 2022 3885 5617 7175 9354
0797 2101 3988 5653 7461 9398
0901 2255 4070 5717 7530 9403
0957 2276 4166 5843 7612 9886
0979 2493 4245 5877 7763 9953
1048 2662 4292 5971 7771 9955
1102 2726 4436 5983 7932
1175 2943 4489 6218 8169

KUMARAN SERIES Dr No:22
1st Prize Rs.100000/- 752259
2nd Prize Rs.7000/- 34313
3rd Prize Rs.3500/-
01795 08336 18785 20285 27770
44908 75758 93377 95736 98514
4th Prize Rs.200/-
3454 3966 4125 4312 5655
6635 7080 7149 8527 9624
5th Prize Rs.100/-
1695 4080 7229 8108 8328
8618 8970 8997 9208 9296
6th Prize Rs.50/-
0040 1278 3020 4444 6678 8081
0062 1301 3099 4567 6748 8225
0180 1355 3226 4616 6937 8411
0270 1444 3263 4816 7081 8414
0332 1852 3349 5032 7094 8495
0358 2125 3437 5238 7119 8702
0393 2139 3740 5316 7197 8943
0410 2213 3776 5318 7200 8969
0546 2295 3827 5730 7211 9103
0682 2502 3898 6077 7214 9139
0777 2534 4052 6200 7429 9318
0827 2672 4063 6268 7620 9376
0874 2750 4162 6277 7645 9504
0975 2933 4216 6305 7774 9518
1131 2963 4238 6413 7902 9652
1221 2984 4409 6529 7985
1223 3014 4429 6634 8017

VISHNU SERIES Dr No:22
1st Prize Rs.100000/- 638115
2nd Prize Rs.7000/- 57753
3rd Prize Rs.3500/-
02812 04139 23751 25646 25899
33460 36900 39324 46711 63468
4th Prize Rs.200/-
1292 2208 2915 3176 3760
4050 4651 5530 7833 8635
5th Prize Rs.100/-
1121 1737 3343 3788 4174
4517 6555 7046 7434 8528
6th Prize Rs.50/-
0102 1652 3505 5322 7359 8922
0185 1939 3577 5447 7473 8974
0202 1966 3583 5481 7627 9084
0251 2050 3769 5521 7634 9150
0471 2167 3819 5543 7721 9163
0487 2201 3887 5714 7927 9228
0498 2224 3910 5840 7947 9593
0504 2368 4206 6000 7964 9750
0538 2438 4360 6168 8118 9767
0708 2534 4438 6267 8248 9787
0763 2678 4556 6323 8406 9812
1092 2817 4564 6534 8514 9828
1330 3039 4683 6602 8577 9893
1364 3240 4864 6680 8690 9919
1376 3261 4971 6713 8836 9968
1408 3447 5106 6818 8857
1533 3483 5134 7111 8888

SWARNALAXMI SERIES Dr No:22
1st Prize Rs.100000/- 169817
2nd Prize Rs.7000/- 71816
3rd Prize Rs.3500/-
14849 25548 36530 47195 58298
58606 69349 71334 82200 93265
4th Prize Rs.200/-
0430 0641 0753 1631 1719
2724 2897 3128 3191 3574
5th Prize Rs.100/-
0434 0447 3126 3973 4883
5322 6105 6381 7288 9310
6th Prize Rs.50/-
0020 1949 3670 5379 7040 8749
0047 1954 3680 5450 7068 9001
0192 2012 3812 5562 7103 9018
0198 2037 3859 5687 7206 9157
0317 2100 3882 5701 7460 9199
0497 2423 3891 5864 7492 9204
0687 2551 3933 6155 7502 9216
0923 2643 3954 6256 7591 9220
1107 2778 3957 6302 7751 9256
1344 2822 4287 6365 8080 9353
1400 2862 4538 6397 8137 9509
1483 2870 4566 6407 8189 9589
1534 2913 4677 6578 8235 9895
1641 3171 4683 6605 8364 9974
1835 3446 4826 6622 8404 9985
1911 3568 4875 6666 8499
1917 3582 5231 6672 8619

LION SERIES Dr No:22
1st Prize Rs.100000/- 292567
2nd Prize Rs.7000/- 81602
3rd Prize Rs.3500/-
13176 13642 24379 24887 35514
46432 57779 68775 79198 79613
4th Prize Rs.200/-
0480 1130 1467 3059 3834
5390 5779 6147 6774 6933
5th Prize Rs.100/-
0303 1127 1711 3066 4917
5563 5829 5863 6036 9628
6th Prize Rs.50/-
0171 1350 3758 5334 6893 8567
0259 1374 3837 5393 6902 8620
0472 1552 3866 5517 7058 8705
0568 1650 3951 5542 7329 8715
0592 1681 4003 5927 7362 8878
0718 2051 4118 6032 7470 8957
0819 2201 4190 6137 7536 9134
0823 2520 4429 6208 7558 9235
0847 2621 4445 6397 7695 9377
0980 2895 4516 6518 7843 9506
1074 2921 4527 6623 8070 9510
1114 3207 4554 6783 8163 9572
1202 3360 4793 6795 8211 9676
1216 3395 4819 6802 8255 9693
1218 3437 4824 6847 8428 9892
1259 3513 4976 6866 8455
1291 3518 5282 6890 8494



మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్‌కు దుర్గమ్మ చిత్రపటం అందచేస్తున్న ఆలయ ఇఒ కెఎస్ రామారావు

# దుర్గమ్మ సన్నిధిలో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

**ఇంద్రకీలాద్రి, నవంబరు 29, ప్రభాతవార్త :** మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కుటుంబ సభ్యులతో సహా దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు రాగా ఆలయ ఇఒ కెఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతించి స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించారు. వీరికి వేదాశీర్వచన మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఈవో అమ్మవారి శేషవస్త్రం ప్రసాదం చిత్రపటం అందచేశారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో ఎమ్ రత్నరాజు, ఆలయాధికారులు పాల్గొన్నారు.

# కుదిపేస్తున్న అదానీ

>> మొత్తం ధ్వజమెత్తారు. దేశం యావత్తుప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ పెద్దలసభలో ఇలాంటిపరిణామాలు మంచి పద్ధతి కాదని ఈ వైఖరి ఎప్పటికీ ఆమోదనీయం కాదని పేర్కొంటూ ఛైర్మన్ రెండో తేదీకి అంటే సోమవారానికి వాయిదావేసారు. అదేవిధంగా లోక్‌సభలో కూడా ఇదే తీరు కొనసాగింది. సభ ప్రారంభంలోనే నిరసనలుచేస్తూ ప్రతిపక్ష ఎంపిలు వెల్‌లోకి దూసుకువచ్చారు. అదానీ వివాదం, యుపి సంభాల్ హింసపై చర్చలు జరపాలంటూ ఇండియా కూటమి పట్టుబట్టింది. కాంగ్రెస్, సమాజ్‌వాదిపార్టీల ఎంపిలు సభలో పెద్దఎత్తున నినాదాలుచేస్తూ అదానీని ప్రభుత్వం రక్షిస్తోందని, తక్షణమే విచారణచేపట్టాలని, ముందు అరెస్టుచేయాలని పట్టుబట్టారు. ప్రశ్నోత్తరాల సమయంలో రెండుప్రశ్నలను టేకప్ చేసినా పదినిమిషాలకే మళ్లీ సభను వాయిదావేసారు. పునఃప్రారంభం అయినప్పటికీ మళ్లీ అదే పరిస్థితి నెలకొనడంతో సోమవారానికి లోక్‌సభను వాయిదావేసినట్లు స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. అమెరికాలో సాక్షాత్తూ న్యాయశాఖ అభియోగాలు నమోదుచేసినా కేంద్రప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని, తక్షణమే ఈ వ్యవహారంపై కేంద్ర సంస్థలతో దర్యాప్తు జరిపించడంతోపాటు జెపిసిలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేసారు.

# తుఫానుగా మారనున్న వాయుగుండం

>> పయనించి నవంబర్30న మధ్యాహ్నం సమయంలో ఉత్తర తమిళనాడు పుదుచ్చేరి దగ్గర కారైకాల్ మహాబలిపురం తీరాల మధ్య, పుదుచ్చేరికి సమీపంలో తీరం దాటే అవకాశముందని పేర్కొన్నారు. తుపాను తీరందాటే సమయంలో గంటకు 90 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలువీచే అవకాశం ఉందన్నారు. తుపాను ప్రభావంతో ఏపీలోని నెల్లూరు చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు భారీ వర్షసూచనలు ఉన్నాయన్నారు.తుపానుకు పెంగల్‌గా నామకరణం చేశారు. కృష్ణపట్నం, నిజాంపట్నం పోర్టుల్లో మూడో నంబరు ప్రమాద హెచ్చరిక మిగిలిన అన్ని పోర్టుల్లో ఒకటో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

# విశాఖ డెయిరీ అవినీతిపై విచారణకు హౌస్ కమిటీ

>> 20న శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించడంతో ఈ కమిటీ ఏర్పాటుకు అడుగు పడినట్లు స్పీకర్ తెలిపారు.కమిటీ చైర్మన్: జ్యోతుల నెహ్రూ , కమిటీ సభ్యులు: బొండ ఉమామహేశ్వరరావు , వెలగపూడి రామకృష్ణ బాబు, పల్లా శ్రీనివాసరావు, గౌతు శిరీష, ఆర్.వి.ఎస్.కే.కె. రంగారావు, దాట్ల సుబ్బరాజు గార్లను నియమించారు. కమిటీ సమగ్ర విచారణ జరిపి, రెండు నెలల లోపు విచారణ పూర్తిచేసి నివేదికను సమర్పించాల్సిందిగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఇది ఒక కీలక అడుగుగా ఆయన అభిప్రాయపడ్డారు.

# పంచాయతీరాజ్‌లో ఎప్పటికప్పుడు ఖాళీల భర్తీ

>> న్నారు. ఇప్పటివరకు ఖాళీల భర్తీలో ఉద్యోగుల నియమాకంలో తీవ్ర జాప్యమవుతోంది. బేరం కుదిరేవరకు కమిషనర్ కార్యాలయంలో కీలక స్థానాల్లో ఉన్న కొందరు అధికారులు ఖాళీలను భర్తీ చేయడం లేదన్న ఆరోపణలున్నాయి. దీనికి చెక్ పెట్టేందుకు అధికారులు కొత్త విధానానికి శ్రీకారం చుట్టారు. ఉదాహరణకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో వచ్చే ఏడాది ఏర్పడే పోస్టుల ఖాళీలపై ముందుగా నివేదిక సిద్ధం చేస్తారు. ఆయా ఖాళీల్లో పదోన్నతులపై నియమించబోయే ఉద్యోగులు అధికారులకు సంబంధించి డిపార్ట్‌మెంట్ ప్రమోషన్ల కమిటీ నుంచి ఆమోదం తీసుకుంటారు. ఉద్యోగ విరమణ ద్వారా పోస్ట్‌ఖాళీ అయిన స్థానంలో పదోన్నతిపై ఆ తరువాత స్థానంలోని వారిని నియమిస్తారు. ఈ విధంగా ఖాళీల భర్తీలో జాప్యాన్ని నివారిస్తారు.

# 7న తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం: మంత్రి లోకేష్



**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** పాఠశాల విద్యావ్యవస్థకే అతి పెద్ద పండుగగా రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 7న నిర్వహించనున్న తల్లిదండ్రులుఉపాధ్యాయుల సమావేశం (పీటీఎం)లో పాల్గొని విజయవంతం చేయాలని ఏపీ విద్యా, ఐటీ, మానవవనరు శాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. ఈ మేరకు ప్రజాప్రతినిధులు, దాతలు, పూర్వవిద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలను ఆహ్వానిస్తూ ఆయన లేఖ విడుదల చేశారు. ఈ సమావేశం పాఠశాలల బలోపేతానికి, విద్యార్థి వికాసానికి, సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్తుంది. ఇందులో వార్డు సభ్యుల నుంచి పార్లమెంటు సభ్యుల వరకూ, సర్పంచ్ నుంచి ముఖ్యమంత్రి వరకూ ప్రజాప్రతినిధులు అందరూ రాజకీయాలకు అతీతంగా..అంతా ఒకే పాఠశాలలో కాకుండా, వారి వారి గ్రామాల పాఠశాలల్లో జరిగే మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సమావేశం ద్వారా పిల్లల చదువు, ప్రవర్తన, క్రమశిక్షణ తల్లిదండ్రులు తెలుసుకోవచ్చు. మీ పార్టీ జెండాలు, కండువాలు, రంగులు వేసుకుని రావొద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. పాఠశాలలకు విరాళాలు ఇచ్చిన దాతలు, పాఠశాలల అభివృద్ధికి దోహదపడే పూర్వవిద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా డిసెంబర్ 7న జరగబోయే మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్ లో భాగం కావాలని మనస్ఫూర్తిగా కోరుతూ అందరికీ ఇదే నా ఆత్మీయ ఆహ్వానం అని మంత్రి లోకేశ్ ఆహ్వాన లేఖలో పేర్కొన్నారు.

# సంక్రాంతి తర్వాత జనం మధ్యలోనే..

>> బాబు ప్రభుత్వాన్ని ప్రజలు పోల్చి చూస్తున్నారని, ప్రతి ఇంట్లో ఈ అంశంపై చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. ఓటమితో నైరాశ్యంలో ఉన్న పార్టీ శ్రేణులకు భరోసానిస్తూ వైఎస్ జగన్ ఇలా మాట్లాడారు. మనలో పోరాట పటిమ సన్నగిల్లకూడదు. ప్రతిపక్షంలో ఉండడంతో కష్టాలు ఉంటాయి. నష్టాలు ఉంటాయి. కష్టకాలంలో ఉన్నప్పుడు మనకు ఒక పరీక్ష. కష్టమొచ్చిన సమయంలో నన్ను గుర్తు చేసుకోండి. 16 నెలలు నన్ను జైల్లో పెట్టారు. బెయిల్ కూడా ఇవ్వలేదు. చివరకు ప్రజల అండగా ముఖ్యమంత్రి అయ్యా అని మాజీ సీఎం వైఎస్ జగన్ గుర్తుచేసుకున్నారు.భవిష్యత్ కార్యాచరణపై ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ కీలక ప్రకటన చేశారు.సంక్రాంతి తర్వాత పార్లమెంట్ యూనిట్‌గా జిల్లాల్లో పర్యటిస్తా. ప్రతి బుధ,గురువారం జిల్లాల్లోనే ఉంటా. రెండు రోజుల కార్యకర్తలతో మమేకం అవుతా. పూర్తిగా కార్యకర్తలకే కేటాయిస్తా అని ప్రకటించారు. కార్యకర్తలతో జగనన్న. పార్టీ బలోపేతానికి దిశానిర్దేశం అనే పేరుతో కార్యక్రమం నిర్వహిస్తాం అని వెల్లడించారు.

# 'కల్తీ' నెయ్యి బాధ్యులకు సిట్ నోటీసులు!

>>తోబాటు జులై 6వతేదీ 4ట్యాంకర్ల కల్తీ నెయ్యి సరఫరా చేసింది.ఇందుకు జులై 22,23,27తేదీల్లో ఆ డైరీకి షోకాజ్ నోటీసులు జారీచేశారు. సిట్ బృందం ఇప్పుడు చేపట్టే కీలక దర్యాప్తులో అక్రమాలు ఎక్కడకు దారితీస్తుందో చూడాల్సిందే. గత రెండేళ్ళలో కల్తీ నెయ్యితో లడ్డూప్రసాదాలు తయారీ జరిగినా ఎందుకు కనిపెట్టలేకపోయారనే ప్రశ్నలకు పోటు కార్మికుల నుండి సమాధానం రాబట్టిన సిట్ తదుపరి బాధ్యులను గుర్తించే పనిలో ఉంది.జంతువుల కొవ్వు పందికొవ్వు, గొడుకొవ్వు,చేపనూనెలతోబాటు శాఖాహారపదార్థాలతో తీసిన నూనె కలిపిన నెయ్యితో తిరుమల లడ్డూలు తయారుచేశారని గుజరాత్ ల్యాబ్ నివేదికలలో ఇప్పటికే వెలుగుచూడటం వరకు తిరుమల లోని ల్యాబ్‌లోని అధికారులుగానీ, పోటు కార్మికులు, మార్కెటింగ్ విభాగం ఎందుకు గుర్తించలేదనే కోణంలో సిట్ సమాచారం సేకరించింది.మరీ గత ఐదేళ్ళలో ఇంతకాలంగా కల్తీ నెయ్యి ట్యాంకర్లు తిరుమలకు చేరినాతిప్పిపంపకుండా ఎందుకు,ఎవరు అనుమతించారనే సమాధానాలు కోసం టిటిడిలో మార్కెటింగ్ విభాగం, పోటు విభాగం అధికారులను విచారణ చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా తిరుమల లోని పోటులో బూందీ, లడ్డూ తయారీలో ప్రస్తుతం కీలకంగా ఉన్న ఉద్యోగులపై వేటు వేస్తారా? లేక గతడిప్యూటీ ఇఒ, ఎఇఒ స్థాయి అధికారులపై చర్యలు ఉంటాయా అనేది నెలకొన్న పెద్దట్విస్ట్.

## వారం - వర్జ్యం

తేది : 30-11-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
చతుర్దశి ఉ.10.30
విశాఖ మ.12.34
వర్జ్యం సా.4.52-6.35
దు.ఉ.6.29-8.02
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** కార్యరూపాన్ని ఏ మాత్రం సంతరించుకోవు. ముఖపరిచయస్థుల ద్వారా ఉపకరించే విషయాలను తెలుసుకొంటారు.

**వృషభం:** పెరుగుతున్న ధరలు, వనరులు రాబడి వంటి ఆర్థిక అంశాలు ఆలోచింప చేస్తాయి.విందు, వినోదాలు.

**మిథునం:** సంతాన క్షేమాన్ని వారి అవసరాను దృష్టిలో ఉంచుకొని కొంత ధనాన్ని వారిపేరు మీద మదుపుచేస్తారు.

**కర్కాటకం:** వృత్తి, ఉద్యోగాల పరంగా మీ స్థాయి పెంపొందుతుంది. శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

**సింహం:** అరచేత వైకుంఠం చూపి మిమ్మల్ని మోసగించాలనుకునేవారు భంగపడతారు.

**కన్య :** కట్టుదిట్టమైన ప్రణాళికలను రూపొందించు కోగలుగుతారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

**తుల :** ప్రయాణాలు అలసటకు గురిచేస్తాయి. ప్రభుత్వపరమైన కార్యక్రమాలు సానుకూల పడతాయి.

**వృశ్చికం:** వెండి, బంగారం వంటి విలువైన వస్తువులను కొనుగోలు చేస్తారు. విదేశీ పర్యటనలు.

**ధనుస్సు:** వ్యక్తిగత కుటుంబ సభ్యుల ఆరోగ్యంపైన దృష్టిని సారిస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మకరం:** విదేశాలలోని మీ వారి ఉన్నత స్థితి, వారు మీ పట్ల కనబరిచే ఆదరాభిమానాలు మిమ్మల్ని సంతోషపరుస్తాయి.

**కుంభం:** కుటుంబ సభ్యుల ప్రోద్బలం వలన ఒకరికి అయిష్టంగానే ఆర్థిక సహాయం చేయవలసి వచ్చే సూచనలు.

**మీనం :** ఒక వర్గంతో ఏర్పడిన విభేదాలను సర్దుబాటు చేసుకోవడానికి రాయబారాలను సాగిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ వాయిదా

**విజయవాడ నవంబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి :** స్కిల్ కేసులో అప్పటి ప్రతిపక్ష నేత , ప్రస్తుత సీఎం చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ మరోసారి వాయిదా పడింది. సీఐడీ తరపున నేరుగా కోర్టుకు హాజరై వాదనలు వినిపించేందుకు కొంత సమయం ఇవ్వాలని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ కోరారు. దీంతో జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ సతీశ్ చంద్రశర్మలతో కూడిన ధర్మాసనం విచారణను జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. స్కిల్ కేసులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు మంజూరు చేసిన బెయిల్‌ను రద్దు చేయాలని గతంలో సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది.

# జర్నలిస్టులకు ఇళ్లు కట్టించి ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉంది

### - సమాచార ప్రజా సంబంధాల మంత్రి కొలను పార్థసారధి



**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అర్హులైన వారందరికీ అక్రిడేషన్లు హెల్త్ కార్డులు వంటి సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార ప్రజా సంబంధాల శాఖ మాత్యులు కొలుసు పార్ధసారథి తెలిపారు. జర్నలిస్టులందరికి ఇళ్ళ స్ధలాలు,ఇవ్వడమా, గృహాలు నిర్మించి రుణప్రతిపాదికని ఇవ్వడమా అనే విషయం ఆలోచిస్తున్నామని తెలిపారు.ఈ విషయంలో సీఎం చంద్రబాబు ఒక స్ధిరమైన ఆలోచనతో ఉన్నారన్నారు.గతంలో చంద్రబాబు జర్నలిస్టులకు ఇళ్ళ స్ధలాల విషయంలో ఒక నిర్ణయం తీసుకున్నారన్నారు.ఇప్పుడు అదే విధానం అవలంభించే అంశం ఆయన పరిశీలిస్తున్నారన్నారు.జశుక్రవారం సెక్రటేరియట్ లో జర్నలిస్టు సంఘాలు సంఘాల నాయకులతో జరిగిన విస్తృత సమావేశాలలో జర్నలిస్టు సంక్షేమానికి సంబంధించి విస్తృతంగా చర్చించారు. త్వరలో అక్రిడేషన్ పాలసీ రూపొందించి అర్హులైన వారికి అక్రిడేషన్ తో సహా ఇతర సంక్షేమ పథకాలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు ఇల్లు కట్టించి ఇచ్చే విషయంలో ఆలోచన చేస్తామని పి ఎం ఏ వై 2.0 లో అర్హులైన వారికి ఇల్లు కట్టించి ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని దీనికి సంబంధించి ముఖ్యమంత్రి గారికి విన్నవించి ప్రభుత్వంలో నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. హెల్త్ కార్డులు అందించడం జర్నలి స్టులపై దాడులను నిరోధించడం ఇతర సంక్షేమ పథకాల అమలు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతామని అన్నారు. పత్రికలు ప్రసార సాధనాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లడం ద్వారా సహకరించాలని కోరారు. సోషల్ మీడియా దుర్వినియోగాన్ని నిర్వహించడంలో దానిపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించాలని ఈ సందర్భంగా సూచించారు. ఆరోగ్యకరమైన పరిస్థితులు సమాజంలో నెలకొల్పాలని మీడియా ప్రతినిధులను ఆయన కోరారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే అనుచితంశాలను ప్రోత్స హించవద్దన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో జర్నలిస్టులను చేర్చాలనే ప్రతిపాదన కొందరు జర్నలిస్టులు తెచ్చారన్నారు. అయితే హెల్త్ కార్డు విధానం బాగుందనే వారు అధికంగా ఉన్నారన్నారు.హెల్త్ కార్డుకు సంబంధించి జర్నలిస్టుకు పూర్తికగా ఆర్థిక భారం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# తిరుపతి సమాచారం

## లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో అంతా శుభం కలగాలి

### - ప్రత్యేక అభిషేకంలో అదనపు ఇఒ చౌదరి



**తిరుమల,నవంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** మహిమాన్వితమైన లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో రాష్ట్రానికి శుభాలు కలగాలని, ప్రజలంతా సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. కార్తీకమాసం స్వాతితిరునక్షత్రం సందర్భంగా శుక్రవారం ఉదయం తిరుమల మొదటి ఘాట్‌రోడ్డులో అలిపిరి నడకదారిలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు ఆలయ అర్చకులు నిర్వహించారు. ఆలయంలో మూలమూర్తికి ఉదయం పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలం, పసుపుతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని అలంకరించి కర్పూరహారతులు ఇచ్చారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వయంగా పాల్గొన్నారు. తిరుమల ఆలయ పోటు పేష్కార్ మునిరత్నం,భక్తులు పాల్గోన్నారు. అనంతరం స్వయంగా చౌదరి భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు.

## తిరుమలలో జోరువాన

**తిరుమల,నవంబర్ 29 ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో శుక్రవారం ఉదయం తిరుమలలో జోరువర్షం కురిసింది. గత రెండురోజులుగా అడపాదడపా వర్షం కురుస్తోంది. ఉదయం నుండి వాతావరణంలో మార్పుతో చల్లటిగాలులు వీచాయి. ఒక్కసారిగా జోరువానకురవడంతో భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. కురిసిన భారీ వర్షానికి ఆలయం ప్రాంతం, పరిసరాలు జలమయంగా మారాయి. వర్షం కురుస్తుండటంతో వాతావరణంలో మార్పు వచ్చి చలిగాలులు వీస్తున్నాయి. తిరుమలకొండలను పొగమంచు కప్పేసింది. సాయంత్రం నుండి పూర్తిగా మంచుతో తిరుమలను కప్పేయడంతో వాహనాలు,భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించేపరిస్థితి లేదు. చలివిపరీతంగా వుంది. చిన్నపిల్లలు, వృద్ధులు గదుల నుండి బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు.

## ఎన్‌డిపిఎస్ చట్టం ఎంత కఠినమైందో అందరికీ తెలియాలి: ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ

**విజయవాడ నవంబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి :** డ్రగ్స్ తీసుకున్నాం సరఫరా చేసినా నేరమేనని ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ స్పష్టం చేశారు. ఏపీలోగంజాయి మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు ఎలైట్ యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ పర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ను రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఆకే రవికృష్ణ మీడియా సమావేశం నిర్వహించారు. డ్రగ్స్ గంజాయి నివారణపై అవగాహన అవసరం. నార్కోటిక్ డ్రగ్స్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం ఎంత కఠినమైందో అందరికీ తెలియాలి. విద్యార్థులు, యువతకు త్వరలోనే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం. ఈ కేసుల్లో నిందితులగా ఉన్నవారికి ఏడాది నుంచి 20 ఏళ్ల వరకు శిక్షలు ఉన్నాయి. రూ.2 లక్షలకు పైగా జరిమానా కూడా విధించే అవకాశముంది. ఒకసారి ఈ చట్టం కింద విద్యార్థిపై కేసు నమోదైతే అతడికి చాలా నష్టం జరుగుతుంది అని వివరించారు.

## హంగు ఆర్భాటాలకు దూరంగా సిఎం పర్యటన: మంత్రి పయ్యావుల కేశవ్



**రాయదుర్గం, నవంబర్ 29 ప్రభాతవార్త:** రాయదుర్గం నియోజకవర్గంలోని బొమ్మనహాళ్ మండలంలో నేమకల్లు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన హంగు ఆర్భాటాలు లేకుండా నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నేమకల్లు గ్రామంలో ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులతో కలిసి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పర్యావేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పర్యటన ముఖ్యఉద్దేశం రాష్ట్ర ముఖ్యమంత్రి సామాన్య ప్రజలతో మమేకమై ఆ గ్రామంలో నెలకొన్న సమస్యలను క్షుణంగా పరిశీలించి తెలుసుకునేందుకే ముఖ్యమంత్రి పర్యటన ముఖ్యఉద్దేశమన్నారు. గతంలో ముఖ్యమంత్రి పర్యటనలు అంటే హంగు ఆర్భాటాలతో వేలాది మందిని జనాలను తరలించి వేల సంఖ్యలో డ్వాక్రా మహిళలను తరలించి అందుకు బిన్నంగా సాదా శీదాగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి నెల ఫించన్ల పంపిణీ సందర్భంగా ఒక గ్రామం ఎంపిక చేసుకుని దేవాలయం వద్దో, రచ్చబండ వద్దో సమావేశం నిర్వహించుకొని ప్రజలతో సంక్షేమ పథకాలపై వారికి ఉన్న సమస్యలపై పూర్తిగా క్షేత్రస్థాయిలో ఏమి జరుగుతుందో అని తెలుసుకునేందుకే ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. అయితే ముఖ్యమంత్రిని చూడటానికి వేలాది మంది తరలివస్తుంటే వారిని రావద్దని చెప్పడానికి ఇబ్బంది కరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి నెలలోనే సంక్షేమ కార్యక్రమాలైన ఫించన్ల పంపిణీని విజయవంతంగా నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. మొదటి నెలలోనే ఫించన్లు రూ.7వేలు లబ్దిదారులకు అందించినట్లు ఆయన తెలిపారు. సంక్షేమం తోపాటు అభివృద్ధి పథకంలో భాగంగా గత ఐదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన రోడ్ల మరమ్మత్తులను నిధులు విడుదలచేసి జనవరిలోగా గుంతలు లేని రోడ్లుగా మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ఇది పనిచేసే ప్రభుత్వమని , అభివృద్ధి సంక్షేమం సమానంగా తీసుకెళ్లే ప్రభుత్వమని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తన నియోజకవర్గం అభివద్ధికి ఆహర్నిశలు కృషిచేస్తున్నారని, ఈ నేపథ్యంలో బైరవాణితిప్ప ప్రాజెక్టు, హెచ్చెల్సీ ఆదునీకరణ కోసం రూ.35కోట్లు నిధులు రాబట్టుకోవడంలో కృషి చేశారన్నారు. రాయదుర్గం అభివృద్ధి కోసం నేడు స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కూడా ముఖ్యమంత్రికి సమగ్ర నివేధిక అందించనున్నట్లు, ఆయనే కాకుండా జిల్లాలోని మంత్రిలు, ఎమ్మెల్యేలు అందరూ కలిసి అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు కాదులూరు మోహన్‌రెడ్డి తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అబద్ధాలు చెప్పడంలో దిట్టగా నిలిచిన జగన్‌కు ఆస్కార్ ఇవ్వాలి :షర్మిల

**విజయవాడ నవంబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి :** అదానీతో జగన్ ఒప్పందం రాష్ట్రంలోనే కాదు అంతర్జాతీయంగానూ చరిత్రే అని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. ఆమె మీడియాకు విడుదల చేసిన ప్రకటనల్లో జగన్‌పై పలు అభియోగాలు చేసారు. రూ.1750 కోట్లు సీఎంకు ముడుపులు ఇవ్వడం చరిత్రే అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో అబద్దాలను అందంగా అల్లినందుకు జగన్‌కు ఆస్కార్ ఇవ్వాలని తీవ్రంగా వ్యాఖ్యానించారు.సన్మానాలు కోరుకునే ముందు జగన్ కొన్ని ప్రశ్నలకు జవాబివ్వాలని డిమాండ్ చేశారు. యూనిట్ ధర రూ.2.14 ఉంటే జగన్ రూ.2.49 కు కొన్నారని పేర్కొన్నారు. ఎక్కువ ధర చెల్లించి కొన్నందుకు జగన్‌ను సన్మానించాలా ? అని ప్రశ్నించారు. అదానీ వద్దగుజరాత్ రూ.1.99 పైసలకే విద్యుత్ కొనుగోలు చేసింది. మీరు యూనిట్‌కు 50 పైసలు ఎక్కువ పెట్టి కొన్నారు. అదానీతో ఒప్పందానికి మిగిలిన రాష్ట్రాలు ముందుకు రాలేదు. ఆగమేఘాలపై ఒప్పందం చేసుకున్న జగన్‌ను సన్మానించాలా? సీఎంను వ్యాపారవేత్తలు గోప్యంగా కలవడం ఎక్కడైనా ఉందా? ఎవరూ కొనని విద్యుత్‌ను బంపర్ ఆఫర్‌గా ప్రకటించుకోవడం చరిత్రే. గంటల్లోనే కేబినెట్ సమావేశం పెట్టడం చరిత్రే . ప్రజాభిప్రాయం లేకుండా ఒప్పందాలకు ఆమోదం చరిత్రే . అదానీ కోసం అన్ని టెండర్లు రద్దు చేయడమూ చరిత్రే , ఒక వ్యక్తి స్వార్థం కోసం రాష్ట్ర ప్రజలపై భారం మోపుతారా? ప్రజల నెత్తిన రూ.1.67 లక్షల కోట్ల భారాన్ని మోపడం చరిత్రే. ప్రపంచమంతా మీ అవినీతి గురించి మాట్లాడుకోవడం చరిత్రే. ప్రపంచ అవినీతిపరుల జాబితాలో మీ పేరు చేరడం పెద్ద చరిత్రే. అమెరికాలో కేసులో తన పేరు ఎక్కడుందని జగన్ బుకాయిస్తున్నారు. ఏపీ సీఎం అంటే ఆనాడు జగన్‌మోహన్‌రెడ్డి కాదా అంటూ ప్రశ్నించారు.

భారత ప్రభుత్వం
పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ
విజయవాడ వద్ద ఉపకార్యాలయం
గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్ రెడ్డి రోడ్,
విజయవాడ-520010, ఆంధ్రప్రదేశ్
ప్రాంతీయ కార్యాలయం, చెన్నై.

FP/AP/Pipeline/441227/2023, తేది: 23.09.2022

విషయం:- M/s. సత్య స్వరూప్ రెడ్డి ఆక్వా ఫారమ్స్ పేరిట రొయ్య పిల్లల విత్తన ఉత్పత్తి స్థాపించటానికి, యలమంచిలి శ్రేణి, రెబకా బీట్, కె.పోలవరం ఫారెస్ట్ బ్లాక్ కంపార్ట్‌మెంట్ నం.973లో, 0.07 ha మళ్లించడానికి ప్రతిపాదన.

సర్ / మేడమ్

పై ప్రాజెక్ట్ నిమిత్తం వన (సంరక్షణ్ మరియు సంవర్ధన్) అధినియం 1980 యొక్క సెక్షన్ 2(1) అధీనం కేంద్ర ప్రభుత్వం యొక్క ముందస్తు అనుమతి కోరుతూ పరివేష్ 2.0 ద్వారా 17.11.2023న స్వీకరించబడిన రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆన్‌లైన్ ప్రతిపాదన సం.FP/AP/Pipeline/438613/2023కు రిఫర్ చేయవలసినదిగా నాకు సూచించటమైనది.

రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రతిపాదన జాగ్రత్తగా పరీక్షించిన తర్వాత, M/s. సత్య స్వరూప్ రెడ్డి ఆక్వా ఫారమ్స్ (SSR ఆక్వా హేచరీ) పేరిట రొయ్య విత్తన కేంద్రం నెలకొల్పడానికి బంగాళాఖాతం నుండి సముద్ర జలాలు తీసుకోవడానికి PVC పైప్‌లైన్ వేయడానికి యలమంచిలి రేంజ్, రెబకా బీట్, కె.పోలవరం అటవీ బ్లాక్, నం.973 కంపార్ట్‌మెంట్‌లో 0.07 ha యొక్క మళ్లింపుకు వన (సంరక్షణ్ మరియు సంవర్ధన్) అధినియం, 1980 యొక్క సెక్షన్ 2(1) క్రింద కేంద్ర ప్రభుత్వం యొక్క సూత్ర ప్రాయంగా అనుమతి/స్టేజ్-II క్లియరెన్స్, రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రతిపాదనను జాగ్రత్తగా పరీక్షించిన తర్వాత, క్రింద పేర్కొన్న నిబంధనలకు లోబడి మంజూరు చేయబడింది.

G.O.Ms.No.50 తేది: 11.11.2024

ఈ క్రింది వానిని చదవండి:-

1. PCCF & HoFF, Lr.Rc.No.EFS02-15027/4/2022-FCA-SEC PCCF/FCA-3, తేది: 07.11.2023 నుండి.
2. రాష్ట్ర ప్రభుత్వ లేఖ నం.2641/సెక్షన్-II/2023 / 227 6355, తేది: 18.12.2023.
3. MoEF & CC, GoI, ప్రాంతీయ కార్యాలయం యొక్క ఉప-కార్యాలయం, విజయవాడ, ఆన్‌లైన్ ప్రతిపాదన నం.FP/AP/Pipeline/M1227/2023, తేది: 25.03.2024 నుండి.
4. PCCF & HoFF, Lr.Rc.No.EFS02-15027/4/2022-FCA-SEC PCCF/FCA-3, తేది: 05.09.2024 నుండి.
5. రాష్ట్ర ప్రభుత్వం, లేఖ సం.2641/సెక్షన్-II, 2023 / 227 6355, తేది: 20.09.2024 నుండి.
6. MoEF & CC, GoI, ప్రాంతీయ కార్యాలయం యొక్క ఉప-కార్యాలయం, విజయవాడ, ఆన్‌లైన్ ప్రతిపాదన సం.FP/AP/Pipeline/M1227/2023, తేది: 27.09.2024 నుండి.

1. సాధారణ నిబంధనలు:-

క్ర.సం. నిబంధనలు

1.1 మళ్లింపబడిన అటవీ భూమి యొక్క చట్టబద్ధమైన హోదా, ఎటువంటి మార్పు లేకుండా ఉండాలి.
1.2 అటవీ భూమిపై ఎటువంటి లేబర్ క్యాంప్ నెలకొల్పకూడదు.
1.3 సమీప అటవీ ప్రాంతాలకు నష్టం కలిగించడం మరియు ఒత్తిడి తప్పించటానికి స్థలం వద్ద పనిచేసే సిబ్బంది, మరియు పనివారికి యూజర్ ఏజెన్సీ ఇంధనాలు ముఖ్యంగా ప్రత్యామ్నాయ ఇంధనాలు సమకూర్చాలి.
1.4 అటవీ భూమిని ప్రతిపాదనలో నిర్దేశించబడిన దానికి తప్ప, మరే ఇతర ప్రయోజనానికి వినియోగించకూడదు.
1.5 కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా ప్రతిపాదన యొక్క లేఅవుట్ ప్లాన్ మార్చకూడదు.
1.6 కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా, మళ్లింపుకు ప్రతిపాదించబడిన అటవీ భూమిని మరి ఏ ఇతర ఏజెన్సీ, విభాగం లేదా వ్యక్తికి ఎటువంటి పరిస్థితులలోనూ బదిలీ చేయకూడదు.
1.7 ఆనుకొని ఉన్న ప్రాంతం యొక్క వృక్ష, పుష్ప, జంతు సమూహాలకు ఎటువంటి నష్టం కలిగించకూడదు.
1.8 తప్పించుకొనలేకపోతే తప్ప, ఏ చెట్టూ కూల్చకూడదు. మరియు అది కూడా రాష్ట్ర అటవీ శాఖ యొక్క కచ్చితమైన పర్యవేక్షణ క్రింద నిర్వర్తించాలి.
1.9 ప్రాజెక్ట్ నిమిత్తం వినియోగించబడే మొత్తం అటవీ ప్రాంతం 0.07 ha దాటకూడదు.
1.10 ఈ ప్రతిపాదన క్రింద మళ్లింపు యొక్క కాలం, యూజర్ ఏజెన్సీ లేదా ప్రాజెక్ట్ లైఫ్ యొక్క పేరిట మంజూరు కాబడే లీజ్ యొక్క కాలంతో సహ-ముగింపుగా ఉండాలి, ఏది తక్కువైతే అది.
1.11 ప్రాజెక్ట్ పని నిర్వర్తించటానికి నిర్మాణ పదార్థ సామగ్రి రవాణా నిమిత్తం అటవీ ప్రాంతంలోపల ఎటువంటి అదనపు లేదా కొత్త మార్గాలు నిర్మించకూడదు.
1.12 అటవీ భూమి యొక్క వివరాలు, ప్రారంభ మరియు ముగింపు పాయింట్ వద్ద చూపించే ప్రదర్శన బోర్డ్‌లో మళ్లింపు మరియు భూమి యొక్క "అటవీ భూమి"గా దాని యొక్క స్టేటస్ స్పష్టంగా పేర్కొనబడాలి.
1.13 పైప్‌లైన్ పనికి అవసరమైన మెటీరియల్ మొత్తం అంతా బయట నుంచే తెచ్చుకోవాలి. రిజర్వ్ ఫారెస్ట్ లేదా రిజర్వ్ భూమి నుండి ఎటువంటి మెటీరియల్ సేకరించకూడదు.
1.14 భూగర్భంలో ఉండే పైప్‌లైన్‌లు సక్రమంగా కవర్ చేయాలి మరియు అవి బయటకు కనపడకూడదు.
1.15 అధీకృత అథారిటీచే పొందిన అనుమతి ప్రకారం సక్రమంగా తగినంతగా శుద్ధిచేసిన తర్వాత మురికి కాలుష్య జలాలు విడుదల చేయాలి. ఒకవేళ అటవీ ప్రాంతాలలోకి శుద్ధిచేసిన మురికి నీరు విడుదల చేయలేని పక్షంలో ఏ ప్రమాదం లేదా స్పిల్ ఓవర్‌లపట్ల అవసరమైన జాగరూకతా చర్యలు చేపట్టాలి.
1.16 షెడ్యూల్డ్ ట్రైబ్‌లు మరియు ఇతర సంప్రదాయ అడవులలో నివసించేవారి (అటవీ హక్కుల యొక్క గుర్తింపు) చట్టం 2006 క్రింద రాష్ట్ర అటవీ శాఖ వారి హక్కుల యొక్క సెటిల్‌మెంట్‌కు భద్రత కల్పించాలి.
1.17 సంబంధిత డివిజనల్ అటవీ శాఖాధికారి, పరిసర ప్రాంతాల అడవులలో ప్రతికూల ప్రభావం లేకుండా అవసరమైన ఉపశమన చర్యలు తీసుకోవాలి మరియు పర్యవేక్షించాలి.
1.18 ప్రతీ సంవత్సరం మార్చి నెలాఖరులో పైన పేర్కొన్న పరిస్థితులకు సంబంధించి రాష్ట్ర అటవీ శాఖకు మరియు ప్రాంతీయ కార్యాలయానికి యూజర్ ఏజెన్సీ వార్షిక స్వయం ఒప్పుదల సమ్మతి నివేదిక దాఖలు చేయాలి.
1.19 యూజర్ ఏజెన్సీ, అన్ని చట్టాల యొక్క ఏర్పాట్లు నిబంధనలు, సూత్రాలు, నియమాలు, మార్గదర్శకాలు, గౌరవనీయ కోర్టు ఉత్తర్వు(లు) మరియు ప్రాజెక్ట్‌కు సంబంధించిన NGT ఉత్తర్వు(లు), ఏవైనా ప్రస్తుతం అమలులో ఉన్నవి. ప్రాజెక్ట్‌కు వర్తించే విధంగా అన్ని ఏర్పాట్లుతో అనుగుణంగా వ్యవహరించాలి.
1.20 పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, అడవులు, వన్య, మృగ సంరక్షణ పెంపుదల మరియు సంరక్షణ, భద్రత దృష్ట్యా ఎప్పటికప్పుడు విధించే ఏ ఇతర నిబంధనలను అమలు చేయాలి.
1.21 ఈ పై షరతులు, నిబంధనలను వేటినైనా ఉల్లంఘించినట్లయితే, వన (సంరక్షణ్ మరియు సంవర్ధన్) అధినియం 1980 యొక్క అతిక్రమణగా పరిగణించబడి చట్టం క్రింద నిర్దేశించబడిన సంబంధిత నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం చర్యలు చేపట్టవలసి ఉంటుంది.

2. ప్రామాణిక పరిస్థితులు:-

క్ర.సం. పరిస్థితులు
2. 1 N/A

3. ప్రత్యేక పరిస్థితులు:-

[illegible]

## సీమలో ప్రారంభమైన రైల్వే పోస్టల్ బ్యాలట్‌ల పోలింగ్



**గుంతకల్లు రైల్వే,నవంబరు 29,ప్రభాతవార్త** మహిమాన్విత బారతావణిలో అత్యధికంగా పన్నెండు లక్షల మందికిపైగా కార్మికులు పనిచేసే రైల్వే మంత్రిత్వ శాఖలో యూనియన్ గుర్తింపు ఎన్నికల ప్రక్రియను డివిజనల్ ప్రిసైడింగ్ అధికారి సుధాకర్,సహాయ ప్రిసైడింగ్ అధికారి జయశంకర్ చౌహాన్,డిపిఓ క్యాప్రిల్ అరోరాలు శుక్రవారం లాంచనప్రాయంగా ప్రారంభించారు. రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని 14,359మంది ఓటర్లు ఉండగా ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్‌కై 158మంది సిబ్బంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది,శిక్షణలో ఉన్న సిబ్బంది, రన్నింగ్,ఎస్కార్ట్,టిక్కెట్ చెకింగ్ సిబ్బంది,డిప్యూటేషన్‌లలో పనిచేస్తున్న రైల్వే సిబ్బంది తమ తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్‌ల ద్వారా శుక్రవారం(ఈనెల 29)నుంచి డిసెంబరు 6వ తేదీ సాయంత్రం 6గంటల వరకు ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం 6గంటల వరకు తమ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి యస్ విజయకుమార్,ఎంప్లాయిస్ సంఘ్ డివిజనల్ కార్యదర్శి ప్రభాకర్,కార్మిక సంఘాల ప్రతినిధులు మల్లికార్జున,రాజశేఖర్,ఎన్నికల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడే నదీహారతులు: ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



నదీ హారతుల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,నవంబర్ 29 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున నిర్వహించే నదీ హారతులను నభూతో అన్నట్లు నిర్వహించాలని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం సుధీర్‌రెడ్డి ఆలయ అర్చకులు, ఇఒ టి.బాపిరెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డితో కలసి స్వర్ణముఖి నదీ తీరాన ఏర్పాట్లును అక్కడి వాతావరణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీరామమందిరం,రాఘవేంద్ర స్వామి మఠం మధ్యలో స్నానఘట్టాలకు సంబంధించి అపరిశుభ్రంగా ఉండటంతో అసంతృప్తి వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ అధికారులకు పలు సూచనలు చేసారు. ఓ వైపు పరిశీలనలు సూచనలు మరో వైపు బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనంతో భారీ వర్ష సూచనలతో అధికారులు బిక్కు బిక్కుమంటున్నారు. అయితే నదీ హారతులకు సంబంధించి మహిళల్లో ఉత్సాహం కనబడుతుంది. కార్తీక మాసం చివరి రోజు జీవనది స్వర్ణముఖి నదిలో దీపాలు వెలిగించుకొనుటకు దేవస్థానం అవకాశం కల్పించటంతో మహిళల్లో ఆనందం కనబడుతుంది. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో కార్తీక మాసం నిర్వహించే ప్రతిష్టాత్మక కార్యక్ర మాలు నదీ హారతులు. సాధా రణంగా నదులకు 12 సంవత్సరాల కొక మారు పుష్కరాలు నిర్వ హించటం ఆనవాయితి. కానీ శ్రీకాళహస్తీశ్వ రాలయానికి ఉత్తర వాహినిగా ప్రవహించే స్వర్ణముఖి నదిలో ప్రతి ఏడాది పుష్కరాలు నిర్వహించటం ఆనవాయితిగా వస్తుంది.ఈ నేపథ్యంలో ఈ ఏడాది కొత్త ఇఒ టి.బాపిరెడ్డి, కొత్తగా ఎన్నికైన శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డిలు సారధ్యంలో నదీ హారతులు నిర్వహిస్తున్నారు. కాబట్టి భక్తులు మెచ్చే విధంగా మహిళలు నచ్చే విధంగా నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంత దూరం నుంచి అయినా భక్తులు నదీ హారతులు వీక్షించే విధంగా ఎల్ఇడి టివిలు, లేజర్‌బీంలను ఏర్పాటు చేయాలని దేశించిన ఎంఎల్ఏ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు ఇఒ ఎంఎల్ఏకు వివరించారు.ఇక భద్రత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు ఎంఎల్ఏ మీడియాకు వివరించారు.ప్రతి పది అడుగులకు ఒక మఫ్టీ పోలీసు గస్తీ ఉంటుందన్నారు.ఈమేరకు జిల్లా ఎస్పి, స్థానిక డివైయస్పికి వివరించామని ఎంఎల్ఏ తెలిపారు. వాహనాలను పార్కింగ్ చేయటానికి ప్రత్యేక స్థలం కేటాయించినట్లు ఎంఎల్ఏ తెలిపారు.

## మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చొరవతో ఏరోస్పేస్ రంగంలో పెట్టుబడి పెట్టేందుకు జెకె గ్రూప్ సుముఖత



సమావేశంలో మాట్లాడుతున్న కొండపల్లి శ్రీనివాస్

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి::** ప్రతిష్టాత్మక జెకె గ్రూప్ ప్రతినిధులు రాష్ట్రంలో ఏరోస్పేస్ రంగంలో పెట్టుబడి పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేశారు. గతంలో కర్ణాటక, తెలంగాణలో పెట్టుబడి పెట్టాలని జెకె గ్రూప్ బావించినప్పటికీ రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చొరవతో రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు సుముకత వ్యక్తం చేశారు. ఈరోజు సాయంత్రం సచివాలయంలోని ఐదో బ్లాక్ లో ఉన్న మంత్రి కార్యాలయంలో జెకె గ్రూప్ ప్రతినిధులు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ఉన్న అవకాశాలు, తాము స్థాపించాలని అనుకుంటున్న పరిశ్రమలకు అనువైన వాతావరణం, భౌగోళిక పరిస్థితులపై చర్చించారు. రాష్ట్రంలో పరిశ్రమలకు అవసరమైన భూమి అందుబాటులో ఉండటం, పెట్టుబడిదారులకు స్నేహపూర్వక ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ సూచన మేరకు వారు పుట్టపర్తి జిల్లా లోని ఏరో స్పేస్ పార్క్ లో తాము పెట్టుబడులు పెట్టేందుకు సుముఖంగా ఉన్నామని తెలియజేశారు. రాష్ట్రంలోని ఏరోస్పేస్ పార్క్ లో ఉన్న అవకాశాలు భౌగోళిక పరిస్థితులు, రవాణా, ఇతర మౌలిక సదుపాయాల గురించి చర్చించి తాము ఏరోస్పేస్ రంగంలో పెట్టుబడి పెట్టేందుకు సుముఖంగా ఉన్నామని తెలియజేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న పరిశ్రమ శాఖ కార్యదర్శి యువరాజ్ ను జెకె గ్రూప్ ప్రతినిధులు ఏరో స్పేస్ పార్క్ లో భూమిని పరిశీలించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఇదేవిధంగా రాష్ట్రంలోని ఏరోస్పేస్ పార్కులో ఏర్పాటయ్యే పరిశ్రమల్లో పనిచేసే సిబ్బందికి నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ఫిలిప్స్ ఇండియా గ్రూప్ ముందుకొచ్చింది. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఆయా కంపెనీలకు అవసరమైన నైపుణ్యం గల సిబ్బందిని తయారు చేసేందుకు తాము సుముఖంగా ఉన్నామని తెలియజేశారని మంత్రి వివరించారు.

## డిసెంబర్ 11న గోవాలో నటి కీర్తి సురేష్ వివాహం

### -శ్రీవారి ఆశీస్సులు కోరానన్న నటి



**తిరుమల,నవంబర్ 29ప్రభాత వార్తప్రతినిధి:** త్వరలోనే తాను పెళ్ళిచేసుకోబోతున్నానని, డిసెంబర్ 11,12తేదీల్లో గోవాలో తన వివాహం జరుగుతుందని సినీనటి కీర్తిసురేశ్ ప్రకటించారు. పెళ్ళి ముహూర్త సమయం దగ్గరపడుతుండ టంతో కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందు కోవడానికి వచ్చానని ఆమె తెలిపారు. తాను నటించిన బేబీజాన్ చిత్రం త్వరలోనే విడుదల కానుందని వెల్లడించారు. ఇటీవల కీర్తి పెళ్ళిపై వస్తున్న వార్తల గురించి మీడియాప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఆమె స్పష్టంగా సమాదానమిచ్చారు. గోవాలో తన వివాహం చిన్ననాటి స్నేహితుడు ఆంటోనీతో జరుగుతుందన్నారు. ఇప్పటికే తన కుటుంబం,పెద్దలను ఒప్పించినట్లు చెప్పారు. స్వామివారిని శుక్రవారం ఉదయం దర్శించుకుని ఆశీస్సులందుకోవడం శుభపరిణామమన్నారు. శుక్రవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమల ఆలయంలోనికి ప్రవేశించిన కీర్తిసురేశ్ విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన నటితో అభిమానులు ఫోటోల కోసం ఎగబడ్డారు.

30-11Pg6exHMNWJQE.qxd:30-11Pg6exHMNWJQE.qxd 1/1/02 7:09 AM Page 1



# రాష్ట్రంలో క్రమంగా తగ్గుతోన్న మద్యం ధరలు

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మద్యం ధరలు తగ్గుతున్నాయి, ఐదేళ్లుగా చుక్కలనంటుతున్న మద్యం ధరలతో ఖజానాకు భారీగా ఆదాయం వస్తున్న ప్రజల జేబులకు మాత్రం భారీగా చిల్లు పడుతోంది. 2019 జూన్ ధరలతో పోలిస్తే 2024 జూన్‌కు మద్యం ధరలు దాదాపు రెట్టింపు అయ్యాయి. గత ప్రభుత్వం ప్రైవేటు మద్యం దుకాణాలు నిలిపివేసింది. ప్రభుత్వం ఆధ్వర్యంలోనే మద్యం దుకాణాలు ఏర్పాటు చేసింది.ఈ దుకాణాలో చవక బారు బ్రాండ్లతో మద్యం అమ్మారనే విమర్శలు వచ్చాయి,అంతేకాకుండా ఆ మద్యం ఎందరో ప్రాణాలు తీయడంతో పాటు ఆరోగ్యాన్ని దెబ్బతీసిందనే విమర్శలు వచ్చాయి,కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ మద్యం దుకాణాలు నిలిపివేపింది, ప్రభుత్వ మద్యం దుకాణాల స్థానంలో వేలంలో దక్కించుకున్న వారి ఆధ్వర్యంలో ప్రైవేటు వ్యాపారులు మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారు.ఏపీలో అక్టోబర్ 16నుంచి ప్రైవేట్ మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. ధరలు తగ్గిన బ్రాండ్లలో మాన్షన్ హౌస్ ఒకటి. 2019లో టీడీపీ ప్రభుత్వం గద్దె దిగే సమయానికి క్వార్టర్ రూ.110 ఉన్న మద్యాన్ని గత ప్రభుత్వ హయంలో ఓ దశలో రూ.300కు విక్రయించారు. పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ధరలు తగ్గించి చివరకు రూ.220కు ఫిక్స్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అవే ధరలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం మాన్షన్ హౌస్ బ్రాందీ క్వార్టర్ ధర రూ.220 నుంచి రూ.190కి తగ్గింది. అదే బ్రాండ్ హాఫ్ బాటిల్ ధర రూ.440 నుంచి రూ.380కి, ఫుల్ బాటిల్ ధర రూ.870 నుంచి రూ.760కి తగ్గించారు. కొత్తగా రూ.99 బ్రాండ్‌ను తీసుకొచ్చిన మిగిలిన బ్రాండ్ల ధరలను మాత్రమే పాత ధరలనే కొనసాగించింది. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. జనం జగన్ బాటలోనే చంద్రబాబు ప్రభుత్వం నడుస్తోందని గొణుక్కుంటూ మద్యం కొనుగోలు చేస్తున్నారు. దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. మద్యం ధరలపై ఇప్పటికే రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ అన్ని కంపెనీలతో ధరల సవరణపై చర్చలు జరపనుంది. బాటిల్ తయారీకి ఎంత ఖర్చు అవుతుంది? ప్రభుత్వానికి వచ్చే ఆదాయంతో పాటు ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్న ధరలను పరిశీలించనుంది. ఏపీ, తెలంగాణలో విక్రయించే బ్రాండ్ల ధరల్లో భారీ వ్యత్యాసాలుంటే వాటిని ప్రశ్నించే అవకాశం ఉంది. ముందు జాగ్రత్తగా ధరలు తగ్గిస్తున్నాయని చెబుతున్నారు.

## వైఎస్సార్సీ హయాంలో టిడ్కో ఇళ్లల్లో అవకతవకలు

## విచారణకు ఆదేశించిన ప్రభుత్వం

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్ళల్లో జరిగిన అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ కమిటీని నియమించింది. ముగ్గురు ఉన్నతాధికారులతో కూడిన కమిటీని నియమించి 2019-24 మధ్య టిడ్కో ఇళ్ళ లబ్ధిదారుల జాబితా మార్చివేత ఆరోపణలపై విచారణ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. 2017-19లో ఎంపిక చేసిన లబ్ధిదారులను మార్చేసి 2019-24లో కొత్తవారిని జాబితాలో చేర్చడంపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. దీంతో పాటు ప్రధానమంత్రి ఆవాస్ యోజన్ అర్బన్ క్రింద లబ్ధిదారుల డీడీలను బ్యాంకుల్లో సమర్పించకపోవడంపై కూడ విచారణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2019-24లో టిడ్కో ఇళ్ళ వ్యవహారంలో జరిగిన అవకతవకలపై విచారణ చేయిస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ అసెంబ్లీలోనూ ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం పురపాలక పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్,మెప్మా మిషన్ డైరెక్టర్,ఏపి టిడ్కో ఎండిల అధ్వర్యంలో విచారణ కమిటీని ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. నెల రోజుల్లోగా ఈ వ్యవహారలపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం కమిటీని ఆదేశించింది.

## రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్, కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ కు సన్మానం

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ నాటక అకాడమీ చైర్మన్, కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్రం సాంస్కృతిక వైభవానికి చిరునామాగా మారుతోందని లోకేష్ క్రీడా ప్రాంగణం కమిటీ ఛైర్మన్ కోగంటి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక తాడేపల్లి బైపాస్ రోడ్ లోని లోకేష్ క్రీడా ప్రాంగణం కమిటీ ఆధ్వర్యంలో గుమ్మడి గోపాలకృష్ణను సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి కమిటీ కార్యదర్శి క్రొత్తపల్లి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. కళారంగానికి టీడీపీ పక్షాన గుమ్మడి గోపాలకృష్ణ చేసిన సేవలను గుర్తించి నాటక అకాడమీ ఛైర్మన్ గా నియమించడం గొప్ప విషయమన్నారు. గుమ్మడి ప్రసంగిస్తూ తాడేపల్లి ప్రాంగణాన్ని లోకేష్ కళా క్రీడా ప్రాంగణం అని నామకరణం చేయడం విశేషమన్నారు. కళ అనేది మానవాళికి క్రమశిక్షణ, వివేకం, విచక్షణ అలవరుస్తుందన్నారు. తనకు నాటక అకాడమీ చైర్మన్ గా పదవినిచ్చి... రంగస్థల కళాకారులను ప్రోత్సహిస్తున్న టీడీపీ కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోగంటి ప్రసాద్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 21 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 29 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళ హస్తీశ్వరాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు 2025 ఫిబ్రవరి 21 నుంచి ప్రారంభమౌతాయని ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 21 నుంచి మార్చి 6వరకు జరుగుతాయని వివరించారు.21న భక్తకన్నప్ప ధ్వజారోహణంతో అంకురార్పణ జరుగుతుందని తెలిపారు. 22న దేవరాత్రి శ్రీ స్వామి వారి ధ్వజారోహణం అంబారి ఉత్సవం,23న భూత రాత్రి భూత శుక వాహనాల సేవ,24న గంధర్వరాత్రి రావణ బ్రహ్మ వాహన సేవ, 25న నాగరాత్రి శేష వాహన సేవ, 26న మహాశివరాత్రి, రాత్రి నందిసేవ,లింగోద్భవం ఉంటుందన్నారు. 27న బ్రహ్మరాత్రి,రథోత్సవం,

రాత్రి తెప్పోత్సవం 28న స్కందరాత్రి స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం, మార్చి 1న ఆనందరాత్రి సభాపతి కళ్యాణం, 2న రుషి రాత్రి,కైలాసగిరి ప్రదక్షిణం 3న తీర్థా వారి ధ్వజావరోహణం, 2న పల్లకి సేవ 5న ఏకాంత సేవ,6న శాంతి అభిషేకాలు నిర్వహించబడుతాయని ఇఓ టి.బాపిరెడ్డి వివరించారు.

## సిఎం చంద్రబాబు వద్దకు చేరిన రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ ఫ్లైయాష్ వివాదం

### - నేతలతో మాట్లాడిన ముఖ్యమంత్రి

**విజయవాడ నవంబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి** :వైఎస్సార్ జిల్లాలోని ఆర్టీపీపీ బూడిద తరలింపుపై నెలకొన్న వివాదానికి తెరదించే ప్రయత్నం జరుగుతోంది. వైఎస్సార్ జిల్లాలోని రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ ఫ్లైయాష్ వివాదం సచివాలయానికి చేరిందిఈ మేరకు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తాడిపత్రి పురపాలక అధ్యక్షుడు జేసీ ప్రభాకర్‌రెడ్డి జమ్మలమడుగు తెదేపాఇన్‌చార్జి భూపేష్‌రెడ్డికి ముఖ్యమంత్రికార్యాలయం నుంచి గురువారం వర్తమానం అందింది. ముగ్గురు నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబును శుక్రవారం కలవాలంటూ ఆదేశాలు వచ్చాయి. ఈ క్రమంలో వారు సీఎంవో వచ్చారు.అనారోగ్య కారణంగా తాను రాలేనని జెసీ దివాకర్‌రెడ్డి చంద్రబాబు తెలిపారు.ఎ. సీఎం చంద్రబాబు పిలుపుతో జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, భూపేష్‌రెడ్డి సచి. ఆర్టీపీపీ నుంచి వచ్చే ఫ్లైయాష్ ఉచితమని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిఅన్నారు. స్థానికులకు ఉపాధి కలిగించేందుకు ఈ బూడిదను తీసుకు వెళ్తున్నామని చెప్పారు. ఈ అంశాలపై సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు వచ్చి వివరణ ఇచ్చామని ఎమ్మెల్యే తెలిపారు. జేసీ ప్రభాకర్ మాత్రం పెద్ద లేఖ రాశారని, లెటర్ రాసిన వారు స్వయంగా రావాలి కదా అని అన్నారు. స్థానికుల తరవాతే ఇతరులకు ఇవ్వాలని సీఎం కు చెప్పినట్లు ఆదినారాయణరెడ్డి వెల్లడించారు. పోలీసు, రెవెన్యూ, ఇంటెలిజెన్స్ అందరి నుంచి వివరాలు తెలుసుకుని వివాదాన్ని సీఎం చంద్రబాబు పరిష్కరిస్తారని చెప్పారని ఎమ్మెల్యే తెలిపారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో బూడిదను అప్పటి జమ్మలమడుగు, తాడిపత్రి ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, పెద్దారెడ్డి సిమెంటు పరిశ్రమలకు సరఫరా చేసేవారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాడిపత్రి పురపాలక సంఘం ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి వర్గీయులు బూడిద తోలుకోవడం సిమెంటు పరిశ్రమలకు బూడిద తరలించే విషయంలో జేసి, ఆదినారాయణరెడ్డి వర్గీయుల మధ్య వివాదం తలెత్తింది. ఇది వరకు జేసీ వర్గీయులే బూడిద తరలించుకుపోతుండగా రవాణాలో తమకు వాటా కావాలని ఆదినారాయణరెడ్డి వర్గీయులు పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో బూడిదను వాహనాల్లో నింపకుండా జమ్మలమడుగు ఎమ్మెల్యే వర్గీయులు అడ్డుకున్నారు. ఆదినారాయణరెడ్డి వర్గీయుల బూడిద లారీలు తాడిపత్రి రాకుండా జేసీ ప్రభాకర్‌రెడ్డి అడ్డగించారు. ఈ వివాదం ముదరడం వద్ద ఆర్టీపీపీ వద్ద యుద్ధ వాతావరణం నెలకొనడంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడబోమంటూ నేతలను హెచ్చరించారు ఈ తరుణంలో ముఖ్యమంత్రి వద్ద జరిగే సమావేశానికి ముగ్గురు నాయకులకు సమాచారం అందింది. బూడిద తరలింపు వివాదం నేపథ్యంలో కడప-తాడిపత్రి జాతీయ రహదారిలోని వైఎస్సార్ జిల్లా కొండాపురం మండలం కె.సుగుమంచిపల్లె చెక్‌పోస్టు వద్ద గురువారం పోలీసులు బందోబస్తు కొనసాగించారు. కొండాపురం తాళ్లప్రొద్దుటూరు ఠాణాల పరిధిలో 144 సెక్షన్ విధించారు.

## ఉరివేసుకొని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**శివ్వంపేట, నవంబరు 29, ప్రభాతవార్త:** ఉరివేసుకొని ఇంటర్‌విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన శివ్వం పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. స్థానిక ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకా రం.. మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన చుక్క స్వామిప్రదీప్ (18) తూప్రాన్‌లోని ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. అతనికి మూడేళ్ల క్రితం సైకిల్ పైనుండి పడడంతో అతని మెదడులో రక్తం గడ్డక ట్టింది. కొద్దిరోజుల నుండి ప్రదీప్ కళాశాలకు కూడా వెళ్లడంలేదు. శుక్రవారం ఉదయం 6 గంటలకు స్వామి ప్రదీప్ తల్లి చూసేసరికి బాత్రూంలో పైపునకు ఉరివేసుకొని కనిపించాడు.మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ శాఖల్లో నూతన రైజింగ్ లోగో

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరి ఏడాదవుతున్న సందర్భంగా ప్రభుత్వం కొత్త లోగోను తీసుకువచ్చింది. ప్రజా విజయోత్సవాలకు చిహ్నంగా ఈ లోగోను ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది కావడంతో పాటు, దేశంలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఎదుగుతున్నదనే విషయాన్ని తెలిపేలా ఉందన్నారు.




విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

## హామీలను అమలు చేయని చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారా?

### హంద్రీనీవా విషయంలో తొందరపాటు నిర్ణయాలు వద్దు : తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం సిటీ, నవంబర్ 29 ప్రభాతవార్త** ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను అమలు చేయలేని చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారా అని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను 10 శాతం అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. మిగిలినవి అమలుచేసేవి కావు గాలిమాటలేనని వారే ఒప్పుకొంటున్నారన్నారు. రాష్ట్రానికి భారంగా మారిన టిడిపి హాయంలో విద్యుత్ సంస్థలతో కుదుర్చుకున్న పిపిఏలను ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రద్దు చేశారన్నారు. రద్దు సమయంలో అనేక రాష్ట్రాలతోపాటు పలు కంపెనీల నుంచి ఒత్తిళ్లు ఎదురైనా రాష్ట్రానికి భారంగా ఉన్న వాటిని రద్దు చేయడం వల్ల రూ.2 లక్షల కోట్లు ఆదాయం చేకూర్చి సంపద సృష్టించారన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సికి రూ.2.49 కి ఒప్పందం చేసుకుని రాష్ట్రానికి ఆర్థిక భారాన్ని తగ్గించుకున్నారన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వ సంస్థతో ఒప్పందం చేసుకుంటే ఆదానితో అదే విధంగా లబ్ది జగన్ పొందినట్లా అని ఆయన ప్రశ్నించారు. సికి ప్రభుత్వ సంస్థ అని అప్పుడు, ఇప్పుడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వమే ఉందని, సికి అధికారులను ప్రశ్నించ గలిగే ధైర్యం చంద్రబాబుకు ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఏపి ప్రజలకు తక్కువ ధరకే విద్యుత్ అందిస్తే జగన్ చేసిన తప్పా అని ఆయన ప్రశ్నించారు. జిల్లాకు వర ప్రసాది అయిన హంద్రీనీవా విషయంలో తొందరపాటు నిర్ణయాలను తీసుకోవద్దని టిడిపి ప్రజా ప్రతినిధులకు ఆయన సూచించారు. నిన్నటి డిఆర్‌సి సమావేశంలో హంద్రీనీవా మొదటి ఫేస్‌ను వెడల్పు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. అయితే రెండో ఫేజ్‌లో కాలవ లైనింగ్ చేపట్టాలంటే తీసుకున్న నిర్ణయం వల్ల భూ గర్భ జలాలు తగ్గిపోవడమే కాకుండా భవిష్యత్తులో కాలువ వెడల్పుకు అడ్డంకిగా మారుతుందన్నారు. అనాలోచితంగా అధికారులు ఎవరైనా నిర్ణయాలు తీసుకున్నా జిల్లాప్రజా ప్రతినిధులు ఆమోదించ వద్దని ఆయన సూచించారు. సమావేశంలో పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## వెంకట్రాం నీ అంతు చూస్తా.. మా అన్న దయా దాక్షిణ్యాల మీద నీవు రాజకీయాల్లోకి వచ్చావ్..

### వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి పై జెసి ప్రభాకర్ రెడ్డి ఫైర్



**అనంతపురం, నవంబర్ 29, (ప్రభాతవార్త బ్యూరో)** అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి పై టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఫైర్ అయ్యారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పైన, టిడిపి ఎమ్మెల్యేలు ఎంపీలపై మళ్లీ ఆరోపణలు చేస్తే నీ నాలుక కోస్తారని, నీ అంతు చూస్తానని , మీ ఇంటికి వచ్చి బడిత పూజ చేస్తా ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకోపో అంటూ జెసి ప్రభాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. తాడపత్రి, ధర్మవరం మాజీ ఎమ్మెల్యేలను వెనుకేసుకొస్తే సహించేది లేదని ఆయన హెచ్చరికలు చేశారు. శుక్రవారం తాడపత్రిలో జేసు ప్రభాకర్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఘాటైన వ్యాఖ్యలు చేశారు .. శుక్రవారం విలేకరుల సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పలు విషయాలను ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో లోటుపాట్లను ఎత్తి చూపుడంతో పాటు పలువురు టిడిపి ఎమ్మెల్యేలు ఇసుక, మట్టి, మందు, బూడిద అమ్ముకుంటున్నారని ఆరోపణ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాడపత్రి మాజీ ఎమ్మెల్యే , తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మాజీమంత్రి జెసి దివాకర్ రెడ్డి దయ దక్షిణ్యాలతో అనంత వెంకటరామిరెడ్డి పదవులు అనుభవించారని మా వల్ల లబ్ధి పొంది మా గురించే ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. అనంత వెంకటరామిరెడ్డిని ఉద్దేశించి పత్రికల్లో రాయలేని విధంగా బూతులు తిట్టారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనంతపురం మున్సిపాలిటీలో 24 కోట్లు ఎలా తీసుకున్నావు మీ అబ్బ సొమ్మా అని జెసి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. అనంతపురం ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ప్రభుత్వ ఆస్పత్రి నుంచి ప్రతినెల 5 లక్షల రూపాయలు తీసుకున్నావని ఆయన ఆరోపించారు. మీ ఇంటి దగ్గరికి వచ్చి కొట్టినా దిక్కు లేదని ఆయన అనంత వెంకట్రావ్ ని ఉద్దేశించి విమర్శించారు. ఎమ్మెల్సీ శివరామిరెడ్డి వచ్చి ఏమైనా ఆదుకుంటాడా అని ప్రశ్నించారు. గతంలో ముచ్చుకోట మా గనిలో అక్రమంగా మైనింగ్ చేసుకున్నావన్నారు. నీ అక్రమాలపై విచారణ చేయించి ఆధారాలు బయటపెడతానన్నారు. అనంతపురం ప్రభుత్వఐటిఐ వద్ద ఆక్రమించిన రోడ్డు ఆధారాలతో బహిర్గతం చేస్తానన్నారు.డిసెంబర్ 5 మీ ఇంటికి వస్తానని ఎవరు అడ్డు వస్తారో చూస్తానని ఆయన హెచ్చరించారు. హెచ్చరించారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి పై అనంతపురం టిడిపి నాయకులు ఎందుకు స్పందించలేదని లాలూచి పడ్డారేమోనని అనుమానం వస్తుందన్నారు .

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పైన, టిడిపి ఎమ్మెల్యేలపై అనంత వెంకట్రామిరెడ్డి ఆరోపణలు చేసినా అనంతపురం టిడిపి నాయకులు ఎందుకు స్పందించలేదని జెసి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు.. .టిడిపి జనసేన నాయకులపై ఎవరు మాట్లాడినా చూస్తూ ఊరుకోమన్నారు.

## ఉద్యోగ భద్రత కోసం ఔట్‌సోర్సింగ్ గిరిజన గురుకుల టీచర్లు డా బిఆర్ అంబేద్కర్‌విగ్రహానికి వినతిపత్రం

**విజయవాడ, నవంబర్ 29, ప్రభాత'వార్త' :** తమకు ఉద్యోగ భద్రత కలిగించాలని వేడుకుంటూ డా. బిఆర్. అంబేద్కర్‌కు గిరిజన గురుకుల అవుట్‌సోర్సింగ్ టీచర్లు వినతిపత్రమిచ్చారు. శుక్రవారం విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన అనంతరం ప్రెసిడెంట్ కె లక్ష్మి నాయక్ మాట్లాడుతూ మా సమస్యలను జూన్ 28 నుండి శాంతియుతంగా ప్రజావేదిక వద్ద గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణివిన్నవించుకున్నామని, మంత్రి తమ సమస్యలను పరిష్కారిస్తామని హామీ ఇవ్వడంతో విధులకు హాజరయ్యామన్నారు. అయినా నేటికి తమకు ఉద్యోగభద్రత, జీతాల పెంపు, డిఎస్‌సి నుండి మా పోస్టులు మినహాయింపు చేయలేదన్నారు. శాంతియుతంగా తాము చేసిన 6రోజుల నిరసనకు జీతం కట్‌చేశారని వాపోయారు. నవంబర్ 25న ప్రజావేదిక వద్ద సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లను కలవటానికి వెళ్ళగా అక్కడ గిరిజన గురుకుల సెక్రటరి సదా భార్గవి తమ సమస్యలపై 3 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. గిరిజన గురుకుల పాఠశాలల్లోని ఏ విద్యాసంస్థలోగానీ, గురుకుల వ్యవస్థల్లోకానీ లేని ఔట్‌సోర్సింగ్ టీచింగ్ చేస్తున్న మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని గిరిజన గురుకుల టీచర్లు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నా మన్నారు. ఈ సందర్భంగా ఏపిటిడబ్ల్యుఆర్ఇఐ స్కూల్ ఔట్‌సోర్సింగ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె మల్లిఖార్జున నాయక్ మాట్లాడుతూ కుటుంబ పోషణకు చాలీ చాలనీ తక్కువ జీతంతోనే పనిచేస్తున్న తాము గురుకులం రూపొందించే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నామని అయినా గత పది సంవత్సరాల నుండి తమ సమస్యలు తీరడం లేదని ఆవేదన చెందారు. ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్‌సి నుండి ఇప్పటికే పనిచేస్తున్న ట్రైబల్ గురుకులంలో పనిచేస్తున్న 1143 మంది ఔట్‌సోర్సింగ్ టీచర్లను మినహాయించాలని, ఈ నోటిఫికేషన్లోనే తమను క్రమబద్ధీకరించాలని, 2022 లేదా 2015 పిఆర్‌సి తమకు అమలు చేయాలని, ఔట్‌సోర్సింగ్ నుండి తమను కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లుగా మార్చాలని తదితర సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రభుత్వ పెద్దలు సహృదయంతో ఆలోచించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ట్రెజరర్ చింతా నాగేశ్వరరావు, పలువురు యూనియన్ నేతలు ఎస్ పరమేష్, ఎ తార, మహదాబి, పీటర్‌పాల్, రమణ, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, బ్రహ్మానాయక్, షకీరా, బ్రహ్మయ్య, రవికుమాం పలువురు యూనియన్ నేతలు, పలువురు గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ టీచర్లు పాల్గొన్నారు.



## సినీఫక్కీలో దోపిడీకి యత్నించిన నిందితుల ముఠా అరెస్ట్



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న మహేశ్వరం డిసిపి సునీతారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎసిపి కెపివి రాజు, పోలీస్ సిబ్బంది

### మూడు రూ.కోట్లు డిమాండ్.. రూ.20 లక్షలకు రాజీ

**ఇబ్రహీంపట్నం, నవంబరు 29, ప్రభాతవార్త :** ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 21న ఓ బట్టల వ్యాపారిని సినీ ఫక్కీలో కిడ్నాప్ చేసి దోపిడీకి యత్నించిన నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. శుక్రవారం ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మహేశ్వరం డిసిపి సునీతా రెడ్డి వివరాలు వెల్లడించారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం ప్రధాన నిందితుడు కొరివి ధనరాజ్ అలియాస్ అర్జున్ అర్జున్ రెడ్డిది స్వస్థలం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, చర్లపటేల్ గూడ కాగా ప్రస్తుతం హయత్ నగర్ మండలం వైదేహి నగర్ లో ఓ అపార్ట్మెంట్ లో నివాసముంటున్నాడు. ఎంబిబిఎస్ చదువు మధ్యలో వదిలేసి కొన్ని రోజులు ఇబ్రహీంపట్నంలో పలు ఆసుపత్రుల్లో ప్రాక్టీస్ చేసినట్లు చెప్పారు. ఆ తర్వాత రియల్ వ్యాపారం చేస్తూ తన కుటుంబ ఆస్తులను అమ్ముకొని విలాసవంతమైన ఖరీదైన జీవితానికి అలవాటుపడి ఈజీగా డబ్బులు సంపాదించాలానే దురుద్దేశంతో హనీ ట్రాప్ కు స్కెచ్ వేశాడు. ఒక ఫోన్ చేస్తే 30వేలు..రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఉద్యోగం ఇస్తానని స్పాలో పరిచయమైన సికింద్రాబాద్, మోలాలిలో నివాసం ఉండే ఒక బ్యూటీ షియన్ మక్కల భవనితో ఇబ్రహీంపట్నానికి చెందిన బట్టల వ్యాపారి రచ్చ నారాయణకు ఫోన్ చేయిం చాడు.

అధిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బొంగుళూరు వద్ద ఉన్న మెట్రో సిటీ లో ప్లాట్స్ ఉన్నాయని నమ్మించేవిధంగా ఫోన్ చేయించాడు. ఈ నెల 23న రచ్చ నారాయణ, అతని డ్రైవర్ ముజీబ్ ను అక్కడికి రప్పించాడు. ప్లాన్ ప్రకారం ఆన్ లైన్ లో కొన్న పోలీస్ యూనిఫాం వేసుకున్న కొరివి ధనరాజ్, డబ్బులు ఇస్తానని చెప్పి వైదేహి నగర్ కి చెందిన శివ కుమార్, కర్ణం గూడా కు చెందిన దేరంగుల శ్రీకాంత్, అనాజ్ పూర్ కు చెందిన సుర్వీ శేఖర్ లతో కలిసి నేరానికి పాల్పడినట్లు తెలిపారు. రచ్చ నారాయణ ప్లాట్లు చూడడానికి రాగానే ముందుగానే దారి మధ్యలో ఉన్న ఈ నలుగురు డ్రైవర్ ముజీబ్ ను బెదిరించి అక్కడి నుండి వెళ్లగొట్టి సత్యనారాయణకు మాస్క్ కప్పి కారులో ఇబ్రహీంపట్నం చుట్టూ ప్రక్కల ప్రాంతాల్లో తిప్పుతూ గన్ పెట్టి నువ్వు అమ్మాయిలతో ఉన్న ఫోటోల తమ వద్ద ఉన్నాయని అవి పబ్లిక్‌లో పెడతామని బ్లాక్ మెయిల్ చేసి బెదిరించి ముందుగా రూ.3 కోట్ల డిమాండ్ చేశారు.

తన వద్ద డబ్బు లేదని అనగా రూ. కోటి ఇవ్వాలని డిమాండ్ చేశారు అవి కూడా లేవనగా,

ఆ తర్వాత ముందుగానే రచ్చ నారాయణ పేరుపై తీసుకున్న నాలుగు వంద రూపాయలు నాన్ జ్యుడీషియల్ బాండ్ పేపర్లపై రూ.20 లక్షలు రెండు రోజుల్లో ఇస్తానని వ్రాయించుకొని సంతకాలు తీసుకున్నారు.

తరువాత ఔటర్ సమీపంలో వదిలేశారు. రచ్చ నారాయణ ఆదిబట్ల పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 21న ఫిర్యాదు చేయడంతో నిందితులను అరెస్ట్ చేశారు.

నిందితుల నుండి ఏడు సెల్‌ఫోన్లు, పోలీస్ యూనిఫాం, పిస్టల్, కత్తి, పోలీస్ బూట్లు, నాన్ జ్యుడీషల్ బాండ్ పేపర్లను స్వాధీనం చేసుకున్నారు.

## రాజకీయ శరణార్థిగా గుర్తించాలని అమెరికాకు ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో మొదటి నిందితుడుగా వుండి ఎనిమిది నెలలకు పైగా పరారీలో వుంటూ అమెరికాలో తలదాచుకున్న ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు తెలంగాణ ప్రభుత్వానికి గట్టి షాక్ ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తనను అన్యాయంగా ఇరికించి వేధించాలని ప్రభుత్వం కుట్ర పన్నుతున్నందున రాజకీయ శరణార్థిగా గుర్తించి, అమెరికాలో శాశ్వతంగా వుండేందుకు అనుమతిం చాలని అమెరికా ప్రభుత్వానికి ఆయన లేఖ రాశారు. ఇది ఇప్పుడు తెలంగాణ పోలీసు శాఖలో దుమారం రేపుతోంది. గత మార్చి నెలలో ఫోన్ ట్యాపింగ్ వెలుగు చూ డగా అంతకు నెల రోజుల ముందుగా అంటే ఫిబ్రవరి నెలలోనే ప్రభాకర్ రావు అమెరికాకు పారిపోవడం తెలిసిందే. అప్పటి నుంచి ఆయనను భారత్ రప్పించేందుకు పోలీసు శాఖ అనేక రకాలుగా ప్రయత్నిస్తుండడం విదితమే. అయితే ప్రభాకర్ రావు భారత్ రాకుండా నాంపల్లి కోర్టులో పలు రకాల పిటిషన్లను దాఖలు చేసి విచారణకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్నారు.

ప్రభాకర్ రావును భారత్ రప్పించేందుకు పోలీసు శాఖ ఇంటర్ పోల్‌ను ఆశ్రయించి రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయిం చేందుకు ప్రయత్నాలు చేస్తుండగా ఈ ప్రక్రియ తుది దశలో వుంది. ఇదే సమయంలో ప్రభాకర్ రావుపై నాంపల్లి కోర్టు అరెస్టు వారంట్ కూడా జారీ చేసింది. ఓవైపు ప్రభాకర్ రావును భారత్ రప్పించేందుకు పోలీసు శాఖ ప్రయత్నాలు చేస్తుండగా ఆయన పాస్‌పోర్టును విదేశాంత శాఖ రద్దు చేసింది. సరిగ్గా ఇదే సమయంలో ప్రభాకర్ రావు అమెరికాలోని తన బంధువుల సహకారంతో గ్రీన్ కార్డుకు దరఖాస్తు చేసినట్లు వార్తలు రాగా వీటిని పోలీసు అధికారులు ధృవీకరించలేదు. మరోవైపు తాజాగా ప్ర భా కర్ రావు అమెరికాకు లేఖ రాస్తూ తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలని వేడుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తాను అమాయకుడినని,

తెలంగాణ సర్కారు తనను అన్యాయంగా ఇరికించి వేధిస్తోందని ఆయన తన లేఖలో వెల్లడించారు. తాను ఫ్లోరిడాలోని తన కుమారుడి వద్ద వుం టున్నానని, క్యాన్సర్ వ్యాధితో తాను తీ వ్రంగా ఇబ్బంది పడుతున్నానని ఆయన తన లేఖలో వివరించారు. అయితే ఇందులో నిజం ఏమిటన్నది తమకు తెలియదని పోలీసు అధికారులు చెబుతున్నారు.

30-11Pg5.qxd:30-11Pg5.qxd 1/1/02 5:41 AM Page 1



# ఇంకా కొలిక్కిరాని 'మహా' సీఎం ఎంపిక



## షిండే అలక! సొంతూరికి పయనం..

### మహాయుతి శాసన సభాపక్ష భేటీ రద్దు

**ముంబయి, నవంబరు 29:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవిపై ఇప్పటికీ పీటముడి వీడలేదు. ఢిల్లీలో అత్యవసరంగా కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన ముగ్గురునేతలు ఎవరికి వారు ముభావంగా ఉన్నారు. ఢిల్లీలో ఫడ్నవిస్, ఏక్‌నాథ్‌షిండే, అజిత్‌పవార్‌లు హోంమంత్రితో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఆతర్వాత ఎటూ తేలకపోవడంతో ఒకటిరెండురోజుల్లోనే స్పష్టత వస్తుందని, సీఎం అభ్యర్థి ఖరారవుతారని అందరూ పేర్కొంటున్నారు. అయితే షిండే మాత్రం అలకబూనినట్లు స్పష్టం అవుతోంది. ఢిల్లీనుంచి రాగానే జరగాల్సిన మహాయుతి శాసనసభా పక్ష సమావేశం రద్దయింది. తిరిగి ఆదివారం నిర్వహించాలని నిర్ణయించారు. అంతేకాకుండా సీఎం ఏక్‌నాథ్‌షిండే తన స్వగ్రామానికి బయలుదేరి వెళ్లిపోయారు. సతారా జిల్లాలో జావాలి తాలూకాలోని దారే గ్రామం షిండే స్వగ్రామం. ఇక సీఎం పదవి ఎటూ తేలకపోవడంతో అసహనం కూడా కేడర్‌లో పెరుగుతోంది. ఎన్నికైన ప్రజాప్రతినిధులు, ఆశావహుల్లో కూడా మరింత నిరాశా నిస్పృహలు పెరిగిపోయాయి. శుక్రవారం నిర్వహిస్తామని ఢిల్లీలో చెప్పిన షిండే ముంబయికి చేరుకునేసరికి సమీకరణాలు మారిపోయాయి. దీనితో శాసనసభా పక్ష సమావేశం రద్దుచేసారు. ఢిల్లీ నుంచి వచ్చిన తర్వాత కూడా షిండే ముఖ్యమంత్రి పదవి ఎంపికలో తానేమీ అడ్డంకిని కాబోనని, ప్రధానిమోడీ, కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఎలా చెపితే అలా నడుచుకుంటానని చెపుతూ వచ్చారు. అదే పంథాలో కొనసాగుతున్నారు. షిండేస్థానంలో బిజెపి నాయకుడు ఫడ్నవిస్ అవుతారని, ఎందుకంటే ఎక్కువ సీట్లు సాధించడంతో ఆపార్టీ నాయకుడే సీఎం కావాలని చెపుతున్నారు. శివసేనలో కూడా బిజెపి ఆఫర్‌చేస్తే షిండే డిప్యూటిసిఎం పదవి కూడాచేపడతారని చెపుతున్నారు. సేనలోనే రెండో గ్రూపు ఎట్టిపరిస్థితుల్లోను నంబర్‌టూ స్థానాన్ని అంగీకరించబోమని, రెండున్నరేళ్లకుపైగా సీఎం చేసి సమర్థవంతమైన నాయకుడిగా పేరు తెచ్చుకున్న తమ నాయకుడిని నంబర్‌టూలో చూడలేమని ఆయన విధేయులు చెప్పుకొస్తున్నారు. బిజెపి తన శాసనసభా పక్ష నాయకుడిని ఎన్నుకున్న తర్వాత ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తామని చెపుతున్నారు. ఢిల్లీ ట్రిప్‌లో షిండే అమిత్‌షాను కలిసి తదుపరి ప్రభుత్వం ఏర్పాటు ప్రకియపై చర్చలు జరిపారు. ఆయనతోపాటే డిప్యూటీలు ఫడ్నవిస్, అజిత్‌పవార్‌లు కూడా అమిత్‌షాను కలిసి తమతమ అభిప్రాయాలను వివరించారు. అక్కడే బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాను కూడా కలిసి చర్చలు జరిపారు. చర్చలు ఫలప్రదంగా ముగిసాయని ముగ్గురు నేతలు వివరించడం గమనార్హం.



# బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ కష్ణదాస్ బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్

**ఢాకా, నవంబరు 29:** ఇస్కాన్‌కు చెందిన ప్రచారకర్త చిన్మయ్ కృష్ణదాస్ బంగ్లాదేశ్‌లో అరెస్టు అయిన కేసులో అక్కడి పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఇందులో భాగంగా ఆయన బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఆయనతోపాటు ఇస్కాన్‌తో సంబంధమున్న మరో 17 మందికి చెందిన బ్యాంకు ఖాతాలకు సంబంధించిన లావాదేవీలను నెల రోజులపాటు నిలిపివేయనున్నట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో భాగంగా బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.

ఈ మేరకు బంగ్లాదేశ్ బ్యాంక్ ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ (బిఎఫ్ఐయు) వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. 17 మంది వ్యక్తులు చేస్తున్న వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన బ్యాంకు ఖాతాల సమాచారం, లావాదేవీల వివరాలను బ్యాంకులు మూడు రోజుల్లోగా తమకు పంపాలని బిఎఫ్ఐయు కోరింది.

అక్టోబరు 25న బంగ్లాదేశ్‌లోని ఢాకాలో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్న కృష్ణదాస్ ఆ దేశ జెండాను అగౌరవపరిచారని ఆరోపణలు వస్తున్నాయి. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీకి చెందిన నేత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అదే నెల 30న కృష్ణదాస్‌తోపాట9ఉ 18 మందిపై కేసు నమోదు చేశారు. ఢాకా అంతర్జాతీయ విమానాశ్రయంలో సోమవారం కృష్ణదాస్‌ను అరెస్టు చేశారు.

ఈ నేపథ్యంలో చెలరేగిన ఘర్షణల్లో ఓ న్యాయవాది ప్రాణాలు కోల్పోయారు. దీంతో అంతర్జాతీయ శ్రీకృష్ణ సమాజం (ఇస్కాన్) కార్యకలాపాలపై నిషేధం విధించాలని ఓ న్యాయవాది పిటిషన్ వేయగా బంగ్లాదేశ్ హైకోర్టు దానిని కొట్టివేసింది.

# పోలింగ్ ముగిసాక ఓటింగ్ శాతం ఎలా పెరిగింది?




## 76 లక్షల ఓట్లు ఒక్కగంటలోనే వేయడం సాధ్యమా?

### కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసిన కాంగ్రెస్ ప్రతినిధి బృందం

**న్యూఢిల్లీ, నవంబరు 29:** మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లోజరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌పై ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ అనుమానాలు వ్యక్తం చేస్తోంది. పోలింగ్‌ముగిసిన తర్వాత ఒక్కసారిగా ఏడుశాతం పోలింగ్ ఎలా పెరిగిందని అనుమానం వ్యక్తం చేసింది. తమ అనుమానాలు స్పష్టం చేస్తూ మొత్తం 12 పేజీల డాక్యుమెంట్‌ను కాంగ్రెస్ అగ్రనేతలు ఎన్నికల కమిషన్‌కు అందించారు. మాజీ చీఫ్ ఎన్నికల కమిషనర్ ఎస్‌వై ఖురేషి వ్యక్తం చేసిన అనుమానాలు కూడా నివృత్తి చేయాలని కోరారు. ఏకపక్షంగా ఓటర్ల తొలగింపు జరిగిందని, వెనువెంటనే ప్రతి నియోజకవర్గంలో 10వేల ఓటర్లను చేర్చారని, రెండో అంశం ఓటింగ్ శాతం అనుకోకుండా హటాత్తుగా అనూహ్యంగా ఎలా పెరుగుతుందని ప్రశ్నలు వేసారు. ఎన్నికల సంఘం ఈ ఓటర్ల అవకతవకలపై విచారణ జరిపించాలని కోరారు. మహావికాస్ అగాఢి సానుభూతిపరుల ఓట్లను తొలగించి ఆ ఖాళీలో బిజెపి తరపున ఓట్లు చేర్పించారని అనుమానం వ్యక్తం చేసారు. మహాయుతి ఓటర్లు పెరగడంతోనే ఈ విజయం సాధ్యం అయిందని అన్నారు. ఈ అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఏకపక్షంగా ఓటర్ల చేర్పు, మార్పులు, ఓట్ల తొలగింపులపై విచారణ జరగాలని, అలాగే ఒక్కసారిగా 47 లక్షలమంది ఓటర్లుపెరిగారని, జులై 2024నుంచి నవంబరు 2024 మధ్య కాలంలో భారీ మొత్తంలో ఓటర్ల తొలగింపు, అలాగే మహాయుతికి అనుకూలంగా ఓట్ల చేర్పు జరిగిందని కాంగ్రెస్ ఆరోపించింది. రాష్ట్రంలో మొత్తం 50 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సగటున 50వేల మంది ఓటర్లుపెరిగారని, అధికార కూటమి ఎత్తుగడలకు అనుగుణంగానే ఈ ఓటర్లచేర్పు జరిగిందని అందువల్లనే మహాయుతి 47 స్థానాలనుంచి భారీవిజయం సాధించ గలిగిందని కాంగ్రెస్ ఆరోపించింది. తుల్జాపూర్ స్థానంలో ఓటర్ల జాబితాలను తారుమారు చేసారని, బోగస్ ఋూధార్ కార్డులను సృష్టించారని, ఫోటోలు, పేర్లు మార్చివేసారని,దీనివల్ల అక్రమ ఓట్లకు తావిచ్చారని ఆరోపించారు. తుల్జాపూర్ స్థానం కాంగ్రెస్ ప్రతినిది మధుకర్‌రావుచవాన్ 1999 నుంచి 2014వరకూ కాంగ్రెస్ వైపే ఉండేదని గుర్తుచేసారు.

ఈసారి బిజెపికి చెందిన రాణాజగత్‌సిన్హ పాటిల్ 37 వేల ఓట్ల తేడాతో గెలిచారని, బిజెపి గతంలో ఎన్నడూ ఈ సీటును గెలవలేదని అన్నారు. అలాగే ఎన్నికల్లో పోలింగ్‌పూర్తిఅయిన ఐదు గంటల సమయానికి 58.22శాతం పోలింగ్‌జరిగిందని చెప్పిన ఈసీ తర్వాత రాత్రి 11.30 గంటలకు 65.2శాతం నమోదయిందని వెల్లడించిందని గుర్తుచేసారు. ఆ తర్వాత చివరకు 66.5శాతం నమోదయినట్లు ప్రకటించారు. అదికూడా ఓట్లలెక్కింపునకు కొద్ది గంటలముందు మాత్రమే జరిగిందని ఆరోపించారు. 70 లక్షల ఓట్లు చివరి గంట సమయంలో పోల్ అయ్యాయనంటే నమ్మశక్యం కాదని కాంగ్రెస్ ఆరోపించింది. ఓటరుకు సగటున రెండునిమిషాలు తీసుకున్నా 76 లక్షల మంది ఓటర్లు ఒకే గంటలో ఎలా పోల్ చేస్తారని ప్రశ్నలు కుమ్మరించింది. ఈ అవకతవకలు, లోపాల దృష్ట్యానే మహారాష్ట్ర ఎన్నికలపై అనేక అనుమానాలున్నాయని, వీటిపై సమగ్ర విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషనర్‌ను కలిసి విజ్ఞప్తి చేసింది. అయితే గతంలో హర్యానా ఎన్నికలపై ఇచ్చిన ఫిర్యాదుపై ఈసీ స్పందించింది.

ఇవన్నీ నిరాధార ఆరోపణలని, ఎన్నికల ఫలితాలు ప్రతికూలంగా రావడంతోనే అనవసర అనుమానాలు వస్తున్నా యని, రాజకీయ పార్టీలు కొన్ని నిరాధార ఆరో పణలు చేసి సంచలనాలు సృష్టించేందుకు తాపత్రయ పడుతున్నాయని ఆరోపించింది. ఎన్నికల్లో ఇకపై ఈవీఎంలు వద్దని బ్యాలట్ పత్రాల ద్వారానే ఎన్నికలు నిర్వహించాలని పట్టు బట్టిన కాంగ్రెస్‌కు ఎన్నికల సంఘం ఈ వాదనలన్నింటినీ తోసిపుచ్చింది.

# డొనాల్డ్ ట్రంప్‌కు ప్రాణహాని..రష్యా ప్రెసిడెంట్ పుతిన్



**వాషింగ్టన్, నవంబరు 29:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో అగ్రరాజ్యానికి కాబోయే అధ్యక్షుడిపై రష్యాఅధినేత వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసలు కురిపించారు. ఆయన తెలివైన రాజకీయనేత అని అన్నారు.అయితే, ఇటీవల ఆయనపై జరిగిన హత్యాయత్నాలు దిగ్భ్రాంతి కలిగించాయన్న పుతిన్ ప్రస్తుతం ట్రంప్ ప్రాణాలకు రక్షణ లేదంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.

కజకిస్థాన్‌లో జరిగిన ఓ సదస్సులో పాల్గొన్న రష్యా అధినేత మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా అమెరికా ప్రచారంలో జరిగిన ఘటనలను గుర్తుచేసుకున్నారు. 'అమెరికా చరిత్రలోనే ఈసారి దురదృష్టకర ఘటనలు చోటుచేసుకున్నాయి. ఎన్నికల్లో ట్రంప్‌పై పోరాడేందుకు కొందరు అనాగరిక పద్ధతులు పాటించారు. ఆయన కుటుంబాన్ని, పిల్లలను లక్ష్యంగా చేసుకొని రాజకీయ ప్రత్యర్థులు విమర్శలు గుప్పించడం దిగ్భ్రాంతి కలిగించింది ఒకటికంటే ఎక్కువసార్లు ఆయనపై హత్యాయత్నాలు జరగడం విచారకరం. నా ఆలోచన ప్రకారం.. ఇప్పుడు ట్రంప్ ఏమాత్రం సురక్షితంగా లేరు. అయితే ఆయన తెలివైన వ్యక్తి. ముప్పును అర్థం చేసుకుని జాగ్రత్తగా ఉంటారని విశ్వసిస్తున్నా' అని పుతిన్ తెలిపారు.

ఈ సందర్భంగా ఇటీవల దీర్ఘశ్రేణి క్షిపణులను ప్రయోగించేందుకు ఉక్రెయిన్‌కు అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఇచ్చిన అనుమతుపై పుతిన్ తీవ్రంగా స్పందించారు. ఇది ఉద్రికత్తలను మరింత పెంచే నిర్ణయమని ఆగ్రహించారు. ట్రంప్ అధికారంలోకి వచ్చాక దీనికి పరిష్కారం కనుగొంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు. చర్చలకు మాస్కో సిద్ధంగా ఉందన్నారు.

ఉక్రెయిన్‌కు తాము అందిస్తున్న దీర్ఘశ్రేణి క్షిపణులను (ఆర్మీ టాక్టికల్ మిస్సైల్ సిస్టమ్) రష్యా భూభాగంపై దాడికి వినియోగించుకునేందుకు అనుమతిస్తున్నట్లు బైడెన్ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. దీన్ని మాస్కో తీవ్రంగా ఖండించింది. తమ దేశంపైకి క్షిపణులు వస్తే తగిన విధంగా బదులిస్తామని హెచ్చరించింది. అన్నట్లుగానే ఇటీవల కీవ్‌పై రష్యా సేనలు దూకుడు పెంచాయి.క్షిపణులతో విరుచుకుపడుతున్నాయి. దీంతో ఉద్రికత్తలు మరింత తీవ్రమయ్యాయి.



## బ్యాలట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలి

### ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూప్రసాద్‌యాదవ్

**న్యూఢిల్లీ, నవంబరు 29:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఇవిఎం)ల ద్వారా ఎన్నికలు నిర్వహించం వల్ల అవకతవకలు చోటుచేసుకున్నాయని, ఇవిఎంలను ట్యాంపరింగ్ చేయవచ్చనేది రుజువు కూడా అయ్యిందని ఆర్‌జెడి చీఫ్, కేంద్ర మాజీ మంత్రి లాలూప్రసాద్ యాదవ్ అన్నారు. ఇవిఎంల ద్వారా ఎన్నికల నిర్వహణను తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని చెప్పారు. ఇవిఎంలకు బదులుగా మునుపటిలా బ్యాలట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని లూలూప్రసాద్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన బ్యాలట్‌తో ఎన్నికలు నిర్వహిస్తే పారదర్శకత ఉంటుందన్నారు.అదేవిధంగా వచ్చే యేడాది జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జెడి ఘనవిజయంసాధిస్తుందని ధీమావ్యక్తం చేశారు.

# అంతర్గత లోపాల వల్లనే కాంగ్రెస్ ఓటమి

### కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో దిగ్గజనేతల అభిప్రాయం

**న్యూఢిల్లీ, నవంబరు 29:** మహారాష్ట్ర, హర్యానాల్లో ఎదురయిన ఘోర ఓటమిని విశ్లేషించుకున్న కాంగ్రెస్ అగ్రనేతలు అంతర్గతంగా వచ్చిన లోపాలే కారణమని తేల్చారు. ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అధ్యక్షతన జరిగిన వర్కింగ్‌కమిటీ సమావేశంలో నేతల్లో నెలకొన్న ఐక్యత, అంతర్గత కుమ్ములాటలు, ఒకరిపై ఒకరువిమర్శలు చేసుకోవడంవల్లనే ఓటమి ఎదురయిందని ఇలా అయితే ఎన్నికల్లో ఎలా సమైక్యంగా పనిచేస్తామని నేతలు సమావేశంలో ప్రశ్నలు లేవనెత్తారు. అసెంబ్లీ ఎన్నికల్లో అంచనాలను అందుకోలేని రీతిలో ఉన్న పనితీరే పార్టీకి పెద్ద సవాల్‌గా మారుతోందన్నారు. పార్టీలో ఐక్యత లేకపోవడం, ఒకరిపై ఒకరు విమర్శలుచేసుకోవడంవంటివి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాయని ఈ విషయంలోనే కఠిన క్రమశిక్షణ అవసరమని అన్నారు. కలిసికట్టుగా పోరాడకుండా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటుంటే ప్రత్యర్థులను ఎలా ఓడించగలమని అన్నారు. కఠిన నిర్ణయాలు తీసుకోవడం అవసరమన్న ఖర్గే ఈ ఫలితాలనుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. పార్టీలోక్రమశిక్షణ ఎంతోముఖ్యమని, ఎట్టి పరిస్థితుల్లో అందరం ఐక్యంగా ఉండాలని,అదే మన ఆయుధమని, పార్టీ విజయమే తమ గెలుపు అని ప్రతి ఒక్కరూ భావించాలని, పార్టీ బలంపైనా మనశక్తి పెరుగుతుందని భావించాలని ఖర్గే సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పనితీరుతో నూతనోత్సాహంతో పునరాగమనంచేసింది. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాత్రం పార్టీ ఆశించినట్లుగా లేవు. ఇండియా కూటమి పార్టీలునాలుగు రాష్ట్రాలకు గాను రెండు రాష్ట్రాల్లోప్రభుత్వాలను ఏర్పాటుచేసాయని కానీ మన పనితీరు ఆశించిన విదంగా లేదని ఇదిభవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారుతుందని అన్నారు. పార్టీని పరిస్థితులకు అనుగుణంగా మార్చాలని, అందుకు నేతలంతా మరింత కష్టపడాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఏడాదిముందునుంచే సిద్ధం కావాలని, ఓటర్ల జాబితాలను పరిశీలించాలని, ఈవీఎం ఎన్నికల ప్రక్రియను అనుమానాస్పదంగా మార్చాయని, ఎన్నికలు స్వేచ్ఛగా నిష్పాక్షికంగా జరిగేలా ఈసీ వ్యవహరించాలని లోక్‌సభ ఎన్నికల్లో ఎంవిఎ సాధించిన ఫలితాల తర్వాత అసెంబ్లీ ఎ న్నికల్లో ఫలితాలు చూసిన విశ్లేషకులు సందిగ్ధంలో ఉన్నారన్నారు. ఎన్నికలకు వ్యూహాలు ముందే రూపొందించాలని, ప్రచారం మెరుగుపరిచేందుకు తప్పుడు సమాచారం ఎదుర్కొనేందుకు మెరుగైన మార్గాలను అభివృద్ధిచేసుకోవాలని, దేశవ్యా ప్తంగా ప్రజల అజెండాను అమలుచేసేందుకు కాంగ్రెస్ అధికారంలోకి రావడం చాలాముఖ్య మన్నారు. లోక్‌సభ ఎ న్నికల్లో మంచి ఫలితాలు సాధించిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలు మాకు ఎంతోనిరాశ కలిగించా యన్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు క్షేత్ర స్థాయి నుంచి ఏఐసిసి వరకూ మార్పులు తీసుకు రావాలని ఖర్గే సూచించారు.

# టార్చ్‌ర్యాలీలో ఎగిసిపడిన మంటలు

## 30 మందికి గాయాలు



**భోపాల్, నవంబరు 29:** పదిహేనేళ్లక్రితం నిషేధిత సిమి సభ్యులచేతిలో హత్యకు గురయిన ముగ్గురు అమరవీరుల సంస్మరణార్థం నిర్వహించిన జ్యోతిర్యాలీ 30 మందిని గాయపరిచింది. ప్రతి ఏటా నవంబరు 28వ తేదీ ఈ ముగ్గురుయువకుల సంస్మరణార్థం వారికి నివాళులర్పిస్తూ ఆ ప్రాంత వాసులు ర్యాలీలు నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా నిర్వహించిన ర్యాలీలో ముగింపు దశకు వచ్చేసరికి వికటించి 30మందికికాలిన గాయాలయ్యాయి. మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వాలో ఈసంఘటన చోటుచేసుకుంది. టార్చ్ ర్యాలీ నగరంలోని క్లౌ టవర్ వద్దముగుస్తుంది. ఈ టార్చ్‌లన్నింటినీ నీటితో నింపిన ఒక ట్యాంక్‌లో పడేస్తారు. ముగింపు సమయంలోనే ఏర్పడిన తొక్కిసలాట అయితేనేమి కోలాహలం అయితేనేమి మంటలు ఎగిసపడి 30 మందిని గాయపరిచాయి. నీళ్లనింపిన కంటైనర్‌లో వీటిని ఉంచి మంటలను ఆర్పివేస్తారు. ఈతరుణంలోనే మంటలు ఒక్కసారిగా ఎగిసిపడ్డాయి. ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలకు వెనువెంటనే మంటలు తాకాయి. 30 మందిలో మహిళలు,చిన్నారులు కూడా ఉన్నారు. వీరందరిని జిల్లాఆసుపత్రికి తరలించామని, 18మందికి చికిత్సచేసి డిశ్చార్జి చేసినట్లు ఎస్పీ రాయ్ తెలిపారు.మిగిలిన 12మందికి కూడా చికిత్స జరుగుతోందని, వీరికిప్రాణాపాయం లేదని ప్రస్తుతం నిలకడగానే ఉందన్నారు. హైదరాబాద్ బిజెపి ఎమ్మెల్యే టి.రాజా ర్యాలీ ప్రారంభంలో కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. 26/11 ముంబయి దాడుల మృతులకు సంతాపసూచకంగా నివాళులు కూడా అర్పించారు.



## మహిళలను కించపరిస్తే రూ.500 జరిమానా

### మహారాష్ట్రలోని సౌందాలా గ్రామంలో పంచాయతీ తీర్మానం

**ముంబయి, నవంబరు 29:** ఆగ్రామంలో ఎవరైనా సరే మహిళలపట్ల అసభ్యపదజాలం ఉపయోగించినా అసభ్యకర వైఖరిని ప్రదర్శించినా 500 రూపాయలు జరిమానా విధిస్తారు. మహారాష్ట్రలోని సౌందల గ్రామంలో గ్రామసర్పంచ్ తీసుకున్న నిర్ణయాన్ని ఇపుడు గ్రామంలో అందరూ వేయినోళ్ల కొనియాడుతున్నారు. అహల్యనగర్ జిల్లాలోని నేవాసా తహసీల్‌లో ఉన్న ఈగ్రామం ముందురోజు గ్రామసభ నిర్వహించి తీర్మానాన్ని ఆమోదించింది. మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించేవిధంగా ఉండాలని, హుందాగా వ్యవహరించాలని, వారి హుందాతనాన్ని అగౌరవ పరిచినా ఎవ్వరైనా సరే వారికి 500 రూపాయలు జరిమానా విదించాలనినిర్ణయించినట్లు సర్పంచ్ శరద్ అర్గాడే వెల్లడించారు. మన తల్లులు, సోదరీలపట్ల అసభ్యపదజాలం కట్టడిచేసేందుకు ఈనిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ముంబయికి 300 కిలోమీటర్ల దూరంలో ఈగ్రామం ఉంది. ఎవరు ఇలా అగౌరవ పరిచినాసరే వారు ముందు తమ ఇంట్లో కూడా మహిళలు ఉన్నారన్నది గుర్తుంచుకోవాలని ఇలాంటి పదజాలాన్ని తాము నిషేధి స్తున్నామని, ఎవరు అతిక్రమించి అసభ్యపదాలు వాడినా రూ.500జరిమానా విధిస్తారన్నారు.

# రెండో త్రైమాసికంలో తగ్గిన ఆర్థికవృద్ధి



## జులై-సెప్టెంబరు మధ్య కాలంలో 5.4% నమోదు

**న్యూఢిల్లీ,నవంబరు 29:** భారత్ ఆర్థికవృద్ధి జులై సెప్టెంబరు త్రైమాసికంలో స్వల్పంగా తగ్గింది. రెండేళ్ల కనిష్టానికి నమోదయినట్లు కేంద్రం ప్రకటించింది. 5.4శాతంమాత్రమే ఉందని తెలిపింది. గత ఏడాది ఇదే కాలంలో 8.1శాతం నమోదయిన ఆర్థిక వృద్ధి ఒక్కసారిగా తగ్గింది. ఉత్పత్తిరంగం మందగించడంవల్లనే వృద్ధి మందగించిందని ఆర్థికశాఖ వెల్లడించింది. జులై సెప్టెంబరు త్రైమాసికంలోచైనాజిడిపి వృద్ధి కూడా 4.6శాతంగా నమోదయింది. భారత్‌చైనా ఆర్థిక వృద్ధిని అధిగమించడంతో శరవేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా ఇప్పటికీ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. గతంలో 2022 మూడోత్రైమాసికంలో 4.3శాతంగా కనిష్ట వృద్ధిని నమోదు చేసింది. కేంద్ర అర్థగణాంకశాఖ వివరాలప్రకారం స్థూల ఆర్థిక విలువలజోడింపుఎను చూస్తే వ్యవసాయ రంగం 3.5శాతం జులై సెప్టెంబరుత్రైమాసికంలోనమోదుకాగా గత ఏడాది 1.7శాతంనుంచి గణనీయంగా వృద్ధిని నమోదుచేసిందని ఆర్థికవేత్తలుచెపుతున్నారు. ఏప్రిల్‌సెప్టెంబరు మాసాల్లో 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆరుశాతంగా ఉంది. అంతకు ముందు ఏడాది ఇదే కాలంలో కేవలం 8.2శాతం ఆర్థికవృద్ధినమోదయింది. ఈ ఏడాది స్వల్పంగా తగ్గిందని కేంద్ర అర్థగణాంకశాఖ వెల్లడించింది. ఇక ఉత్పత్తిరంగం వృద్ధి 2.2శాతం తగ్గింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో రెండోత్రైమాసికంలోనే ఈ క్షీణత నమోదయింది. ఏడాది క్రితం ఇదే కాలంలో 14.3శాతం వృద్ధి ఉందని, కొంతమేర తగ్గిందని చెపుతున్నారు. ఏప్రిల్ సెప్టెంబరు మధ్యకాలంలో జిడిపి వృద్ధి 8.2 శాతం నుంచి 6శాతానికి తగ్గింది. అయితే మొదటి త్రైమాసికంలో ఆర్థికవృద్ధి మాత్రం 6.7శాతం వద్దనే స్థిరంగా ఉందని ఎన్ఎస్ఒ వెల్లడించింది.

# అరేబియా సముద్రంలో 500 కిలోల డ్రగ్స్ స్వాధీనం

**ముంబయి, నవంబరు 29:** అరేబియా సముద్ర జలాల్లో ఇటీవలికాలంలో భారీ ఎత్తున డ్రగ్స్ పట్టుబడుతున్నాయి. సముద్రజలాల్లో గస్తీనౌకలు పెరగడంతో ఎక్కడికక్కడ స్మగ్లర్ల ఆటకట్టిస్తున్నారు. తాజాగా సముద్రంలో రెండు ఫిషింగ్ బోట్లలో ఏకంగా 500 కిలోల డ్రగ్స్‌ను అక్రమ రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు నౌకాదళం ప్రకటించింది. శుక్రవారం నౌకాదళం ఎక్స్‌లో పోస్టుచేసింది. శ్రీలంకకు చెందిన రెండు ఫిషింగ్ బోట్లలో అక్రమరవాణాచేస్తున్న 500 కిలోల డ్రగ్స్‌ను ఇండియన్ నేవీ సీజ్‌చేసింది. శ్రీలంకనేవీ, ఇన్‌ఫర్మేషన్ ఫ్యూజన్ సెంటర్ ఎప్పటికప్పుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించిన ఇండియన్ నేవీ డ్రగ్స్ అక్రమ రవాణాచేస్తున్న బోట్లను అడ్డగించింది. డ్రగ్స్ ఉన్న బోట్లను గుర్తించడానికి విస్తృత ఏరియల్ సర్వేనిర్వహించామని, డ్రగ్స్ రవాణాచేస్తున్న రెండు బోట్లను అందులో ఉన్న సిబ్బందిని శ్రీలంకకు అప్పగించామని ఇండియన్‌నేవీ ట్వీట్ చేసింది. ఈ ఆపరేషన్‌డ్రగ్స్ రవాణాను అరికట్టడంలో భారత్ శ్రీలంక మధ్య ఉన్న పటిష్ట సంబందాలను మరింత బలోపేతం చేస్తుందని భారతీయ నౌకాదళం వెల్లడించింది. అంతేకాకుండా భారతీయ నౌకాదళం ఒక యుద్ధ నౌకను కూడా రంగంలోకి దించింది. వైమానిక గస్తీతోపాటు జలవనరుల్లో ఈ నౌకలు నిరంతరంగస్తీ తిరుగుతాయి. ప్రస్తుతం ఆపరేషన్‌లో 500 కిలోల వజ్రపురంగులో ఉన్న మత్తు పదార్థాన్ని స్వాధీనంచేసుకున్నారు. అరెస్టుచేసిన వీరందరినీ శ్రీలంక అధికారులకు అప్పగించామని అన్నారు. సముద్రజలాల్లో భద్రతను పెంపొందించి గస్తీని పెంచిన తర్వాత భారత్ నార్కొటిక్స్ బ్యూరో, నౌకాదళం, పోలీసులు సంయుక్త ఆధ్వర్యంలో 11,098 కిలోమీటర్ల మేర నిరంతరం గస్తీ తిరుగుతున్నారు. ఆరు మంత్రిత్వశాఖలపరిధిలో మొత్తం 21 ఏజెన్సీలు సంయుక్తకార్యాచరణ అమలు చేస్తున్నాయి. నౌకాదళం, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, కోస్ట్‌గార్డ్, రాష్ట్ర మెరైన్ పోలీసులు, కస్టమ్స్, బిఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్, పోర్టు అథారిటీలు, ఫిషరీస్ శాఖ తదితర శాఖలు వీటిలో ఉమ్మడి కార్యాచరణను అమలు చేస్తున్నట్లు తెలిపారు.



# ఎన్నికలముందు తొలగించిన ఐఎఎస్‌కు రీపోస్టింగ్



## జార్ఖండ్‌లో సోరెన్ ప్రభుత్వం తక్షణ చర్యలు

**రాంచి, నవంబరు 29:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నికల విధులనుంచి తొలగించిన ఐఎఎస్ అధికారి మంజునాథ్ భజంత్రిని హేమంత్‌సోరెన్‌ప్రభుత్వం రాంచి జిల్లా డిప్యూటి కమిషనర్‌గా నియమించింది. బిజెపి ఫిర్యాదుతో ఆయన్ను ఎన్నికల సంఘం తొలగిస్తూ ఆదేశాలు జారీచేసింది. జెఎంఎం అధినేత హేమంత్‌సోరెన్ ప్రమాణస్వీకారంచేసిన కొన్ని గంటలకే ముందు ఐఎఎస్ అదికారిని పునర్నియమించారు. 2011 బ్యాచ్ ఐఎఎస్ అధికారి రాంచి డిసిగా నియమించారు. ఎన్నికల కోసమని గత సెప్టెంబరు 30వ తేదీ ఆయన్ను డిసిగా నియమించారు. అక్టోబరు 15వ తేదీ ఆయన్ను ఎన్నికల సంఘం తొలగించింది. బిజెపి లీగల్‌సెల్ సిఇఒకు ఫిరాయదుచేయడంతో జార్ఖండ్‌రాష్ట్ర జీవనోపాధి ప్రోత్సాహక సొసైటీ సిఇఒగా మార్చింది. తిరిగి సోరెన్ బాధ్యతలు స్వీకరించిన వెంటనేఐఎఎస్ భజంత్రిని డిప్యూటి కలెక్టర్‌గా మళ్లీ నియమించారు. 2014 ఐఎఎస్ అధికారి అయిన రాంచి ప్రస్తుత డిసి వరుణ్‌రంజన్‌ను జార్ఖండ్ పారిశ్రామిక మౌలికవనరుల అభివృద్ధి సంస్థకు బదిలీచేసారు.అలాగే గనులశాఖ అదనపు కమిషనర్‌గా బాధ్యలు అప్పగించారు. దేవ్‌ఘర్ డిసిగా ఉన్నకాలంలో భజంత్రిపై బిజెపి ఎంపి నిషికాంత్ దూబే,మరో ఎనిమిది మంది ఫిర్యాదులుచేసారు. వీరంతా దేవెయిర్‌పోర్టులోని ఎటిసి గదిలోకి ప్రవేశించి బలవంతంగా తమ ఛార్టర్డ్ విమానం టేకాఫ్‌కు క్లియరెన్సులు తీసుకున్నారని అప్పట్లో ఫిర్యాదులు వచ్చాయి. దీనితో ఇరువురిమధ్య ట్విట్టర్ వార్ కొనసాగింది. ఐఎస్ అధికారిపై నిషికాంత్ దూబే కూడా ఫిర్యాదులు చేసారు. అధికార రహస్యాల చట్టాన్ని దుర్వినియోగంచేసి దేశద్రోహనేరానికి పాల్పడ్డారని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తే జార్ఖండ్‌హైకోర్టు ఈ ఎఫ్ఐఆర్‌ను ఈ ఏడాది ఆగస్టులో కొట్టివేసింది.

## విశాఖపట్నం జివిఎంసి స్థాయి సంఘంలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం

జీవిఎంసి, నవంబర్, 29, ప్రభాతవార్త

నగర మేయర్, స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి. జివిఎంసి పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందని స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని స్థాయి సంఘం సమావేశ మందిరంలో స్థాయి సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాయి సంఘం చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో 117 అంశాలను పొందుపరిచారని, వాటిని స్థాయి సంఘం సభ్యులు చర్చించిన పిదప 04 అంశాలను వాయిదా వేయడమైనదని, మిగిలిన 113 అంశాలను ఆమోదం పొందాయన్నారు. రాత్రి నిరాశ్రయ కేంద్రాలైన టి.ఎస్.ఆర్ కాంప్లెక్స్, భీమ్ నగర్ అంశాలకు సంబంధించి స్థాయి సంఘ సభ్యులు ఆయా నిరాశ్రయ కేంద్రాలను పరిశీలిస్తామని 2 అంశాలను వాయిదా వేసి, ఇంజినీరింగ్ విభాగం, ప్రజారోగ్య విభాగం అభివృద్ధి పనులకు, రెవెన్యూ అంశాలకు సంబంధించి గుత్తలు, ఉద్యోగుల సర్వీసులకు సంబంధించిన అంశాలు ఉన్నాయని వాటిని చర్చించిన పిదప సభ్యులు ఆమోదం తెలిపారని చైర్ పర్సన్ తెలిపారు. ఈ సమావేశంలో జివిఎంసి కార్యదర్శి బి.వి.రమణ, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, డిసిఆర్ ఎస్.శ్రీనివాస్, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఆదినారాయణ, 1,3,4 జోనల్ కమిషనర్లు ప్రేమ ప్రసన్న వాణి, కె.శివప్రసాద్, మల్లయ్య నాయుడు, పిడి-యుసిడి పి.ఎమ్.సత్యవేణి, కార్యనిర్వాహక ఇంజినీర్లు శ్రీధర్, శేఖర్, శాంతిరాజ్,చిరంజీవి, మురళీకృష్ణ, ఎ.ఎమ్.ఒ.హెచ్ లు ఎ.ప్రసాదరావు, అప్పలనాయుడు, డా.ఎ.కిషోర్ పాల్గొన్నారు.

## 30 మంది కారుణ్య నియామకం

### ఉత్తర్వులు అందజేసిన నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



జీవిఎంసి, నవంబర్, 29, ప్రభాతవార్త

మహా విశాఖ నగరపాలక సంస్థలో 30 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులను నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి శుక్రవారం తన కార్యాలయంలో అందించారు. మహా విశాఖ నగరపాలక సంస్థలో విధులు నిర్వహిస్తూ మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు 30 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులను అందించడం జరిగిందని మేయర్ ఈ సందర్భంగా తెలిపారు. ఇందులో ఒక వర్క్ ఇన్స్పెక్టర్, పదిమంది ఆఫీస్ సబార్డినేట్లు, ముగ్గురు పిహెచ్ మేస్త్రిలు, నలుగురు పిహెచ్ వర్కర్లు, 12 మంది మజ్దూర్లు మొత్తంగా 30 మందిని జీవీఎంసీలో నియమిస్తూ ఉత్తర్వులను అందించామని ఆమె అన్నారు. ఈ 30 మంది సంబంధిత విభాగాల్లో వెంటనే విధుల్లో చేరి ఉద్యోగాలను చిత్తశుద్ధితో నిర్వహించి మహావిశాఖ నగరపాలక సంస్థ ద్వారా ప్రజలకు సేవలు అందించాలని వారికి ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పాల్గొన్నారు.

## పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు 97వ వార్డులో సుడిగాలి పర్యటన

పెందుర్తి, నవంబర్, 29, ప్రభాతవార్త



విశాఖపట్నం 97వ వార్డు పరిధిలోగల దుర్గా నగర్ కాలనీ వికలాంగుల కాలనీ కుమ్మరవాని పాలెం నరవాని పాలెం పులగాని పాలెం అయ్యప్ప నగర్ కాలనీలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మరియు 97వ వార్డు కార్పొరేటర్ సేనాపతి వసంత శంకర్రావు తో కలిసి సుడిగాలి పర్యటనలో కాలనీలో ఉన్న రోడ్లు కాలువ పనుల కొరకు ఎస్టిమేషన్ వేయమని అలాగే వార్డులో ఆక్రమణలను గుర్తించి ప్రభుత్వ భూములను కాపాడవలసిందిగా జివిఎంసి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో సేనాపతి సోమశేఖర్ నాయుడు అవగడ్డ అప్పలనాయుడు ఇతరులు పాల్గొన్నారు

## జనవరి 5న విజయవాడలో జరగబోయే ‘ హైందవ శంఖారావం “ బహిరంగ సభను విజయవంతం చేద్దాం- విశ్వహిందూ పరిషత్

గాజువాక, నవంబర్, 29, ప్రభాతవార్త



చినగంట్యాడ అయోధ్య సమావేశ మందిరంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం “హైందవ శంఖారావం “సన్నాహ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విహెచ్పి నేత వీర్రాజు మాట్లాడుతూ హిందూ దేవాలయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. హిందూ దేవాలయాలపై వచ్చిన ఆదాయాన్ని తిరిగి హిందువుల ఆలయ అభివృద్ధికి ఉపయోగించే విధంగా చట్టాలు చేయాలని కోరారు. బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్తు ఆధ్వర్యంలో జనవరి 5న విజయవాడలో జరుగబోయే హైందవ శంఖారావం బారీ బహిరంగ సభకు ప్రజలు అందరూ కుటుంబ సమేతంగా పార్టీలకు అతీతంగా అందరూ రావాలని కోరారు. డిశంబరు ఒకటో తేదీ నుండి పదవ తేదీ వరకూ ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ ఆహ్వానం పలకాలని కోరారు. డిశంబరు 22వ తేదీన గాజువాక లంకా మైదానంలో జరగబోయే హైందవ శంఖారావం సంఘీభావ బహిరంగ సభకి ప్రజలు అందరూ రావాలని కోరారు. కార్యక్రమంలో వివిధ క్షేత్రాల నాయకులు సిరసపల్లి నూకరాజు, కృష్ణ, జగదీష్, వాసు, సంతోష్, రోహిణి, శ్రీనివాస్, రంగ నాయకులు, శేఖర్, మహేష్, సత్యనారాయణ, రాజుసింగ్, జైస్వాల్, చందు తదితరులు పాల్గొన్నారు

## మహనీయుడు జ్యోతిరావు ఫూలే ఆశయాలు కొనసాగిస్తాం

### రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లమాల అప్పారావు



జగదాంబ, నవంబర్, 29, ప్రభాతవార్త

భారతీయ అసాంఘిక వ్యవస్థలను ప్రక్షాళన చేయాలని నవతరానికి స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని దళిత సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లమాల అప్పారావు అన్నారు. కంచరపాలెం దళిత సేన కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలకు మేలు చేయాలన్న ఉద్దేశం తో విప్లవ జ్యోతీ గా అట్టడుగు వర్గాల వెనుకబాటు తనానికి బడుగులు బానిసలుగా ఉండటానికి దోపిడీ, అణిచివేత, వివక్షతను అర్థం చేసుకోవడానికి చదువు లేకపోవడమే కారణం అని అందరికి చదువు ఉండాలనీ భార్య సావిత్రిబాయి పూలే దంపతులు ఎనలేని కృషి చేశారన్నారు. అనిచివేతకు గురవుతున్న కులాలు, ప్రజల పక్షాన పోరాడటమే కాకుండ ఆధిపత్య వర్గాల వితంతువులు పునర్వివాహానికి గొప్ప కృషి చేశారని అలాంటి మహనాయకుడు అడుగుజాడల్లో నడుస్తూ ఆయన చేసినటువంటి త్యాగాలను భవిష్యత్ భావితరాలు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పుచ్చ కామేశ్వరరావు, సిటీ కన్వీనర్ గొల్లమాల మీనా సిటీ సెక్రటరీ పట్నాల ఝాన్సీ, ఉపాధ్యక్షుడు తాటిపూడి సీతారాం, నగర ప్రధాన కార్యదర్శి సిహెచ్ మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నుంచి వ్యర్థాలను నిత్యం సేకరించాలి

### జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ సంపత్ కుమార్

జీవిఎంసి, నవంబర్, 29, ప్రభాతవార్త



ప్రతి వార్డులో నిత్యం ఇంటింటి నుండి వ్యర్థాలను పారిశుధ్య కార్మికులు నిత్యం సేకరించాలని, శానిటరీ కార్యదర్శులు, శానిటరీ ఇన్స్పెక్టర్ వ్యర్థాలు సేకరించే వాహనాలతో వార్డులలో పర్యవేక్షణ జరిపి వీధులు ,కాలనీలు నిత్యం పరిశుభ్రపరచేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఆయన కార్పొరేటర్ ముక్క శ్రావణి తో కలిసి 26వ వార్డులో అక్కయ్య పాలెం, చిన్నూరు, ఎన్.జి.జీ.వోస్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా 26 వార్డు అక్కయ్యపాలెం ,చిన్నూరు, ఎన్.జి.జీ.వోస్ కాలనీ తదితర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పన,పారిశుధ్య సమస్యలు, కాలువ నిర్మాణం,తాగునీటి సమస్యలు పై కార్పొరేటర్ ముక్కా శ్రావణి కమిషనర్ కు వివరించగా.., కమిషనర్ స్పందిస్తూ చిన్నూరు ప్రాంతంలో కాలువల నిర్మాణానికి , ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గాను పలుచోట్ల పబ్లిక్ కుళాయిలను వేసేందుకు, అంగన్వాడి కేంద్రానికి మరమ్మతులు చేపట్టేందుకు ప్రతిపాదనలు చేపట్టాలని, ఎన్.జి.జీ.వోస్ కాలనీలో జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో మరమ్మత్తుల కొరకు విద్యాశాఖకు లేఖను పంపించి సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కార్యనిర్వాహక ఇంజనీర్ గంగాధర్ కు కమిషనర్ ఆదేశించారు. వార్డులో పలుచోట్ల గెడ్డలు, కాలువల్లో అధికంగా ఉన్న వ్యర్థాలను పరిశీలించి సంబంధిత మిషన్లతో, పారిశుధ్య కార్మికులతో వ్యర్థాలను ఎప్పటికప్పుడు వెలికి తీయాలన్నారు, నిత్యం శానిటరీ సిబ్బంది వ్యర్థాలను వెలికితీస్తున్నప్పటికీ కూడా పరిసరాల నివాసితులు కాలువల్లో, గెడ్డల్లో వ్యర్థాలు వేస్తున్నారని కార్పొరేటర్ తెలుపగా ఆయా నివాసితులను గుర్తించి నోటీసులు జారీ చేయాలని, తద్వారా దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజల ఆరోగ్యానికి హాని కలుగుతాయని వారికి అవగాహన పరిచే చర్యలను చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ కు కమిషనర్ ఆదేశించారు. వార్డులో గుర్తించిన బహిరంగ ప్రదేశాలను సంరక్షించాలని, పలుచోట్ల నివాసాలు కొన్ని సంవత్సరాలుగా ఖాళీగా ఉండటంతో అవి అపరిశుభ్ర ప్రదేశాలుగా మారి పరిసరాల నివాసితులకు ఆరోగ్యానికి హాని కలుగుతుందని అచ్చట పరిశుభ్రతా చర్యలు చేపట్టుకునేలా సంబంధిత నివాసితులకు నోటీసులు జారీ చేయాలని ,గుర్తించిన పలు ప్రదేశాలకు ఖాళీ స్థలాల పన్నులను వసూలు చేయాలని , ఎన్.జి.జీ.వోస్ కాలనీలో లేఅవుట్ లో ఓపెన్ స్పేస్ లను వినియోగంలోనికి తీసుకురావాలని , జోన్ లో అన్ని వార్డులలో సచివాలయాల పరిధిలో శానిటరీ సెక్రెటరీలు, ఇన్స్పెక్టర్లు నిత్యం వార్డుల్లో పర్యవేక్షిస్తూ పరిశుభ్రతా చర్యలు చేపట్టేలా పర్యవేక్షణ జరపాలని జోనల్ కమిషనర్ కె. శివ ప్రసాద్ కు కమిషనర్ ఆదేశించారు. అనంతరం చిన్నూరులో మలేరియా ఇన్స్పెక్టర్ సీజనల్ వ్యాధులపై దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను ప్రజల అవగాహన కొరకు నిర్వహిస్తున్న ప్రదర్శనను పరిశీలించి ప్రతి ఇంటికి వెళ్లి దోమలు వృద్ధి పై చేపట్టవలసిన జాగ్రత్తలను వివరించి అవగాహన కల్పించాలని సహాయ వైద్యాధికారి బి.ప్రసాద్ రావుకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ సిహెచ్. మధుసూదన్ రావు, వార్డు అమెనిటీస్ ,శానిటరీ కార్యదర్శులు, వార్డు టిడిపి నాయకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా క్రీడల పోటీలలో విజేతలుగా విశాఖ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు

గాజువాక, నవంబర్, 29, ప్రభాతవార్త




ఆంధ్రా యునివర్సిటీ ఇటీవల నిర్వహించిన అంతర జిల్లా క్రీడల పోటీలలో విశాఖ డిఫెన్స్ అకాడమీ కళాశాల విద్యార్థులు విజేతలగా నిలిచారు. వివిధ ఆటల పోటీలలో విడిఎ డిగ్రీ కాలేజీ లో సెకెండ్ ఇయర్ బి.సి.ఎ చదువుతున్న ఎం.చిన్నా అథ్లెటిక్స్ 5000 మీటర్స్ పురుషుల విభాగం లో రెండువ స్థానంలో నిలిచారు. అలాగే సెకెండ్ ఇయర్ ఏ.ఐ చదువుతున్న ఎన్. ఉమమహేశ్వరీ అథ్లెటిక్స్ 3000 మీటర్స్ (ఎస్సీ) (సెప్టర్ ఛేజ్) స్త్రీల విభాగంలో మూడోవ స్థానంలో నిలిచింది. సెకెండ్ ఇయర్ బి.యస్.సి కంప్యుటర్ చదువుతున్న వి. ఉమ సెకెండ్ ఇయర్ ఏ.ఐ చదువుతున్న పి. అఖిల, సెకెండ్ ఇయర్ ఏ.ఐ ఆయువుతున్న ఎన్. ఉమ మహేశ్వరీ ,సెకెండ్ ఇయర్ బీకామ్ చదువుతున్న వి. శామ్ నుందరి 4%ళ% 400 మీటర్స్ 8లే లో బ్రబ్రాంజ్ మెడల్స్ సాధించిడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ బి .శ్రీనివాసరావు,డి. ఎన్ ఎస్ కృష్ణ కుమార్ విద్యార్థులను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె సీతాలక్ష్మి, బోధన సిబ్బంది, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యులే పార్టీ భవిష్యత్తుకు ఆధారం

ఆనందపురం, నవంబర్, 29, ప్రభాతవార్త



నిస్వార్థంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న సభ్యులే టిడిపి భవిష్యత్తుకు పునాదిరాళ్లు వంటి వారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ చెప్పారు. మండలంలోని తర్లువాడలో శుక్రవారం నిర్వహించిన పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ భీమిలిలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును 92 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారంటే కార్యకర్తలు ఎంత చిత్తశుద్ధితో పార్టీకి పనిచేశారో అర్థమవుతోందన్నారు. దీంతో సీఎం చంద్రబాబు నాయుడు భీమిలి అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పారు. టీడీపీలో సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరి భవిష్యత్తుకు చంద్రబాబు నాయుడు భరోసా కల్పిస్తారని చెప్పారు. భీమిలి నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు చురుగ్గా కొనసాగించి రాష్ట్రంలోనే నంబర్ వన్ చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిఆర్ బి నాయుడు, సీనియర్ నాయకులు తాట్రాజు అప్పారావు, పార్టీ పరిశీలకులు జీవన్, మజ్జి రమేష్ నాయుడు పాల్గొన్నారు.

## నేషనల్ హెచ్ఆర్డి నెట్ ‘లెర్నింగ్ సైకిల్’

జగదాంబ, నవంబర్, 29, ప్రభాతవార్త




నేషనల్ హెచ్ ఆర్ డి నెట్ వర్క్, విశాఖపట్నం చాప్టర్, విశాఖ ద్వారాకానగర్ పబ్లిక్ లైబ్రరీ లో నిర్వహించిన ఉపన్యాస కార్యక్రమంలో ‘లెర్నింగ్ సైకిల్’ అనే అంశం పై విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ జనరల్ మేనేజర్ చాప్టర్ ప్రెసిడెంట్ శ్రీ కె వి రావు ప్రసంగించారు. పలు సంస్థల ప్రతినిధులు, విశ్వవిద్యాలయాల ఆచార్యులు పాల్గొన్నారు. సభకు ఆచార్య నాదెండ్ల సాంబశివరావు అధ్యక్షత వహించి అంశం ప్రాదాన్యత వివరించారు. కె వి రావు మాట్లాడుతూ సంస్థలలో పనిచేసే ఉద్యోగులు ఎప్పటికప్పుడు సంస్థ అభివృద్ధికి తోడ్పడే విషయాలగురించి తెలుసుకుంటూ, తమ నైపుణ్యాలను పెంచుకుంటుండాలన్నారు అదేవిధంగా సంస్థలు కూడా తమ ఉద్యోగుల పని సామర్థ్యం పెంచడం కోసం, వారికి సహకారం అందిస్తూ ముందుకు వెళ్తున్నాయన్నారు కార్యదర్శి వి భాస్కర్ శ్రీనివాస్ అందరికి కృతజ్ఞతలు తెలిపారు

## గవర కార్పొరేషన్ డైరెక్టర్ బుద్దా లక్ష్మీనారాయణకు సన్మానం


గాజువాక, నవంబర్, 29, ప్రభాతవార్త



బీజేపీ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా బిజెపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశం అనంతరం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గవర కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన బిజెపి సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ బుద్దా లక్ష్మీనారాయణ కు గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి కష్టపడి పని చేస్తే తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. గవర కులస్తులు అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని లక్ష్మీ నారాయణ అన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన సియం చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ పుట్టా గంగయ్య నాగేశ్వరరావు మనోహర్ కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వైకుంఠవాసునికి నెయ్యి దీపారాధన

ఆనందపురం, నవంబర్, 29, ప్రభాతవార్త



మండలంలోని గంభీరంలోని హరే కృష్ణ వైకుంఠ మందిరం ప్రాంగణంలో హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ వైకుంఠ వాసునికి నెయ్యి దీపాలతో భక్తులు కొలిచారు. మూడో రోజు కార్యక్రమంలో భాగంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన లక్ష దీపాలను భక్తులు వెలిగించి వైకుంఠ వాసుడను, దామోదర కృష్ణుడుని ఆరాధించారు. నిష్క్రంచిన భక్తదాస ఆకాశ దీపాన్ని ఆవిష్కరించారు.

## మెట్రో ప్రతిపాదనను కూర్మన్నపాలెం వరకు కొనసాగించాలని విఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్‌కు వినతి

గాజువాక, నవంబర్, 29, ప్రభాతవార్త



వి ఎం ఆర్ డి ఎ కార్యాలయములో నూతన చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ని రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు విల్లా రామ్మోహన్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం విశాఖ పార్లమెంటరీ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి కొర్రయి నాగార్జున అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ కార్యనిర్వాహక కార్యదర్శి పీలా వెంకటరమణ కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విశాఖ సిటీ కొమ్మాది నుండి స్టీల్ ప్లాంట్ వరకు మెట్రో ట్రైన్ ని ప్రతిపాదనను లంకెలపాలెం వరకు కొనసాగించాల చర్యలు చేపట్టాలనికోరారు. ప్రతిరోజు 30 వేల మంది ఉద్యోగులు రాకపోకలు నిర్వహిస్తున్నారని దేశంలో వివిధ రాష్ట్రాల నుండి వందలాదిమంది క్యాన్సర్ పేషెంట్లు అగనంపూడి టాటా హోమి బాబా క్యాన్సర్ ఆసుపత్రికి పేషెంట్లు వస్తున్నారని అంతే కాకుండా ఈ ప్రాంతం నుండి విద్యార్థులు వివిధ ఆసుపత్రికి వెళ్లే పేషెంట్స్ సిటీకి మార్కెట్ వెళ్లే పుర ప్రజలకు సౌలభంగా ఉంటుందని కావున మెట్రో ట్రైన్ ని లంకెలపాలెం వరకు పొడిగించాలని, కేంద్ర రాష్ట్ర వివిధ ప్రవేటు పర్సనల్ లో పనిచేస్తున్నటువంటి సంఘటిత అసంఘటిత కార్మికుల సంక్షేమం నిమిత్తం అందుబాటులో ధరలు ఉండేటట్టు వారికి ఇంటి స్థలాలు, అపార్ట్మెంట్లో కల్పించాలని వినతి పత్రం అందజేయడం జరిగినది. ఎం వి ప్రణవ్ గోపాల్ సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారని రామ్ మోహన్ కుమార్ తెలియజేసారు.

## అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి

ఆనందపురం, నవంబర్, 29, ప్రభాతవార్త



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపడుతున్న పనులను సకాలంలో పూర్తి చేయాలని ఎంపీడీవో డాక్టర్ వి.జానకి అధికారులను ఆదేశించారు. ఆమె మండలంలోని వేములవలస పంచాయితీలో నిర్మాణంలో ఉన్న సిమెంట్ రోడ్లు, కాలువల నిర్మాణ పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి నాటికి ప్రారంభించిన పనులన్నీ పూర్తి కావాలని చెప్పారు. నిర్మాణ సమయంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యత ప్రమాణాలను పరిశీలించాలని ఆదేశించారు. ఆమె వెంట ఈవోపీఆర్డీ సత్యనారాయణ, మండల ఇంజనీర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ఉన్నారు.

## డిసెంబర్ 1న శ్రీ గీతా మౌఖిక పోటీలు

జగదాంబ, నవంబర్, 29, ప్రభాతవార్త

వన్ టౌన్ ఏరియా రాజప్ప నాయుడు వీధి శివాలయం సమీపంలోగల శ్రీ గీత ప్రచార సమితి కార్యాలయం సమావేశ మందిరంలో భగవద్గీతలో గల 14వ అధ్యాయం గుణత్రయ విభాగ యోగము పైన శ్రీ గీతా మౌఖిక పోటీలు డిసెంబర్ 1వ తేదీన ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు శ్రీ గీతా ప్రచార సమితి అధ్యక్షులు చావలి విశ్వేశ్వరరావు తెలిపారు . ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు కులమతాలకతీతంగా ఎవరైన పాల్గొనవచ్చున్నారు ఈ పోటీలు నాలుగు విభాగాలుగా జరుగుతాయి . పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అదే రోజున ప్రశంసా పత్రం అందజేస్తారు పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి తిరిగి 8వతేదీ ఆదివారం గీతా మౌఖిక పోటీలు నిర్వహించి ఫైనల్స్ లో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ , ద్వితీయ , తృతీయ ప్రోత్సాహక బహుమతి ప్రతి విభాగానికి అందజేస్తారన్నారు.పోటీల్లో పాల్గొన దలచిన వారు ఈ కార్యదర్శి ఎం వనజాదేవి సెల్ - 70326 62344 , 98917 84084 సంప్రదించవలెను .


## రోడ్డు ప్రమాద కేసులో ఆర్టీసి డ్రైవర్ కు జైలు శిక్ష

ఆనందపురం, నవంబర్, 29, ప్రభాతవార్త

మండలంలోని వేములవలస జాతీయ రహదారిపై 2018 లో జరిగిన రోడ్డు ప్రమాద కేసులో ఆర్టీసి డ్రైవర్ కు జైలు శిక్ష విధిస్తూ భీమిలి కోర్టు శుక్రవారం తీర్పునిచ్చింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహారాణి పేటకు చెందిన సంతోషి మాలతి (26) అనే మహిళ రోడ్డు పక్కన నిలబడి ఉండగా ఆర్టీసి బస్సు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందింది. ఈ మేరకు ఆనందపురం పోలీసులు కేసు నమోదు చేసి కోర్టుకు చార్జి షీట్ దాఖలు చేశారు. ఈ మేరకు భీమిలి పదిహేనవ అదనపు మెట్రో పాలిటిన్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయ మూర్తి కేసు పూర్వాపరాలను పరిశీలించి డ్రైవర్ షేక్ మౌలాలి కు ఏడాది జైలు శిక్ష, రూ.3వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

## మురుగునీటి కాలువలను నిర్మించాలి

ఆనందపురం, నవంబర్, 29, ప్రభాతవార్త



మండలంలోని లొడగవానిపాలెం పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో మురుగు నీటి కాలువలు లేక అపారిశుద్ధ్యం నెలకుంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లల్లో వాడుక నీరు ఎక్కడి కక్కడే నిల్వ ఉండి పోవడంతో మురుకు కూపంగా మారుతోందని అంటున్నారు. దీని వలన ఈగలు, దోమలు వృద్ధి చెంది అంటు రోగాలు ప్రభలే అవకాశం ఉందని ఇప్పటి కైనా అధికారులు స్పందించి కాలువలు నిర్మించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ

జగదాంబ, నవంబర్, 29, ప్రభాతవార్త

శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో %+% కోడూరు, నర్సీపట్నంలో నల్ల మారమ్మ పండుగ సందర్భంగా సంఘ సేవకులు స్వర్గీయ మల్ల. శివ సత్యనారాయణ జ్ఞాపకార్థం జి కోడూరు పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ, జి కోడూరులో స్వామి వివేకానంద విగ్రహాన్ని ప్రతిష్టించి, వివేకానంద ఆశయంతో మానవసేవే- మాధవ సేవ దిశగా ప్రతి సంవత్సరం కూడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటామన్నారు ఈ ఏడాది నల్ల మారమ్మ పండుగ సందర్భంగా, మహోన్నత వ్యక్తి శివ సత్యనారాయణ జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ముఖ్య సభ్యులు%ూ%. ఈశ్వరరావు మరియు సంస్థ సభ్యులు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బస్సులో ప్రయాణిస్తున్న మహిళపై

# యాసిడ్ దాడి

### మెరుగైన వైద్యం కొరకు మహిళలను ఆసుపత్రికి తరలించిన పోలీసులు

### భారీగా స్తంభించిన ట్రాఫిక్



**విశాఖపట్నం, నవంబర్, 29, ప్రభాతవార్త**

ఐటిఐ కోడలి వద్ద శుక్రవారం ఆర్టీసీ బస్సులో మహిళలపై యాసిడ్ దాడి ఓ గుర్తు తెలియని వ్యక్తి దాడి చేసి పరారైన ఘటన నెలకొంది.ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న యాసిడ్ దాడి చేసిన గుర్తు తెలియని వ్యక్తి వ్యక్తిగా స్థానికులు పేర్కొన్నారు.యాసిడ్ దాడి అనంతరం అక్కడ నుంచి పరారీ అయ్యాడు.కళ్ళు మంటలతో విలపిస్తున్న ముగ్గురు మహిళలను ఆటోలో ఆస్పత్రికి మెరుగైన వైద్యం కొరకు పోలీసులు తరలించారు.కంచరపాలెం ఐటిఐ జంక్షన్ వద్ద చోటు చేసుకున్న ఘటన ఆర్టీసీ బస్సు నిలిచిపోవడంతో బరిగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి యాసిడ్ దాడి చేసిన వ్యక్తి గురించి ఆరా తీస్తూ ఆయా సిసి ఫుటేజ్ పర్యవేక్షణలో దర్యాప్తు దిశగా పోలీసులు చేపట్టారు. ఈ ఘటనలో స్థానిక జీవీఎంసీ 54 వ వార్డు టిడిపి అధ్యక్షుడు కుట్టా కార్తీక్ ఘటన ప్రారంభం నుండి మహిళలతో మాట్లాడి ఆసుపత్రికి మెరుగైన వైద్యం కొరకు చేర్పించిన ఆయనను పోలీసులు ప్రత్యేకంగా అభినందించారు

# వుడాపార్క్‌లో వాకింగ్‌ట్రాక్ పునరుద్ధరణకి కృషి చేస్తా..

### తూర్పు ఎంఎల్ఏ వెలగపూడి రామకృష్ణ బాబు, విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్



**విశాఖపట్నం, నవంబర్, 29, ప్రభాతవార్త**

వి ఎం ఆర్ డి ఎ కి చెందిన వుడా పార్క్ ను తూర్పు ఎంఎల్ఏ వెలగపూడి రామకృష్ణ బాబు, ఎవీ=ణూ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ శుక్రవారం ఉదయం సందర్శించారు. అక్కడ ఉన్న వాకర్ల తో ఆయన మాట్లాడారు, వారు ఎదుర్కొనే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్క్ నిర్వహణ పై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రధానంగా వాకింగ్ ట్రాక్ నిర్మించాలని, ఓపెన్ జిమ్ పరికరాలు మరమత్తులు చేపట్టాలని వాకర్లు వారి దృష్టి కి తెచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించి వాకింగ్ ట్రాక్ నిర్మాణం, పరికరాలు మరమత్తులు చేపట్టాలని ఎవీ=ణూ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిత్యం అందరికీ అందుబాటులో ఉంటానని, సమస్యలు ఉంటే తన దృష్టి కి తీసుకురావాలని ప్రణవ్ గోపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభి రామ్, టిడిపి నాయకులు పోతన్న రెడ్డి, తెడ్డు రాజు, అమరేంద్ర, అవ్వనీష్,మూర్తి యాదవ్, ఒ.గురునాథ్, ముక్కాల తదితరులు పాల్గొన్నారు.






## గిరిజన ప్రాంతం అభివృద్ధికి కృషిచేద్దాం

- మిగతా 8 లో..

జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

## లిథియం అయాన్ బ్యాటరీల స్థానే స్వదేశీ పరిజ్ఞానం

### గీతంలో ఎఆర్‌సిఐ మాజీ డైరెక్టర్ వెల్లడి



**విశాఖపట్నం, నవంబర్, 28, ప్రభాతవార్త**

విద్యుత్ వాహనాలు పనిచేయాలంటే దీర్ఘకాలం మన్నే లిథియం అయాన్ బ్యాటరీల అవసరం ఉందని అయితే వీటి కసం అధికంగా దిగుమతులపై ఆధారపడకుండా స్వదేశీ పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాల్సి ఉందని ఇంటర్నేషనల్ అడ్వాన్స్‌డ్ రీసెర్చి సెంటర్ ఫర్ పౌడర్ మెటలర్జి అండ్ న్యూమెటీరియల్స్ మాజీ డ్కెర్టెర్ ఐఐటి హైదరాబాద్ రీసెర్చి సెంటర్ ఫర్ పౌండర్ మెటలర్జి అండ్ న్యూమెటీరియల్స్ మాజీ డ్కెరెక్టర& ఐఐటి హైదరాబాద్ రీసెర్చి సలహాదారు డాక్టఱ& టాటా నర్సింగ్‌రావు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స రసాయన శాస్త్ర విభాగంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 2030 సంవతసరం నాటికి దేశంలో 30శాతం విద్యుత్తు వాహనాలు ఉత్పత్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం అని అయితే వీటి తయారీకి విద్యుత్తును అధికంగా నిల్వ చేసుకునే సామర్థ్యం గల లిథియం అయాన్ బ్యాటరీలు అవసరమన్నారు. దేశంలో ఈ బ్యాటరీలు అవసరమన్నారు. దేశంలో ఈ బ్యాటరీ ల తయారీ పరిజ్ఞానం ఒతగా లేకపోవడంతో దిగుమతులపై అదికంగా అధారపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. నూతన పదార్థ విజ్ఞనాన్ని ఉపయెఆగించి టెస్లా కంపెనీ ఎన్ఎమ్‌సి బ్యాటరీలనేఉ రూపొందించిందని అయితే భారత దేశ వాతావరణ పరిస్థితిలకు అవి సరిపోవని నిర్ధారించినట్లు ఆయన వివరించారు. లిథియం అయాన్‌బ్యాటరీలలో ఉపయెఆగించే పదార్థం ఖరీదు అధికంగా ఉండటంతో చ్కెనా వంటి దేశాలలో ప్రత్యామ్నాయ ఉత్పత్తులపై దృష్టి సారించారని ఆయన పేర్కొన్నారు. భారతీయ పరిశోధకులు సహితం ప్రత్నామ్నాయ వాతావరణ పరిస్థితులకు తగిన విధంగా ఎల్ఎఫ్‌పి బ్యాటరీ ల పరిజ్ఞానాన్ని హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ అడ్వాన్స్‌డే రీసెర్చి సెంటర్ ఫర్ పౌడర్ మెటలర్జి అండ్ న్యూమెటీరియల్‌స లో రూపొందించి ఇటీవల పలు పరిశ్రమలకు అందజేయటం జరిగిందన్నారు. త్వరలో దేశంలో తయారయ్యే విద్యుత్ వాహనాలలో ఈ స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన బ్యాటరీలను ఉపయెఆగించనున్నారని ఆయన తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానాన్ని ఉపయెఆగించి లిథియం ఆయాన్ బ్యాటరీలకు ప్రత్యామ్నాయ ఉత్పత్తులను తయారు చేసే పరిశ్రమలను ప్రభుత్వం ప్రోత్సహించనున్నదని తెలిపారు. పరిశోధకులు బ్యాటరీ ల జీవిత కాలం పూర్తి అయిన అనంతరం రీసైక్లింగ్ పైన సహితం దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్‌సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె వేదవతి రసాయన శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎన్‌వి ఎస్ వేణుగోపాల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ విశాఖలో

# డిసెంబర్ 1న బీఎస్పీ మహాధర్నా

### పాల్గొననున్న బీఎస్పీ జాతీయ కోఆర్డినేటర్, రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతమ్‌బీ వేలాదిగా రాష్ట్ర నలుమూల నుండి రాబోతున్న మద్దతుదారులు



**విశాఖపట్నం, నవంబర్, 29, ప్రభాతవార్త**

14 సంవత్సరాలు లాభాల బాటలో నడిచి, 100కు 120 శాతం లాభాలను చూసిన స్టీల్ ప్లాంట్, అప్పుల్లో. నష్టాల్లో మునిగింది అంటే దానికి కేంద్ర సర్కారే కారణమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి ఆవేదన వ్యక్తం చేసారు. శుక్రవారం విశాఖలో మీడియాతో మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ డిసెంబర్ 1 న విశాఖలో బీఎస్పీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తున్నామని, దీనికి రాష్ట్రం నలుమూలల నుండీ వేలల్లో కార్యకర్తలు, మద్దతుదారులు వస్తున్నారని తెలిపారు. "బీఎస్పీ జాతీయ కోఆర్డినేటర్, రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతమ్ కూడా ఈ మహాధర్నాలో పాల్గొననున్నారు. ప్లాంటుకు ఎలాగైనా ఆదానీలకి, జిందాల్, మిట్టల్లకు అమ్మజూపే కుట్రతో నష్టాలు అప్పులు అని బీదార్పులు అరుస్తున్న కేంద్రం మరి ఇన్నాళ్లు ఈ కార్మికులతో, ఉద్యోగులతో కంపెనీ లాభాల్లో నడిచింది కదా, దానికి ఏమని సమాధానం చెప్తుంది." ఇది కేవలం ప్రవైటు అమ్మాలనే కుట్ర. నాడు వైసీపీ సర్కారు హయాంలో మొదలైన ఈ కుట్ర, నేడు కూటమి సర్కారు మౌనంతో నిర్దాక్షిణ్యంగా ముందుకు వెళ్తోంది. ఎన్నికల ముందు ఇదే ప్లాంటు ముందర నిల్చుని ప్రైవట్రకరణ కానీయబోము అని చెప్పిన కూటమి నేతలు ఇప్పుడు సైలెంట్. అలాగే కేంద్ర మంత్రి హామీ ఇచ్చి అడ్రస్ లేకుండా పోయారు. అందుకే బీఎస్పీ దీన్ని ప్రజా ఉద్యమంగా ఉధృతంగా మార్చి యావత్ దేశం ముంది కేంద్రాన్ని నిలదీయబోతోంది." ఈ ధర్నాకు రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిగా తరలివస్తున్నారు, ఉత్తరాంధ్ర ప్రజలు కూడా పాల్గొనాలి. ఇకపై జరిగే ప్రజా ఉద్యమాల్లో బీఎస్పీ భాగస్వామ్యులం.ఉద్యోగుల మీద నెట్టేసి ప్రైవేటీకరణ అంటున్న కుటిల ప్రయత్నాలను అడుగడుగు అడ్డుకుంటాము." "ఐదు లక్షల కుటుంబాలపై ప్రత్యక్ష ప్రభావం చూపే ప్రైవేటీకరణ అటు రాష్ట్ర గౌరవం కూడా తాకట్టు పెడుతోంది, అందుకే ఇది అందరి ఉద్యమం. నాడు ప్లాంటు స్థాపనకు చేసిన ఉద్యమస్ఫూర్తితో నేడు కాపాడుకోవడానికి మరలా ఉద్యమం చేద్దాం." ఈ సందర్భంగా పాల్గొన్న బీఎస్పీ నాయకులూ కూటమి మరియు వైసీపీ పార్టీలు బహుజనుల విరోధులు, ఆ పార్టీలు బడుగుల జీవనాధారమైన ప్లాంటును ప్రైవేటుపరం చేసి, జాతి సంపద ఐన పరిశ్రమలను ప్రైవేటుపాలు చేస్తున్నారు. వీరు ముమ్మాటికీ రాజ్యాంగ విరోధులు, అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీఎస్పీ ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జి మరియు మాజీ ఎమ్మెల్యే ఎల్ రాజారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సత్యం, రాష్ట్ర సెక్రటరీ ప్రకాష్ రావు, విశాఖ జిల్లా అధ్యక్షులు శివప్రసాద్, మరియు బీసీ, ఏసీ, ఎస్టీ, మైనారిటీల సంఘం రాష్ట్ర కన్వీనర్ కట్ట మల్లేశ్వర రావు పాల్గొని ప్రసంగించారు.





### హోం మంత్రి అనిత ప్రజాదర్బార్‌కు

# విశేష స్పందన

### జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన అర్జీదారులు...

ప్రతి సమస్యకూ పరిష్కారం చూపిస్తా..

హోం మంత్రి వంగలపూడి "అనిత"

వివరాలు 2లో..

## జాతీయస్థాయిలో దుంబ్రిగుడ

# పీహెచ్‌సికు గుర్తింపు

**దుంబ్రిగుడ రూరల్ నవంబర్, 29, ప్రభాతవార్త**

జాతీయ నాణ్యత అంచనా ప్రమాణాలు పాటించి వైద్య సేవలు అందించడంలో స్థానిక దుంబ్రిగుడ పీహెచ్ సి కు జాతీయస్థాయిలో 94.5 శాతం గుర్తింపు వచ్చిందని స్థానిక పిహెచ్ వైద్యాధికారి పి రాంబాబు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల స్థానిక పి హెచ్ సి లో ఎన్ క్యూ ఏ ఎస్ వైద్య బృందం సందర్శించి , అక్కడ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న వైద్య సేవల తోపాటు సిబ్బంది విధి నిర్వహణ పరిస్థితి, పీహెచ్ సి పరిసరాల పరిశుభ్రతపై తనిఖీ చేశారన్నారు. దీంట్లో భాగంగా స్థానిక పిహెచ్ సి కు జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చినట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా సన్ ఇనిస్టిట్యూట్

# ప్రెషర్స్ పార్టీ



**విశాఖపట్నం, నవంబర్, 29, ప్రభాతవార్త**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఛేదించే క్రమంలో ఎటువంటి పరిస్థితుల్లో పట్టు విడవరాదని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం రాడిసన్ బ్లూ హోటల్ లో ' సన్ కలర్స్ ' 2024 పెషర్స్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై కంకటాల సిఎండి కంకటాల మల్లికార్జునరావు, గంటా సతీమణి గంటా శారద, సన్ ఇంటర్నేషనల్ సీఎండీ శ్రీకాంత్ జాస్తి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశా జాస్తి కలిసి జ్యోతిప్రజ్వలన చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ

- తరువాయి 2లో..

# అమ్మితా విండ్ రెస్టారెంట్ ప్రారంభం

## ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం, నవంబర్, 29, ప్రభాతవార్త

నగరంలో గల జగదాంబ జంక్షన్‌లో అమ్మితా విండు రెస్టారెంట్ ను విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ప్రజలకు పసందైన వంటలతో రుచికరంగా ఆహారపదార్థాలు అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు , టీడీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి బోడి వెంకటపట్టాభిరామ్, టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు బైరెడ్డి పోతన రెడ్డి, 31వ వార్డు టీడీపీ ఇన్‌ఛార్జి గాయత్రి ఫణి కుమారి, బుల్లితెర నటుడు కౌషల్ పాల్గొన్నారు.

# కరూర్ వైశ్యా బ్యాంక్ నూతన శాఖను విశాఖలో ఏర్పాటు

విశాఖపట్నం, నవంబర్, 28, ప్రభాతవార్త



కరూర్ వైశ్యా బ్యాంక్ తమ నూతన శాఖను విశాఖలో ఏర్పాటు చేసింది. మురళీనగర్ వద్ద ఏర్పాటుచేసిన ఈ కేవీబీ నూతన శాఖను శుక్రవారం దేవాదాయశాఖ ప్రాంతీయ జాయింట్ కమిషనర్ సింహాచలం దేవస్థానం మూల్యాంకన అధికారి త్రినాథ్ రావు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పట్టణ వాసులకు చేరువలో బ్యాంకింగ్ సేవలు రావడం శుభపరిణామన్నారు. బ్యాంకు ప్రతినిధి మాట్లాడుతూ విశాఖతోపాటు కడపలో ఒకటి కలిపి ఏపీలో రెండు తెలంగాణలో రెండు మెత్తం నాలుగు నూతన శాఖలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దీనితో బ్యాంక్ మెత్తం బ్రాంచ్ నెట్‌వర్క్ 858కి పెరిగిందన్నారు. కొత్త శాఖలో రిటైల్ వాణిజ్య బ్యాంకింగ్ ఉత్పత్తులు థర్డ్ పార్టీ టైం అప్ ల ద్వారా బీమా ఉత్పత్తులు మెదలైన వాటితో కూడిన పూర్తి స్థాయి బ్యాంకింగ్ సేవలను అందిస్తామన్నారు. ఏటీఎం నగదు డిపాజిట్ మెషిన్ పాస్ బుక్ ప్రింటర్ సౌకర్యం సహా కేవీబీ ఇంటర్నెట్ బ్యాంకింగ్ మెబైల్ బ్యాంకింగ్ సౌకర్యాలను అందిస్తుందని కేవీబీ డిలైట్ పేరుతో మెబైల్ బ్యాంకింగ్ యాప్ 150కిపైగా ఫీచర్ల ద్వారా ఆర్థిక ఆర్థికేతర సేవల సౌలభ్యాన్ని అందిస్తున్నట్లు చెప్పారు.

## యూనివర్సిటీ ఆఫ్ మెల్ బోర్న్ ఆధ్వర్యంలో

# కెరీర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్



విశాఖపట్నం, నవంబర్, 28, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్కూల్ ఎంగేజ్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా 50వేల మంది విద్యార్థులకు అందించాలని 2023 డిసెంబర్లో నిర్దేశించిన ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని మెల్బోర్న్ విశ్వవిద్యాలయం విజయవంతంగా అధిగమించింది. ఈ మైలురాయిని నిర్దేశ సమయం కంటే ముందుగానే దాటింది. ఇప్పుడు ఏపీలో 60, మంది విద్యార్థులను చేరిందని మెల్బోర్న్ విశ్వవిద్యాలయ డిప్యూటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొ మైఖెల్ వెస్లీ తెలిపారు. 2020 నుంచి భారతదేశం అంతటా 150కి పైగా విద్యార్థులు ఈకార్యక్రమంలో చేరారన్నారు. స్కూల్ ఎంగేజ్మెంట్ ప్రోగ్రామ్ భారతదేశంలో తక్కువ ప్రతినిధ్యం ఉన్న సెకండరీ స్కూల్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ భవిష్యత్తు ప్రణాళిక ద్వారా మద్దతు ఇస్తుందని కార్మిక మార్కెట్లను అర్థం చేసుకోవడానికి వారి సామాజిక చలనాన్ని అభివృద్ధి చేయడానికి వారికి సహాయపడుతుందన్నారు. వారి చదువులు జీవితంలో వృద్ధి చెందడానికి వారికి సాధికారత కల్పిస్తుందన్నారు. పుణె మదురైలోని ఏడు పాఠశాలల్లో ప్రారంభమైన ఈకార్యక్రమం 2023నాటికి ఏపీలో ఐదు జిల్లాలో ని వందకు పైగా ప్రభుత్వ పాఠశాలలకువిస్తరించిందన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో భావి నాయకులైన యువ విద్యార్థులతో మమేకం కావడం ప్రాముఖ్యత ను నొక్కి చెప్పారు. రాష్ట్రంలో ఈకార్యక్రమం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ రోటరీ ఇండియా లిటరసీ మిషన్ సమగ్ర శిక్ష ఏపీ సహకారంతో సాగింది. ఏపీ సహకారంతో ఇప్పటి వరకు పైలట్ కార్యక్రమాలలో స్కూల్ ఎంగేజ్మెంట్ ప్రోగ్రామ్ సామర్థ్యాన్ని పెంపొందించే కార్యకలాపాల ద్వారా 1700 మందికి పైగా ఉపాధ్యాయులు 100,000మందికి పైగా తల్లిదండ్రులు సంరక్షకులు గార్డియన్లకు మద్దతు ఇచ్చింది. ఈకార్యక్రమంలో మెల్బోర్న్ విశ్వవిద్యాలయంలోని ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డీన్ ప్రొఫెసర్ లిండ్సే ఓడెన్ సమగ్ర శిక్ష ఏపీ రాష్ట్ర రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి శ్రీనివాసరావు ఇతర అధికారులు మాట్లాడారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా రంగవల్లుల పోటీలు

విశాఖపట్నం, నవంబర్, 28, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో హెచ్‌ఐవి ఎయిడ్స్ తో పని చేస్తున్న సంస్థల సిబ్బంది మరియు కమ్యూనిటీ తో నిర్వహించడం దీనికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జగదీశ్వర్ రావు గారు, జిల్లా లెప్రసి ఎయిడ్స్ మరియు టీబీ నివారణ అధికారి డాక్టర్ జగదీశ్వరరావు గారు ప్రథమ, ద్వితీయ, తృతీయ రంగవల్లులలో కనబరిచిన పోటీలను చూసి నిర్ణయించారు. వీరికి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ఒకటో తారీఖున బహుమతి ప్రధానోత్సవం ఇవ్వడం జరుగుతుంది. అంతేకాకుండా ప్రజల్లో అవగాహన మరింత మరి రావాలని ముఖ్యఅతిథిగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు జిల్లా వైద్య సిబ్బంది మరియు జిల్లా మరియు టీబీ నివారణ అధికారి, డాక్టర్ పూర్ణేంద్ర బాబు, క్లస్టర్ ప్రోగ్రాం ఆఫీసర్ ఉమామహేశ్వరరావు గారు జిల్లా సూపర్వైజర్ బద్రి జిల్లా గణాంక అధికారి కృష్ణ మరియు స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హోం మంత్రి అనిత ప్రజాదర్బార్‌కు విశేష స్పందన

## జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన అర్జీదారులు...

## ప్రతి సమస్యకూ పరిష్కారం చూపిస్తా: హెూంమంత్రి వంగలపూడి "అనిత"



నక్కపల్లి, నవంబర్, 28, ప్రభాతవార్త

ప్రజల్నించి వచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపించడమే ఈ ప్రజా దర్బార్ లక్ష్యం అని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం స్థాయిలో నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జిల్లా స్థాయి అధికారుల సమక్షంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన జీదారులతో విశేష స్పందన లభించింది. ఈ ప్రజా దర్బార్లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు వచ్చిన అర్జీని ఆన్లైన్ చేసే విధంగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి అనంతరం ఆ సమస్యను నేరుగా రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితమ్మ తెలుసుకునేటట్లు అధికారులు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సారథ్యంలో నర్సీపట్నం ఆర్డిఓ పివి రమణ పర్యవేక్షణలో ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో హెూం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ముందుగా ఒక్కొక్కరు సమస్యలు తెలుసుకుని ఆ సమస్యల్లో ఉన్న పరిస్థితులను గమనించిన ఆశ్చర్యానికి లోనయ్యారు. ఆ సందర్భంలో సమస్యలో ఉన్న ప్రజల కన్నీరు తుడుస్తా..వారి కష్టాలు తీరుస్తా నంటూ అర్జీదారులు భుజం తట్టి మీకు నేనున్నాను సమస్య పరిష్కారం అయ్యేంతవరకు మీ వెంటే ఉంటానని చెప్పడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. ఆ విధమైన ధైర్యం హెూం మంత్రి వంగలపూడి అనిత చెబుతూ భరోసా కల్పించారు.ప్రతి సమస్యకూ పరిష్కారం చూపించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని ఉద్ఘాటించారు. పాయకరావుపేట నియోజకవర్గం నాలుగు మండలాలు నుంచి ప్రజలు పెద్ద ఎత్తున అర్జీదారులు తరలిరాగా క్యూ లైన్ లో వచ్చిన వారిని నేరుగా ఆమె పలకరించి వారి సమస్య అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశించారు. అనంతరం హెూం మంత్రి నేరుగా అర్జీలు స్వీకరించారు. వారితో ఆప్యాయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పాయకరావుపేట నియోజకవర్గం తో పాటు జిల్లా నలుమూలల నుంచి సుమారు 1000 కు పైగా అర్జీలు వచ్చాయి. భూ సమస్యలు, శాంతిభద్రతలు, కుటుంబ సమస్యలు, కొత్త ఫించన్లు,రేషన్ కార్డులు తదితర అంశాలపై అధికంగా ఫిర్యాదులు వచ్చాయి. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరిస్తామని ఆమె చెప్పారు. కొన్ని సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అక్కడికక్కడే పరిష్కరించారు. జిల్లా అధికారులతో పాటు పాయకరావుపేట నియోజకవర్గంలో నాలుగు మండలాల అధికారులు పాల్గొనగా ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి అర్జీ పరిష్కారం అయ్యేంతవరకు వీటిపై దృష్టి పెడతానని ఆ విధంగా అధికారులు సహకరించాలని కోరారు. తాసిల్దార్లు ఆర్. నరసింహమూర్తి, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, జిల్లా స్థాయిలో వివిధభాగాలకు చెందిన అధికారులు, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ లాలం కాసినాయుడు, టిడిపి జిల్లా మండల నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, కొండబాబు కొప్పిశెట్టి బుజ్జి ,కురందాసు నూకరాజు, వైబోయిన వెంకటరమణ, గింజల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం, పెద్దిరెడ్డి చిట్టిబాబు, చింతలపు పద్దు, కూటమి నాయకులు గెద్దం బుజ్జి తోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

# 39 డయేరియా కేసులు గుర్తింపు

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జగదీశ్వరరావు

విశాఖపట్నం, నవంబర్, 28, ప్రభాతవార్త



జబ్బరి తోట పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో డయేరియా కేసులు ఇప్పటివరకు 39 కేసులు గుర్తించడం జరిగింది. ఇందులో 32 కేసులు ఇంటి దగ్గరే ట్రీట్మెంట్ చేయడం జరిగింది. మిగతా ఏడు కేసులు వివిధ ఆసుపత్రుల యందు చికిత్స పొందుతున్నవి. త్వరలో వీరు కూడా ఇంటికి చేరెదరు. ఈరోజు జిల్లా రాపిడ్ రెస్పాన్స్ టీం సంబంధించి ఆంధ్ర మెడికల్ కాలేజ్ ఫ్యాకల్టీ, మరియు డిస్ట్రిక్ట్ రాపిడ్ రెస్పాన్స్ టీం ఇందులో పీడియాట్రిక్స్ మైక్రోబయాలజీ కమ్యూనిటీ మెడిసిన్ చెందిన వివిధ రకాల నిపుణులు టీం లో గలరు. వీరందరూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి జగదీశ్వర్ రావు గారితో కలిపి డాక్టర్ జగదీష్ ప్రసాద్ రావు డిస్ట్రిక్ట్ సర్విలియన్స్ ఆఫీసర్ కలిపి ఈరోజు డయేరియా కేసులు అవుట్ బ్రేక్ ఏ విధంగా జరిగింది అని ఇన్వెస్టిగేషన్ చేయడానికి జబ్బరి తోట పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. తదుపరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జగదీశ్వర్ రావు గారు మరియు డాక్టర్ జగదీశ్వరరావు ప్రసాద్ డిస్ట్రిక్ట్ సర్వేలెన్సు ఆఫీసర్, వారి బృందంతో కలిపి ఆరోగ్య అవగాహన శిబిరాలు ఏర్పాటు చేస్తూ మరియు ప్రత్యేక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు.అందరికీ ఉచితంగా మందులు సరఫరా చేస్తున్నారు, అదేవిధంగా మిగతా కేసులు రాకుండా ఎనిమిది మెడికల్ టీంలు ఏర్పాటు చేసి ప్రతి గృహాన్ని సందర్శించి, డయేరియా వ్యాధిగ్రస్తులను గుర్తించి, శిబిరానికి తరలించాలని ఆదేశించారు, మరియు త్రాగునీరు వేడి చేసుకుని తాగాలని, క్లోరినేషన్ చేసిన నీటిని వాడాలని, ఆ ప్రాంత ప్రజలకు అవగాహన కలగజేశారు. ఎవరు ఆందోళనకు గురి కావద్దని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఆ ప్రాంత ప్రజలందరికీ ధైర్యాన్ని కలగజేశారు. ఈ సందర్శనలో డాక్టర్ జగదీశ్వరరావు ప్రసాద్ డిస్ట్రిక్ట్ సర్విలన్స్ ఆఫీసర్ మరియు వారి బృందం శ్రీ నాగభూషణం MPHEO పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నివారణే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



పాడేరు, నవంబర్, 28, ప్రభాతవార్త

జిల్లాలో బాల్య వివాహాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కలక్టరేట్ మినీ సమావేశ మందిరంలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధకంపై అవగాహన సదస్సు ప్రతి నెల మొదటి శుక్రవారము గ్రామ స్థాయిలోను, రెండవ శుక్రవారం మండల స్థాయిలోనూ, మూడవ శుక్రవారం పిఓ, ఐటిడిఎ స్థాయిలోనూ, నాల్గవ శుక్రవారం జిల్లా స్థాయిలోను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. చిన్నారులను దత్తత తీసుకొనే విధానం పై అవగాహన కల్పించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటి జిల్లా కలక్టరు దృష్టికి గిరిజన ప్రాంతాల నుండి దిగువ చైల్డ్ కేర్ సంస్థలలో పిల్లలు అధిక శాతం చేరడం జరిగినదని తెలిపారు. దీనిపై జిల్లా కలక్టరు మాట్లాడుతూ విచారణ చేయాలని డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసరుకు సూచించారు. డిఎల్ ఎస్ఎ సీనియర్ సివిల్ జడ్జి, సెక్రటరి ఎం. వెంకట శేషమ్మ మాట్లాడుతూ విద్యా హక్కు, ఫోక్ సో, బాల్య వివాహాలుపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పోష్టర్లు, కరపత్రాలను పాఠశాలల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అతికించి ప్రజలను చైతన్యవంతులను చేయాలని తెలిపారు. నేచర్ ఎన్జీఓ వికాస్ వారు సఖి ప్రోగ్రాంపై కిశోరి బాలికలు కొరకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో అమలుచేసిన యెడల చాలా ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా కలక్టరుకు తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ఎంఆర్ ఎల్.రాధ, సిపిఒ ఎస్ ఎస్ ఆర్ పట్నాయక్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జగన్ మోహన రావు, జిల్లా కార్మిక శాఖాధికారిణి సుజాత, డిఎస్ డిఓ రోహిణి తదితరులు పాల్గొన్నారు.

# కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం మార్గశిరమాసోత్సవాలు

## ఉత్సవ ఏర్పాట్ల వివరాలు వెల్లడించిన దేవస్థానం ఈవో కె.శోభారాణి

## డిసెంబర్ 2న సోమవారం ఉదయం - 8.40 లకు తొలి పూజా కార్యక్రమం

విశాఖపట్నం, నవంబర్, 29, ప్రభాతవార్త

బురుజు పేట లో గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మార్గశిరమాసోత్సవములు వచ్చే నెల డిసెంబర్ 2 నుండి 30 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని దేవస్థానం ఉప కమిషనర్, కార్యనిర్వహణ అధికారి కె. శోభారాణి తెలియజేశారు. శుక్రవారం దేవస్థానం సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలను వెల్లడించారు. నెలరోజులపాటు నిర్వహించే మార్గశిర మార్గశిరమాసోత్సవాలను వచ్చే నెల డిసెంబర్ 2న సోమవారం ఉదయం 8.40 లకు తొలి పూజా కార్యక్రమం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్ చేసి ఉత్సవాలను ప్రారంభిస్తారని తెలిపారు. మార్గశిర మాసోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీకనక మహాలక్ష్మి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె. శోభారాణి తెలిపారు. సుమారు లక్ష మందికి పైగా భక్తులు పాల్గొనే ఈ ఉత్సవాల నిర్వహణపై చర్చించేందుకు కలెక్టర్ అధ్వర్యంలోని కమిటీ ఇప్పటికే సమావేశమైందని వివరించారు. ఆమె మాట్లాడుతూ ఉత్సవ ఏర్పాట్లు తెలిపారు.డిసెంబరు 2న ప్రారంభమై 30 వరకు మార్గశిర మాసోత్సవాలు నిర్వహిస్తామన్నారు. 5,12,19,26 తేదీల్లో వచ్చేప్రతి గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. ఇక డిసెంబరు 22న చతుర్వేద సభ, అర్చక సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. 23న నాదస్వర కచేరి, 26 న సహస్ర ఘటాభిషేకం, మహా అన్నదానం ఉంటాయని తెలిపారు. 28వ తేదీన జగదాంబ సెంటర్ లోని అంబికా బాగ్ నుంచి ఆలయం వరకు రథయాత్ర నిర్వహిస్తామన్నారు. 5వ తేదీ అర్ధరాత్రి 12.01 గంటలకు గురువారం మొదటి పూజ పంచామృత సేవ చేసి దర్శనాలు ప్రారంభిస్తామన్నారు. కనకమహాలక్ష్మికి గురువారం ప్రీతిపాత్రం కావడంతో ఆ రోజున ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. ప్రతి రోజూ 3 వేల మంది, గురువారాల్లో 50 వేల మంది వరకు వస్తారని అంచనా వేసి ఆ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎక్కడా తొక్కిసలాటలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేకంగా క్యూలైన్లు పెడుతున్నా మన్నారు. దేవస్థానం తరపున ప్రధాని రహదారి నుంచి అమ్మవారి ఆలయం వరకూ రెండు లైన్లు ఉంటాయన్నారు. ప్రధాన రహదారిపై పోలీసుల సూచన మేరకు మరిన్ని లైన్లు పెడతామన్నారు. ఏ క్యూలైన్ అయినా తప్పనిసరిగా నీడ ఉండాలని, భక్తులు ఎండలో నిల్చోకూడదని కలెక్టర్ సూచించారన్నారు.ఆ మేరకు పెండాళ్లు వేస్తున్నామన్నారు. ప్రతిరోజూ అన్నదానం ఉంటుందన్నారు మార్గశిర ఉత్సవాల్లో రోజుకు 2 వేల మందికి, మహా అన్నదానం రోజున 20 వేల మందికి ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. మున్సిపల్ స్టేడియం, విక్టోరియా ఆస్పత్రి ఆవరణ, కొత్తరోడ్డు ఆర్చి గేటు వద్ద పార్కింగ్ సదుపాయం కల్పించా మన్నారు. ఆర్టీసీ బస్సులు ఉచితంగా నడపడానికి దాతలు సాయం చేస్తున్నారని తెలిపారు.ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి భక్తులు ఉచితంగా రావచ్చునన్నారు. ఈసారి ఆనందపురం, మధురవాడల నుంచి కూడా ప్రత్యేక బస్సులు నడుపుతామని ఆర్టీసీ అధికారులు తెలిపారని పేర్కొన్నారు. గురువారం రోజు నిర్వహించే పంచామృత సేవకు రూ.7,500, సాధారణ రోజుల్లో అయితే రూ.2,500 టిక్కెట్ పెట్టామన్నారు. ఒక టిక్కెట్ పై దంపతులు, చిన్నపిల్లలు ఇద్దరు పాల్గొనవచ్చునన్నారు. ఉదయం 5 నుంచి 6 గంటలు, 11.30, 12 గంటలు, సాయంత్రం 6 నుంచి 6.30 గంటల మధ్య ఈ సేవ ఉంటుందని పేర్కొన్నారు. ధర్మ దర్శనం ఉచితంగా చేసుకోవచ్చునన్నారు.విశిష్ట దర్శనం రూ.500, ప్రత్యేక దర్శనం రూ.200, శీఘ్ర దర్శనం రూ.100 టిక్కెట్లు పెట్టాం. వీటికి రీడింగ్ రూమ్ వద్ద ఏర్పాటుచేసిన కౌంటర్లలో టిక్కెట్లు ఇస్తారని తెలిపారు మాలధారణ భక్తులచే శాంతి హెూమం తేది. 30న ఉదయం 9 గంటలకు ఉంటుందన్నారు.సహస్ర దీపాలంకరణ 30న సాయంత్రం 6.30 నిర్వహిస్తామన్నారు.మహాన్న ప్రసాదం జగన్నాథ స్వామి వారి దేవస్థానం కొత్త రోడ్డు వద్ద 20,000 మంది భక్తులకు వితరణ చేయబడునని తెలిపారు. ఈ సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమణ, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సిహెచ్. వెంకటరమణ, పర్యవేక్షణ అధికారులు పద్మజ, తిరుపతిరావు, వేద పండితులు ప్రధాన అర్చకులు కొడమంచిలి శ్రీనివాస శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# ట్రేడింగ్ అనుభవాన్ని తేలిక చేసే రీతిలో డిస్కౌంట్ బ్రోకింగ్

విశాఖపట్నం, నవంబర్, 28, ప్రభాతవార్త

మార్కెట్ కార్యకలాపాలలో పాలు పంచుకునే వారికి శక్తినిచ్చి వారి ట్రేడింగ్ అనుభవాన్ని మెరుగుపరిచేలా డిస్కౌంట్ బ్రోకింగ్ రంగంలోనే మెుదటిసారిగా షీట్స్‌ను ఆవిష్కరిస్తున్నామని ఫోన్‌పే ప్రొడక్ట్ అయిన షేర్ అయిన ట్రేడ్ షేర్ మార్కెట్‌లో అందుబాటులో ఉన్న ఈ షీట్లు మార్కెట్ డేటాను నేరుగు ఒక స్ప్రెడ్ షీట్‌లోకి దిగుమతి చేసుకుని తమ సొంత ట్రేడిరగ్ నమూనాలు వ్యూహాలను క్రియేట్ చేసుకురావడం ద్వారా ట్రేడర్లకు సహాయపడుతాయి. పరిమితమైన లేదా అసలు ప్రోగ్రామింగ్ బ్యాక్ గ్రౌండ్ లేని ట్రేడర్లు ఇన్వెస్టర్లకు నిర్దిష్ట విధానాలు ప్రమాణాలు మ్యాచ్ అయ్యేలా చూసేందుకు వందలాది స్టాక్ లను నిర్వహించడం విశ్లేషించడం మాన్యువల్ గా చేయడం అనేది ఎక్కువ సమయం తీసుకోవడమే కాక సంక్లిష్టంగా తయారువుతోంది తేలికైన మార్గంలో వాచ్‌లిస్ట్ రూపకల్పన నిర్వహణ షీట్స్ సహాయంతో వాచ్‌లిస్ట్‌లను తేలికగా రూపొందించి నిర్వహించవచ్చు ట్రేడర్లు తమ నిర్దిష్ట అవసరాలకు తగ్గట్టు వాచ్‌లిస్ట్‌లను రూపొందించుకోవచ్చు. ముఖ్యమైన సమాచారాన్ని మిస్ కాకుండా ఎప్పటికప్పడు మార్కెట్ కదలికలను పర్యవేక్షించడానికి ఈ ఫీచర్ ట్రేడర్లకు సహాయపడుతుంది. తేలికమయమైన వ్యూహ నిర్మాణం ట్రేడర్లకు మరింత శక్తినిచ్చేలా షీట్లు నిరంతరాయంగా వ్యూహాలను నిర్మించి పరీక్షించేలా ధర శ్రేణులను ఉపయెగించేందుకు ట్రేడర్లను అనుమతిస్తాయి మార్కెట్ సీఈఓ ఉజ్జల్ జైన్ మాట్లాడుతూ మార్కెట్ కార్యకలాపాల్లో పాదలుపంచుకునే వారి బోకింగ్ అనుభవాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లడంతో పాటు అవగాహనతో కూడిన నిర్ణయాలు తీసుకునేందుకు తెలివైన మౌలికవసతులతో వారికి శక్తి నిచ్చేలా షేర్ మార్కెట్ నిరంతరం కృషి చేస్తుంది. రాబోయే త్రైమిసికాల్లో షీట్లు ప్రస్తుతమున్న అనుభవం కలిగిన ట్రేడర్ల కోసం తన సామర్థ్యాలను మరింత పెంచుకునేలా అత్యాధునిక ఫీచర్లను ప్రవేశపెట్టనుంది. షేర్ మార్కెట్ 2.5 మిలియన్ల లైఫ్ టైమ్ కస్టమర్ బేస్ నెలకు 2మిలియన్లకు పైగా యాక్టివ్ మ్యూచువల్ ఫండ్ సిప్ లావాదేవీలతో గత ఏడాది కాలంలో గొప్ప వృద్ధిని సాదించింది.

# ఘనంగా సన్ ఇనిస్టిట్యూట్ ఫ్రెషర్స్ పార్టీ

(మొదటి పేజీ నుంచి)

90 శాతానికి పైగా ప్లేస్ మెంట్లు సాధించడం సాధారణమైన విషయం కాదన్నారు. సన్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు విదేశాల్లో సైతం తారస పడుతుంటారని, ఆ విద్యాసంస్థకు ఇది గర్వ కారణమని చెప్పారు. తమ చదువు కోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలను మర్చిపోకుండా, నిర్దేశించుకున్న లక్ష్యాన్ని అందుకోవాలని విద్యార్థులకు సూచించారు. కెరీర్ ను నిర్ణయించుకోవడానికి ఇదే సరైన సమయమని పేర్కొన్నారు. జీవితంలో మనకు నచ్చిన రంగంలో రాణించాలనుకుంటే ఏకాగ్రత ,పట్టుదల ఎంత ముఖ్యమని తెలియజేశారు. ప్రస్తుతం పర్యాటక రంగంలో విశేష అవకాశాలు, ఉపాధి లభిస్తున్నాయి అన్నారు. మన రాష్ట్రంలో కాకుండా ప్రపంచవ్యాప్తంగా పర్యాటక రంగానికి ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయన్నారు.గౌరవ అతిథిగా కంకటాల మల్లిక్ మాట్లాడుతూ సన్ అంటే ఒక బ్రాండ్ అన్నారు. ఎందరో విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టిన ఘనత దక్కుతుందన్నారు. సన్ సీఎండీ శ్రీకాంత్ జాస్తి మాట్లాడుతూ 20 ఏళ్ల కింద స్థాపించిన సన్ ప్రస్థానం రెండు శతాబ్దాలు పైగా కొనసాగడం ఎంతో ఆనందంగా ఉన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశా జాస్తి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యతోపాటు క్రీడా, సాంస్కృతి, పురాతన సాంప్రదాయాలు నేర్పిస్తున్నామన్నారు. దేశ విదేశాల్లో సైతం ఉపాధి కల్పిస్తున్నామని తెలియజేశారు. సినీ నటులు గంటా రవితేజ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సన్ అభివృద్ధిని చూస్తున్నానని ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత వంతుల్ని చేసిందన్నారు.తదుపరి విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు విశేషంగా అలరించాయి.ఈ కార్యక్రమంలో భాగంగా మాజీమంత్రి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఘనంగా సన్మానించి సత్కరించారు. ఫ్రెషర్స్ పార్టీ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనకు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వ్యాపారవేత్త కంకటాల మల్లిక్, సన్ ఇనిస్టిట్యూట్ సీఎండి జాస్తి శ్రీకాంత్, ఆషా, గంటా రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతం అభివృద్ధికి కృషిచేద్దాం

## జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

పాడేరు, నవంబర్, 28, ప్రభాతవార్త



వెనుకబడిన గిరిజన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అందరూ కలిసి పని చేద్దామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పిలుపు నిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా లాభాపేక్షలేని ఫోరం ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 62 స్వచ్ఛంద సంస్థలతో లాభాపేక్ష లేని ఫోరం ఏర్పాటు చేసామన్నారు. గిరిజనాభివృద్ధికి ఏజెన్సీ ప్రాంతంలో స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. సీనియర్ అధికారులు, స్వచ్ఛంద సంస్థలతో కోర్ కమిటీ ఏర్పాటు చేసామన్నారు. అధికారులు మారినా జిల్లాలో ఏర్పాటు చేసిన ఫోరం కొన సాగుతుందన్నారు. వ్యవసాభివృద్ధి, అటవీ సంరక్షణ, బాలలు, మహి సంరక్షణ, సామాజిక అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు పని చేస్తున్నాయన్నారు. స్వచ్ఛంద సంస్థల అపారమైన అనుభవం, విజ్ఞానాన్ని గిరిజనాభివృద్ధికి అందిస్తున్నారని చెప్పారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ అందరం సమన్వయంతో బాధ్యతగా జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. స్వచ్ఛంద సంస్థల సలహాలు సూచనలు తీసుకుని జిల్లా అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు. సైన్సు ఫర్ బెటర్ సొసైటీ ప్రతినిధి జగదీష్ మాట్లాడుతూ సైన్సు ప్రాముఖ్యత, భౌగోళిక శాస్త్రాలపై పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ సంస్థ ప్రతినిధి నాగమణి మాట్లాడుతూ అటవీ హక్కులు, అడవులు పరిరక్షణ, ఆహార భద్రత, నీటి రంక్షణపై చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ జిల్లా కో ఆర్డినేటర్ నారాయణ రెడ్డి, 62 స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గనుల మంత్రిత్వ శాఖ జెఎన్ఎఆర్‌డిడిసితో గీతం ఎమ్ఓయు

## స్టార్టప్‌ల ప్రోత్సాహానికి ప్రత్యేక కార్యక్రమాలు

విశాఖపట్నం, నవంబర్, 29, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ అనుబంధ విభాగమైన జవహర్‌లాల్ నెహ్రూ అలూమినియం రీసెర్చి డవలప్‌మెంట్ అండ్ డిజైన్ సెంటర్ (జెఎన్ఆర్‌డిడిసి)తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శుక్రవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు సమక్షంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ జెఎన్ఆర్‌డిడిసి గీతం డైరక్టర్ డాక్టర్ అనుపమ్ అగ్నిహెూత్రి అవగాహన ఒప్పందాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా జెఎన్ఆర్‌డిడిసిగీతం డైరక్టర్ డాక్టర్ అనుపమ్ అగ్నిహెూత్రి మాట్లాడుతూ ఖనిజ అభివృద్ధి రంగంలో చిన్న మధ్య తరహా పరిశ్రమలు మరియు స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి నిర్ధేశించిన ప్రిజమ్ పథకాన్ని అమలు చేయడంపై తాము దృష్టి పెట్టామన్నారు. దేశంలో లభిస్తున్న ఖనిజ సంపదను ప్రాసెసింగ్ చేయడం, గనుల తవ్వకాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, వ్యర్థాల రీసైక్లింగ్‌లలో స్టార్టప్‌లను ఏర్పాటు చేయడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. దీనిపై గీతం అధ్యాపకులకు, విద్యార్థులకు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు వర్క్‌షాప్‌లను సదస్సులను ఏర్పాటు చేస్తామన్నారు. గీతంతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందంలో భాగంగా నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తామని, విశ్వవిద్యాలయం పరిశోధకులు రూపొందించే సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిశ్రమలకు బదలాయించడంలో సహాయి పడతామన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ పారిశ్రామిక అవసరాలకు తగిన విధంగా మానవ వనరులను తీర్చిదిద్దడంతో పాటు పరిశోధనలకు గీతం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. దాదాపు 100 కోట్లతో పరిశోధన కేంద్రాలను అభివృద్ధి చేశామని వెల్లడిరచారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖ సంస్థలు, పరిశ్రమలతో కలిసి పనిచేస్తున్నామని పేర్కొన్నారు. గీతం అధ్యాపకులు పరిశ్రమలకు కన్సల్టెన్సి సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు. గీతంలో స్టార్టప్‌లను ప్రొత్సహించడానికి వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ (విడిసి) ఏర్పాటు చేశామని తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజి అసోసియేట్ డీన్ డాక్టర్ ఎ.కె.ప్రసాదరావు, డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# మదర్ సెంటిమెంట్ వల్లే చిత్ర విజయం

## దేవకీ నందన వాసుదేవ హీరో గల్లా అశోక్

విశాఖపట్నం, నవంబర్, 29, ప్రభాతవార్త



శ్రీ లలితాంబిక ప్రొడక్షన్ బ్యానర్ పై సూపర్ స్టార్ మహేశ్ బాబు మేనల్లుడు గల్లా అశోక్ హీరోగా మానస వారణాసి హీరోయిన్ గా అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో సోమినేని బాలక్రిష్ణ నిర్మించిన లిదేవకి నందన వాసుదేవ చిత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లో విజయ వంతంగా ప్రదర్శితమవుతుంది. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న విజయోత్సవ ర్యాలీ లో భాగంగా విశాఖ పట్నం ఎం వి పీ కాలనీ బీచ్ రోడ్డులో గల గాదిరాజు ప్యాలెస్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్ లో ఈ సినిమా యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. హీరో గల్లా అశోక్ మాట్లాడుతూ, తొలి రోజు టాక్ తో కాస్త నిరాశ చెందినా, దర్శకుడు పిక్ అప్ అవుతుందని బలంగా చెప్పడంతో ధైర్యం వచ్చింది అన్నారు. సినిమా ఇంత పెద్ద హిట్ చేసిన ప్రేక్షకులకు ధన్య వాదాలు తెలిపారు. తాను సితార ప్రొడక్షన్ లో మూడవ సినిమా చేస్తాను అన్నారు. మదర్ సెంటి మెంట్ బాగా పండింది అన్నారు.

### దర్శకుడు అర్జున్

జంధ్యాల మాట్లాడుతూ, ఇది ప్రేక్షకుల విజయం అని అభివర్ణించారు. మౌత్ టాక్ తో సినిమా విజయం సాధించింది అన్నారు. ప్రేక్షకులకు థాంక్స్ చెప్పడానికి వైజాగ్ వచ్చాం అన్నారు. సూపర్స్టార్ అభిమానులకు ధన్య వాదాలు తెలిపారు.

మెగా ఫ్యామిలీలో ఒక హీరో తో తరువాతి సినిమా వుంటుంది అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. సినిమా విజయ యాత్రలో భాగంగా తరువాత చిత్రం బృందం మద్దిలపాలెంలో గల కిన్నెర థియేటర్ లో ప్రేక్షకులతో ముచ్చటించారు.

## సంక్రాంతి నాటికి రోడ్లన్నీ పూర్తి చేస్తాం: హెూం మంత్రి వంగలపూడి 'అనిత'



నక్కపల్లి,నవంబర్ 29, ప్రభాతవార్త

సంక్రాంతి నాటికి పాయకరావుపేట నియోజక వర్గంలో అన్ని గ్రామాలను కలుపుకొని మరమ్మ త్తుల గుర్తైనవి రహదారులు లేని వాటికి పక్కా రహదారి మార్గాలు కల్పిస్తూ పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత చెప్పారు నర్సీపట్నం నుంచి రేవు పోలవరం వరకు మార్గమధ్యంలో ఉన్న దార్లపూడినీ కలుపుకొని అడ్డు రోడ్డు వరకు రూ.24 లక్షలతో రహదారి నిర్మాణాలకు సంబంధించి దార్లపూడి వద్ద శుక్రవారం ఆమె చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేశారు. ముందుగా హెూం మంత్రి వంగలపూడి అనిత భూమి పూజ కార్యక్రమాన్ని చేశారు ఆమెతోపాటు అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు చేతుల మీదుగా శంకుస్థాపన చేయించారు. దార్లపూడి గ్రామానికి వచ్చిన ఆమెకు టిడిపి మండల శాఖ అధ్యక్షులు అమలకంటి అబద్ధం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ రహదారిని పట్టించుకోలేదని, దాన్ని దృష్టిలో ఉంచుకొని నర్సీపట్నం-రేవు పోలవరం రహదారి పనులకు 24 కోట్ల మంజూరు చేయడం జరిగిందని పనులు పూర్తి చేస్తున్నామని చెప్పారు. ఈరోడ్డు వలన ప్రజలు ఐదు సంవత్సరాలు ఇబ్బందులు పడ్డారని ఈ రహదారిలో ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరిగాయని దానికి గల కారణం గత ప్రభుత్వాలు వ్యవహరించిన తీరని అన్నారు.



ప్రతిపక్షం ఉన్నప్పుడు ఈ రహదారి కోసంపాదయాత్ర కూడా చేశానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. 24 లక్షలతో రహదారి నిర్మాణం చేపట్టడంతో ఈ ప్రాంతపు ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో సంక్రాంతికి కొన్ని రోడ్లు గుంతలు లేకుండా పూర్తి చేస్తామని చెప్పారు. గత ఐదు సంవత్సరాలుగా పంచాయితీల్లో ఒక్క రోడ్డు కూడా వెయ్యి లేకుండా కాలక్షేపం చేశారని విమర్శించారు. ప్రజలకు ఏ కష్టం లేకుండా చూసుకునే బాధ్యత కూటమి ప్రభుత్వాన్ని దేనిని అనితమ్మ అన్నారు. ప్రస్తుతం మహిళల స్వయం ఉపాధిపై దిష్టి సారించామని అన్నారు. గ్రామాలు-మండలాలు కనెక్టవిటి ఉండే రోడ్లుకు టోల్ గేట్లు ఉండవని ఆమె చెప్పారు. త్వరలో ఇందేశమ్మవాక రోడ్డు కూడా పూర్తి చేస్తామని చెప్పారు. గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరిగే అని అప్పటి పనులే కనిపిస్తున్నాయి తప్ప గత ప్రభుత్వంలో ఒక పని కూడా జరగకుండా కాలక్షేపం చేశారని విమర్శించారు. పాయకరావుపేట మంత్రి అయ్యాక మరింత బాధ్యత పెరిగిందని ఆ బాధ్యత ప్రకారం చేస్తానని బాధ్యతను ఏనాడు విస్మరించారని ఆమె చెప్పారు. అనంతరం జెసిబీని ఆమె నేరుగా నడిపి పనులు ప్రారంభించారు. ఆమెతోపాటు రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్తు, జడ్పిటిసి కాకర దేవి, పాయకరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు గెడ్డం బుజ్జి, వంగలపూడి గోవిందు, నల్లల వెంకటరాజుతో పాటు టిడిపి నాయకులు పలువురు ఉన్నారు.

## వైభవంగా అమ్మవారికి లక్ష కుంకుమార్చన

అనకాపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త



కార్తీక మాస శివరాత్రి సందర్భంగా గవరపాలెం శ్రీ భోగ లింగేశ్వర స్వామి వారికి శుక్రవారం లక్ష బిల్వార్చన, అమ్మవారికి లక్ష కుంకుమార్చన కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు ఈ పూజలలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, మద్దాల నారాయణరావు, పెంటకోట గణేష్, మళ్ల సూరిబాబు, రాపేటి నాగ సంతోష్, బి. నాగేశ్వరరావు, దూలం సత్యవతి, ఈవో బి.మురళీకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

## మా గ్రామ అభివృద్ధికి సహకరించండి.. హెూం మంత్రి అనితకు మత్స్యకారుల వినతి..

నక్కపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త



మండలంలోని రాజయ్యపేట గ్రామ అభివృద్ధికి సహకరించాలని శుక్రవారం జరిగిన ప్రజా వేదిక వద్ద ఆ గ్రామ మత్స్యకారులు సమస్యలపై రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితకు వివరిస్తూ మత్స్యకారుల సమస్యలు దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం అందజేశారు. మాజీ సర్పంచ్ పిక్కి శ్రీనివాస రావు, ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, మాజీ ఉప సర్పంచ్ సిరిపల్లి అప్పలరాజు, పిక్కి కోటి అందజేశారు.

## నక్కపల్లిలో ముగిసిన ఆంధ్రా యూనివర్శిటీ హాకీ సెలక్షన్స్

నక్కపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త



మండల కేంద్రం హాకీ క్రీడా మైదానంలో శుక్రవారం ఆంధ్రా యూనివర్శిటీ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పురుషుల హాకీ టీం ఎంపి కలు ఘనంగా ముగిసాయి. స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా"శివయ్య, ఫిజికల్ డైరెక్టర్ కే.దుర్గారావు ఆధ్వర్యంలో బియస్ హాకీ క్లబ్ పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీలకు రిటైర్డ్ డి.యస్.డి.వో నగిరెడ్డి సూర్యారావు, ఆంధ్రా యూ నివర్శిటీ స్పోర్ట్స్ బోర్డు డైరెక్టర్ డా.ఎన్.విజయ మోహన్, ఆంధ్రా యూనివర్శిటీ ప్రధాన కార్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషన్ అధికారి డా.ఏ.పల్లవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సెలక్షన్స్ లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు డిశంబర్ 3నుండి 8వ తేదీ వరకు చెన్నయ్ ఎం.ఆర్.కే స్టేడియంలో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ హాకీ మెన్ టోర్నమెంట్ లో పాల్గొంటారు అని అన్నారు. ఈ సందర్భంగా చెన్నయ్ జట్టుకు ఎంపిక ఐయిన క్రీడాకారులు బియస్ హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, అధ్యక్షులు చిన్న అప్పారావు, సెలక్షన్స్ కమిటీ సభ్యులు లక్ష్మణ్ రెడ్డి, వెంకటేష్,కోచ్ రాంబాబు,కార్యదర్శి తాతాజీ, సీనియర్ జాతీయ క్రీడాకారుడు గాజులు రామచంద్ర రావు, కొల్నాటి నానాజీ.ఎస్.జి.ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.నాగేశ్వరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గోడ పత్రిక విడుదల..


నక్కపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త



పిఠాపురం ఎస్. రాయవరం మండలం అడ్డరోడ్డులో గోపాలపురం గ్రామం (తులసి కళ్యాణ మండపం)లో డిసెంబర్ 2న నిర్వహించే గురువే మన గమ్యం-ఉత్తమ అధ్యాపక ఉపాధ్యాయ అవార్డు (గ్రహీతల అభినందన సభ గోడపత్రికను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హెూం శాఖ విపత్తు నిర్వహణ శాఖా మాత్యులు వంగలపూడి అనిత చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు ఉన్నత ఆశయాలు కలిగిన ఎత్తైన శిఖరాలు అని వారిని చేరుకోవడమే మన గమ్యం అని ఇటువంటి మంచి కార్యక్రమాల వలన గురువుల గౌరవం మరింత పెరుగుతుందని తెలియజేశారు. పిఆర్టియు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు డి. గోపి నాథ్, మండల అధ్యక్షులు రమణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, సమన్వయకర్త సత్యనారాయణ, నక్కపల్లి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణ, శివాజీ, ఉపాధ్యాయులు ప్రకాష్, ఆచారి పాల్గొన్నారు.

## డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు పంపిణీ

నక్కపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గంలో రైతులకు సంబంధించిన డ్రిప్ ఇరిగేషన్ పరికరాల వాహనాన్ని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం సమీపంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ది దారులకు డ్రిప్ పరికరాలు మంజూరు పత్రాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్, నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, టిడిపి నాయకులు కొప్పిశెట్టి బుజ్జి, కురందాసు నూకరాజు, అమలకంటి అబద్దం, గింజల లక్ష్మణరావు, జనసేన నాయకులు గెడ్డం బుజ్జి తదితరులు ఉన్నారు.



## గీత కార్మికులకు మద్యం షాపులు కేటాయించాలి

కశింకోట, నవంబర్ 29, ప్రభాతవార్త

గీత కార్మికులకు 20 శాతం రిజర్వేషన్ పెంచి మద్యం షాపు కేటాయించాలని యర్రా దేముడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కశింకోట మండలం తాళ్ళపాలెం మండల గీత కార్మి కులు సంఘ సమావేశం శుక్రవారం జరిగింది. ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమ నిధులు 5 వేల కోట్లు కేటాయించాలని అన్నారు, ప్రమాదంలో మృతి చెందిన గీత కార్మికుల కుటుంబ సభ్యులకు ఎక్సైజ్ డిపార్ట్మెంటు ద్వారా 10 లక్షలు చెల్లించాలన్నారు, భీమా అమలు చేసి ప్రభుత్వం ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాలని తెలిపారు. వృత్తి చేస్తున్న వారికి సొసైటీ సభ్యత్వం, గుర్తింపు కార్డులు ఇవ్వాల అన్నారు. సొసైటీలు అధ్యక్షులకు సొలువలు కట్టి సత్కరించారు. కశింకోట, బయ్యవరం, వెదురుపర్తి, నర్సింగపల్లి గీత కార్మికులు సంఘం అధ్యక్షులు కట్టా ఈశ్వరరావు, పోలుసు మహలక్ష్మి నాయుడు, దమ్ము జాన్, తుట్టా అప్పారావు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుల వేలంపాటపై కేసు నమోదు

నక్కపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం పేట సూది పురం గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహణకు సంబం ధించి వేలంపాట నిర్వహించిన సంఘటనపై కేసు నమోదు చేశామని ఎస్సై విభీషణరావు శుక్రవారం తెలిపారు. పేట సూది పురంలో బెల్ట్ షాపులు నిర్వాణ విషయంపై అందిన సమా చారంపై విచారణ చేపట్టిన పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ మేరకు వాటి నిర్వహణపై విచారణ చేపడుతున్నామని బాధ్యులపై చర్యలు ఉంటాయని ఎస్ఐ తెలిపారు.

## మెగా తల్లిదండ్రుల వెబెక్స్ సమావేశం జయప్రదం చేయండి..



నక్కపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

నక్కపల్లి హైస్కూల్లో శుక్రవారం రాత్రి విద్యాశాఖ ఉన్నతాధికారులు నిర్వహించిన రాష్ట్ర స్థాయి వెబెక్స్ మీటింగ్‌కు జిల్లా విద్యాశాఖ అధికారి జి.అప్పారావు నాయుడు హాజరయ్యారు. ఈ సమావేశంలో డిశంబరు నెలలో పెద్దఎత్తున ప్రతిష్టాత్మంగా నిర్వహించే మెగా తల్లిదండ్రుల సమావేశంను పండుగ వాతావరణంలో విజయ వంతం చేయాలన్నారు. లీడ్ అమలుపై వెబెక్స్ లో తెలియజేశారు. ఇటీవల నిర్వహించిన ఫార్మేటీవ్ పరీక్షలలో విద్యార్థులు సాధించిన ప్రగతిని సమగ్ర ప్రగతినివేదిక కార్డుల ద్వారా పేరెంట్స్‌కు తెలియజేసి చర్చించాలన్నారు. తల్లిదండ్రుల సమావేశానికి హాజరయిన వారితో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సమన్వయంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాయకరావుపేట, నక్కపల్లి మండలవిద్యాశాఖాధి కారులు నరేష్,రమేష్ బాబు,సీనియర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జి.నారాయణరావు, ఉపాధ్యాయులు సుందరరావు, ఎన్.వి.ఎస్.ఆచార్యులు, టి.వి.రమణ, శివాజీ, చోడిశెట్టి సత్యనారాయణ సి.ఆర్.పీ.లు గంగేశ్వరరావు, అప్పారావు, అప్పలనాయుడు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాలెం తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన..

ఎలమంచిలి, నవంబర్ 29, ప్రభాతవార్త



రాంబిల్లి మండలం మర్రిపాలెం గ్రామంలో రూ.6 కోట్ల 90 లక్షలతో నిర్మించే తారు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ మౌలిక వసతి సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం రహదారులు మౌలిక సదుపాయాలు విషయంలో అసలు పట్టించుకోలేదని రహదారులు మరింత అధ్వాన స్థితిలో ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామీణ ప్రాంతంలో మంచి వాతావరణంలో ఉండే విధంగా రోడ్లు, మౌలిక వసతి సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సాధించారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ రైతులకు విత్తనాలు, వరి, మినుములు, పెసలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగ నాయకులు, లాలం భవాని భాస్కర్, వసంతవాడ దిన్‌బాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌ను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు..



నక్కపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

ప్రజా దర్బార్‌ను విజయవంతంగా ప్రజా దర్బారు కార్యక్రమం నిర్వహించినందుకు అధికారులకు ప్రజాప్రతినిధులకు కూటమి నాయకులకు ధన్యవాదాలు రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత ముగింపు సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చిన అర్జీకి పరిష్కారం వస్తుందనే నమ్మకాన్ని ప్రజలకు కలిగించాలని హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులకు తెలిపారు. శుక్రవారం నక్కపల్లి మండలం తహసిల్దారు కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమం అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమంలో సుమారు 1500 అర్జీలు ప్రజలు అందజేసినట్లు తెలిపారు. ఎక్కువగా రెవెన్యూ , గృహ నిర్మాణం, విద్యుత్ శాఖకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రత్యేక పోర్టల్ ఏర్పాటుచేసి ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీకి అందినట్లుగా అర్జీదానికి మెసేజ్ పంపించాలన్నారు. ఎక్సైజ్ శాఖ సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని, బెల్ట్ షాపులు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖలకు చెందిన అర్జీలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, మూడు నెలల తరువాత ఏర్పాటు చేసే ప్రజా దర్బార్ నాటికి ఈ దర్బార్లో వచ్చిన అర్జీలకు సంబంధించి పెండింగ్ ఉండకూడదని అధికారులకు దిశనిర్దేశం చేసారు. నక్కపల్లిలో సదరం క్యాంప్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ వివి రమణ, జిల్లా అధికారులు, నక్కపల్లి తహసిల్దారు ఆర్.నరసింహమూర్తి, మండల అభివృద్ధి అధికారి డి. సీతారామరాజు, డివిజనల్, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు కొప్పిశెట్టి వెంకటేష్, కొప్పిశెట్టి బుజ్జితోపాటు పాల్గొన్నారు.

## శ్రీ సత్యనారాయణ దేవస్థానం చైర్మన్ మురళీకి సన్మానం

అనకాపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త



స్థానిక శ్రీ భోగలింగేశ్వర స్వామి దేవస్థానంలో హర హర మహాదేవ మాలధారణ సిండికేట్ ఆధ్వర్యంలో గురుస్వామి, సుంకరమెట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన బొడ్డేడ మురళి కి సన్మానం జరిగింది. దేవస్థానం అర్చకులు పేరూరి చిన్ని, పేరూరి గోపి వేదమంత్రాలతో ఆశీర్వదించారు. హర హర మహాదేవ మాలధారణ సిండికేట్ గురుస్వామి యల్లపు చంద్రమోహన్ మాట్లాడుతూ మురళి భవిష్యత్తులో ఇలాంటి పదవులు ఇంకెన్నో రావాలని, చిన్నవయసులోనే మంచి స్థాయికి ఎదిగిన మురళి అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి సుమిచిత స్థానం కల్పించిన శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాల ధారణ సిండికేట్ సభ్యులు మాట్లాడుతూ మా గురుస్వామి మురళికి సుంకరమెట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్‌గా ఇచ్చిన పెద్దలందరికీ మా హరహర మహాదేవ మాలధారణ సిండికేట్ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరునాయుడు, కాండ్రేగుల అప్పారావు, కర్రీ అప్పాజీ, పెతకంశెట్టి గంగాధర్, సూర్యం దేవస్థానం అర్చకుడు రాము పాల్గొన్నారు.

## గంజాయి నిందితులు అరెస్ట్

నక్కపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త



గంజాయితో పట్టుబడిన ఐదుగురు వ్యక్తులను శుక్రవారం సాయంత్రం అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు ఎస్సై విభూషణరావు తెలిపారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఎస్. రాయవరం మండలం తిమ్మాపురం -అడ్డరోడ్డు నందు కొంతమంది వ్యక్తులు గంజాయి తరలిస్తుండగా ఐదుగురు వ్యక్తులు పట్టుబడ్డారని వారిని విచారించగా వారి వద్ద నుండి 12 కేజీలు గంజాయిని ఉన్నట్లు గుర్తించమని ఎస్సై విభూషణరావు చెప్పారు. ఈ గంజాయిని దారకొండ ఏజెన్సీలో ఉన్న ఒరిస్సా బోర్డర్ నుండి కడప ప్రాంతానికి తీసుకు వెళ్తున్నట్లు విచారణలో వెల్లడైందని చెప్పారు.

## వైద్య సిబ్బంది సమస్యలపై అర్జీ..!



నక్కపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

నక్కపల్లిలో శుక్రవారం నిర్వహించిన"ప్రజా దర్బార్" కార్యక్రమంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితకి వైద్య ఆరోగ్య శాఖ ఏ.ఎన్.ఎంలు క్షేత్ర స్థాయి సిబ్బంది సమస్యలపై తెలుగునాడు ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఎస్.వి. ప్రసాద్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి పాతాల రామారావు, కసిరెడ్డి నరసింహారావు(శివ) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

## సురేంద్రను సత్కరించిన గ్రామ కమిటీ ప్రతినిధులు

అనకాపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మల్ల సురేంద్రని వారి స్వగృహంలో విజయరామ రాజుపేట గ్రామ కమిటీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలుసుకొని సత్కరించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఎన్నో సంవత్సరాల నుండి పార్టీకి సేవ చేస్తూ, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో గవర కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించడం చాలా సంతోషాన్ని కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల శివ రామకృష్ణ, పలక రాము, పిట్ల బుద్దిస్, బొబ్బిలి అప్పారావు, పలక సత్యనారాయణ, పోలవరపు త్రినాధ్, పూడి త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.




## యువతి అదృశ్యంపై కేసు నమోదు..

నక్కపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

యువతీ అదృశ్యంపై ఎస్. రాయవరం పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు ఎస్సై విభూషణలో అందించిన వివరాలు ఇలా ఉన్నాయి ఎస్. రాయవరం మండలం పెట్టు గొల్లపల్లి గ్రామానికి చెందిన మల్లు స్రవంతి (20) అనే మహిళ కనిపించట్లేదని వారి తండ్రి శుక్రవారం ఫిర్యాదు చేయగా కనిపించడం లేదని కేసు నమోదు చేయడం జరిగింది తెలిపారు. ఆమె గురించి ఎటువంటి సమాచారం తెలిసిన ఈ కింది 9440796107 నెంబర్‌కు సమాచారం అందించవలసిందిగా పోలీసు కోరారు.

## మోటార్ సైకిళ్ల దొంగలు అరెస్టు .. ముగ్గురు అదుపులోకి..

యలమంచిలి, నవంబర్ 29, ప్రభాతవార్త



పట్టణంలోని సర్కిల్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. బైక్ చోరీలకు పాల్పడుతున్న ముగ్గురుని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వీరిని కొత్త ఎర్రవరం కొలిమిరమ్మ గుడి సమీపంలో నేషనల్ హైవేపై అనుమానస్థితిలో సంచరించడంతో వీరిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా వీరి వద్ద ఆరు బైక్లను గుర్తించినట్లు తెలిపారు. మీరు పలు కేసుల్లో ముద్దాయిలని కూడా అన్నారు. ఎలమంచిలికి చెందిన ఒకరు, నక్కపల్లి మండలానికి చెందినవారు ఒకరు, అనకాపల్లి చెందిన ఒకరిగా గుర్తించామని తెలిపారు. వీరిని రెస్ట్ చేసి రిమాండ్కు తరలించామని, మీరు దొంగలించిన బైకులు 6 స్వాధీనం చేసుకోగా వీటి విలువ సుమారు రూ.5 లక్షలు ఉంటుందని అన్నారు. వీరిలో ఒకరు గతంలో గంజాయి కేసులో ముద్దాయిని కూడా తెలియజేశారు. పట్టణ ఎస్సై సావిత్రి,పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం..

ఎలమంచిలి, నవంబర్ 29, ప్రభాతవార్త

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు తెలియజేశారు. కౌన్సిల్ సభ్యులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరుకావాలని కోరారు.

## గోడ పత్రిక విడుదల

నక్కపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త



వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు రాయితీపై రబీ విత్తనాలు సరఫరా ప్రారంభంతో పాటు రబీ పంటల బీమా పై గోడ పత్రికను హెూం మంత్రి వంగలపూడి అనితమ్మ చేతుల మీదగా ఆవిష్కరించడం శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారి ఉమా ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు సమక్షంలో విడుదల చేశారు. తూఫాన్, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు వలన పంట నష్ట పోయినట్లు ఐతే రైతుకు భీమా వర్తిస్తుందని తెలిపారు. జిల్లాలో రబీకు గానూ వరి 6345ఎకరాలు, అపరాలు మినుము 15682ఎకరాలు,పెసర 6883 ఎకరాలు సాగులో వున్నది.రైతులు అందరూ పంటల బీమా చేయించుకోవాలి. వరికి భీమా మొత్తము ఎకరకి 42000కు గానూ రైతు రూ 630 ప్రీమియం చెల్లించాలి. ఆఖరు తేది డిసెంబర్ 31, అపరాలు మినుము, పెసరకు భీమా మొత్తం ఎకరాకు రూ.2వేలు రైతు కట్ట వలసిన ప్రీమియం రూ.300 భీమా కట్టుటకు ఆఖరు తేది డిసెంబర్ 15. ఆర్ఎస్‌కె సిబ్బంది అందరూ రైతులకు పంటల బీమా కట్టేలా ప్రోత్సహించాలి అని జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశించారు.

## మండలంలో శరవేగంగా సాగుతున్న అభివృద్ధి పనులు


మాకవరపాలెం, నవంబర్ 29, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలంలో అభివృద్ధి పనులు శరవేగంతో సాగుతున్నాయి. ఈ మేరకు మండలములోని అన్ని పంచాయతీ పరిధిలో గ్రామాల్లో అభివృద్ధి పనులు మంజూరు చేయడంతో పనులు ఊపొందు కున్నాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు నర్సీపట్నం నియోజవర్గంలో నాలుగు మండలాలకు మూడు దశలలో నిధులు మంజూరు చేశారు. దీంతో గ్రామాల వారీగా సిమెంట్ రోడ్ల డ్రైనేజీలు కల్వర్టులు శరవేగంగా నిర్మాణ పనులు చేపట్టారు. దీనిలో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను పంచాయతీరాజ్ డిఇ ఈశ్వరరావు పరిశీలించారు. పంచాయతీరాజ్ డి,ఇ శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇందులో భాగంగా ఈరోజు చామంతిపురం పెద్దపాలెం తూటిపాల బూరుగుపాలెం గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డి ఇ మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై పూర్తిస్థాయి పర్యవేక్షణ ఉంటుందని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు చేపట్టడంజరుగుతుందన్నారు. కార్యక్రమంలో పైడిపాల సచివాలయ ఇంజనీరింగ్ అధికారి సునీల్ స్థానిక నాయకులు వంటాకు శ్రీరామ్మూర్తి రుత్తల నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకుంటే ఇకపై జరిమానాలే:జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త



ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే ఇకపై జరిమానా విధిస్తామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అనకాపల్లి జిల్లాలో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వలన ఎక్కువమంది దురదృష్టవశాత్తు మరణిస్తున్నారని అన్నారు. ఈ ఏడాది అనకాపల్లి జిల్లాలో ద్విచక్ర వాహన ప్రమాదాల కేసులు 103 నమోదు అవ్వగా, 104 మంది మృతి చెందారని, 35 మంది క్షతగాత్రులు అయ్యారని అన్నారు. అనకాపల్లి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారించేందుకు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించే లా పటిష్టంగా ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వలన ఎక్కువమంది దురదృష్టవశాత్తు మరణిస్తున్నారని అన్నారు. ద్విచక్ర వాహనదారులు మొదటిసారి పట్టుబడితే జరిమానా, రెండోసారి పట్టుబడితే 3 నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. అదేవిధంగా మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అతివేగంగా నిర్లక్ష్యంగా నడిపిన, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్లో ప్రయాణించిన, హెల్మెట్ ధరించి క్లిప్ పెట్టకపోయినా, ఐ.ఎస్.ఐ మార్క్ (నాణ్యమైన) హెల్మెట్ వాడకపోయినా, పిలియన్ రైడర్ (వెనక కూర్చున్న వ్యక్తి) తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లేనియెడల అటువంటి వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ చలాన్లు మూడు కంటే ఎక్కువ కట్టకుండా తిరుగుతున్న వాహనాలను సీజ్ చేసి జరిమానా కట్టిన తర్వాతే వాహనాన్ని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా స్కూల్స్, కాలేజీలలో రోడ్డు భద్రతా నియమాలు పట్ల అవగాహన కల్పిస్తున్నామని, ప్రజల భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని జిల్లా ఎస్పీ కోరారు.

## ఘనంగా గౌరీశ్వరుని రథోత్సవం

చోడవరం, నవంబర్ 29, ప్రభాతవార్త



చోడవరంలో వేంచేసి ఉన్న శ్రీ స్వయంభు గౌరీశ్వర స్వామి వారి రథోత్సవ కార్యక్రమం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఓ పండగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గూనూరు సురేష్ ఆధ్వర్యంలో కార్తీక మాసం మాస శివరాత్రి పురస్కరించుకొని స్వామి వారి ఆలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు అనేక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజుతోపాటు ఆలయ కమిటీ సభ్యులు స్థానికులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి అమ్మవారికి లక్ష పత్రి పూజ, లక్ష కుంకుమార్చన విశేష పూజలు నిర్వహించారు. అలాగే రుద్రాభిషేకం, పంచామృత అభిషేకాలు, గోపూజ వంటి వివిధ కార్యక్రమాలను అర్చక బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం స్వామివారి అమ్మవారి ఉత్సవ విగ్రహాలను రథంలో పురవీధుల్లో అంగరంగ వైభవంగా ప్రజల దర్శనార్థం ఊరేగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, గూనూరు పెద్దచ్చిబాబు, సకురు కోటేశ్వరరావు, గూనూరు ప్రభాకర్, మాదిరెడ్డి జోగు నాయుడు, స్కూల్ కమిటీ చైర్మన్ సత్తిబాబు, హరి చీపురుపల్లి సూర్య నారాయణ, బుజ్జి అనేకమంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : పిఆర్‌టియు



డుంబ్రిగూడ, నవంబర్ 29,ప్రభాతవార్త

అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు కూటమి ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని అల్లూరి సీతారామ రాజు జిల్లా పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు మండ్యా గురు శ్రీను, డుంబ్రిగూడ మండలం అధ్యక్షులు కే లక్ష్మణరావులు విజ్ఞప్తి చేసారు. శుక్రవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు గత కొన్ని సంవత్సరాల నుంచి ఉన్నాయని ఆ సమస్యలు కూటమి ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించే దిశగా ముందడుగు వేయాలని వారు కోరారు. ప్రధానంగా జిపిఎఫ్, జడ్.పి.ఎఫ్, ఏపీజిఎల్ఐ, ఈఎల్ఎస్, వంటి సమస్యలు ఉన్నప్పటికీ గత ప్రభుత్వము పరిష్కరించలేదని దాంతో ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వివిధ రకాల యాపుల పేరుతో సమయాన్ని వృధా చేస్తున్నా యని అటు యాపులు చూసుకోవాలా! విద్యార్థులకు పాఠాలు చెప్పుకోవాలా! అర్థం కాక ఉపాధ్యాయ లోకం సతమతమవుతుందని వారు. ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రెసిడెన్షియల్ ట్రైనింగ్ రద్దు చే సి డివిజన్ స్థాయి శిక్షణ ఇవ్వాలి లేదా శిక్షణను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం : రేంజర్ మూర్తి

ఎటపాక, నవంబర్ 29, ప్రభాతవార్త



ప్లాస్టిక్ నిర్మూలిద్దాం పర్యావరణాన్ని కాపాడు ద్దాం అని నెల్లిపాక ఫారెస్ట్ రేంజ్ అధికారి పి.వి.వి.మూర్తి అన్నారు. మండల పరిధిలోని పురుషోత్త పట్నం పంచాయతీ పరిసర ప్రాంతం అయిన సెంటెన్స్ స్కూల్ శివారు ప్రాంతాల్లో శుక్రవారం శ్రమదానం కార్యక్రమంలో భాగంగా .పరిసరాలలో ఉన్న చెత్త చెదారాన్ని ప్లాస్టిక్ కవర్లుతో పాటు రిజర్వ్ ఫారెస్ట్‌లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను, తీసివేసి పరిసరాలు శుభ్రం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యవర్ధలు వల్లన కలిగే అనర్థాలు పై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వల్లన వాయు కాలుష్యము అవుతుంది అని దాని ద్వారా అనారోగ్య సమస్యలు వస్తాయి అని అన్నారు. ప్లాస్టిక్ భూమి లో కలిసి పోవడం వల్లన కూడా అనారోగ్యాలు కలుగుతాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్వో అశ్వని కుమార్, యాఫ్.బి.ఓ లు మూర్తి, శ్రీకాంత్, దుర్గా, హెల్పరు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వరి కోతలను వాయిదా వేసుకోవాలి

కొయ్యూరు నవంబర్ 29 ప్రభాతవార్త



తుఫాన్ ప్రభావంతో మరో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని సమాచారం ఉన్నందున రైతులు వరి కోతలను వాయిదా వేసుకోవాలని ఎంపీపీ బడుగు రమేష్ బాబు, మండల వ్యవసాయ అధికారిణి ఉమాదేవి కోరారు. శుక్రవారం మండలంలోని రేవళ్ళ సచివాలయ పరిధిలో ఎంపీపీ రమేష్ బాబు, మండల వ్యవసాయ అధికారిణి ఉమాదేవి వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మరో మూడు రోజులుపాటు తుఫాను ప్రభావంతో వర్షాలు కురియనున్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడం వలన రైతులు వరి కోతలు వాయిదా వేసుకోవాల్సిందిగా ఏవో సూచించారు. అంతేగాక తుఫాన్ వల్ల వచ్చే భారీ వర్షాలు నేపథ్యంలో రైతులకు పలు రకాల సూచనలు సలహాలు అందించారు. అదేవిధంగా రైతులు ఎవరైతే పంటలు కోసినట్లయితే వాళ్లు వాటిని బరకాలతో కప్పుకొని జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రైతు సేవ కేంద్రం సిబ్బంది అగ్రికల్చర్ అసిస్టెంట్ రూప, ఉష, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## మీకోసంకు 86 అర్జీలు

పాడేరు, నవంబర్29, ప్రభాతవార్త

పాడేరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 86 అర్జీలు అందాయి. జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి.ఆర్.ఓ. పద్మలతతో కలిసి వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అర్జీలను సంబంధిత శాఖాధికారులకు అందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదు పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించ కూడదని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేసారు. పెదబయలు మండలం ఉక్కుర్బ గ్రామం నుండి చిన ఉక్కుర్బ గ్రామానికి సిసి రోడ్డు నిర్మించాలని పి.ఈశ్వరరాజు వినతి పత్రం సమర్పించారు. పాడేరు మండలం సలుగు పంచాయతీ ఈదులపాలెం గ్రామస్తులు వంతాల లావణ్య, వి. ప్రసాదు, పి.అప్పారావు తదితరులు అటవీ హక్కు పత్రాలు మంజూరు కోసం దరఖాస్తు చేసారు. జి.మాడుగుల మండలం పెదలోచలి పంచాయతీ బొడ్డపుట్టు గ్రామానికి రోడ్డు నిర్మించాలని పి. సింహాచలం పి. అప్పారావు, ఎం. బాబూరావు తదితరులు వినతిపత్రం సమర్పించారు. అరకు వ్యాలీ మండలం చొంపి పంచాయతీ జంక్షన్ నుండి వర్ర గామం వరకు 22 కిలో మీటర్లు తారు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సర్పంచ్ జన్ని కాంతమ్మ వార్డు మెంబరు కె.నిర్మల వినతిపత్రంలో పేర్కొన్నారు. అరకు వ్యాలీ మండలం సిరగాం పంచాయతీ లంతపాడు, తెంగడ వలస గ్రామాల పరిధిలో ఉన్న వాటర్ ఫాల్స్ ను అభివృద్ధి చేయాలని వార్డు మెంబరు కె.రాము నాయుడు, జె. చిరంజీవి కోరారు. జి.కె. వీధి మండలం రింతాడ పంచాయతీ గుర్రాల గొంది గ్రామానికి రోడ్డు మంజూరు చేసారని ఫారెస్టు అనుమతులు లేక పనులు నిలిచి పోయాయని ఫారెస్టు అనుమతులు మంజూరు చేసి రోడ్డు పనులు ప్రారంభించాలని ఉప సర్పంచ్ ఎం. సోమేష్ కుమార్ వినతి పత్రం అందజేసారు. చింతపల్లి మండలం అంజలి శనివారం పంచాయతీ ఊబల గరువు గ్రామానికి ఉపాధి హామీ పథకంలో రోడ్డు మంజూరు చేసారని సంబంధిత కాంట్రాక్టరు పనులు చేపట్టడం లేదని గ్రామస్తుడు పాంగి శివ ఫిర్యాదు చేసారు.ఈ కార్య క్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు, జిల్లా పంచాయితీ అధికారి బి. లవరాజు, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్.కుమార్, గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు కె.వేణు గోపాల్, జి. డేవిడ్, పాడేరు తాహశీల్దార్ వి.త్రినాధరావు నాయుడు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల సంరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టండి..


పాడేరు, నవంబర్29,ప్రభాతవార్త



బాలికల సంరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంచాలకులు ఎ.ం వేణు గోపాల్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం పాడేరు పర్యటనలో భాగంగా స్థానిక బాల సదనాన్ని ఆయన సందర్శించారు. జిల్లా బాల సంరక్షణా కేంద్రం, శిశు గృహ, వన్ స్టాప్ సిబ్బందితో సామావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్ స్టాప్ సెంటర్ సిబ్బందికి లీగల్ కౌన్సి లింగ్, మెడికల్ సపోర్టు, బాలికా సంరక్షణపై శిక్షణ అందిస్తా మన్నారు. బాలల డార్మెంటరీని పరిశీలించారు. శిశు గృహ నిర్మాణా నికి ప్రతిపాదనలు పంపిస్తే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. బాల సదనంలో విద్యాకార్యక్రమాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం బాలికలకు దుస్తులు పంపిణీ చేసారు. ఆది వాసీ మహిళా హక్కులు పరిరక్షణ సమితీ రాజమండ్రి కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్ నుండి సేకరించిన లక్షరూపాయలను పోస్టు ఆఫీసులో డిపాజిట్ చేసి హుకుంపేట మండలం దొంతు రాయి గ్రామానికి చెందిన కాకరి మోక్షత పేరు మీద డిపాజిట్ చేసి సంబంధిత పత్రాలను మోక్షితకు అందజేసారు. అనంతరం కిచెన్ గార్డెన్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ వి. అభిషేక్, ఐసిడి ఎస్, ఆర్.జె.డి. జి. చిన్మయిదేవి, పి.డి. సూర్య లక్ష్మి, సిడిపి ఓ ఝాన్సీ లక్ష్మి, బాల సదనం సూపర్ఇండెంట్ ఊర్మిళ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్ష రాలు రాధ, కమిటీ సభ్యులు, ఆదివాసీ మహిళా హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఎస్. గంగరాజు, కమిటీ సభ్యులు బాల సదనం సిబ్బంది, ఐసిడి ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాకరపాడు - కొయ్యూరు రోడ్డు మరమ్మతులు


కొయ్యూరు, నవంబర్ 29, ప్రభాతవార్త



మండలంలోని కాకరపాడు నుండి మండల కేంద్రమైన కొయ్యూరు వరకు 4కి.మీ. మేర ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మతులకు రూ.12 లక్షల నిధులను ఆ శాఖ మం జూరు చేసింది. దీనికి సంబంధించి మరమ్మత్తు పను లకు చేపట్టుటకుగాను టెండర్ ప్రక్రియ కూడా పూర్త వగా, కొయ్యూరుకి చెందిన కాంట్రాక్టర్ అనిశెట్టి రమణయ్య టెండర్ను దక్కించుకున్నారు. ఇక రేపో మాపో కూటమినేతలు, స్థానిక ప్రజాప్రతినిధులుచే మరమ్మత్తు పనులను లాంఛనంగా ప్రారంభించనున్నారు.

## సాంప్రదాయ సీమంతం.. గర్భిణులకు ఆనందం..

కొయ్యూరు నవంబర్ 29 ప్రభాతవార్త



సీమంతం గర్భిణీలకు ఎంతో ఆనందం కలిగిస్తుందని పలు వురు వక్తలు అభిప్రాయపడ్డారు. కొయ్యూరు సిడిపిఓ విజయకుమారి నేతృత్వంలో సూపర్వైజర్ మహాలక్ష్మి ఆధ్వర్యం లో శుక్రవారం మండలంలోని లూసాం అంగన్వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు కార్యక్రమం నిర్వహించారు. సాంప్ర దాయ బద్ధంగా నిర్వహించే ఈ సీమంతం గర్భిణీలకు ఎంతో ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తుందని, తద్వారా వారి ఆరోగ్యం మరింత మెరుగు పడుతుందని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కనక మహాలక్ష్మి, లూసం అంగన్వాడి కార్యకర్త అమ్మాజి, చుట్టు ప్రక్కల అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు సాకులపాలెం రాణి, చౌడుపల్లి జోగులమ్మ, ముకుడుపల్లి వర లక్ష్మి, బలబద్రం చిలకమ్మ, కొర్రపాడు నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మార్గదర్శినిని విజయవంతంగా అమలు చేయండి




పాడేరు, నవంబర్ 29, ప్రభాతవార్త

మార్గదర్శిని కార్యక్రమాన్ని విద్యా సంస్థల్లో విజయవంతంగా అమలు చేసి గిరిజన విద్యార్థుల ఉన్నత చదువులకు బాటలు వేయాలని ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కాఫీ హౌస్లో ఎటిడబ్ల్యూ ఓలకు, ఎం.ఇ.ఓలకు, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కెరీర్ గైడెన్స్పై నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. పది తరువాత ఇంటర్ అనంతరం డిగ్రీ చదువులు, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు. వృత్తి విద్య ( కెరీర్ ఎడ్యుకేషన్), వృత్తి మార్గదర్శకం (కెరీర్ గైడెన్స్), వృత్తి అంచనా ( కెరీర్ అసెస్మెంట్), వృత్తి సమాచారం (కెరీర్ ఇన్ఫర్మేషన్) పై విపులంగా వివరించారు. ఇంటర్మీడియట్ తరువాత ఏకోర్సు చదివితే ఏవిధమైన ఉద్యోగ అవకాశాలలు లభిస్తాయో విద్యార్థులకు వివరించాలని సూచించారు. గిరిజన విద్యార్థులు ఎలా చదవాలి ఏం చదవాలి అనేది పాఠశాలల్లో విద్యార్థులకు వివరిం చాలన్నారు. విద్యార్థుల సామాజిక ఆలోచనా విధానంలో మార్పు రావాలని అన్నారు. ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి ఎదగాలని పేర్కొన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లి ఉన్నత చదువులు చదవాలని అన్నారు. పది, ఇంటర్మీడియట్‌తో ఆగిపోకుండా ప్రతీ గిరిజన విద్యార్థి డిగ్రీ వరకు చదుకుకునే విధంగా అవగాహన కల్పించాలని చెప్పారు. బైపిసి వైద్య విద్య, యం.పి.సి- ఇంజనీరింగ్, బి ఇడి, జర్నలిజం, పాలిటెక్నికల్ కోర్సులు, పారామెడికల్ కోర్సులు, డిగ్రీ అనంతరం ఎం.ఎ, ఎంఎస్సీ, ఎంబి ఏ, కోర్సులపై విద్యార్థుల గురించి తెలియజేయాలని స్పష్టం చేసారు. అదేవిధంగా డిగ్రీ అనంతరం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే పరీక్షలు, ఎపిపి ఎస్సీ నిర్వహించే పరీక్షలపై తెలియజేసారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డి.డి.ఎల్.రజని, డి.ఇ.ఓ. బ్రహ్మాజిరావు, 11 మండలాల ఎటిడబ్ల్యూ ఓలు, ఎం.ఇ.ఓలు, మాస్టర్ ట్రైనర్లు, 117 ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, 17 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, 11 కెజిబివి పాఠశాలల ఉపాధ్యాయులు, గిరిజన సంక్షే జూనియర్ కళాశాలల తదితరులు పాల్గొన్నారు.

## జీసిసి కాఫీ గోడౌన్ తనిఖీ, కాఫీ కొనుగోలు లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలి


పాడేరు, నవంబర్29, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కేంద్రంలో పాడేరులో ఉన్న జిసిసి గోడౌన్, జీసీసీ ఎంఎల్ఎస్, డీ అర్ఎస్ గోడౌన్, కాఫీ గోడౌన్ లను రాష్ట్ర జిసిసి చైర్మన్‌బికిడారి శ్రావణ్ కుమార్ తనిఖీ చేశారు. జీసిసి సిబ్బందితో సమా వేశం అయి సమస్యలను సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు అనంతరం జిసిసి చైర్మన్ మాట్లాడుతూ జిసిసి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాఫీ కొనుగోలు పై దృష్టి సాధించాలి అని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జీసీసీని ప్రక్షాళన చేస్తానని కాఫీ కొనుగోలు చేసే ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తామని అల్లూరి జిల్లా కాఫీ అత్యంత పేరు గాంచిందని కాఫీ కొనుగోలు చెయ్యడంలో డీఎం మేనేజర్లు కీలక పాత్ర పోషించాలని ఎవరైనా విధులకు గైర్ హాజరు అయితే వారిపై చర్యలు తప్పవని 1500 నుండి 2000 మెట్రిక్ టన్నుల కాఫీ కొనుగోలు దిశగా ప్రతి ఒక్కరూ పని చెయ్యాలని జీసీసీపై రైతులకు నమ్మకము కలిగించాలని ఆ దిశగా ప్రతి ఒక్కరూ పని చెయ్యాలని అధికారులను రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారీ శ్రావణ్ కుమార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జి సి సి జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, జిసిసి మేనేజర్ వెంకటేష్, టిడిపి నాయకులు కుడి రామానాయుడు, టిడిపి డివిజన్ నాయకులూ సర్పంచ్ పండురంగస్వామి , ద్రౌపతి, కళ, లైకోన్, మురళి, జగదీష్, రాజేంద్ర, జిసిసి సిబ్బంది పాల్గొన్నారు.

## పాడేరు జిల్లా కేంద్రంలో గిరిజన గురుకుల ఔట్ సోర్సింగ్ టీచర్స్ భారీ ర్యాలీ

పాడేరు,నవంబర్29, ప్రభాతవార్త



గిరిజన గురుకుల ఔట్ సోర్సింగ్ టీచర్స్ న్యాయ బద్ధమైన డిమాండ్స్ పరిష్కారం కోసం 14వ రోజు ఐటీడీఏ నుండి అంబేద్కర్ కూడలి వరకు బారి ర్యాలీ నిర్వహించారు. ఔట్ సోర్సింగ్ టీచర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు కొండబాబు కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా న్యాయ బద్ధ మైన డిమాండ్స్ తక్షణమే పరిష్కారం చెయ్యాలని డిమాండ్ చేశారు. గిరిజన గురుకుల అధికారులు స్పందించక పోవ డం వల్ల రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కి వినతిపత్రం అందజేశారు. మా సమస్యలు పరిష్కారం చేయడం చేతకాక ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల టీచర్స్‌నీ డెపుటేషన్ మీద నియమించడం దారుణం దీన్ని తీవ్రం గా ఖండిస్తున్నాం. అధికారులు వెంటనే స్పందించి మతో చర్చలు జరిపి డిమాండ్స్ పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. రాష్ట్రఉపాధ్యక్షులు పోతురాజు, రామకృష్ణ, జిల్లా నాయకులు రత్నాకర్, శేఖర్ ,నాగరాజు, రామలక్ష్మి,భవాని లక్ష్మిలతో పాటు సుమారు 250 మంది ఔట్ సోర్సింగ్ టీచర్స్ పాల్గొన్నారు.

## పెయింటర్‌లకు గుర్తింపు కార్డులు పంపిణీ

అరకులోయ, నవంబర్ 29, ప్రభాతవార్త




అరకులోయ గిరిజన సంఘం కార్యాలయంలో శుక్ర వారం చోడవరం సహాయ కార్మిక అధికారి పి సూర్య నారాయణ భవన నిర్మాణ కార్మికుల గుర్తింపు కార్డులు పంపిణీ చేసారు. అరకులోయ తేజ వలి పెయిం టర్ అసోసియేషన్ సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో 200 మందికి గుర్తింపు కార్డులను అంద జేశారు. సహాయ కార్మిక అధికారి పి సూర్యనారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ప్రయోజనాలు వివరించారు. ప్రతి కార్మికులు భవన నిర్మాణ కార్డుతో పాటు ఈ శ్రమ కార్డు కూడా చేయించుకోవాలని, ఆ విధంగానే కార్మికులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు అందుకోవాలని తెలిపారు. సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ తక్షణం ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పునరుదించి కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు కార్మికులు ఐక్యంగా ఉండి సంఘాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. కాగా ఈ సమావేశం తేజవలి పెయింట్ అసోసియేషన్ అధ్యక్షులు కొండబాబు అధ్యక్షతన జరిగింది. యూనియన్ కార్యదర్శి గోపి, యూనియన్ నాయకులు వీర్రాజు, దాసు, ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ పాడేరు అధ్యక్షులు రామారావు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## వీడని ముసురుతో రైతులు ఇబ్బందులు

డుంబ్రిగుడ రూరల్, నవంబర్ 29ప్రభాతవార్త



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా శుక్రవారం ముసురుతో తేలికపాటి వర్షం కురిసింది. దీంతో మండల వ్యాప్తంగా గిరిజన రైతులు సాగుచేసిన వరి, రాగులు, సామలు, ఇతర పంటలు సాగు చేసి వారి పంట పొలాల్లో ఉండిపోవడంతో శుక్రవారం పంటలను కాపాడుకునేందుకు రైతులు భయాందోళన చెంది పంటలను కాపాడుకునేందుకు కళ్ళల్లో తరలించారు. తరలించి టార్పాలిన్స్ కప్పి భద్రపరిచారు. వంటలు కాపాడుకునేందుకు గిరి రైతులు అందువలన చెందుతున్నారు.

## గిరిజన విద్యార్థుల మరణాలపై సమగ్ర విచారణ చేపట్టాలి ..



అరకులోయ, నవంబర్ 29, ప్రభాతవార్త

పాడేరు ఐటీడిఏ పరిధిలోనీ గిరిజన సంక్షేమ ఆశ్రమ, గురుకుల పాఠశాల, కళాశాలల్లో మర ణిస్తున్న విద్యార్థుల మరణాలపై రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సమగ్ర విచారణ చేపట్టాలని ఏబీవీపీ రాష్ట్ర గిరిజన విద్యార్థుల మహిళ కన్వినర్ చెట్టి ప్రీతి, ఏబీవీపీ గిరిజన విద్యార్థుల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తిరుపల్లి యోగి డిమాండ్ చేసారు, గురువారం అరకు గురుకుల పాఠశాలలో అనారోగ్యంతో మృతి చెం దిన 6వ తరగతి విద్యార్థి జన్ని ప్రియాంక కుటుంబాన్ని ఏబీవీపీ నాయకులు శుక్రవారం పరామర్శిం చారు. ఏబీవీపీ నాయకులు విద్యార్థిని కుటుంబంతో కలిసి పాఠశాల గేటు వద్ద ఆందోళన నిర్వహించారు. మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం నష్ట పరి హారం అందించాలని, విద్యార్థిని మరణానికి పరోక్ష కారణం అయినా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చెయ్యాలని నినాదాలు చేసారు. ఆశ్రమ పాఠశాలల్లో తక్షణమే హెల్త్ అసిస్టెంట్‌లను నియమిం చాలనీ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో గిరిజన విద్యార్థులు మృత్యువాత పడకుండ ఉండెందుకు ప్రభుత్వ యంత్రంగం పటిష్ట చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏబీవీపీ అధ్యక్షురాలు గీత, జిల్లా నాయకులు రోహిత్, వైష్ణవి కోగేశ్వర్, దిహ, రవి, చరణ్ ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఆదివాసుల వ్యవసాయ సాగుపై ప్రత్యేక వేదిక




డుంబ్రిగుడ రూరల్, నవంబర్ 29 ప్రభాతవార్త

ఆదివాసీల వ్యవసాయ సాగు చేసే భూమి సారం, విత్తనాల నుంచి జ్ఞానాన్ని పంచేందుకు ప్రత్యేక వేదిక అవసరమని ప్రముఖ పర్యావరణవేత్త సోహన్ చెప్పారు. రైతుసాధికార సంస్థ, సంజీవిని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కిల్లోగుడలో విత్తనం, భూమి సారంపై సమాచారాన్ని పంచేందుకు అవసరమైన చర్యలపై శుక్రవారం ప్రత్యేక చర్చా వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సోహన్ మాట్లాడుతూ ఈ వేదిక ప్రధానంగా రైతుల మేలు కోసం ఏర్పాటు జరగాలని సూచించారు. తరువాత విద్యార్థులు, టూరిస్టులకు వీటిపై అవసరమైన పూర్తిస్థాయి సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇండో హ్యూమన్ రైట్స్ కేర్ ప్రతినిధి డేవిడ్ మాట్లాడుతూ ఇప్పటి వాతావరణానికి భిన్నంగా పర్యాటకం ఉండాలన్నారు. పర్యాటకులకు మైలేన సమాచారం అందించి, భావితారాలకు తోడ్పడే విధంగా దోహదపడాలని సూచించారు. వాసన్ సంస్థ ప్రతినిధి నర్సింహ మాట్లాడుతూ ఆదివాసీలు పండించే పంటల్లో కొన్ని నూతన విధానాలను అనుసరించడం ద్వారా మేలైన దిగుబడులు సాధించవచ్చున్నారు. కేవలం లేత నారును నాటుకుంటే మేలైన ప్రయోజనం చూకూరుతుందన్నారు. ఇలాంటి విషయాలపై మరింత ప్రచారం నిర్వహించేందుకు వేదిక ఏర్పాటు అవసరమన్నారు. ఏజెన్సీలో ఎక్కడా లేని విధంగా దీనిని అరకు సమీపంలోని కిల్లోగుడలో ఏర్పాటు చేస్తే అన్ని విధాలా ప్రయోజనం చేకూరుతుందన్నారు.సభకు అధ్యక్షత వహించిన రైతు సాధికార సంస్థ రాష్ట్ర రిసోర్స్ పర్సన్, సంజీవిని డైరక్టర్ దేవుళ్లు మాట్లాడుతూ సాగులో నూతన విధానాలను అనుసరించడం ద్వారా ఎకరాకు మూడు క్వింటాళ్లు వచ్చే చిరుధాన్యాలను, 19 క్వింటాళ్లకు పెంచామన్నారు. కేవలం సాగులో పద్ధతి మార్చడం ద్వారానే ఇది సాధ్యపడిందన్నారు. ఆదివాసీలు పూర్వం నుంచి పండించే దేశీ విత్తనాల్లో మేలైన పోషకాలున్నాయని, ఈ విషయాన్ని అందరికీ తెలియజెప్పాలనే ఉద్యేశ్యంతోనే ఈ చర్చా వేదిక ఏర్పాటు చేశామన్నారు. అటవీ శాఖ అధికారి భాస్కర రావు,రైతు శాస్త్రవేత్తలు పలువురు పాల్గొన్నారు.

## నర్సీపట్నం ఏఎస్ డబ్ల్యూవోను సరెండర్ చేయడం అన్యాయం..

చింతపల్లి, నవంబరు 29, ప్రభాతవార్త



నర్సీపట్నం సహాయక సాంఘిక సంక్షేమశాఖ అధికారి(ఏఎస్ డబ్ల్యూవో) శ్యామలను జిల్లా కలెక్టర్ సరెండర్ చే యడం అన్యాయమని పాడేరు నియోజక వర్గం జనసేన సీనియర్ నేత ఉగ్రంగి లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గిరిజనురాలైన శ్యామల నిరుపేద కుటుంబం నుంచి గ్రూప్ ద్వారా ఏఎస్ డబ్ల్యూవోగా ఎంపికైం దన్నారు. విధుల పట్ల అంకిత భావంతో నిజాయితీగా పనిచేస్తుందన్నారు. ఓ వసతి గృహం వార్డెన్ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఏఎస్ డబ్ల్యూవో చర్యలు తీసుకుందన్నారు. దీంతో కొంత మంది వార్డెన్లు గిరిజనురాలైన ఏఎస్ డబ్ల్యూవోపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా తప్పుడు సమాచారం జిల్లా కలెక్టర్కి చేరవేసి సరెండ్ చేసేందుకు కారణమయ్యారన్నారు. తక్షణమే అనకాపల్లి జిల్లా కలెక్టర్ సమగ్ర విచా రణ చేపట్టి ఏఎస్ డబ్ల్యూవో సరెండర్ను రద్దు చేయాలని, లేదంటే గిరిజన సంఘాలు, వివిధ పార్టీల నాయకులు నర్సీపట్నంలో భారీ స్థాయిలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఏఎస్ డబ్ల్యూవో శ్యామలకు అధికారులు కక్ష పూరిత చర్యలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకొని వెళతామన్నారు.

## రాగల వారం రోజుల్లో తేలిక పాటు వర్షాలు

చింతపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

జిల్లాలో రాగల వారం రోజుల్లో తేలిక పాటు వర్షాలు కురుస్తాయని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఐడియా డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. శుక్రవారం వాతావరణ సమాచారాన్ని ఆయన విడుదల చేశారు.2నుంచి 3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయ్య అవకాశం ఉందన్నారు. వర్షాలు పడే సూచనలు ఉన్నందున వరి కోతలు వాయిదా వేసుకోవాలన్నారు. ఒకవేళ ఇప్పటికే వరి కోతలు మొదలు పెడితే కుప్పలుగా వేసి వాటిపై టార్పాలిన్ కవర్లు కప్పి ఉంచాలన్నారు. వాతావరణ ఆధారిత పంట సలహా మరియు వాతావరణ సూచన కోసం మేఘదూత్ మొబైల్ యాప్ ను డౌన్లోడ్ చేసి ఉపయోగించుకోవాలన్నారు. అలాగే పిడుగులు మరియు ఉరుములతో కూడిన హెచ్చరిక కోసం దామిని మొబైల్ యాప్ ను రైతులు డౌన్లోడ్ చేసుకొని ఉపయోగించుకోవాలని చెప్పారు. వర్ష సూచన ఉన్నందున రైతులు పురుగుమందులు సిలింద్ర సంహారిణి మొదలైన వాటిని పిచికారి చేయకూడదని సూచించారు.

## గృహాల నిర్మాణంపై అవగాహన

గూడెంకొత్తవీధి, నవంబర్ 29, ప్రభాతవార్త



ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న గృహాల నిర్మా ణాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని గృహ నిర్మాణ శాఖ అధికారి సెగ్గే సూరిబాబు అన్నారు. శుక్రవారం జర్రిల పంచాయితీ పరిధిలో పలు గ్రామాలలో హౌసింగ్ ఏఈ సూరిబాబు ఆధ్వర్యంలో గ్రౌండ్ మేళ నిర్వహించారు. నూతన గృహాల నిర్మాణ కొలతలపై అవగాహన కల్పించారు. పీఎం జన్‌మన్ ఆధ్వర్యంలో 67 గృహాలు మంజూరయ్యాయని దసల వారిగా నిర్మాణాలు చేపడితే బిల్లులు జమ అవుతాయని లబ్ధిదారులకు సూచించారు. పీఎం జన్‌మన్‌లో గృహాలు మంజూరు కానీ లబ్ధిదారులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ద్వారా జియో ట్యాగింగ్ చేయించి గృహాలు మం జూరు చేయడం జరుగుతుందన్నారు. పీఎం గ్రామీణ పథకంలో 113 గృహాలు మంజూరయ్యాయని వాటికి బిల్లులు పెట్టడం జరుగుతుందన్నారు. పంచాయితీ పరిధిలో గతంలో మంజూరైన 68 ఎన్టీఆర్ గృహాలకు సర్వే చేపట్టామని ప్రభుత్వ ఆదేశాలతో బిల్లులు త్వరలో మంజురవుతాయని తెలిపారు. స్థానిక సర్పంచ్, వర్క్ ఇన్స్పెక్టర్ పడాల్, కూటమి నాయకులు, పీసా కమిటీ సభ్యులు, గృహాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మండలస్థాయి కిశోర వికాస కార్యక్రమం

రాజవొమ్మంగి, నవంబరు 29, ప్రభాతవార్త



రాజవొమ్మంగి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం లో వద్ద సి.డి.పి.ఓ ఎల్.దేవమణి అధ్యక్షతన కిషోర వికాస శిక్షణా కార్యక్రమం జరిగింది. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ పై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సి.డి.పి.ఓ మాట్లాడుతూ 11 సం. నుండి 18 సం. లోపు అమ్మాయిలు, అబ్బాయిలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటా రని అన్నారు. వారి చదువు, ఆరోగ్యానికి ఆటం కం కలుగకుండా చూడాలని అన్నారు. ఎంపీడీఓ ఎల్.యాదగిరేశ్వరరావు మాట్లాడుతూ బాల్య వివాహాలపై ప్రతీ నెలా మొదటి శుక్రవారం గ్రామస్థాయి, రెండో శుక్రవారం మండలస్థాయిలో నిర్వహించి అందరికీ అవగాహనను కల్పించాలన్నారు. పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ సన్యాసినాయుడు మాట్లాడుతూ బాల్య వివాహ నిరోదక చట్టాలు, నష్టాలు, బాల్యవివాహాలను చేసినవారికి, చేసుకొన్నవారికి శిక్షలుపై వివరించారు. చదువుపై దృష్టి సారించి ఉన్నతస్థాయి ఎదగాలని యం.ఇ.ఓ టి.సూరయ్యరెడ్డి అన్నారు. ఇ.ఓ పి.ఆర్.డి కోటేశ్వరరావు మాట్లాడుతూ బాలురు, బాలికలను తల్లిదండ్రులు సరైన క్రమశిక్షణలో పెంచితే చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ఉంటారని అన్నారు. బాల్యవివాహాలపై తల్లిదండ్రులు అవగాహనను కలిగి ఉండాలని అన్నారు. బాల్య వివాహాలు సమాచారాన్ని అధికారులు దృష్టికి తేవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరికీ ఉందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో సీడిపిఓ. ఎల్.దేవమణి, తహసీల్దారు అల్లు సత్యనారాయణ, ఎం. పి.డి.ఓ లోకుల యాదగిరేశ్వరరావు, సి.ఐ. సన్యాసినాయుడు, యం.ఇ.ఓ టి.సూరయ్యరెడ్డి, వెలుగు ఏ. పి.యం.రామాంజనేయులు, ఇ.ఓ పి.ఆర్.డి.కొటేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ అరుణలత, అమ్మిరాజు, అమ్మాజీ, నాగజయలక్ష్మి, బి.పి.ఏ సోను, రాజవొమ్మంగి ప్రభుత్వ ఆసుపత్రి సి.హెచ్.ఓ పద్మావతి, పంచాయితీ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేయి చేయి కలిపారు..మట్టి రోడ్డు నిర్మించారు..

### అధికారులకు విన్నవించిన -ఫలితం మాత్రం సున్న



గూడెంకొత్తవీధి నవంబర్ 29 ప్రభాతవార్త

మండలంలో జీకేవీది పంచాయితీ పరిధిలో ప్రజలు సాహసం చేశారు.గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో రహదారి నిర్మాణం కొరకు పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధు లకు, కలెక్టర్లకు ఫిర్యాదు చేసిన పట్టించుకోక పోవడంతో ఎవరో వస్తారు ఏదో చేస్తారు అనే ఆలోచనను మరిచి చేయి చేయి కలిపారు సుమారు 20 రోజుల పాటు శ్రమించి మట్టి రోడ్డు నిర్మించుకొని తమ సమస్యను తామే పరిష్కరించుకున్నారు. ప్రధాన రహదారికి అతి సమీపంలోనున్న తమ గ్రామానికి రహదారి నిర్మాణం కోసం కాళ్లు అరిగేలా అధికారుల చుట్టూ తిరిగామని అయినప్పటికీ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని వాపోయారు. గ్రామస్తులంతా సుమారు 20 రోజుల పాటు ఎంతో శ్రమించి రహదారి నిర్మించుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాము నిర్మించుకున్న మట్టి రోడ్డు పనులకు జాతీయ ఉపాధి హామీ కూలినైనా చెల్లించేటట్లు అధికారులు చొరవ తీసుకోవాలని వారు కోరారు.

## ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌ని కలిసిన గవర కార్పొరేషన్ డైరెక్టర్



చోడవరం, నవంబర్ 29, ప్రభాతవార్త

రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శుక్రవారం రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్ మర్యాదపూర్వంగా కలుసుకున్నారు. సందర్భంగా చోడవరం నియోజవర్గ అభివృద్ధికి తమ సహకారం అందించాలని కోరారు. తునిలో జరిగిన గౌరీ సంఘ సమారాధన కార్యక్రమంలో చైర్మన్‌తో కలసి పాల్గొన్నారు. చైర్మన్, డైరెక్టర్లను ఘనంగా సన్మానించారు.

## పిటిఎం కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్

మాకవరపాలెం, నవంబర్ 29, ప్రభాతవార్త





రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆదేశాల మేరకు పిటిఎం ప్రోగ్రాం సంబంధించి ఉపాధ్యాయులకు వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో నిర్వహించారు. ఈమేరకుశుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెంట్ టీచర్ మేనేజ్మెంట్(పిటిఎం)పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధ్యాయులకు కమిటీ విశేషాలు వివరించారు. పాఠశాల పరిధిలో విద్యార్థులకు నాణ్యమైన చదువుతోపాటు పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఇతర అభివృద్ధిపై కమిటీ పూర్తిస్థాయి బాధ్యత వహించే విధంగా విద్యాశాఖ మంత్రి కార్యక్రమం రూపకల్పన చేశారు. దీనిలో భాగంగా మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విధి విధానాలను వివరించారు. మాకవరపాలెం మండల విద్యాశాఖ అధికారి-2 మూర్తి ఆధ్వర్యంలోకార్యక్రమం జరిగింది. ప్రాథమిక పాఠశాలలను అన్ని విధాలుగా బలోపేతం చేయడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎంఈఓ మూర్తి తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు టెలి కాన్ఫరెన్స్‌లో హాజరయ్యారు.

## కృష్ణాదేవిపేట పోలీసులను సత్కరించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

గొలుగొండ నవంబర్ 29, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాల అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపాలని సద ఉద్దేశంతో గత ఆరు నెలలుగా ఎంతో పగడ్బందీగా మెగా వ్యవస్థను అప్రమత్తం చేసి రవాణాపై డేగ కన్ను ఉంచిన తరుణంలో.... అనకాపల్లి జిల్లా నర్సీపట్నం రూరల్ పరిధిలో కృష్ణాదేవిపేట పోలీసులు పనితీరుకు జిల్లా వ్యాప్తంగా ఆ శాఖ అధికారులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. అంతర్రాష్ట్ర ముఠా అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకోవడంలో కృష్ణదేవిపేట పోలీసులు చూపిన సమయస్ఫూర్తిపై జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రశంసించారు. మూడు విశాఖ జిల్లా ఏజెన్సీ ప్రాంతం నుండి కర్ణాటక కు చెందిన అంతర్రాష్ట్ర గంజాయి ముఠా కారులో గంజాయితోపాటు భారీగా నగదు కూడా తరలిస్తుండగా ఎస్ ఐ తారకేశ్వరరావు, చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది చూపిన చొరవ పై కొనియాడారు. ఏజెన్సీ నుంచి మైదానం ప్రాంతం మీదుగా ప్రయాణిస్తే సులభంగా నేషనల్ హైవే చేరుకోవచ్చని భావించిన గంజాయి ముఠా ఆలోచనలను పసిగట్టిన పోలీసులు తనిఖీల్లో 25 కేజీల గంజాయి తో పాటు 11 లక్షల 6000 రూపాయలు నగదు కూడా పట్టుకొని కేసు నమోదు చేయడంపై జిల్లాలో సంచలనమైంది. ఈ కేసును జిల్లా ఎస్పీ పరిశీలించి కృష్ణదేవి పేట పోలీసులు చూపిన చొరవ చేదించిన విధానంపై ఎస్సై తారకేశ్వరరావుకు ప్రశంసా పత్రంతో పాటు సిబ్బందిని అప్రమత్తం చేయడంలో వ్యవహరించిన తీరును కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ చేతుల మీదుగా... ప్రశంసా పత్రాలు అందుకున్న పోలీస్ అధికారులు కృష్ణాదేవి పేట ఎస్ఐ వై.తారకేశ్వరరావు, చెక్ పోస్ట్ సిబ్బంది కె.విశ్వేశ్వరరావు, కె.ఆంజనేయులు ఉన్నారు.

## కౌశల్ జిల్లా స్థాయి పోటీలకు జోగంపేట హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

గొలుగొండ నవంబర్ 29, ప్రభాతవార్త



కౌశల్ సైన్స్ ప్రతిభ పోటీలు-2024 జిల్లా స్థాయి పోటీలకు జోగంపేట జెడ్పి ఉన్నత పాఠశాల నుండి 14మంది విద్యార్థులు ఎంపికయ్యారని స్కూలు కోఆర్డినేటర్ ఎం.బాను చందర్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఎంపికైన విద్యార్థులను ఇంచార్జి హెచ్.ఎం కుమారితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు స్కూలు స్థాయిలో జరిగిన కౌశల్ వివిధ ప్రతిభ పోటీల్లో విద్యార్థులు రాణించారని, జిల్లా స్థాయిలో విద్యార్థులు ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు ఎంపీ శ్రీనివాసరావు, బి.అప్పారావు కె.బాబురావు, ఎన్.చిరంజీవి పాల్గొన్నారు.

## అతిపెద్ద పేకాట స్థావరంపై స్పెషల్ బ్రాంచ్ పోలీసులు దాడి.. నగదు వాహనాలు సీజ్

మాకవరపాలెం, నవంబర్ 29, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం గిడుతూరు- బయ్యవరం సమీప మామిడి తోటలో జరుగుతున్న భారీ పేకాట తావరంపై స్పెషల్ బ్రాంచ్ పోలీసులు దాడి చేశారు. నర్సీపట్నం-తాళ్లపాలెం ప్రధాన రహదారికి రెండు కిలోమీటర్ల దూరంలో అతిపెద్ద పేకాట స్థావరం జరగడం పట్ల స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు ఆశ్చర్యం కలిగించింది. శుక్రవారం సాయంత్రం జరిగిన స్పెషల్ బ్రాంచ్ దాడిలో రూ.69270 నగదు 11 ద్విచక్ర వాహనాలు 2 కార్లు సంఘటనా స్థలంలో 6గురు నిందితులను అదుపులో తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.అనకాపల్లి జిల్లా హెడ్ క్వార్టర్స్ స్పెషల్ టీం సభ్యులు పేకాట స్థావరంపై ఒక్కసారిగా దాడి చేశారు. గిడుతూరు బయ్యవరం గ్రామాలకు సమీపంలో మామిడి తోటలో గుట్టు చప్పుడు కాకుండా ఇంత భారీ స్థాయిలో పేకాట స్థావరం జరగడం, పోలీసులు పట్టు పడడం విశేషం.

## నేడు 2.58 కోట్లు పింఛన్లు సొమ్ములు పంపిణీ

రాజవొమ్మంగి, నవంబరు 29, ప్రభాతవార్త

ఒకటో తేదీ ఆదివారం కావడంతో శనివారం పింఛన్ల సొమ్ములను లబ్ధిదారులకు అందించనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. 6,359 మందికి రూ.2కోట్ల 58లక్షల 58 వేల పింఛన్ల సొమ్మును 90 మంది పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీఓ ఎల్.యడగేశ్వరరావు వెల్లడించారు.

## గిరిజన ప్రాంతం అభివృద్ధి కృషి చేద్దాం: కలెక్టర్ దినేష్ కుమార్


పాడేరు, నవంబర్29, ప్రభాతవార్త



వెనుకబడిన గిరిజన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పిలుపు నిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా లాభాపేక్షలేని ఫోరం ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 62 స్వచ్ఛంద సంస్థలతో లాభాపేక్ష లేని ఫోరం ఏర్పాటు చేసామన్నారు. గిరిజనాభివృద్ధికి ఏజెన్సీ ప్రాంతంలో స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. సీనియర్ అధికారులు, స్వచ్ఛంద సంస్థలతో కోర్ కమిటీ ఏర్పాటు చేసామన్నారు. అధికారులు మారినా జిల్లాలో ఏర్పాటు చేసిన ఫోరం కొన సాగుతుందన్నారు. వ్యవసాయాభివృద్ధి, అటవీ సంరక్షణ, బాలలు, మహిళా సంరక్షణ, సామాజిక అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు పని చేస్తున్నాయన్నారు. స్వచ్ఛంద సంస్థల అపారమైన అనుభవం, విజ్ఞానాన్ని గిరిజనాభివృద్ధికి అందిస్తున్నారని చెప్పారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ అందరం సమిష్టిగా బాధ్యతగా జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. స్వచ్ఛంద సంస్థల సలహాలు సూచనలు తీసుకుని జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సైన్సు ఫర్ బెటర్ సొసైటీ ప్రతినిధి జగదీష్ మాట్లాడుతూ సైన్సు ప్రామాణ్యత, భౌగోళిక శాస్త్రాలపై పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్ సంస్థ ప్రతినిధి నాగమణి మాట్లాడుతూ అటవీ హక్కులు, అడవుల పరిరక్షణ, ఆహార భద్రత, నీటి రంగంపై చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ జిల్లా కో ఆర్డినేటర్ నారాయణ రెడ్డి, 62 స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలో క్లాస్ 4 ఉద్యోగాలు స్థానిక గిరిజనులకు కల్పించాలి..

పాడేరు,నవంబర్29, ప్రభాతవార్త



పాడేరు ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం జరిగిన గ్రీవెన్స్ లో మెడికల్ కళాశాలలో క్లాస్ 4 విభాగ కేటగిరిల సంబంధించిన ఉద్యోగాల నియామకానికి సంబంధించి ఇచ్చిన నోటిఫికేషన్లో స్థానిక గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ కి పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు వినతి పత్రం అందజేశారు. గిరిజన ప్రాంతంలో యువతి యువకులు ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని ప్రస్తుతం నెంబర్ 3 సుప్రీం కోర్టు రద్దు చెయ్యడం వలన గిరిజన ప్రజలు ఉద్యోగ అవకాశాలు లేక అన్యాయం జరుగుతుందన్నారు. ఐటీడీఏ పాడేరు మెడికల్ కళాశాలలో విడుదల చేసిన క్లాస్ 4 ఉద్యోగాలను స్థానిక గిరిజనులకు కల్పించాలని కలెక్టర్ను ఎమ్మెల్యే కోరారు.

## రహదారి నిర్మాణానికి అటవీ శాఖ అడ్డంకులు

### పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు



గూడెంకొత్తవీధి నవంబర్ 29 ప్రభాతవార్త

మండలంలో రింతాడ పంచాయితీ గుర్రల గొంది గ్రామ ప్రజలకు రహదారి కష్టాలు తీరడం లేదు. రహదారి నిర్మాణానికి నిధులు మంజూరైన అటవి శాఖ అధికారులు అడ్డంకులు శాపంగా మారాయని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహ దారి నిర్మాణానికి అటవీ శాఖ అనుమతుల కొరకు పలుమార్లు అటవీశాఖ కార్యాలయాలు చుట్టూ తిరిగిన,అధికారుల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేదని అధికారులు పట్టించుకోవడం లేదంటూ వాపోయారు. అంతరాష్ట్రహదారికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న తమ గ్రామానికి నేటికీ రహదారి సౌకర్యం లేకపోవడం మంజూరైన రహదారికి అటవీశాఖ అడ్డంకులు కలిగించడంతో కనీస మౌలిక సదుపాయాలు నోచుకోక గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. అటవీక శాఖ అనుమతులు ఇవ్వకపోవడం గ్రామ అభివృద్ధికి శాపంగా మారిందని వార్డ్ మెంబర్ గేమ్మెలి ఫాల్సు అన్నారు. పాడేరు ఐటీడీఏలో స్పందన కార్యక్రమంలో తమ గోడు వినతి పత్రం రూపంలో అందజేశా మన్నారు. అటవీశాఖ అనుమతులు వస్తే రహదారి సమస్య తీరుతుందని కలెక్టర్ గారు తక్షణమే స్పందించి సమస్య పరిష్క రించి రహదారి సుగుమం చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామస్తులు శ్రీరాములు, గులాబీ, రాజుబాబు, సత్తిబాబు,సాదు, రవిశంకర్, రవికుమార్, శ్రీను, చిన్నారావు, సత్తిబాబు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్‌లను నియమించాలి..

అరకులోయ, నవంబర్ 29, ప్రభాతవార్త



గిరిజన గురుకుల పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్ లను నియమించాలని, మెనూ సక్రమంగా అమలు చేయాలని, గిరిజన విద్యార్థుల మర ణాలు అరికట్టాలి ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేసింది. అలాగే మండలంలోని యండపల్లివలస ఏపీ టిడబ్ల్యూఆర్ పాఠశాలలో అనారోగ్యంతో మరణించిన జన్ని ప్రియాంక కుటుంబానికి 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి, కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్. ఈ మేరకు శుక్రవారం అరకు గురుకుల ఆశ్రమ పాఠశాల వద్ద ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి గత్తుం బుజ్జి బాబు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే 6వ తరగతి చదువుతున్న జన్ని ప్రియాంక అనారోగ్యంతో చెందిందని అన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వలన ఇటువంటి మరణాలు జరుతున్నాయని, గతంలో జరిగిన సంఘటనలు మరవక ముందే, అరకులోయ గురుకుల పాఠశాలలో ఇటువంటి సంఘ టన చోటు చేసుకోవడం యాజమాన్యం, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వాలు గిరిజన ప్రాంతంలో గిరిజన విద్యార్థుల విద్య కు ఏదో ఖర్చు చేస్తున్నట్టు ప్రచారం చేస్తున్నారే తప్పా, వాస్తవానికి పిల్లల ఆరోగ్యంపై ఎటువంటి శ్రద్ధ తీసుకోవడం లేదని, అందుకే తరుచు విద్యార్థులు అనారోగ్యం బారిన పడి మరణిస్తున్నారన్నారు. జన్ని ప్రియాంక కుటుంబానికి 10 లక్షలు ఎక్స్‌గ్రేషియాతో పాటు, కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించి కుటుంబాని ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గిరిజన పాఠశాల హాస్టల్ ల్లో హెల్త్ అసిస్టెంట్ లను నియమించి, మెస్ చార్జీలు పెంచి, మెనూ చార్ట్ సక్రమంగా అమలు చేయాలన్నారు. వసతి గృహాల్లో తరుచూ అధికారులు పర్యవేక్షణ జరపాలని, భవిష్యత్ లో ఇటువంటివి జరగ కుండా చూడాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి గత్తుం బుజ్జి బాబు, పద్మాపురం ఉపసర్పంచ్ జె. భగత్ రామ్, నాయకులు టి. జోషి, దశరద్, మధు, జన్ని ప్రియాంక తల్లిదండ్రులు జన్ని మోహన్, కమల, గ్రామస్తులు పాల్గొన్నారు.



## డీఈఈ జీఆర్వైచ్ రాజు సేవలు అభినందనీయం: డీఈఈ కరుణ

చింతపల్లి, నవంబరు 29, ప్రభాతవార్త:

సబ్ డివిజన్ పరిధిలో ఐదేళ్ల పాటు డీఈఈగా పనిచేసిన జీఆర్వైచ్ రాజు సేవలు అభినందనీయమని స్థానిక డిఈఈ జి.కరుణ అన్నారు. శనివారం స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో బదిలీపై అనంతగిరి వెళ్లిన డీఈఈ జీఆర్వైచ్ రాజును ఇంజనీరింగ్ అధికారులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా డీఈఈ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో సుదీర్ఘకాలం పనిచేయడం వల్ల ఆదిసీలతో మంచి సత్సంబంధాలు కలిగిన వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారన్నారు. గిరిజన ప్రజలకు తాగునీరు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని జలావన్ మిషన్ ద్వారా ప్రతి గ్రామానికి రక్షిత మంచి నీటి పద కాలు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక కృషి చేశారన్నారు. డీఆర్వైచ్ రాజు మాట్లాడుతూ చింతపల్లి ప్రాంతంలో విధులు నిర్వహించడం సంతృప్తి కలిగించిందన్నారు. ఈకార్యక్రమం లో ఆండబ్ల్యూఎస్ ఏఈఈ కల్యాణ్ రామ్. కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో క్రైం రేటు తగ్గించాలి..



పాడేరు,నవంబర్29, ప్రభాతవార్త

అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరు పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్.పి అమిత్ బర్దర్ ఆధ్వర్యంలో నెలవారీ నేర సమీక్ష సమావేశ. శుక్రవారం నిర్వహించారు. క్రైం రేటు తగ్గించాలని, గంజాయి రవాణా నివారణ కై డైనమిక్ తనిఖీలు నిర్వహిస్తు, డ్రోన్లు విస్తృతంగా వినియోగించి పంటలను కనుగొని నివారించాలని మరియు త్వరలో ఏపి ప్రభుత్వం గంజాయి రవాణా , పండించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొంటు వారికి ఎటువంటి ప్రభుత్వ ఉచిత పథకాలను అందకుండా చేసె దిసిగ చర్యలు తీసుకోవాలని మార్గదర్శకాలు రూపొందిస్తున్న సందర్భంగా ప్రజలందరు మంచి మార్గాలను ఎన్నుకోవాలని సూచించాలన్నారు. ప్రజలకు అవగాహన సదస్సులు విస్తృతంగా నిర్వహించాలని, పెండింగ్ కేసుల్లో వెంటే వెంటనే అరెస్ట్ చేసి ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి ఛార్జి షీట్లు కోర్టులో సమర్పించాలని, పెండింగ్ లో ఉన్న ఎన్.బి.డబ్ల్యూ లు పెండింగ్ లో లేకుండా చెయ్యాలని, విచారణ లో ఉన్న కేసులలో గురించి విచారణ చేసి, తగు సూచనలు సలహాలను చేసారు, గ్రామాల్లోను, విద్యాలయంలో విస్తృతంగా మత్తు పదార్థాలు పైన మరియు సైబర్ నేరాల పైన అవగాహన కల్పించాలని పలు ఎస్పీ సూచనలు చేశారు, రాబోయే ఉపాద్యాయు ఎం.ఎల్.సి ఎన్నికలు ఉన్నా ప్రాంతంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, ప్రక్క రాష్ట్రాల్లో మావోయిస్టులు కదలికలు ఎక్కువగా ఉన్నందున సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అమిత్ బర్దర్ సూచించారు, ఈ సమావేశంలో చింతూరు ఎ.ఎస్.పి పంకజ్ కుమార్ మీనా, డి.ఎస్.పి లు కె.ప్రమోద్ (పాడేరు), ఎస్.కె.షాహబజ్ అహ్మద్ (చింతపల్లి), డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ జి.సంజీవరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ బి.అప్పలనాయుడు మరియు జిల్లాలో ఉన్న సి.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన అమెజాన్ ఇండియా మొదటి బ్లాక్ ఫ్రైడే

ఆరిలోవ, నవంబర్ 29, ప్రభాతవార్త

అమెజాన్ ఇండియా తమ ప్రారంభోత్సవపు బ్లాక్ ఫ్రైడే కార్యక్రమాన్ని ప్రకటించింది. ఈ నెల 29 నుండి డిసెంబర్ 2 వరకు కొనసాగుతుంది. అంతర్జాతీయంగా భారీగా సంబరం చేసుకొబడే, అమెజాన్ ఇండియా వారి మొదటి బ్లాక్‌పై కార్యక్రమం యాపిల్, శామ్‌సంగ్, సోనీ, నైక్, కాల్విన్ క్లీన్, ఆడిడాస్, టమ్మీ హిల్ ఫిగర్, పనసోనిక్, జీన్ పాల్, డాబర్ , ఎల్జీ, అల్డో బ్రాండ్స్ మరియు ఎలక్ట్రానిక్స్, ఉపకరణాలు, ఫ్యాషన్, బ్యూటీ శ్రేణులు పై డీల్స్‌ను అందిస్తోంది. అంతర్జాతీయ స్థాయిలోని అమెజాన్ వారి ప్రసిద్ధి చెందిన షాపింగ్ కార్యక్రమం బ్లాక్ ఫ్రైడేని మొదటిసారిగా అమెజాన్ డాట్ ఇన్ పై భారతదేశంలోకి తీసుకువస్తున్నామని అమెజాన్ ఇండియా క్యాటగిరీ హెడ్ సౌరభ్ శ్రీవాత్సవ తెలిపారు. అన్ని శ్రేణులలో కస్టమర్లకు సాటిలేని విలువ, షాపింగ్ అనుభవాన్ని అందజేయడానికి మా నిబద్ధతలో మరొక మైలురాయిని సూచిస్తోందన్నారు.

## టోరిపాలిమాబ్‌ను విడుదల చేసిన డాక్టర్ రెడ్డీస్

ఆరిలోవ, నవంబర్ 29, ప్రభాతవార్త

డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ భారతదేశంలో టోరిపాలిమాబ్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. టోరిపాలిమాబ్ అనేది కొత్త జీవసంబంధ ఔషధం. ఇది యునైటెడ్ స్టేట్స్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్, యూరోపియన్ మెడిసిన్స్ ఏజెన్సీ, మెడిసిన్స్ అండ్ హెల్త్‌కేర్ ప్రొడక్ట్స రెగ్యులేటరీ ఏజెన్సీ, పునరావృత లేదా మెటాస్టాటిక్ నాసోఫారింజియల్ కార్సినోమాతో బాధపడుతున్న పెద్దల చికిత్స కోసం ప్రపంచ వ్యాప్తంగా వివిధ నియంత్రణ అధికారులచే ఆమోదించబడిన ఏకైక ఇమ్యునో-ఆంకాలజీ ఔషధమన్నారు. ఈ సందర్భంగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం.వి. రమణ మాట్లాడుతూ భారతదేశంలో నాసోఫారింజియల్ కార్సినోమాతో బాధపడుతున్న రోగులకు టోరిపాలిమాబ్ విడుదల ఒక ముఖ్యమైన మైలురాయని ఎన్పీసీ అనేది తల మెడ క్యాన్సర్ లలో అరుదైన రూపం అయినప్పటికీ, క్యాన్సర్ తీవ్ర దశలలో ఉన్న రోగులలో కూడా వ్యాధి యొక్క రోగ నిరూపణ పేలవంగా ఉందని వ్యాధి భారం పరంగా ప్రపంచంలోని మొదటి ఐదు దేశాలలో భారతదేశం ఉందని తెలిపారు.

## అప్పులు బాధలు భరించలేక వృద్ధుడు ఆత్మహత్యాయత్నం

ఆరిలోవ, నవంబర్ 29, ప్రభాతవార్త



అప్పుడు బాధలు భరించలేక వృద్ధుడు ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఆరిలోవ శాంతిభద్రతల ఎస్.ఐ. వై. కృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం ఆరిలోవ తోటగరువు ప్రాంతంలో నివాసముంటున్న జి. అప్పారావు(59) అనే వృద్ధుడుకి ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో తెలిసిన వారి వద్ద అప్పులు చేసి జీవనం సాగిస్తున్నాడు. అయితే మితిమిరిని అప్పుడు కారణంగా అప్పులు ఇచ్చిన వారి వేధింపులు తట్టుకోలేక గురువారం రాత్రి బ్లేడుతో కంఠం కోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో స్థానికులు అతన్ని దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకువెళ్ళి చికిత్స అందించారు. సమాచారం అందుకున్న ఆరిలోవ పోలీసులు అక్కడకు చేరుకొని వివరాలు సేకరించి ఎస్.ఐ. వై.కృష్ణ ఆధ్వర్యంలో కేసు నమోదు చేశారు.

## అటవీ ప్రాంతాలలో ప్లాస్టిక్ వ్యర్థాలను వేయవద్దు..! : డిఎఫ్ఓ బబిత



కూనవరం, నవంబర్ 29, ప్రభాతవార్త

ప్లాస్టిక్ వ్యర్థాలను అడవులలో వేయకుండా అందరూ బాధ్యతగా వ్యవహరించాలని, ప్లాస్టిక్ వ్యర్థాల వలన మానవాళికి కలిగే అనర్థాలను ప్రతీఒక్కరూ గుర్తించాలని చింతూరు డివిజినల్ ఫారెస్ట్ అధికారిణి ఎం.బబిత అన్నారు. శుక్రవారం కూనవరం నుండి చింతూరు వెళ్ళే రహదారిలో ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో శ్రమదానం చేసి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. భగవాన్‌పురం, కూటూరు గ్రామాల వరకు సుమారు 200 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను సమీకరించి తదితర చర్యల నిమిత్తం వాటిని సమీప సచివాలయాల సిబ్బంది అప్పగించడం జరిగింది. అలాగే డిసెంబర్‌లో 1వ తేదీ నుండి పాపికొండల జాతీయ పార్కు మరియు ఇతర రక్షిత అడవులలో కూడా ప్లాస్టిక్ నిషేదం అమలు జరుగుతుందని కూడా ఆమె గుర్తు చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాల వలన కలిగే అనర్థాలను ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇందుకు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి కరుణాకర్, ఎఫ్ఎస్ఓలు అనీల్, శంకరరెడ్డి సాయి, వెంకట రమణ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో మూడో స్థానం సాధించిన బోర్నగూడెం విద్యార్థి

రాజవొమ్మంగి, నవంబరు 29, ప్రభాతవార్త

విశాఖపట్నంలో బిర్సా ముండ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 23 తెదీ నుండి 26 తేదీ వరకూ ఐటీడీఏల రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈపోటీల్లో చెరుకుంపాలెం పంచాయితీ బోర్నగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి మోడిద సత్యనారాయణ మూడో స్థానం సాధించినట్లు పి.డి ధర్మరాజు తెలిపారు. శుక్రవారం ఆశ్రమ పాఠశాలలో ప్రదానోపాధ్యాయులు ఎస్.రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థికి మెమొంటో, ప్రశంసాపత్రాన్ని ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందించారు. రాష్ట్ర స్థాయిలో ఆశ్రమపాఠశాలకు మంచి పేరు తెచ్చిన విద్యార్థి సత్యనారాయణ, పి.డి ధర్మరాజును హెచ్.యం.రమేష్ బాబు, ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయులు బొడారపు కృష్ణ, కోటేశ్వరరావు, దుంపా వరప్రసాద్, విజయబాబు, గంగన్నదొర, పాపారావు, శివ, వార్డెన్ విశ్వనాథరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.


## వార్త CLASSIFIEDS

VAARTHA CLASSIFIEDS

### CHANGE OF NAME

★ I, **KARRI KUMAR SWAMY** S/O KARRI MAHALAKSHMI, previously called KARRI KUMARA SWAMY R/O 63-5-336, INDIRA COLONY-2,SRI-HARIPURAM, VIZAG now changed my name from KARRI KUMARA SWAMY to KARRI KUMAR SWAMY Henceforth I will be called as **KARRI KUMAR SWAMY** for all purposes. (Ro.32826)

★ I, **GORLI NAGESWARA RAO** S/O GORLI SATHYANARAYANA, previously called GORRELA NAGESWARA RAO R/O BC COLONY, GIDUTHURU, MAKAVARAPALEM, ANAKAPALLI now changed my name from GORRELA NAGESWARA RAO to GORLI NAGESWARA RAO Henceforth I will be called as **GORLI NAGESWARA RAO** for all purposes. (Ro.32827)

★ I, **PEDADA INDIRA BALA** W/O CHINTADA RAMESH KUMAR previously called CHINTADA INDIRA BALA R/O 39-18-94, MADHAVADHARA, VIZAG now changed my name from CHINTADA INDIRA BALA to PEDADA INDIRA BALA Henceforth I will be called as **PEDADA INDIRA BALA** for all purposes. (Ro.32828)

★ I, **PULAMARASETTI SUJATHA** W/O PULAMARASETTI SRINIVASA RAO, previously called ADARI NAGARATNAM R/O 1-100, CHINTALA AGRAHARAM, PENDURTHI, VIZAG now changed my name from ADARI NAGARATNAM to PULAMARASETTI SUJATHA Henceforth I will be called as **PULAMARASETTI SUJATHA** for all purposes. (Ro.32830)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గవరపాలెం, అనకాపల్లి బ్రాంచ్ (11112), అనకాపల్లి జిల్లా.,

### అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీత'ల చిరునామా: 1. శ్రీమతి వేల్లూరు కృష్ణవేణి రాజ్, ఫ్లాట్ నెం.2, డి.నెం.13-2-3/1, 3వ అంతస్తు, వీనస్ క్యాస్టిల్, ఆంథోని నగర్, సెయింట్ ఆంథోని స్కూల్ వెనుక వైపు, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530002 **2. శ్రీ వేల్లూరు శ్రీనివాస్ రాజ్**, ఫ్లాట్ నెం.2, డి.నెం.13-2-3/1, 3వ అంతస్తు, వీనస్ క్యాస్టిల్, ఆంథోని నగర్, సెయింట్ ఆంథోని స్కూల్ వెనుక వైపు, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530002.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.21-01-2023**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.20-01-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.64,61,760/-** (అక్షరాల అరవై నాలుగు లక్షల అరవై ఒక్క వేల ఏడు వందల అరవై రూపాయలు మాత్రమే) + **తేది.21.01.2023** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.30.04.2024**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.05-05-2024**న **(వార్త: విశాఖపట్నం ఎడిషన్ (తెలుగు)** మరియు **టైమ్స్ ఆఫ్ ఇండియా : విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.21-01-2023**న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

#### స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, మహారాణిపేట వార్డు, బ్లాక్ నెం.112, ఆంథోని నగర్ వద్ద 334 చ॥గ॥లు లేదా 279.267 చ॥మీ॥ల మొత్తంలో 41 చ॥గ॥లు లేదా 34.281 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో, ఫ్లాట్ నెం.20 దక్షిణం వైపు గల నివాస యూనిట్ నెం.2 యొక్క పునాదితో కూడిన **వీనస్ క్యాస్టిల్** 3వ అంతస్తులోని 1240 చ॥అ॥ల విస్తీర్ణంతో గల యావత్తు ఆస్తి. **(డాక్యుమెంట్ నెం.7832/2018, తేది.02.11.2018 ప్రకారం)** హద్దులు: **తూర్పు:** ఫ్లాట్ నెం.19, **దక్షిణం:** ఫ్లాట్ నెం.21, **పడమర:** మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.20 యొక్క మిగిలిన భాగంలో గల బోనుల శ్రీరాములు గారి ఇల్లు.

తేది: 29-11-2024
ప్రదేశం: గవరపాలెం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## इंडियन बैंक ఇండియన్ బ్యాంక్

సీతమ్మపేట శాఖ, 47-7-32, సూర్య గార్డెన్స్, 4వ లేన్, ద్వారకా నగర్, విశాఖపట్నం - 530016

### (Appendix IV) స్వాధీనత ప్రకటన

రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : 1. శ్రీ బందారు నారాయణ మూర్తి (దరఖాస్తుదారు)**, తండ్రి : వెంకటేశ్వరరావు, నివాసం : ఫ్లాట్ నెం.46, సెక్టార్ -5, ఎమ్.వి.పి. కాలనీ, విశాఖపట్నం, ఫ్లాట్ నెం.లు ఎఫ్ఎఫ్ - 5 & ఎఫ్ఎఫ్-6, 4వ ఫ్లోర్, కృష్ణాంజలి టవర్స్, పెద వాల్తేరు నుండి ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రార్స్ ఆఫీస్ మీదుగా సిరిపురం జంక్షన్ పోవు రోడ్డుకు పడమర వైపు. **2. శ్రీమతి బందారు కాంచన (సహ-దరఖాస్తుదారు)**, భర్త : బి. నారాయణ మూర్తి, ఫ్లాట్ నెం.46, సెక్టార్ -5, ఎమ్.వి.పి. కాలనీ, విశాఖపట్నం, ఫ్లాట్ నెం.లు ఎఫ్ఎఫ్ - 5 & ఎఫ్ఎఫ్-6, 4వ ఫ్లోర్, కృష్ణాంజలి టవర్స్, పెద వాల్తేరు నుండి ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రార్స్ ఆఫీస్ మీదుగా సిరిపురం జంక్షన్ పోవు రోడ్డుకు పడమర వైపు. వారు డిమాండ్ నోటీసు **తేది.17.10.2023** నాటికి మా యొక్క **సీతమ్మపేట బ్రాంచ్‌నకు** చెల్లించవలసిన **IB హోమ్ లోన్** బకాయి **రూ.48,47,739.22/-** (అక్షరాల నలభై ఎనిమిది లక్షల నలభై ఏడు వేల ఏడు వందల ముప్పై తొమ్మిది రూపాయల ఇరవై రెండు పైసలు మాత్రమే) మరియు **తేది.01.10.2023** నుండి తదుపరి వడ్డీతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది. 17-10-2023**న **డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 9 ప్రకారము **తేది.28-11-2024**న దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన **IB హోమ్ లోన్** బకాయి **తేది.17.10.2023** నాటికి **రూ.48,47,739.22/-** (అక్షరాల నలభై ఎనిమిది లక్షల నలభై ఏడు వేల ఏడు వందల ముప్పై తొమ్మిది రూపాయల ఇరవై రెండు పైసలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

#### స్థిరాస్తి వివరములు

**తనఖా ఆస్తులు :** విశాఖపట్నం సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, వాల్తేరు వార్డు యొక్క టి.ఎస్.నెం.62, బ్లాక్ నెం.6, పెద వాల్తేరు నుండి ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రార్స్ ఆఫీస్ మీదుగా సిరిపురం జంక్షన్ పోవు రోడ్డుకు పడమర వైపున 1212.75 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 57 చ॥గ॥లు లేదా 47.659 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంలోని కృష్ణాంజలి టవర్స్, నాల్గవ అంతస్తు నందు 2000 చ॥అ॥లు ప్లింత్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.లు ఎఫ్ఎఫ్-5 & ఎఫ్ఎఫ్-6 యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** రోడ్డు కోసం ఎస్టేట్ వారు వదిలిన ఎస్.నెం.62 లోని 20 అ॥ల వెడల్పు ఖాళీ స్థలం (ప్రస్తుతం 20 అ॥ల రోడ్డు), **దక్షిణం :** ఎస్ నెం.63- కరకచెట్టు రోడ్డు (ప్రస్తుతం పెదవాల్తేరు నుండి ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఆఫీస్ మీదుగా సిరిపురం జంక్షన్‌కు పోవు రోడ్డు), **పడమర :** ఖాళీ స్థలం మరియు ఇప్పటి డి.నెం.8-1-4తో గల అవుట్ హౌస్ (ప్రస్తుతం డి.నెం.8-1-7తో గల ఆకృతి అపార్ట్‌మెంట్స్ కాంప్లెక్స్), **ఉత్తరం :** బొబ్బిలిశెట్టి కామరాజు గారి నుండి ఆంధ్ర జమీందారు గారు కొనుగోలు చేసిన సర్వే నెం.62లోని భాగమైన ఖాళీ స్థలం (ప్రస్తుతం శ్రీమతి ఎ. రాజేశ్వరి గారికి చెందిన డోర్ నెం.9-42-9/1తో గల ఇల్లు మరియు స్థలం), **నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్-5 & ఎఫ్ఎఫ్-6నకు హద్దులు : తూర్పు :** ఓపెన్ స్పేస్, **దక్షిణం :** కామన్ కారిడార్, **పడమర:** ఓపెన్ స్పేస్, **ఉత్తరం :** ఓపెన్ స్పేస్.

తేది : 28-11-2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్, సీతమ్మపేట బ్రాంచ్

## మండల ప్రాథమికోన్నత స్కూల్‌ని సందర్శించిన ఎంపిడిఒ



రామభద్రపురం, నవంబరు 29 ప్రభాతవార్త

మండలంలోని మామిడివలస గ్రామ పంచాయతీలో ఎంపిడివో శుక్రవారం పర్యటించారు. పంచాయతీ రికార్డులు, స్వర్ణ పంచాయతీ లాగిన్, సచివాలయ రికార్డులను తనిఖీ చేశారు. అలాగే కోట శిర్లంలో ఎంపియుపి స్కూల్, అంగన్వాడీ, ఎంపిపి స్కూల్, మామిడివలస సందరిశంచారు. అంగన్వాడీలు మెనూ సక్రమంగా ఉందా లేదా పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన క్వాలిటీ తనిఖీ చేశారు. అదేఇధంగా మెడికల్ చెకింగ్ నిర్వహణ కూడా చూశారు.

## తహాశీల్దార్‌కి వినతి పత్రం

గరుగుబిల్లి, నవంబరు 29 ప్రభాతవార్త :



మండలంలోని శివ్వాం గ్రామం దళితులు భూమి సమస్య పరిష్కారం చేయమని గత కొన్నాళ్ళుగా నిరసనలు ఆందోళన పోరాటం చేశారు. ఈ సందర్భంగా దళితులపై పెత్తందారులు దాడి చేశారు. జిల్లా కలెక్టర్ డిఆర్ఒ పోలీసు వారు రెవెన్యూవారు భూ సమస్య పరిష్కారమయ్యేంత వరకు భూమి మీదకి ఇరుపక్షాలు వెళ్ళవద్దని ఎటువంటి పంట వేయవద్దని చెప్పారు. దళితులు అధికారులు మాటలకి కట్టుబడి భూమి మీదకి వెళ్లలేదు. అయినా పెత్తందారులు గంద్రేటి శ్రీనివాసరావు, గం ద్రేటి అప్పలనాయుడు, గొట్టాం అప్పనాయుడు, గొట్టాపు గౌరీనాయుడు, గుంట్రెడ్డి వజియమ్మలు పోలీసు వారు చెప్పిన అధికారులు చెప్పిన వినకుండా వరి పంట వేశారు. భూమి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పంటని రెవెన్యూ అధికారులు స్వాదీనం చేసుకుని పరిష్కారం అయిన తరువాత అప్పజెప్పాలని లేని పక్షంలో మేమే పంటను స్వాదీనం చేసుకుంటామని చెప్పారు. కాబట్టి పంట సాదనం చేసుకోవాలని తహాశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేగిడి ఎల్లయ్య తర్లింగి లక్ష్మణరావు, యమ్మల మన్మదరావు ఉన్నారు.

## దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

కురుపాం, నవంబరు 29 ప్రభాతవార్త :



నియోజకవర్గంలో దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసినటువంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విభిన్న ప్రతిభావంతులు వయో వృద్దుల సహయ ఉపకరణాలు కోసం గుర్తింపు శిబిరంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కురుపాం నియోజకవర్గ పరిధిలోని గల ఐదు మండలాల్లో 161 మంది దివ్యాంగులు పలు రకాల ఉపకరణాలను పొందటానికి అర్హత గల వారిగా గుర్తించారు. వీరిక ట్రై సైకిల్స్ బ్యాటరీ సైకిల్స్ వినికిడి యంత్రాలు, వీల్ చైర్స్ చేతి కర్రలు వంటివి అందజేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమానికి వికాంగులు సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.కవిత, కురుపాం మండల అభివృద్ధి అధికారి ఉమ మహేశ్వరి, తహాశీల్దార్ రమణమ్మ, ఎస్.సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్, మండల కన్వీనర్ కొండయ్య తెలుగు యువత నాయకులు కొల రంజిత్‌కుమార్, మాజీ ఎంపిపి రమణమూర్తి, అలిమ్కో సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు. హాజరైన దివ్యాంగులకు వారితో కలిసి వచ్చిన వారికి భోజన సహకారం ఎస్.సొసైటీ ఆధ్వర్యంలో అందించడం జరిగింది.

## జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### ఇద్దరు టెక్నికల్ అసిస్టెంట్లు సస్పెండ్



మెరకముడిదాం, నవంబరు 29 ప్రభాతవార్త

మండలంలో గల ఉన్న రైస్ మిల్లులను ఆర్బికేలను జాయింట్ కలెక్టర్ సేతు మాధవ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గర్భాం 1,2, రైతుభరోసా కేంద్రాలలో ఎఫ్‌టిఒలు (పార్మర్ ట్రాన్సర్ ఫండ్) రైస్ మిల్లు ఎక్నొలెడ్జిమెంటు అధికంగా రీడింగ్ ఉన్నందున రైతు భరోసా కేంద్రాల్లో సరైన వర్క్ చేయనందువలన గర్భాం 1, గర్భాం 2 ఆర్‌బికె టెక్నికల్ అసిస్టెంట్లు తాడ్డి శ్రీహరి, మరడాన గౌరినాయుడులను సస్పెండ్ చేయడం జరిగింది. ఈ తనిఖీలు ఆయనతో పాటు మండల రెవెన్యూ తహాశీల్దార్ అజురఫీజాన్, మండల అభివృద్ధి అధికారి జి.బాస్కరరావు, ఏవో శ్రావణ్ తేజ ఉన్నారు.

## సర్వే పనితీరును పరిశీలించిన ఎంపిడిఒ

మక్కువ, నవంబరు 29 ప్రభాతవార్త :



మండల కేంద్రం గ్రామ పంచాయతీలో హౌస్ హోల్డ్ సర్వే జరుగు పనితీరు మండలపరిషత్ అభివృద్ధి అధికారి డిడి స్వరూపారాణి పర్యవేక్షించారు. ప్రతి ఒక్క హౌస్ హోల్డ్‌ను తప్పనిసరిగా సర్వే నిర్వహించాలని ఆమె మక్కువ పంచాయతీ కార్యదర్శి కె.సురేష్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మక్కువ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అదనపు భవనాన్ని ప్రారంభించిన మంత్రి

పాచిపెంట, నవంబరు 29 ప్రభాతవార్త



మండల కేంద్రమైన పాచిపెంట గిరిజన ఆశ్రమబాలికల ఉన్నత పాఠశాలలో కోటి 75 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు భవనాన్ని రాష్ట్ర గిరిజన శాఖ, శిశు సంక్షేమమంత్రి గుమ్మిడి సంధ్యారాణి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల కోసం 2500 కోట్ల రూపాయలు మారుమూల గిరిజన ప్రాంతాల రహదారు నిర్మాణం కోసం సిఎం చంద్రబాబునాయుడు నిధులు మంజూరు చేయనున్నట్లు ఆమె అన్నారు. విద్యార్థినులు విద్యతో క్రీడలో పాల్గొని ఉన్నత శిఖరాలకు అదిరోహించాలని ఆమె విద్యార్థులకు కోరారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో గిరిజనులు రహదారి సౌకర్యాలు లేక అనారోగ్యం సమయంలో డోలిమెతలతో మైదాన ప్రాంతాలకు గిరిజనులు రోగులు తీసుకొస్తున్నారని వాటిని నివారించే ప్రక్రియలో భాగంగా ఈ డోలీమోతలను స్వస్తి పలికేందుకు సీఎం కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పి.ప్రసాద్‌బాబు, సాలూరు మక్కువ టీడీపీ మండల తెలుగుదేశం అధ్యక్షుడు, సూర్యనారాయణ, స్థానిక ఎంపిటిసి సభ్యుడు పల్లెటూరు ఉమామహేశ్వరరావు, మండల టీడీపీ ఉపాధ్యక్షుడు కోరపల్లి సురేస్ తదతరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా సమీక్షా సమావేశం

విజయనగరం, నవంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా సమీక్షా సమావేశం శనివారం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొని జిల్లా అభివృద్ధిపై చర్చిస్తారని తెలిపారు.

## బ్యాంకు లింకేజి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి : మెప్మా జిల్లా పీ.డీ చిట్టిరాజు

నెల్లిమర్ల, నవంబరు 29 ప్రభాతవార్త



బ్యాంకు లింకేజి రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మెప్మా జిల్లా ప్రాజక్టు డైరెక్టర్ జివి చిట్టిరాజు సూచించారు. స్థానిక రామతీర్థం జంక్షన్‌లో మెప్మా నెల్లిమర్ల నగర పంచాయితీ సిఎంఎం దన్నాన గోవిందరావు ఆధ్వర్యంలో నెలవారీ మెప్మా బజార్ శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ బజార్‌ను జిల్లా మెప్మా పిడి చిట్టి రాజుతో పాటు నగర పంచాయితీ కమీషనర్ కె.అప్పలరాజు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మెప్మా మహిళలతో మాట్లాడారు. ప్రతి మహిళ స్వయం ఉపాధి ధ్వారా ఆర్ధిక పరిపుష్టి సాధించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. బ్యాంకు రుణాలను సక్రమ పద్ధతిలో వినియోగించుకోవాలని అన్నారు. మెప్మా బజార్‌లో వ్యాపారుల సంఖ్య పెరగాలని, అలాగే అమ్మకాల గురించి పొదుపు సంఘాల మహిళలకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ అప్పలరాజుతో పాటు సిఎంఎం గోవిందరావు, గేదెల రాము, సిఒలు, ఆర్‌పిలు, మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు జిల్లా క్రీడాకారులు



విజయనగరం, నవంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి

29వ సీనియర్, జూనియర్, సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు విజయనగరం జిల్లా నుంచి క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ నెల 30 నుంచి డిసెంబర్ 1వరకు ఈ పోటీలు జరుగుతాయి. విజయనగరం జిల్లా అసోసియేషన్ నుంచి ఈ రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలో 13 మంది పాల్గొంటారు. అలాగే ఈ టీమ్‌కు కోచ్‌గా గణేష్ వ్యవహరిస్తున్నారు. ఈ క్రీడాకారులను ఒలింపిక్ అసోసియేషన్ అద్యక్షుడు గురాన అయ్యలు, సెక్రటరీ సి.హెచ్.వేణుగోపాలరావు, సైక్లింగ్ అసోసియేషన్ అద్యక్షుడు ఎం.ఎస్.ఎన్.రాజు, సెపక తక్రా సెక్రటరీ ఎంటి రాజేష్, టీడీపి నేత సురేంద్రయాదవ్ అభినందించారు. పతకాలతో జిల్లాకు తిరిగి రావాలని అబిలాషించారు.

## ఐదు గ్రామాల్లో తాగునీటి కొరత



దత్తిరాజేరు, నవంబరు 29 ప్రభాతవార్త

మండలంలోని తాగునీరు అందక ఐదు గ్రామాల్లో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామ ప్రజలు తెలిపారు. నరయ్యవలస కన్నా టి.బూర్జువలస, పొరలి, చినకాద గ్రామాల్లో ముఖ్యంగా తాగునీటి కొరత ఎక్కువగా ఉందని రెండు మూడు రోజులు ఒక్కసారి నీరు రావడంతో తాగడానికి నీరు లేక ఇబ్బందికరంగా ఉందన్నారు. నిల్వ నీళ్ల తాగడం వల్ల పిల్లలు అనారోగ్యాలకు గురవుతున్నారు. మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో ఇంటింటి కొళాయిలు ద్వారా నీరొచ్చే ఏర్పాటు చేస్తారని ప్రజలు కోరుతున్నారు.

## శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌డే



పార్వతీపురం, నవంబరు 29 ప్రభాతవార్త :

పోలీస్ సిబ్బంది శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి ఈ గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో జిల్లా పోలీసుశాఖలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి ముఖ్య ప్రాధాన్యతను ఇస్తూ సిబ్బంది వృత్తిపరమైన ఆరోగ్యపరమైన, వ్యక్తిగతమైన పలు సమస్యలు పరిష్కరిచంటానికి జిల్లా ఎస్పీ గ్రీవెన్స్‌దేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీసు సిబ్బంది పాల్గొని వారికి ఉన్న సమస్యలను ఎస్పీకి విన్నవించుకున్నారు. పోలీస్ సిబ్బంది విన్నకున్న సమస్యలను ఎస్పీ కూలంకుషంగా విని, విన్నపాలను పరిశీలించి సత్వర పరిష్కారానికి అవకాశం ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను త్వరలో పరిష్కారం చూపుతామని పోలీసు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో, సిఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

## పాఠశాలను పరిశీలించిన డిఈఓ

మక్కువ, నవంబరు 29 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలను పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.తిరుపతినాయుడు శు క్రవారం సందర్శించారు. మెగా పిటీఎం పొగ్రాం నిర్వహణపై అపార్ సిబ్బందిని విచారించి తరగతి గదులను పరిశీలించారు. పదోతరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు ఎంత మేరకు పూర్తయ్యాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల విద్యాశాఖాధికారి 2 శ్యామ్ సుందరరావు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## చుక్కవలసలో సిసి రోడ్డుపనులు



దత్తిరాజేరు, నవంబరు 29 ప్రభాతవార్త

మండల పరిధిలో గల చుక్కపేట గ్రామ పంచాయతీలో సిసి రోడ్డు పనులు చేపడుతున్నామని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు మండలంలోని 35 గ్రామ పంచాయతీల అభివృద్ధి పరిచేందుకు నిధులు మంజూరు చేశారన్నారు.

## పాఠశాలల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

చీపురుపల్లి, నవంబరు 29 ప్రభాతవార్త :



చీపురుపల్లి నియోజకవర్గంలో గల ప్రభుత్వ పాఠశాలలతో పాటు వసతి గృహాల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం కొనుక్కుంటామని చీపురుపల్లి నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌చార్జి విసనగిరి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం నాడు చీపురుపల్లి నియోజకవర్గం పరిధిలో గుర్ల పాఠశాల సందర్శన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపము ఖ్యమంత్రి కొణిదల పవన్‌కల్యాణ్ సూచనలు మేరకు చీపురుపల్లి నియోజకవర్గ గుర్ల గ్రామం జడ్పీహెచ్ స్కూల్‌లో భోజన విరామ సమయంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరు పరిశీలించామన్నారు. అదేవిధంగా పాఠశాలలో మౌళిక వసతులు, విద్యార్థులకు అందేస్తున్న భోజన సౌకర్యాలపై ఆరా తీశామన్నారు. సమస్యలను సంబందిత అధికారులకు దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుర్ల జనసేన పార్టీ మండ అధ్యక్షుడు యడ్ల సంతోష్, బెవర కూర్మారావు, చంద్రక బాల రేగన అప్పలనాయుడు, రేగన రామారావు, సత్యాజీ, తదితరులు పాల్గొన్నారు.

## జరజాపుపేటలో గ్రంధాలయ అభివృద్ధికి గ్రామస్తుల నిర్ణయం

### భవన నిర్మాణ కమిటి ఏర్పాటు -కమిటి అధ్యక్షుడుగా ఎంఇఓ రామారావు ఎన్నిక

నెల్లిమర్ల, నవంబరు 29 ప్రభాతవార్త

నెల్లిమర్ల నగర పంచాయితీలోని జరజాపుపేటలో ఏళ్ల తరబడిగా కొనసాగుతున్న గ్రామీణ గ్రంధాలయం రూపు రేఖలు మార్చాలని, నూతన భవనం నిర్మించి గ్రంధాలయంలోని పుస్తకాల సంఖ్యను పెంపుదల చేయడం ద్వారా స్థాయిని స్వచ్ఛందంగా పెంచుకోవాలని ఆ గ్రామ పెద్దలు, ఉద్యోగులు, యువకులు నిర్ణయించుకున్నారు. ఇందుకు సంబంధించి 'మన గ్రంధాలయం– మన బాధ్యత' నినాదంతో సమావేశం గ్రామ పెద్దల సమక్షంలో గురువారం రాత్రి ఆ గ్రామంలో జరిగింది. సుమారు పది వేల మంది జనాభా ఉన్న జరజాపుపేటలో విద్యాధికులతో పాటు ఉద్యోగులు అధికంగా ఉన్నారు. గ్రామానికి, గ్రామంలో ఉన్న విద్యార్దులకు తగిన స్థాయిలో గ్రంధాలయం లేదని, అందువల్ల స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రంధాలయాన్ని బాగుచేసుకోవాలని సభలో తీర్మానించారు. నూతన భవనం నిర్మాణానికి అవసరమైన నిధుల కోసం ఎంఎల్‌ఎ లోకం నాగమాధవి, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు లకు విజప్తి చేసి వారి నుంచి నేరుగా గాని, ప్రభుత్వ పరంగా గాని ఆర్థిక సహాకారం పొందాలని నిర్ణయించారు. దాతల నుంచి కూడా సహాయం తీసుకోవాలని తీర్మానం చేశారు. భవన నిర్మాణానికి సంబంధించి ఓ కమిటిని రూపొందించారు.

### భవన నిర్మాణ కమిటి అధ్యక్షుడుగా ఎంఇఓ రామారావు

ఈ కమిటి అధ్యక్షుడుగా ఇదే గ్రామానికి చెందిన గరివిడి ఎంఇఒ పోలుబోతు రామారావును ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కమిటి గౌరవ అధ్యక్షులుగా జిల్లా గ్రంధాలయ సంఘం ఉపాధ్యక్షుడు , రిటైర్డు ఉపాధ్యాయుడు కడలి ప్రకాశరావు, గౌరవ సలహాదారుగా రిటైర్డు ఉపాధ్యాయుడుసుంకర వాసుదేవరావును, ఉపాధ్యక్షులుగా ఉపాధ్యాయుడు మద్దిల సత్యనారాయణ, డైట్‌లెక్చిరర్ మాత రామకృష్ణను, ప్రధాన కార్యదర్శిగా పసుమర్తి వెంకటరమణ, కోశాధికారిగా గ్రూప్ 2 స్థాయి అధికారి జగ్గిన్ని ధనుంజయ్, ఉపాధ్యాయుడు కొండపల్లి జయరామ్, సాధన యువజన సంఘం అద్యక్షుడు పోలుబోతు దుర్గాప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటి సభ్యులుగా పోలేటి గౌరి, పోలుబోతు భాస్కరరావు, బెల్లాన వెంకటరావు, హరి మోహన్, బుగత లక్ష్మణరావు, మద్దిల సూరిబాబు, మద్దిల దుర్గా శేఖర్ బాబు, మద్దిల త్రినాథ్ శ్రీకృష్ణ, బుగత గంగాధర్, అవనాపు అప్పలరాజు, పోలుబోతు గణేష్ నియమితులయ్యారు. సమావేశంలో గ్రామ పెద్దలు సముద్రపు రామారావు, అవనాపు సత్యనారాయణ, ఎం.ఎం.నాయుడు, నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, పోలుబోతు నారాయణమూర్తి, కాళ్ల రాజశేఖర్, , మద్దిల వాసు, నల్లి శేఖర్, మద్దిల శ్రీనివాసరావు, తుమ్ము వెంకటరమణ, మెరకముడిదాం ఎంఇఒ మాత చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## నకిలీ ఎస్టీ కుల ధృవపత్రాలను పొందిన వారిపై చర్యలు

కురుపాం, నవంబరు 29 ప్రభాతవార్త :



నకిలీ ఎస్టీ కు ధృవపత్రాలను పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేశారు. శుక్రవారం కురుపాం మండలంలో మొం డెంఖల్ గ్రామంలో ఎజెఎసి పార్వతీపురం జిల్లా కమిటీ సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గత సమావేశంలో అజెండా అంశాలపై చర్చించిన అనంతరం నకిలీ ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలపై అవగాహన చేశారు. ఇందులో భాగంగా స్థానికంగా నకిలీ ఎస్టీ ధృవ పత్రాలతో ఉద్యోగం చేసిన వారిపై ఏజెఎసి ద్వారా తీర్మానం చేసి స్థానిక మండ తహాశీల్దార్‌కి సమర్పించారు. ఈ సమావేశంలో గౌరవ చైర్మన్ నిమ్మక జయరాజ్, యడ్ల సూర్యనారాయణ, తదతరులు పాల్గొన్నారు.

## దిగుబడులు నిర్ధారణ చేయవచ్చు

గరుగుబిల్లి, నవంబరు 29 ప్రభాతవార్త



మండలంలోని సంతషపురం పంచాయతీ పరిధిలో ఖడ్గవలస గ్రామంలో వరుసగా ఐదు సంవత్సరాలు నవధాన్యాలు వేసిన రైతు ఎం.రేగునాయుడు పొలంలో ఒక సంవత్సరం నవధాన్యాలు వేసిన రైతు ఎం.కృష్ణమూర్తి పొలంలో పంట కోత ప్రయోగం చేయడంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్చంద సంస్థలు రైతులకు మారుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని వారి క్షేత్రాలలో నూతన పద్దతులు ద్వారా మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ దిగుబడులు వచ్చే పంటలు, ఎంపిక చేసుకుని అదరించడం వలన తక్కువ కాలంలో త్వరగా రైతులు అభివృద్ధి చెందుతారని ఐదు సంవత్సరాలు నవధాన్యాలు వేసుకున్న రైతు పొలంలో 5.5లో పంట కోత ప్రయోగంలో 15.32 కేజీలు రావడం మొత్తం ఎకరాకు 2482 కేజీలు రావడం జరిగింది. అంటే ఎకరాకు 30 బస్తాలు దిగుబడి రావడం జరిగింది. అలాగే ప్రధమ సంవత్సరం నవధాన్యాలు వేసిన రైతు పొలంలో 5.5 పంట కోత ప్రయోగంలో చేయడంలో పాల్గొని ప్రసంగించారు. నవధాన్యాలు వేసుకుని అధిక దిగుబడులు సాధించే దిశగా అడుగులు ముందుకు వేయాలని సూచించడం జరిగింది. అదేవిధంగా రీజనల్ పరిధిలోని అన్ని మండలాల్లోని గ్రామంలో ఈ విధంగా పంట కోత ప్రయోగాలు సిబ్బందితో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా డిపిఎం పి.షణ్ముఖరాజు మాట్లాడుతూ జిల్లాలోని 15 మండలాల్లో పంట మార్పిడి విధానం దా్వా ఈ ఖరీఫ్ సీజనో అపరాలైన పెసలు, మినుములు, ఉలవలు, కొమ్ముశెనగ, వేరుశెనగ తదితర పంటలు వేసుకోవడం వల్ల అదనపు ఆదాయంతో పాటు పంటల వైవిద్యం సాదించడం జరుగుతుందని, పురుగులు, తెగుళ్ళ తట్టుకునే సామర్థ్యం పంటలు కలిగి ఉంటాయని ఏడాది పొడవునా పలు పంటలు పండించుకోవడం వల్ల భూమిని కప్పి ఉంచడం వల్ల భూమిలో నత్రజని సేంద్రీయ కర్బన శాతం పెరుగుతుందని, రైతుకు మేలు చేసి రైతు మిత్రులైన వానపాములు తదితర వృద్ధి చెందుతాయని ప్రతి రైతు కూడా తమకున్న పూర్తి విస్తీర్ణంలో ఏడాది పొడవున పంటలు పండించుకోవడం వల్ల ఆర్థిక అభివృద్ధి సాధించడంతో పాటు కుటుంబ ఆహార భద్రత సాధించడం జరుగుతుందని అపరాలను బీజామృతంతో విత్తన శుద్ధి చేసి వరి క్షేత్రాలలో వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంఒ ప్రకృతి వ్యవసాయ అసోసియేట్ జి.అన్నపూర్ణ, మాస్టర్ ట్రైన్ ఎం.స్వామినాయుడు, సిబ్బంది వెంకట్‌నాయుడు, జానకి రైతులు పోలినాయుడు గుంపు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న యాభై మద్యం బాటిళ్లతో వ్యక్తి అరెస్టు

రామభద్రపురం, నవంబరు 29 ప్రభాతవార్త

అక్రమంగా యాభై మద్యం బాటిళ్ల తరలిస్తున్న ఒక వ్యక్తి పోలీసులకు పట్టుబడ్డాడు. పోలీసులు వివ రాలి లా ఉన్నాయి. వల్లూరి శ్రీనివాస్‌రాజు జమ్ము‌వలస గ్రామం కొందాకెంగు పంచాయతీ ఎస్.ఐ వెలమల ప్రసాద రావు వలపన్ని ఆర్టీసీ కాంప్లెక్స్‌లో అరెస్టు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మెగా పేరెంట్స్ డేను పండుగలా నిర్వహించాలి

గజపతినగరం, నవంబరు 29 ప్రభాతవార్త



అన్ని పాఠశాలల్లో ఈ నెల 7వ తేదీన జరుగనున్న మెగా పేరెంట్స్ మీటింగ్‌ను పగడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రాజక్టు డైరెక్టర్ అన్ని పాఠశాలల హెచ్‌ఎంలను ఆదేశించారు. ఈ మేరకు వీడియో కాన్ఫరెన్స్ లో శుక్రవారం మార్గదర్శకాలను , నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ స్థానిక బాలికోన్నత పాఠశాలలో జరిగింది. మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ కమీషనర్ సూచించారు. ఈ కార్య క్రమంలో బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిప్పాడ రమేష్‌కుమార్‌తో పాటు మండలంలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్దులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి



గజపతినగరం, నవంబరు 29 ప్రభాతవార్త

విద్యార్దులు విద్యతో పాటు క్రీడలు, వ్యాసరచన, డిబేట్, చిత్రలేఖనం తదితర అంశాల్లో కూడా రాణించాలని స్థానిక బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిప్పాడ రమేష్‌కుమార్ సూచించారు. 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థినులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్ధి సృజనాత్మకతను వెలికి తీయడంలో పోటీలు దోహద పడతాయని అన్నారు. నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రామతీర్ధం శివాలయంలో ఘనంగా పూర్ణాహుతి

నెల్లిమర్ల, నవంబరు 29 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్ధం ఉమాసదాశివ స్వామి ఆలయంలో శుక్రవారం మాస శివరాత్రి ప్రత్యేక దినాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకుడు రేజేటి మల్లిఖార్జునశర్మ ఆద్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలుతో పాటు పూర్ణాహుతి, హోమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌ఎ బడ్డుకొండ అప్పలనాయుడు ఆలయానికి వచ్చి ఉమాసదాశివస్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు శివస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## తూనికల్లో అక్రమాలు చేస్తే కాల్ చేయండి : రత్నరాజ్

సాలూరు, నవంబరు 29 ప్రభాతవార్త



సాలూరు పట్టణ పెద్ద మార్కెట్‌లో శుక్రవారం ఉదయం తూనికల కొలతలు అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా వెయిట్ అండ్ మెజర్మెంట్ ఇన్‌స్పెక్టర్ రత్నరాజ్ ఆధ్వర్యంలో సిబ్బందతో మార్కెట్లో ఉన్న మాంసం దుకాణాల కాటాలను అఆగే తూనిక ఎలక్ట్రిక్ మిషన్‌లను పరిశీలించారు. తూనికల్లో మోసాలు చేస్తే దుకాణ యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడితే 9441962429 కాల్ చేసి చెబితే వారిపై చర్యలు తీసుకుంటామని విలేకర్లకు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీవీఈఓ



కంచిలి, నవంబర్ 29 ప్రభాతవార్త

కంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలను శ్రీకాకుళం డీవీఈఓ ఎస్.తవిటినాయుడు ఆకస్మికంగా సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంకల్పం కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు ఉద్దేశించి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, స్టాఫ్ మీటింగ్ పెట్టి అధ్యాపకులు విద్యార్థులు సమయపాలన పాటించి స్టడీ అవర్స్ నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులకు ప్రభుత్వమే స్టడీ మెటీరియల్ అందించాలని, వారి పైన ప్రత్యేక శ్రద్ధ చూపాలని విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని చెప్పారు. ప్రిన్సిపాల్ జగదీష్ మాట్లాడుతూ మీరు చెప్పినవన్నీ తూ.చా తప్పక పాటిస్తామని చెప్పారు.

## లోక కళ్యాణార్ధం మహారుద్రాభిషేకం





శ్రీకాకుళం/గార, నవంబర్ 29 ప్రభాతవార్త

మండలం బైర గ్రామంలో గల శ్రీరామానందమయి దివ్యక్షేత్రంలో రేగిడి మండలం ఖండ్యాం గ్రామానికి చెందిన సహస్ర చండీ మహా యజ్వ బిరుదాంకితులు శ్రీవిద్యోపాసకులు అంపోలు రుద్ర కోటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు దార్లపూడి బుజ్జిబాబు శర్మ సమక్షంలో ఆలయ ధర్మకర్త రాజేశ్వరరావు పర్యవేక్షణలో లోక కళ్యాణార్ధం శ్రీరుద్ర పాశుపత మహారుద్రాభిషేకం కార్యక్రమం 108 మంది రుత్వికులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెల్లవారుజాము నుంచి 108 మంది రుత్వికులు రుద్ర పాశుపతం రుద్ర పారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా అంపోలు రుద్ర కోటేశ్వరశర్మ స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ కార్తీకమాసం మాస శివరాత్రి పర్వదినం కావడంతో లోక కళ్యాణార్ధం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. గత 13 సంవత్సరాలుగా ఈ విధమైన కార్యక్రమాలు లోక కళ్యాణార్ధం కార్తీక మాసం సమయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 108 మంది దంపతులు అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. భక్తులు మాట్లాడుతూ కార్తీక మాసం పర్వదినంలో మాస శివరాత్రి పర్వదినం రోజు ఇంతటి మహత్తర కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని వారి అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 108 మంది రుత్వికులు, వందల సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల వసతి గృహంలో దుప్పట్లు పంపిణీ

ఆముదాలవలస, నవంబర్ 29 ప్రభాతవార్త



మెట్టెక్కివలస ప్రభుత్వ బాలికల వసతి గృహంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వసతి గృహ సంక్షేమ అధకారి కె.నళిని కుమారి శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల కొరకు ప్రభుత్వం విద్యాభివృద్ధికి నిధులు వెచ్చించి విద్యార్థులందరికీ మౌళిక సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. విద్యార్థినిలకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు పుస్తకాలు, బుట్టలు, షూ తదితర సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులు ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, నవంబర్ 29 ప్రభాతవార్త




నిరుద్యోగులు ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా ఆముదాలవలస ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మెగా జాబ్ మేళాను ఎమ్మెల్యే కూన రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఐదు ప్రైవేటు సంస్థల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించగా 113 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 32 మందిని వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు కూన రవికుమార్ మాట్లాడుతూ యువత ఈ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగపర్చు కోవాలని సూచించారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు, ఉపాధి కల్పించేందుకు నియోజకవర్గంలో ఒక ప్రభుత్వ ఐటిఐ, ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లాలో రాబోతున్న మూలపేట పోర్టుకు సంబంధించి అలాగే భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించి అవసరమయ్యే మానవ వనరులకు సంబంధించిన శిక్షణలు అందించమని జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థను కోరారు. ప్రపంచంలో తొలిసారిగా నైపుణ్య గణన అనే కార్యక్రమం అతి త్వరలో జరగబోతుందని తెలియజేశారు. అనంతరం జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సాయికుమార్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణను గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ గోపి, ఈసిఈ విభాగాధిపతి శ్రీనివాసరావు, నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లెజెండ్ రాహుల్ ద్రావిడ్‌తో ప్రచారాన్ని ప్రారంభించిన శ్రీరామ్ ఫైనాన్స్

టెక్కలి, నవంబర్ 29 ప్రభాతవార్త

శ్రీరామ్ గ్రూప్ యొక్క ఫ్లాగ్‌షిప్ కంపెనీ మరియు భారతదేశంలోని ప్రముఖ ఆర్థిక సేవల ప్రదాత అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ 'ఒక్కటిగా ఎదుగుదాం' పేరుతో ఒక స్ఫూర్తిదాయకమైన బ్రాండ్ ప్రచారాన్ని ఆవిష్కరించింది. ఈ ప్రచారం ప్రగతిశీల భారతదేశానికి మద్ధతు ఇవ్వడానికి శ్రీరామ్ ఫైనాన్స్ యొక్క అంకితభావాన్ని నొక్కి చెబుతుంది. ఇది అనుసంధానం మరియు ఐక్యత యొక్క బలాన్ని ప్రదర్శిస్తోంది. ఈ రోజుల్లో చాలా మంద భారతీయులు 'అయితే ఏం?' మనస్తత్వాన్ని కలిగి ఉన్నారు. ఇది వారి విజయ మార్గంలో ఏవైనా అడ్డంకులను అధిగమించాలనే ఆకాంక్షను ప్రతిబింబిస్తుంది.

## ఎమ్మెల్యే ఆదేశాలతో రహదారి పరిస్థితులను పరిశీలించిన అధికారులు


కొత్తూరు, నవంబర్ 29 ప్రభాతవార్త




పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని ఆకులతంపర (కాలనీ)లో రహదారి పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయన్న సంగతి పాఠకులకు విధితమే. రహదారి పరిస్థితులు అధ్వాన్నంగా ఉండి నలభై ఏళ్ల గడచినా కనీసం గ్రామపెద్దలు కూడా గుర్తించిన వైనం ఉండడం పట్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు సరిగా లేకపోవడంతో వర్షాకాలంలో గ్రామస్తులు స్థానిక విలేకర్లకు వెల్లడించారు. ఇదే విషయమై గత నెల కొత్తూరులో జరిగిన ప్రజాదర్బార్‌లో గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ బిఎల్ఏ బెవర గోవిందరావు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. విషయాన్ని తెలుసుకున్న పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తక్షణమే స్పందించి రోడ్డు పరిస్థితులు పరిశీలించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా ఇంజనీరింగ్ అధికారులు గ్రామాన్ని సందర్శించి రోడ్డు పరిస్థితులను గ్రామస్తులను కలిసి తెలుసుకోవడంతో పాటు పరిశీలించారు. కార్యక్రమంలో స్థానికులు కరకవలస లింగబాబు, కరకవలస గున్నబాబు, సెంచన సూర్యనారాయణ, దుంపాడు సాయమ్మలతో పాటు గ్రామ ప్రజలు ఉన్నారు.

## నేడు సంతబొమ్మాళి మండలంలో మంత్రి పర్యటన

సంతబొమ్మాళి, నవంబర్ 29 ప్రభాతవార్త



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం సంతబొమ్మాళి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్నారని మంత్రి పేసి నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 9.30 గంటలకు లక్కివలసలో సామాజిక పింఛన్లును లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. అలాగే బోరుభద్ర మేఘవరం రహదారి పనులకు 10 గంటలకు భూమిపూజ చేయనున్నారు. అనంతరం 11 గంటలకు బోరుభద్ర కూడలి వద్ద ఆర్టీసీ నూతన బస్సులు ప్రారంభించనున్నారు.



ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ కవిటిలో ముత్తూట్ ఫైనాన్స్ కార్పోరేషన్ నూతన కార్యాలయం ప్రారంభం అనంతరం కవిటి కొత్తూరులో గారమ్మ అమ్మవారి దేవాలయం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిఎ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. -ప్రభాతవార్త-కవిటి

## యేడాదికోసారి పరిపాటే!

### పులి సంచారంపై అటవీశాఖ అధికారులు స్పష్టత -ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచన

కోటబొమ్మాళి, నవంబర్ 29 ప్రభాతవార్త



యేడాదికోకసారి పులి టెక్కలి, మెళియాపుట్టి, సంతబొమ్మాళి మండలాల్లో పర్యటించడం పరిపాటిగా మారిందని పులి సంచారంపై అటవీశాఖ అధికారులు స్పష్టత ఇచ్చారు. ఈ యేడాది కోటబొమ్మాళి మండలంలో కూడా ప్రవేశించిందని అటవీశాఖ అధికారి జి.జగదీశ్వరరావు అన్నారు. శుక్రవారం తెల్లవారు జామున కోటబొమ్మాళి మండలం పొడుగుపాడు సమీపంలో జాతీయ రహదారి దాటుతుండగా 108 వాహనం సంతబొమ్మాళి మండలం నుంచి ఒక రోగిని శ్రీకాకుళం ఆసుపత్రికి తరలించి తిరిగి వస్తున్న సమయంలో వాహనానికి ఎదురుగా రోడ్డు దాటడం గమనించిన 108 సిబ్బంది పులిని గుర్తించి భయభ్రాంతుల్లో 108 వాహన సైరన్ మ్రోగించడంతో పులి వేగంగా పక్కన ఉన్న పొలాల్లోకి దూసుకుపోయిందని అయితే అంతలోనే 108 వాహన డ్రైవర్ ఉప్పాడ అప్పలనాయుడు ఆ పరిసర ప్రాంతాల్లోని మిత్రులకు అప్రమత్తం చేస్తూ అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో శుక్రవారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకుని పులి కాలిముద్రలను పరిశీలించారు. అయితే యేడాది వచ్చిన పులి కాలి ముద్రలను, ఈ పులి కాలిముద్రలను కొలతలు వేస పరిశీలించగా అదే పులి ఇప్పుడు కూడా మళ్లీ ఈ ప్రాంతానికి వచ్చినట్లు నిర్ధారించుకున్నామని ఎఫ్ఆర్ఓ జగదీశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓలు కృష్ణారావు, నరేంద్ర, పినకాన ఝాన్సీ, జనప్రియ, రంజిత్‌కుమార్, ఏబీఓ కుమార్, ఏబీఓ జిహెచ్.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## బంగాళాఖాతం వాయుగుండం-ఆందోళనలో అన్నదాత

### ఆదరా బాదరాగా వరిచేలు కుప్పలు



సంతబొమ్మాళి, నవంబర్ 29 ప్రభాతవార్త

ఈ ఏడాది ఖరీఫ్ అన్నదాతకు కష్టాలు, నష్టాలే మిగిల్చింది. వరి పంట చివరి దశలో రైతులు ప్రస్తుతం ముమ్మరంగా కోతలు చేస్తున్నారు. ఈ సమయంలో బంగాళాఖాతంలో వాయుగుండం రైతన్నకు కంటి మీద కునుకే లేకుండా చేసింది. కోసిన వరి పంటను కాపాడుకోవడానికి రైతులు చేలు ఆరకపోయినా కుప్పలు పెట్టేందుకు శ్రమిస్తున్నారు. గత రెండు రోజులుగా వాతావరణంలో మార్పులు కనబడుతున్న నేపథ్యంలో చాలా ప్రాంతాల్లో రైతులు వరి కోతలు నిలిపి వేశారు. అయితే శుక్రవారం ఉదయానికి అవకాశంలో మబ్బులు, అడపా దడపా చిరుజల్లులు రావడంతో కోసిన వరిచేలు కాపాడుకోవడానికి రైతన్న పడుతున్న కష్టాలు అంతా ఇంతా కాదు. కోసిన వరి పంట తడిసి పోతే తీవ్ర నష్టం జరుగుతుంది. రైతులు పడ్డ శ్రమంతా వృధా అవుతుంది. అందుకే కోతలు ఆపి వేసి పొలాల్లో వరి చేలు కుప్పలు పెట్టి పనిలో రైతాంగం నిమగ్నమైంది. ఈ ఏడాది ఖరీఫ్ వరి పంటకు తెగుళ్ల కేళీలతో రైతన్న నష్టపోగా ఆఖరి దశలో అకాల వర్షం మరింత నష్టానికి గురి చేసింది.



## రోడ్డు పనులు ప్రారంభం

కంచిలి, నవంబర్ 29 ప్రభాతవార్త

పల్లెపండుగ-పంచాయతీ వారోత్సవాలలో భాగంగా కొక్కిలిపుట్టుగ పంచాయతీకి మంజూరు కాబడిన ఐదు రోడ్లలో శుక్రవారం 3వ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మాదిన రామారావు, వేణు, శ్రీరామ్, శ్రీను, మాస్టర్, హరీష్, చంద్రశేఖర్, ఆనంద్, అర్జున సాహు, శివ, గ్రామపెద్దలు, ప్రజలు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితురాలికి బీమా చెక్కు అందజేత

సంతబొమ్మాళి, నవంబర్ 29 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం శివరాంపురం గ్రామానికి చెందిన జగిలింకి రంగయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. అయితే ఆయన సంతబొమ్మాళి ఏపిజివి బ్యాంకు ఖాతాలో బీమా పాలసీ ఉన్నందున కుటుంబ సభ్యులకు రూ.2లక్షలు బీమా చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బ్యాంక్ సిబ్బంది, బీమా మిత్ర వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## నగిరి పెంటలో నూతన బోరుబావి ఏర్పాటు

సంతబొమ్మాళి, నవంబర్ 29 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ పరిధిలోని నగిరి పెంట గ్రామం పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం నూతన బోరుబావి ఏర్పాటు చేశారు. ఇంటింటికి కొళాయిలో భాగంగా ఈ గ్రామం గతంలో బోరుబావి ద్వారా తాగునీరు అందేది. అయితే ఇటీవల బోరుబావి నీరు అందించేందుకు మొరాయించడంతో గ్రామస్తులు గ్రామ పంచాయతీ సర్పంచ్‌కి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు దృష్టిలో పెట్టారు. ఈ మేరకు నూతన బోరుబావిని గ్రామపెద్దలు సమక్షంలో తవ్వించేందుకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముద్దపు లచ్చన్న పంచాయతీ ప్రతినిధి కళింగపట్నం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి పనులు వేగవంతం చేయాలి



సీతంపేట, నవంబర్ 29 ప్రభాతవార్త

సీతంపేట కేంద్రంగా 50 కోట్ల రూపాయలతో చేపడుతున్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసకోవాలని ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. శక్రవారం ఆయన నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి పనలను పరిశీలించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించకూడదని పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. దీనిలో భాగంగా మరో రూ.20 కోట్లతో ఏరియా ఆసుపత్రిలో జరుగుతున్న ఆసుపత్రి అదనపు నిర్మాణ పనులను పరిశీలించారు. మొదటి అంతస్తు, రెండో అంతస్తులో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత ఏపిఎంఐ ఎస్ఐడిసి ఏఈ ఇందిరాను ఆదేశించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 3న సికిల్‌సెల్ పరీక్షలు :పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి

సీతంపేట, నవంబర్ 29 ప్రభాతవార్త



ప్రధానమంత్రి జన్మాన్ కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 3న సికిల్‌సెల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఐటిడిఏ పీఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సీతంపేట ఐటిడిఏ పరిధిలో ఉన్న 20 గిరిజన మండలాల్లో ఉన్న 0-40 వయస్సు గల గిరిజనులకు జనవరి నుంచి మార్చి 2024 మధ్య సికిల్ సెల్ నీమియా పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. వీటిలో పాజిటివ్ వచ్చిన వారికి డిసెంబర్ 3న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కేజీహెచ్ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో సీతంపేట వైటీసీలో సికిల్ సెల్ హెచ్‌పిఎల్‌సి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 195 మందికి పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు. వీరందరికీ సీతంపేట వైటీసీకి తీసుకు రావాలని సంబంధిత వైద్య అధికారులు, ఎంపీడీఓలు సర్పంచ్‌లు, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు ఆశా వర్కర్లుకు పీఓ ఆదేశించారు.

## స్టేడియం అభివృద్ధికి యుద్ధప్రాతిపదికన చర్యలు



ఇచ్ఛాపురం, నవంబర్ 29 ప్రభాతవార్త

స్థానిక సురంగిరాజా మైదానంలో స్టేడియం అభివృద్ధికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటా మని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. మైదానంలో 2కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఇండోర్ షటిల్ బ్యాడ్మింటన్ కోర్టు నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేశారు. మైదానం సర్వే నిర్వహించి వివరాలు తెలపాలని తహశీల్దార్ వెంకటరావును ఆదేశించారు. మైదానం ఆక్రమణలకు గురైనట్లు స్థానికులు ఫిర్యాదు చేశారు. శానిటరీ టాయ్‌లెట్ పైప్‌లైన్ గ్రౌండ్ వైపు ఏర్పాటు చేయడంపై వెంటనే చర్యలు తీసుకోవాలని కమిషనర్ రమేష్‌ను ఆదేశించారు. క్రీడాకారులు, వాకర్స్‌కు ఇబ్బంది లేకుండా చూడాలని, 400 మీటర్ల వాకింగ్ ట్రాక్‌ను పూర్తిస్థాయిలో పునరుద్దరించాలని కోరారు.

# శ్రీకాకుళం వార్త



## మాజీ సైనికోద్యోగి మృతికి ఘన నివాళి

ఇచ్ఛాపురం, నవంబర్ 29 ప్రభాతవార్త



కవిటి మండలం కమలాయిపుట్టుగకు చెందిన మాజీ సైనికోద్యోగి బచ్చు ఢిల్లేశ్వరరావు మృతికి గ్రామస్తులు అంతిమయాత్రలో ఘనంగా నివాళులు అర్పించారు. తమ్ముడిని కలిసేందుకు సైకిల్‌పై వెళ్తూ ప్రమాదానికి గురి కావడంతో 48 రోజులు పాటు విశాఖపట్నం ఆసుపత్రిలో చికిత్స పొంది మృతి చెందారు. విశాఖపట్నం స్టేషన్ హెడ్‌క్వార్టర్ కమాండెంట్ కల్నల్ విక్రాంత్ పాండే నివాళులు అర్పించారు. అంతిమయాత్రలో గ్రామస్తులతో పాటు యూనియన్ మాజీ అధ్యక్షులు కె.రామకృష్ణారెడ్డి, కవిటి అధ్యక్షులు తిరుపతి, కమలాయిపుట్టుగ మాజీ సైనికోద్యోగుల సంఘం అధ్యక్షులు ఎం.పితాంబర్‌రెడ్డి, తదితరులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## బ్యాంకు ఇన్సురెన్స్ పథకాలతో ఖాతాదారులకు ఎన్నో ప్రయోజనాలు : ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్

### -బ్యాంకుల సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలని సూచించిన బ్యాంక్ మేనేజర్ -జన సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న హిరమండలం సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు

కొత్తూరు, నవంబర్ 29 ప్రభాతవార్త



బ్యాంకు ఇన్సురెన్స్ పథకాలతో ఖాతాదారులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని కొత్తూరు గ్రామీణ వికాస్ బ్యాంకు ఆధ్వర్యంలో జన సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తూరు ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ గర్నిపూడి వేణుగోపాలకృష్ణ హాజరై మాట్లాడుతూ భారత ఆర్థిక మంత్రిత్వశాఖ, ఆర్థిక సేవల విధానం వారి ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో బా ్యంకల ద్వారా ఖాతాదారులకు అందిస్తున్న ఇన్సురెన్స్ పథకాలు పిఎంఎస్‌బివై, పిఎంజెజెబివైల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ ఇన్సురెన్స్ పథకాలు వలన ఖాతాదారులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఈ ఇన్సురెన్స్ పథకాలు మరణించిన వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తాయన్నారు. వీటితో పాటు అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన తదితర పథకాలు గురించి గ్రామస్తులకు ఆయన అవగాహన కల్పించారు. అలాగే ఆయా పథకాలు ద్వారా పొందే లబ్ధి, ప్రయోజనాలు గురించి వివరించారు. అనంతరం హిరమండలం ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఎటువంటి సైబర్ నేరాలు జరుగుతున్నాయో గ్రామస్తులకు తెలియజేశారు. అలాగే వాటి బారిన పడకుండా ప్రజలు ఎటువంటి జాగ్రత్తలు పాటించాలో హాజరైన సభ్యులకు అవగాహనతో పాటు పలు సూచనలు అందించారు. సైబర్ నేరాలు పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులకు ఓటిపి నెంబర్లు తెలియజేయరాదన్నారు. దీంతో పాటు పోలీసు అధికారులమంటూ, కలెక్టర్ ఆఫీసు నుంచి అంటూ, సచివాలయ, ఎంపిడిఓ, తహశీల్దార్ ఆఫీసు, బ్యాంకు నుంచి అంటూ తప్పుడు కాల్స్ వస్తుంటాయని అలాంటి కాల్స్‌కు ఎవరూ స్పందించవద్దని హాజరైన సభ్యులకు కౌన్సిలర్లు అవగాహన కల్పించారు. అలాగే ఇటీవల కాలంలో డిజిటల్ అరెస్ట్‌లు అంటూ కాల్స్ వస్తున్నాయని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కొత్తూరు ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ గర్నిపూడి వేణుగోపాలకృష్ణ, సిబ్బంది సురేంద్ర, బ్యాంకు సిఎస్పి ఎస్.నరేష్, విఓ అధ్యక్షురాలు పాలక వరలక్ష్మి, స్వయం సహాయక సంఘ సభ్యులు, ఉపాధి హామీ వేతనదాలు, యువత, గ్రామస్తులు, గ్రామపెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల గుండెల్లో ఫెంగల్ అలజడి



జలుమూరు, నవంబర్ 29 ప్రభాతవార్త

తుఫాను ప్రభావం కారణంగా గురువారం రాత్రి నుంచి ఆకాశం మేఘావృతమై ఉండి ఈదురు గాలులు వీస్తుండడంతో అన్నదాతల గుండెల్లో ఫెంగల్ తుఫాన్ అలజడి సృష్టిస్తోంది. నైరుతి బంగాళాఖాతంలో తుఫాన్ ఏర్పడింది. ఈ తుఫానుకు ఫెంగల్ అనే నామకరణం పెట్టారు. జిల్లాలో వర్షాలు అక్కడక్కడ కురుస్తున్నాయి. శనివారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. పంట చేతికందే సమయంలో ఎప్పుడు ఎలా ఉంటుందోననే ఆలోచనలో రైతులు పడ్డారు. ఇప్పటికే జిల్లాలో అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని చోట్ల వరి వసలను పొలాల్లోనే వదిలేశారు. ఇంకొన్ని చోట్ల బస్తాలతో ధాన్యం తడుస్తున్నాయి. ఇటువంటి సమయాలలో వర్షాలు కురిస్తే తమకు నష్టం వాటిల్లుతుందని రైతులంతా ఆందోళన చెందుతున్నారు.

## రాజాంకు పాలిటెక్నిక్ కళాశాల మంజూరు : ఎమ్మెల్యే కోండ్రు

రాజాం, నవంబర్ 29 ప్రభాతవార్త



రాజాం నియోజకవర్గం అభివృద్ధి పనులకు మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ శ్రీకారం చుట్టారు. 60 కోట్లు నిధులతో రాజాం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకు వెళ్తున్నానని తెలిపారు. ఈ తరహాలో వచ్చే ఏడాది ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు అయ్యిందని, అలాగే ఈ కళాశాలకు స్థలాన్ని కేటాయించి త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. గతంలో మంత్రిగా ఉండేటప్పుడు రాజాంకు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, ప్రభుత్వ ఐటిఐ, అలాగే మరికొన్ని వాటిని నెలకొల్పి ఘనత ఆయనకే దక్కిందని చెప్పారు. 80లక్షల వ్యయంతో కొఠారిపురం రోడ్డుకు, బొద్దాం వద్ద రోడ్డుకు శంకుస్థాపన పనులు కూటమి నాయకులతో చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే 121 పంచాయతీలోల కాలువలకు సీసీ రోడ్లుకు శంకుస్థాపన చేసి పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. గత ప్రభుత్వంలో రాజాం పాలకొండ రహదారులకు మోక్షం కలగలేదని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం 6 కోట్ల వ్యయంతో రోడ్ల పనులు సాగుతున్నాయని తెలిపారు. ఈ రహదారులకు మరో 6 కోట్లు మంజూరు చేస్తావని చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే రాజాం నుంచి బలిజిపేట నూతన పల్లె వెలుగు బస్సులు ప్రారంభోత్సవం చేశారు. ఆయనే కొంత మేరకు బస్సులు నడిపి ముందుకు సాగారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాల హామీలను అమలు పరిచే దిశలో ముందుకు వెళ్తుందని తెలిపారు.



## పాముకాటుకు వ్యక్తి మృతి

### కుద్దిరాం గ్రామంలో విషాదఛాయలు

ఆముదాలవలస, నవంబర్ 29 ప్రభాతవార్త

ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలో 21వ వార్డు కుద్దిరాం గ్రామానికి చెందిన బండి అనంతరావు (50) పాము కాటుకు గురై శుక్రవారం మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు అనంతరావు తన స్వగ్రామంలో తన సొంత పంట పొలంలో కోత మిషన్‌తో గురువారం వరి చేను కోస్తున్నారు. అదే సమయంలో పాము కాటు వేయడంతో మృతి చెందాడు. మృతుడు స్వామి మాలధారణలో ఉన్నందున సమీప రావికంటిపేట గ్రామంలో సన్నిధానం ఉండడంతో గురువారం వరి చేను కోసుకుని సన్నిధానంకి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు అనుకున్నారు. శుక్రవారం ఉదయం కూడా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అనుమానంతో పొలంకి వెళ్లి చూసేసరికి అనంతరావు మృతి చెంది కనిపించాడు. మృతుని కాలికి పాము కాటు వేసినట్లు గుర్తించి పాము కాటుకి గురై మృతి చెందినట్లు భావించారు. మృతునికి భార్య అన్నపూర్ణతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు. అనంతరావు మృతి చెందడంతో కుద్దిరాం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు.

# ఆరోగ్యకరమైన బిడ్డగా..



తల్లి కాబోతున్నానని తెలిసినప్పట్నుంచీ.. బిడ్డ గురించి అమ్మకి ఎన్నెన్ని కలలో! ఎప్పుడెప్పుడు బిడ్డని చూస్తానా.. తనివితీరా ఎత్తుకుందామా అనిప్రతి తల్లీ ఆరాటపడుతుంది. బిడ్డ క్షేమం కోసం తీసుకునే జాగ్రత్తలకైతే కాదనే ఉండదు. మరి ఆరోగ్యకరమైన బిడ్డగా ఎదగాలంటే అంతే జాగ్రత్తగా చూసుకోవాలి. పాపాయి రాకకోసం అంతలా ఎదురుచూస్తామా.. చిన్న ముఖం, చిట్టి చిట్టి చేతులు, పాదాలతో అరచేతుల్లో పట్టే చిన్నారిని చూస్తే కాస్త సందేహం! ముట్టుకుంటే ఎక్కడ కందిపోతారో.. మరీ గట్టిగా ఎక్కడ పట్టేసుకుంటామో అన్న భయం మరి.కానీ అధ్యయనాలేం చెబుతున్నాయో తెలుసా.. పసివాళ్లని కనీసం 2 గంటలైనా ఎత్తుకోవాలని. అప్పుడే భయం లేకుండా పెరుగుతారు.కాకపోతే మెడ కండరాలు ఇంకా గట్టిపడవు కాబట్టి, ఎత్తుకునేటప్పుడు మెడ కింద చేయి ఉంచి జాగ్రత్తగా ఎత్తుకోవాలి. ఈ విషయంలో నిపుణుల సలహా తీసుకుంటే సరిపోతుంది.

**శుభ్రత ముఖ్యం...** పసివాళ్లకి రోగనిరోధకత చాలా తక్కువ. దీంతో ఇన్ఫెక్షన్లు సోకే అవకాశాలు ఎక్కువ. కాబట్టి, పాపాయికి సంబంధించి ఏ పనులు చేస్తున్నా నీళ్లతోకానీ, శానిటైజర్ తోకానీ చేతులు శుభ్రం చేసుకోవడం తప్పనిసరి. చిన్నారి రాక ఎవరికైనా ఆనందమే. అభినందనలతో స్నేహితులు, బంధువులు రావడమూ సహజమే. బయటి నుంచి వచ్చేవారు కాళ్లూచేతులూ కడుక్కునేలా చూడండి. తొమ్మిది నెలల ఎదురుచూపులు... పాపాయితో ఆడుకోవాలని చాలామందికి ఉంటుంది అలాగని వాళ్లని పట్టి ఊపడం, నవ్వించాలనే ప్రయత్నంలో ఎగరేయడం లాంటివి వద్దు.... ప్రమాదం. నిద్ర లేపాలంటే పాదాలను మృదువుగా రుద్దండి... చాలు.

**అసలే... చలికాలం**: పసివాళ్లకి వెచ్చదనం చాలా అవసరం. అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ప్రకారం మనతో ప్రస్తుత పిల్లలకు మందమైన దుస్తులు వేయాలి. అందంగా కనిపించాలని బిగుతుగా ఉన్నవీ, చర్మానికి రాసుకుపోయేవీ వేయొద్దు. మృదువుగా, గాలి తగిలే లాంటివే ఏంచాలి. అసలే చలికాలం.... అలాగని మరీ మందమైన దుస్తులు వేసినా అతి వేడితో ఇబ్బంది పడతారు. గది వెచ్చగా, తక్కువ వెలుతురుతో ఉండేలా చూసుకుంటే హాయిగా నిద్రపోతారు. హ్యూమిడిఫయర్ పెడితే చర్మం పొడిబారకుండా ఉంటుంది. జలుబు సమస్య ఉండదు. తల్లిపాలు పిల్లలను అనే అనారోగ్యాల నుంచి కాపాడతాయి. కాబట్టి, తల్లీ ఆరోగ్యంగా, వారి రోగనిరోధకత పెంచేవి తింటే ఈ విషయంలో పథ్యం అంటూ కూర్చోక వైద్యుల సలహా మేలు.

**. ఇవి చూసుకోవాలి**చర్మసంరక్షణ కోసమనీ... తాజాగా అనిపించాలనీ క్రీములూ పెర్ఫ్యూమ్లూ వాడుతుంటాం. కానీ వాటిల్లోని పరిమళాలు చిన్నారికి వాటిని కలిగిస్తాయి. అలర్జీలకు కారణం. కాబట్టి పిల్లలు చిన్నగా ఉన్నప్పుడు వారివే కాదు మీరు ఉత్పత్తులూ పరిమళాలు, రసాయనాలు ఆయుండాలి. అస్తమామా వసాలు మార్చలేక ఇప్పుడు డైపర్లు వాడుతునవారే ఎక్కువ అయితే వాటిని ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలి. ఈ కాలం అవీ త్వరగా పీల్చలేవు. అసలే లేత శరీరం.. ఇన్‌ఫెక్షన్లు వస్తాయి., ర్యాష్‌క్రీమ్ దగ్గరుంచుకోవాలి. పాపాయి ఆరోగ్యమే మన అంతిమ లక్ష్యం. అది నెరవేరాలంటే వ్యాక్సిన్లనూ సకాలంలో వేయించాలి. □

# పర్యావరణ పరిరక్షనే ఆశయం..



**సహజ వనరుల విధ్వంసాన్ని చూసినప్పుడు... పర్యావరణానికి తీవ్ర హాని జరుగుతోందని మధనపడుతుంది. కానీ అది ఎంతటి నష్టమో మనకు అర్థం కాదు. ఆ నష్టం విలువ రూపాయితో సహా లెక్కకట్టి చెబుతారు డాక్టర్ హరిప్రియ గుండిమెడ. ఓ వైపు ఐఐటియు ఆర్థికశాస్త్రం బోధిస్తూనే, గ్రీన్ అకౌంటింగ్ నిపుణురాలిగా పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను గుర్తుచేస్తున్నారీమె!**

విజయవాడ నుంచి భీమవరం వెళ్లి ఇంజినీరింగ్ చేయడానికి.. అంత దూరం వెళ్లగలనా, సివిల్ ఇంజినీరింగ్ కష్టమేమో.. ఇలా ఆలోచించి ఉండిపోయా. అలాంటి నేను... తర్వాత కాలంలో కెరియర్ కోసం విదేశాలకూ వెళ్లాను. నాన్న కేశవ రామయ్య ఈనాడులో జర్నలిస్టుగా చేసేవారు సివిల్స్ విజేతల వార్తల్ని చూపిస్తూ వాళ్లను మెచ్చుకునేవారు. అలా నాకూ సివిల్స్ లక్ష్యం ఉంది. విజయవాడలోని ఎన్ఎస్ఎమ్ పబ్లిక్ స్కూల్లో చదువుకున్నా. సిద్ధార్థ మహిళా కళాశాల నుంచి బీఎస్సీ పూర్తిచేశా. పీజీ చేస్తూనే సివిల్స్‌కు సిద్ధమవ్వాలనుకున్నా. వరంగల్ ఆసీసీ(ఇప్పుడు నిట్)లో ఎమ్మెస్సీ మ్యాథ్స్ చేరారు. అక్కడి వాతావరణం నన్ను జీవితం గురించి పెద్దగా ఆలోచించేలా చేసింది.

**గణితం నుంచి...** పిజి చేస్తున్నప్పుడే ముంబయిలోని ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ రిసెర్చ్ (ఐజీఐడీర్) గురించి తెలిసింది. ఆర్థిక రంగంలో పరిశోధనల్ని ప్రోత్సహించడానికి దీన్ని ఆర్బీ ప్రారంభించింది. ప్రవేశానికి మ్యాప్ జనరల్ అవేర్నెస్, పరిజ్ఞానం అవసరమన్నారు. ఆ పరీక్షల్లో మొదటిస్థానం వచ్చింది. రూ.3500 స్టైపెండ్, వెంటనే చేరిపోయా. ఆ కోర్సు పైనే పూర్తిగా దృష్టిపెట్టాల్సి రావడంతో సివిల్స్ ప్రిపరేషన్‌ను ఆపేశా. అప్పుడే 'క్లైమేట్ చేంజ్' గురించి మాటలు మొదలుపెట్టారంతా. పీహెచ్‌కి ఖఎన్విరాన్‌మెంటల్ ఎకనామిక్స్ఖ ను ఎంచుకోవచ్చు. ప్రత్యేకించి గ్రీ అకౌంటింగ్పైన దృష్టి పెట్టా. 1998లో వెనిస్ వెళ్లి సర్ ప్రెజెంట్ చేశా. మొదటిసారి విమానం ఎసింది అపుడే పీహెచ్ డీ పూర్తికాకముందే ప్రముఖ 'మద్రాస్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్'లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా చేరా. మధ్యలో స్వీడన్ యూనివర్సిటీ, లండన్ ఆఫ్ ఎకనామికన్స నుంచి పోస్ట్ డాక్టోరల్ కోర్సులు చేశా. కొన్నాళ్లు అమెరికాలోనూ ఉన్నా. .2007లో ఐఐటీ బాంబేలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అవకాశం రావడంతో చేరారు. ప్రస్తుతం అక్కడ ఎకనామిక్స్ ఛైర్ ప్రొఫెసర్గా ఉన్నా. పాఠాలు చెబుతూనే అధ్యయనాలు చేస్తుంటారు. జీడీపీని చూసి వృద్ధి సాధిస్తామని అనుకుంటాం. దాని వెనక పర్యావరణానికి ఎంత నష్టం జరుగుతుందో లెక్కించేదే గ్రీన్ అకౌంటింగ్. ఒక చెట్టు విలువంటి. కలప ధరనే చెబుతాం. కానీ పర్యావరణపరం గా అదిచ్చే అక్సిజన్, కార్బన్ డయాక్సైడ్‌ను పీల్చుకోవడం, మృత్తికా క్రమక్షయాన్ని తగ్గించడం, భూగర్భ జలాలను పెంచడం.. ఇవన్నీ చూడాలి, మన్మోహన్‌సింగ్ ప్రధానిగా మనదేశంలో గ్రీన్ అకౌంటింగ్ లెక్కించడం పైన వేసిన కమిటీలో సభ్యురాల్ని. మావారు వినేశ్ కుమార్ ఐఐటీ బాంబేలోనే ప్రొఫెసర్, ఐజీఐడీఆర్‌లో బ్యాచ్‌మెట్, మాకో అబ్బాయి, ప్రస్తుతం ట్వెల్త్ చదువుతున్నాడు.

**అందుకే డిమాండ్..**సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా... ఆర్థిక వ్యవస్థ సరిగ్గా లేకపోతే ప్రయోజనం లేదు. అందుకే ఎకానమీ కోర్సులకు ప్రాధాన్యత పెరుగుతోంది. ఐఐటీలో ఇంజినీరింగ్ విద్యార్థులకు ఎకనామిక్స్ తప్పనిసరి సబ్జెక్ట్. 2017లో ఖబీఎస్ ఇన్ ఎకనామిక్స్ఖ కోర్సు తెచ్చాం. దీనికీ డిమాండ్ పెరిగింది. దీంట్లో ఐఐ, డేటా సైన్స్ నేర్చుకోవచ్చు. ఈ డిగ్రీ ఉన్నవాళ్లకే కన్సల్టెన్సీ కంపెనీలు అత్యధిక జీతాలు ఇస్తున్నాయి. ఈ ఏడాది టాపర్లు కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ తర్వాత బీఎస్ ఎకనామిక్స్ను ఎక్కువగా ఎంపిక చేస్తారు.

**పార్కు విలువ రూ.15 లక్షల కోట్లు!** ముంబయిలోని సంజయ్ గాంధీ నేషనల్ పార్క్. 87 చ.కి.మీ. మేర విస్తరించిన సహజమైన అడవి. దీని విలువ రూ.15 లక్షల కోట్లు, భూమి విలువ కాకుండానే. మిలీనియం ఎకోసిస్టమ్ అసెస్‌మెంట్ విధానంలో దీన్ని లెక్కించా. దీన్నుంచి లభించే ఆహారం, వంటచెరకు, జల వనరులు, కాలుష్య నివారణ, వరదల నివారణ, చెట్లు నిక్షి కర్బన నిల్వలు... తదితరాల్ని పరిగణనలోకి తీసుకున్నా. ఆ లెక్కన పార్కుతో ఏటా పర్యావరణానికి రూ.63వేల కోట్ల విలువైన మేలు జరుగుతుంది. ప్రజలను హృదయ, శ్వాససంబంధ వ్యాధుల నుంచి రక్షిస్తూ రూ.514 కోట్ల ఖర్చును తగ్గిస్తోంది. నగర గరిష్ఠ ఉష్ణోగ్రతని 1.5 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గిస్తోంది. పార్కులూ, పచ్చదనం ప్రాముఖ్యతని చెబుతోందీ అధ్యయనం. □

# ఆకర్షణీయమైన లుంగీ ఫ్యాషన్





ఆ మధ్య ఎవరో ఒకమ్మాయి లండన్ వీధుల్లో లుంగీ చుట్టుకుని తిరిగింది. ఆ వీడియో అప్పట్లో వైరల్ అయ్యింది కూడా. ఇక స్టేజి మీద 'లుంగి డ్యాన్స్' వేసినప్పుడు కట్టిన అమ్మాయిలూ చాలామందే! అన్నీ సరదాకి. ఫ్యాషన్‌గా ఎప్పుడైనా ప్రయత్నించారా? అమ్మాయిలు... లుంగీనా! అది అబ్బాయిలది కదా అని ఆశ్చర్యమేస్తోందా? కానీ మార్కెట్లో బోలెడు డిజైన్లు సందడి చేస్తున్నాయి. రాత్రుళ్లు అనుకూలంగా ఉంటాయని వేసుకోవడము కాదు... వేడుకల కోసమూ ప్రత్యేకంగా డిజైన్ చేసినవి ఎక్కువే ఈ ఫ్యాషన్ కొత్తగా మనకోసం పుట్టుక రాలేదు. పూర్వం... కొన్ని శతాబ్దాల క్రితం మహిళలూ లుంగీలను ధరించినవారే. ఈశాన్య రాష్ట్రాల్లోనే కాదు, ఆసియా, ఆఫ్రికా, మధ్య ప్రాచ్య దేశాల్లో మహిళల ఫ్యాషన్‌లో ఇప్పటికీ భాగమే. సరంగ్, ముందు, థామి... ఇలా బోలెడు పేర్లతో పిలుస్తారు. అసలు ఈ సంస్కృతి మొదలైందీ మన దేశంలోనే అని చెబుతారు. ఇప్పుడు పర్యావరణహితం, సస్టైయినబిలిటీ, ఎథికల్ ఫ్యాషన్ అంటూ మరోసారి తెరమీదకి వచ్చాయంతే! లుంగీ అంటున్నారు కదా అని అబ్బాయిల్లా చుట్టుకోవాలేమో అన్న కంకరొద్దు. చూడ్డానికే అలా కనిపిస్తుంది కానీ... చాలావరకూ స్కర్టే ఉంటాయి. క్రాప్, త్రీ ఫోర్త్, షార్ట్ టాప్లు అంతెందుకు కొట్టో కూడా వేసుకునేలా భిన్నరకాలెన్నో దొరుకుతున్నాయి! ఏ వాతావరణంలో అయినా సౌకర్యాలను అందించడం ఈ లుంగీ స్టైల్ ప్రత్యేకత. అందుకే నా సులువుగా మన మనసు దోచేస్తున్నాయి. ఆసక్తి కలిగిందా... అయితే వీటినోసారి చూసేయండి. నచ్చిన స్టైల్ని ప్రయత్నించు.




# ఫేస్‌ప్యాక్ ఎందుకిక?



చూడచక్కని రంగే కాదు... అమోఘమైన పోషకాలూ కమలాల సొంతం. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటే ఇవి వ్యాధి నిరోధక శక్తిని పెంచడంలో ముందుంటాయి..అవసరం లేదికి: గాయాలు త్వరగా మానేట్లు చేయడంతోపాటు చర్మానికి సాగే గుణాన్ని అందించి ముడతలు రాకుండా చేస్తుంది. యాభై తర్వాతా యవ్వనంతో మెరిసి పోవడానికి సహకరిస్తాయి.

**పాపాయికోసం:** గర్భిణులకు తొలినాళ్లలో ఫొలెట్ కీలకమైన పోషకం. ఇది గర్భస్థ శిశువు మానసిక ఎదుగుదలకు సహకరిస్తుంది. కమలాలని సరైన మోతాదులో తినడం వల్ల తల్లీబిడ్డలకు ఫొలెట్‌తోపాటు, కావాల్సినంత బి విటమిన్ కూడా అందుతుంది.గుండెజబ్బు ఎంత ప్రమాదకారో తెలుసు కదా! కమలాల్లోని హెస్పిరిడిన్ అనే ఫ్లవనాయిడ్ గుండెజబ్బుల నుంచి రక్షణగా ఉంటుంది. వారంలో నాలుగుసార్లయినా ఆరెంజ్ జ్యూస్ రూపంలో కానీ నేరుగా తీసుకోవడంవల్ల రక్తం గడ్డకట్టకుండా ఉండి రక్తపోటుపై ఒత్తిడి ఉండదు.

**ఈ కాలంలో నిరోధక శక్తి తగ్గి...** జలుబు, దగ్గు స్థిర దాడిచేస్తాయి. కమలాలు వాటిని రక్షి స్తాయి. చెవి ఇన్ఫెక్షన్ల నుంచీ ఉపశమనం కలిగిస్తాయి.


**నొప్పులు దూరం:** కమలాలు క్యాల్షియాకి పెట్టింది పేరు. కండరాలను ఆరోగ్యంగా ఉంచి... ఎముకలు గుల్ల బారిపోకుండా చూస్తాయి. □

# నోడ్యులార్ టి.బి.

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి



ఇది ఊపిరితిత్తులలో ముఖ్యంగా పై భాగంలో కన్పించే ఒక గుండ్రని పెరుగుదల వంటి భాగం. ఇది కొన్ని మిల్లీ మీటర్ల నుండి సెం.మీ. వరకు చుట్టుకొలత కల్గి ఉంటాయి. ఇవి పెద్దవిగా ఉంటే ట్యూబర్క్యులోమా అని, చిన్నవిగా ఉంటే నోడ్యుల్ అని అంటారు. దీన్నే లంగ్ నోడ్యూల్, పల్మోనరీ నోడ్యూల్, నగ్రాన్యులోమా, కాల్సిఫైడ్ నోడ్యూల్, కాల్సిఫైడ్ లింఫ్‌నోడ్ అన్ వివిధ పేర్లతో వ్యవహరిస్తారు. ఇది కొద్దిగా గ్రే కలర్‌లో ఉంటాయి. ఇది లంగ్స్‌లోని కొంత లోకలైజ్డ్ ఏరియాలో మాత్రమే టి.బి. వచ్చినప్పుడు ఏర్పడుతుంది. మిగిలిన భాగం నార్మల్‌గా ఉంటుంది. ఇవి చూడడానికి చిన్నకాయలాగా గుండ్రంగా ఉండి లోపల ద్రవంగా ఉండి, తర్వాత కేషయేషన్ నెక్రోసిస్ వల్ల గట్టిగా మారుతాయి. పెద్దవాటికన్న మూడురెట్లు ఎక్కువగా చిన్న చిన్న నోడ్యుల్స్ ఉంటాయి. ఇవి ఒక దానితో ఒకటి అతుక్కొని ఉంటాయి. ప్రైమరీ కాంప్లెక్స్‌లోగా వీటిలో లింఫ్ గ్రంథుల వాపు ఉండకపోవడం గమనర్హం. ఇవి చాలా వరకు (95%) బినైన్ ట్యూమర్స్‌గా ఉంటాయి. అరుదుగా 15.2% మందిలో ఇవి లంగ్ కేన్సర్‌గా మారుతాయి.

**వ్యాప్తి :** కొందరిలో ఇవి గాలి ద్వారా, రక్తం ద్వారా, టి.బి. బాసిల్లై వ్యాపించినపుడు ఊపిరితిత్తులో నోడ్యుల్స్ లాగా ఏర్పడు అవకాశ ముంది.

**కారణాలు :** క్షయవ్యాధి తిరగబెట్టినపుడు లంగ్ టిస్యూలో మార్పు వచ్చినపుడు ఫైబ్రస్ గోడలతో నిర్మితమైన నోడ్యూల్స్ ఏర్పడతాయి. ఇవేగాకుండా రికరెంట్ టి.బి. వచ్చినప్పుడు, ధూమపానం వల్ల, ఆటోఇమ్యూన్ వ్యాధులునప్పుడు రుమాటాయిడ్ ఆర్థ్రయిటిస్, సార్కయిడోసిస్, ఫంగల్ డిసీజెస్ వచ్చినప్పుడు కాక్సిడి యోమైకోసిస్, నక్రిప్టోకాక్సోసిస్, హిస్టోప్లాస్మోసిస్, ఆస్పర్జిల్లోసిస్, గాయాలు, పొట్యాషన్, క్రానిక్ ఇరిటెంట్స్ ఉన్నప్పుడు, శ్వాసకోశవ్యాధులు, ఎంఫైసిమా, ఇంటర్‌స్టేషియల్ లంగ్ డిసీజ్, కొన్ని రకాల రసాయనాలు, ఆస్‌బెస్టోసిస్, యురేనియం, వంటి రేడియో ధార్మికత కల్గిన వాటికి గురైనపుడు, ఫ్లూరల్ ఎఫ్యూజన్, సిస్టమిక్ వ్యాపస్ ఎరిధిమాటోసిస్, ట్యూబర్క్యులస్ న్యూమోనియా వల్ల, కేన్సర్స్, గుండె జబ్బులు వంటి వివిధ కారణాల వల్ల లంగ్ కణజాలంలో వాపు, పాత ఇన్ఫెక్షన్స్ వల్ల, మచ్చల వల్ల,సరైన క్షయ చికిత్స సకాలంలో, సక్రమంగా తీసుకోకపోవడం వల్ల నోడ్యుల్స్ ఏర్పడతాయి. కేన్సర్ కణాలు మూసుకొనిపోయి, తరుచుగా కేన్సర్ కారకాలకు గురికావడం వల్ల కూడా నోడ్యుల్స్ ఏర్పడతాయి. ఇవి నిదానంగా ఏర్పడతాయి. ఇవి ఏర్పడడానికి దాదాపు 2 సంవత్సరాల పైన పడతాయి. చిన్నదిగా ఉంటే నిరుపాయంగా ఉండి ఎటువంటి హాని కల్గించవు. అరుదుగా పెద్దవిగా ఉన్నప్పుడు నోడ్యుల్స్ సిరలు లేదా ధమనుల్నినిరోధించడం ద్వారా రక్త ప్రవాహాన్ని నిరోధించడం వల్ల శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుంది. ఇవి తరుచుగా సంవత్సరాల తరబడి ఉండి గుర్తించబడవు. ఇవి శ్వాస లేదా రక్త ప్రసరణ సామర్థ్యాన్ని ప్రభావితం చేయలేవు. వీటిని సామాన్యంగా ఎక్స్ రే, సిటిస్కాన్‌లో గుర్తించడం జరుగుతుంది. అందుకే వీటినే ఇన్సిడెంటల్ పలోశనరీ నోడుల్స్ అంటారు. □

# ఫోను వదలాంటే భయం..



సెలవు పెట్టమని ప్రశాంతిని తన ఫ్రెండ్స్ ఎప్పట్నుంచో పోరాడుతున్నారు. ఇంకెప్పటికీ నీతో మాట్లాడమనే స్థాయికి వచ్చేసరికి సర్లెమ్మని పెట్టింది. చక్కగా టూర్ ప్లాన్ చేసుకున్నారు. అంతా ఎంజాయ్ చేస్తున్నారు. పేరుకే ప్రశాంతి ఉంటుంది. ధ్యాస మాత్రం అస్తమానూ ఫోన్‌మీదే మెసేజ్‌లు, ఈమెయిల్స్ చెక్ చేసుకోవడం లేదంటే తన కాలీగికి ఫోన్ చేసి ఆఫీసులో పనంతా సజావుగా సాగు తోందా అని కనుక్కోవడం. విసిగిపోయిన స్నేహితులు కొద్దిసేపు ఫోన్ పక్కన పెట్టమంటారు. తనేమో కష్టమం టుంది.ఇల్లంతా బంధువులతో సందడిగా ఉంది. అంతా ఆటలు ఆడుతున్నారు. పాటలు, డ్యాన్స్‌లతో ఉత్సాహంగా ఉంది. కానీ హరిణి చూపు మాత్రం బెడ్రూమ్ వైపే బాత్రూమ్ అని ఓసారి, వాటర్, స్నాక్స్ తోచడం లేదు... ఇలా ఒక్కో కారణం చెప్పడం, నెమ్మదిగా గదిలోకి ఫోన్ చెక్ చేసుకోవడం. అమ్మ చూస్తుందేమో అని భయంతో మళ్లీ తిరిగి రావడం. 'ఫోన్ పిచ్చి' అని చాలాసార్లు అనేస్తాం కానీ... అది భయం. దాన్నే ఫోసో... ఖఫెయర్ ఆఫ్ స్విచింగ్ ఆఫ్ఖ (ఎస్ఓఎస్టి) అంటారు నిపుణులు. ఇటీవల దీని బారిన పడు తున్నవారి సంఖ్య పెరుగుతోంది. ఆఫీసులో తన స్థానానికి ఏమైనా ఇబ్బంది అవు తుందేమో... ముఖ్యమైన విషయం మిస్ అవుతు న్నామేమో.. స్నేహితులు, క్లయింట్ల నుంచి మెసేజ్‌లు వచ్చాయేమో. వాళ్ల జీవితాల్లో ముఖ్యమైన సంఘటనలు తెలుసుకోవడంలో వెనకబడతామేమో.... చెప్పుకొంటూపోతే దీనికి బోలెడు కారణాలు. అందుకే కాసేపు ఫోన్, కంప్యూటర్ వదలాలంటే భయపడిపోతారు. అందుకే పదే పదే మెసేజ్ లు, ఈమెయిల్స్, సోషల్ మీడియా చూస్తూ గడిపేస్తుంటారు. సిగ్నల్ లేకపోయినా, ఇంటర్నెట్ పనిచేయకపోయినా ప్రపంచమే మునిగిపోతోందా అన్నట్లు కంగారుపడిపోతారు. సెలవు తీసుకోండి కానీ... ఫోన్‌లో ఉండండి అన్న పైవాళ్ల సూచన ఇందుకు కారణమవొచ్చు. అయితే కెరియర్, స్నేహం, ముందు జాగ్రత్త... ఇలా ఎన్ని సమాధానాలు ఇచ్చినా దీర్ఘకాలంలో ఈ భయం సమస్యగా మారుతుందని తెలుసా! □

# తల్లిదండ్రుల సేవ

కంసుడి చెరసాల నుంచి దేవకీ వసుదేవులను విడిపించిన తరవాత బలరామకృష్ణులు వారికి పాదభివందనం చేసి, మేము ఇన్నాళ్లు మీ ప్రేమ, ఆప్యాయతలను పొందే అదృష్టం లేదు. ధర్మార్థకామ మోక్షాలంటే పురుషార్థాలను సాధించడానికి అవసరమైన ఈ దేహాన్ని కాదించినవారు మీరు. అలాంటి దుర్లభమైన మానవదేహాన్ని ఇచ్చిన మీ రుణం తీర్చుకోవడానికి నూరేళ్లయినా సరిపోవు అని కృతజ్ఞతలు చెప్పారు. శ్రీకృష్ణుడు రేపల్లెలో తనను పెంచి పెద్ద చేసిన నందుడు, యశోదలపైనా అపారమైన ప్రేమాభిమానా లను చాటుకొన్నాడు. వారిని వదిలి ఆస్తినకు పయనమైనప్పుడు యశోద, నందుడు ఏకధాటిగా రోదించారు. స్థితప్రజ్ఞతకు మారుపేరైన కృష్ణుడు సైతం ఆ పెంచిన ప్రేమకు, వారి పరివేదనకు కదిలిపోయాడు. అదే భావనను తన ఐదు ఉద్వుడితో పంచుకుంటూ ఉద్ధవా! నా కన్నయ్య భోజనం చేస్తేగానీ నేను పచ్చి చినీళ్లయినా ముట్టను అని మొండి పట్టుదలతో కూర్చొనే నా తల్లి యశోదమ్మను అలాగే భుజాలపై మోసిన నా తండ్రి నందుడిని మరవలేకపోతున్నాను అని మధనపడి పోయాడు. అవతార పురుషులు సైతం తల్లిదండ్రులకు మహోన్నతమైనవారు. కన్నవారిని బిస్తే ఆ భగవంతుణ్ణి ఆరాధించి నట్లేనని నిరూపించారు. శ్రవణుడు ఆదర్శం.. కన్నవారిని సేవించి కైవల్యాన్ని పొందిన శ్రవణుడి లాంటి పాత్రను ప్రపంచ ఆధ్యాత్మిక సారస్వతంలో ఎక్కడా దర్శించలేం. అంధులైన తల్లిదండ్రులను కావడిలో మోసుకొని అతడు తీర్థయాత్రలు చేయించాడు. తను జీవితంలో ఎలాంటి ఆసక్తికరమైన ఆధ్యాత్మిక సాధనలు చేయకున్నా, కేవలం ఈ 'ఒక్క సేవ అతడి జన్మను ధన్యం చేసింది. శ్రవణుడి అడుగుజాడల్లో నడుస్తూ కన్నవారిని కంటికిరెప్పలా కాపాడుకొంటున్న బిడ్డల గురించి సామాజిక మాధ్యమాల్లో తరచుగా చూస్తుంటాం. అలాంటి వారు ప్రతిఒక్కరికీ స్ఫూర్తిప్రదాతలు. మన పురాణకథల్లో సాక్షాత్తు వినాయకుడు తల్లిదండ్రులైన శివపార్వతులకు ప్రదక్షి ణం చేసి, జన్మనిచ్చినవారిని సేవించుకోవడాన్ని మించిన తీర్థయాత్ర మరొకటి లేదని చెప్పకనే చెప్పాడు. □

ఆధ్యాత్మికం

# కరివేపాకు చెక్కలు



కావలసిన పదార్థాలు గోధుమపిండి: ఒక కప్పు, తరిగిన కరివేపాకు: అర కప్పు, కారం: రెండు టీస్పూన్లు, పసుపు: పావు టీస్పూన్, ధనియాల పొడి: అర టీస్పూన్, ఉప్పు: సరిపడా. సరిపడినంత, నూనె: వేయించడానికి

**తయారీ విధానం:** ఒక గిన్నెలో గోధుమపిండి, ఉప్పు, కారం, ధనియాల పొడి, పసుపు, ఒక టేబుల్ స్పూన్ గోరువెచ్చని నూనె, తరిగిన కరివేపాకు వేసి బాగా కలపాలి. కొద్దికొద్దిగా నీళ్లు చల్లి కాస్త గట్టిగా ముద్ద చేసుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడి చెయ్యాలి. పిండి ముద్దను చపాతీలా ఒత్తి చాకుతో కావాల్సిన పరిమాణంలో ముక్కలు చేసి పెట్టుకోవాలి. వీటిని కాగిన నూనెలో దోరగా కాల్చుకుంటే కరకరలాడే కరివేపాకు చెక్కలు సిద్ధం.

# అంచనాలు పెంచుతోన్న 'విడాముయర్చి' టీజర్


అగ్ర కథానాయకుడు అజిత్‌కుమార్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం విడాముయర్చి. ఈ సినిమా వచ్చే యేడాది సంక్రాంతికి విడుదలవుతుంది. అనౌన్స్ మెంట్ రోజు నుంచి భారీ అంచనాలతో రూపొందుతోన్న ఈ సినిమా రీసెంట్‌గానే షూటింగ్‌ను పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌ను కంప్లీజ్ చేసుకుంటోంది. తాజాగా విడాముయర్చి టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే సినిమాలో హీరో అజిత్ కుమార్ డిఫరెంట్ అవతార్‌లో కనిపిస్తున్నారు.



ప్రపంచమంతా నిన్ను నమ్మకపోయినా పరావా లేదు.. నిన్ను నువ్వు నమ్ముకో.. అనే కాన్సెప్ట్‌తో సినిమా యాక్షన్ బేస్డ్ మూవీగా తెరకెక్కింది. అజిత్ దేని కోసమో అన్వేషిస్తున్నారు. చివరకు తనకు కావాల్సిన దాని కోసం విలన్స్ భరతం పడుతున్నారు. తాను సాధించాల్సిన లక్ష్యం కోసం ఏం చేయటా నికైనా, ఎంత దూరం వెళ్లటానికైనా, ఎవరినైనా ఎదిరించేలా ఇప్పటి వరకు కనిపించని ఓ వైవిధ్యమైన పాత్రలో ఆయన మెప్పించబోతున్నారు అజిత్. టీజర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు నెక్స్ట్ లెవల్‌కు చేరుకున్నాయి. ఇండియన్ సినీ ఇండస్ట్రీలో స్టార్స్‌తో భారీ బడ్జెట్ చిత్రాలు, డిఫరెంట్ కంటెంట్ బేస్డ్ సినిమాలను నిర్మిస్తోన్న టాప్ ప్రొడక్షన్ హౌస్ లైకా ప్రొడక్షన్స్. ఈ సంస్థ అధినేత సుభాస్కరన్..విడాముయర్చి సినిమాను నిర్మిస్తుండటంతో అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. ఆద్యంతం ఆకట్టుకునే ఎంటర్‌టైన్మెంట్ చిత్రాలతో పాటు విలక్షణమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడిగా పేరున్న మగిళ్ తిరుమేని అజిత్‌తో ఈ భారీ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అజిత్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బ్లాక్ బస్టర్ మూవీ మంగాత (తెలుగులో గ్యాంబ్లర్)లో అజిత్ కుమార్, త్రిష, యాక్షన్ కింగ్ అర్జున్ త్రయం తమదైన నటనతో ప్రేక్షకులను అలరించారు. ఇప్పుడు మరోసారి వీరు ముగ్గురు ఆడియెన్స్‌ను మెప్పించనున్నారు. అలాగే విడాము యర్చిలో ఆరవ్, రెజీనా కసాండ్ర, నిఖిల్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. వారి పాత్రలను కూడా టీజర్‌లో రివీల్ చేశారు. అలాగే సినిమాను సంక్రాంతికి విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. కోలీవుడ్ మ్యూజికల్ రాక్ స్టార్ అనిరుద్ సంగీతాన్ని అందిస్తుండగా ఓం ప్రకాష్ ఈచిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా, ఎన్.బి.శ్రీకాంత్ ఎడిటర్‌గా, మిలాన్‌ఆర్ట్ డైరెక్టర్‌గా వర్క్‌చేశారు. ఇంకా ఈ చిత్రానికి సుందర్ స్టంట్స్‌ను కంపోజ్ చేయగా, అనువర్ధన్ కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పని చేశారు. సుబ్రమణియన్ నారాయణన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, జె.గిరినాథన్, కె.జయశీలన్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌గా వర్క్ చేశారు. ఇంకా జి.ఆనంద్‌కుమార్ (స్టిల్స్), గోపీ ప్రసన్న (పబ్లిసిటీ డిజైనర్), హరిహర సుతన్(వి.ఎఫ్.ఎక్స్), సురేష్ చంద్ర (పి.ఆర్.ఒ.తమిల్), నాయుడు సురేంద్ర కుమార్ ఫణి కందుకూరి (పి.ఆర్.ఒ తెలుగు) సినిమాలో భాగమయ్యారు.

# 'గేమ్ ఛేంజర్' నుంచి మెలోడి సాంగ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం గేమ్ చేంజర్. భారీ అంచనాల నడుమ 2025లో విడుదలవుతున్న పాన్ ఇండియా మూవీ. ఈచిత్రం తెలుగు, తమిళ, హిందీ భాషల్లో సంక్రాంతి సందర్భంగా జనవరి 10న విడుదలవుతుంది. విడుదల తేదీ దగ్గరవుతున్న కొద్దీ రామ్ చరణ్, కియారా అద్వానీ జోడీ మధ్య కెమిస్ట్రీని స్టార్ డైరెక్టర్ శంకర్ ఎంత గొప్పగా తెరకెక్కించారోనని అభిమానులు, ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు ఈ నిరీక్షణకు తెరపడింది. ఈ చిత్రం నుంచి రొమాంటిక్ సాంగ్ విడుదలైంది. తెలుగులో నా నా హైరానా.. హిందీలో జానా హైరాన్ సా.. తమిళంలో లై రానా అంటూ మెలోడీ ఆఫ్ ది ఇయర్‌గా ఈ పాట ప్రేక్షకులను సమ్మోహనపరుస్తోంది. ఈ పాటను తెలుగులో రామ జోగయ్య శాస్త్రి రాశారు. ప్రేమలో ఉన్న హీరోహీరోయిన్స్ ఒకరిపై ఒకరికి మనసులోని ప్రేమ భావాలు పదాల రూపంలో అందంగా అమర్చినట్లు కుదిరాయి. ఇక మేకింగ్ విషయానికి వస్తే శంకర్ మరోసారి పాటలను చిత్రీకరించటంలో తనకు తానే సాటి అని మరోసారి నా నా హైరానా పాటతో నిరూపించుకున్నారు. న్యూజిలాండ్‌లో ఈ పాటను ఇండియాలోనే ఇప్పటి వరకు ఎవరూ చిత్రీకరించని విధంగా రెడ్ ఇన్‌ఫ్రా కెమెరాతో చిత్రీకరించారు. ఒక్కో సన్నివేశం ఒక్కో పెయింటింగ్‌లా విజువల్ బ్యూటీతో పాట మనసుని తేలిక పరుస్తోంది. మళ్లీ మళ్లీ చూడాలనుకునేంత గొప్పగా పాటలోని ప్రతీ ఫ్రేమ్ ఉంది. ఇక మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఈ పాటను ఫ్యూజన్ మెలోడీ (వెస్ట్రన్, కర్ణాటిక్ కాంబో)గా ట్యూన్ చేశారు. అలాగే బర్న్ టోన్స్‌ను ఉపయోగించారు. రెండు మోనో టోన్స్‌ను ఓ స్టీరియో సౌండ్‌గా మార్చి ఈ పాటలో ఉపయోగించటం విశేషం. సారెగమ మ్యూజిక్ పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తోన్నగేమ్ చేంజర్ సినిమాలోని ఈ పాటను శ్రేయా ఘోషల్, కార్తీక్ పాడారు. బాస్కో మార్టిస్ కొరియోగ్రఫీని అందించారు. ఈ పాటను విడుదల చేస్తున్నట్లుగా అనౌన్స్ చేసిన పోస్టర్ ప్రేక్షకుల్లో పాటపై అంచనాలను ఎంతగానో పెంచింది. ఇప్పుడు పాట విడుదలయ్యాక పాట వారి అంచనాలను మించి ఉందని అందరూ భావిస్తున్నారు. ఇప్పటి వరకు గేమ్ చేంజర్ సినిమా నుంచి విడుదలైన జరగండి జరగండ్హి... రా మచ్చా రా.. పాటలకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పుడు విడుదలైన మూడో సాంగ్ నా నా హైరానా ఈ అంచనాలను నెక్స్ట్ రేంజ్‌కు తీసుకెళ్లింది. రీసెంట్‌గా విడుదలైన గేమ్ చేంజర్ టీజర్‌కు ట్రెమెండస్ రెస్పాన్స్ వచ్చింది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌ను ఇప్పటి వరకు చూపించనటువంటి ఓ సరికొత్త అవతార్‌లో శంకర్ ఆవిష్కరిస్తున్నారు. ఇందులో చరణ్ పవర్‌ఫుల్ ఐఏఎస్ ఆఫీసర్ పాత్ర చేయటంతో పాటు సమాజానికి సేవ చేయాలనుకునే ఉత్సాహవంతుడైన యువకుడి పాత్రలోనూ కనిపించనున్నారు. సినిమాలో హై రేంజ్ యాక్షన్ సన్నివేశాలు, పొలిటికల్ ఎలిమెంట్స్, ఆకట్టుకునే కథనం, నటీనటుల అద్భుతమైన పనితీరు ఇవన్నీ ప్రేక్షకులకు ఓ సరికొత్త అనుభూతినిస్తాయి.



ఎస్.తిరుణ్ణావుక్కరసు సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ సినిమాకు మ్యూజిక్ సెన్సేషన్ ఎస్.తమన్ సంగీతాన్ని అందిస్తున్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియారా అద్వానీ హీరో హీరోయిన్స్లుగా నటిస్తోన్న ఈ చిత్రంలో ఎస్.జె.సూర్య, సముద్రఖని, అంజలి, నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్ తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. ఎంటర్‌టైన్‌మెంట్ రోలర్ కోస్టర్‌గా మూవీ అలరించనుంది. శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. గేమ్ చేంజర్ సినిమా ను తమిళంలో ఎస్‌వీసీ, ఆదిత్య రామ్ మూవీస్ విడుదల చేస్తుండగా హిందీలో ఏఏ ఫిల్మ్స్ అనిల్ తడానీ విడుదల చేస్తున్నారు.

# 'బచ్చల మల్లి' టీజర్ లాంచ్

హీరో అల్లరి నరేష్ తన అప్‌కమింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఖబచ్చల మల్లిఖిలో కంప్లీట్ మాస్ క్యారెక్టర్‌లో కనిపించనున్నారు. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన బ్లాక్ బస్టర్స్ తర్వాత హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా టీజర్‌ను లాంచ్ చేశారు. టీజర్ మెయిన్‌గా అల్లరి నరేష్ పాత్రపై ఫోకస్ చేస్తోంది. అల్లరి నరేష్ క్యారెక్టర్‌ని కేర్ ఫ్రీ, మొండిపట్టుదల, మూర్ఖత్వం వ్యక్తిగా టీజర్ హైలెట్ చేస్తోంది. అమృత అయ్యర్ క్యారెక్టర రిజెక్ట్ చేసినప్పటికీ ధైర్యంగా ఆమెతో ఫ్లర్ట్ చేస్తాడు. టీజర్ అతని రెబల్, నిరక్ష్య వైఖరి చూపిస్తోంది. అతను ఇతరుల అభిప్రాయాలని పట్టించుకోకుండా తన స్వంత నిబంధనలపై జీవితాన్ని గడపాలని నిశ్చయించుకున్నాడు. నరేష్ పాత్ర పిల్లల నుంచి విరాళాల పెట్టెను తీసుకున్నప్పుడు, అతని రియల్ నేచర్‌ని ప్రజెంట్ చేసే మూమెంట్ తో టీజర్ ఎండ్ అయ్యింది.నరేష్ మాస్ లుక్, అతని పెర్ఫార్మెన్స్ కంప్లీట్ చేస్తూ ఈ మాస్ క్యారెక్టర్‌కి డెప్త్ తీసుకొచ్చింది. టీజర్ స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేసింది. బచ్చలమల్లి డిసెంబర్ 20న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది. టీజర్ లాంచ్ ఈవెంట్లో హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ, తెలుగు సినిమా అభిమానులందరికీ నమస్కారం.మీడియా మిత్రులకు ధన్యవాదాలు. డైరెక్టర్ సుబ్బు గారు మూడేళ్లు ఈ సినిమాతో జర్నీ చేశారు. ఈ సినిమా గురించి తప్ప దేని గురించి ఆలోచించలేదు. అది నాకు చాలా నచ్చింది. ఆయన కథ ఎంత అద్భుతంగా చెప్పారో అంతకంటే అద్భుతంగా సినిమా తీశారు. సినిమా చూశాను కాబట్టి అంత కాన్ఫిడెంట్ గా చెప్తున్నాను. ఈ సినిమాలో సాంగ్స్ చాలా స్పెషల్‌గా ఉండబోతున్నాయి. విశాల్ అండ్ డైరెక్టర్ సుబ్బు గారు దాదాపు 6 నెలలు కూర్చుని ఈ సినిమా కోసం పాటల్ని సిద్ధం చేశారు. చాలా కష్టపడి ఇష్టపడి చేశారు. ఎడిటింగ్ చోటా, ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మకడలి అందరూ కలిసి ఒక టీం ఎఫర్ట్‌గా ఈ సినిమా చేశాం. ఈ సినిమా చూసిన తర్వాత ప్రతి ఆర్టిస్టు టెక్నీషియన్ గురించి మాట్లాడతారు. ప్రసాద్ బెహరా చాలా మంచి యాక్టర్. చాలా సెటిల్ గా చేస్తాడు. తను పెద్ద స్టార్ కావాలని కోరుకుంటున్నాను. మధుగారు తెర వెనక చాలా కీలక పాత్ర పోషించారు. అమృత దగ్గర్నుంచి ఈ సినిమాలో నటించిన అందరికీ చాలా మంచి పేరు వస్తుంది. బచ్చల మల్లి.. గమ్యం, నాందిలా ప్రేక్షకుల మనసులో నిలిచిపోయే సినిమా అవుతుంది. నాంది చేసినప్పుడు ఎంత హ్యాపీగా ఉన్నానో, ఈ సినిమా చేస్తున్నప్పుడు కూడా అంతే హ్యాపీగా ఉన్నాను. బచ్చలమల్లి డిసెంబర్ 20 తేదీన మీ ముందుకు వస్తుంది. థియేటర్లో అందరూ తప్పకుండా చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నాను అన్నారు. హీరోయిన్ అమృత అయ్యర్ మాట్లాడుతూ, టీజర్ రెస్పాన్స్ చూసినప్పుడు డిసెంబర్ 20 బిగ్ హిట్ అనే కాన్ఫిడెన్స్ వచ్చేసింది. బచ్చలమల్లి సినిమాకి వర్క్ చేయడం వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్. నరేష్ చాలా అగ్రెసివ్ క్యారెక్టర్ చేశారు. అంత మంచి క్యారెక్టర్ రాసిన డైరెక్టర్‌కి థాంక్యూ సో మచ్ అన్నారు. డైరెక్టర్ సుబ్బు మంగదేవి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా మూడేళ్ల కష్టం. నా డైరెక్షన్ టీంకి థాంక్యూ. నాతో పాటు సమానంగా కష్టపడ్డారు. ఈ



సినిమా సక్సెస్‌లో సగం క్రెడిట్ ఆయనకి దక్కుతుంది. కరోనా సమయంలో హాస్పిటల్లో ఉన్న మాఅమ్మని చూడ్డానికి సరైనసమయంలో వెళ్లలేకపోయాను. నేను వెళ్లేటప్పుడు అదే చివరి చూపు అయింది. అప్పుడు నాకు అర్థమైంది జీవితంలో ఏ విషయాన్ని కూడా టేక్ ఇట్ ఫర్ గ్రాంటెడ్‌గా తీసుకోకూడదు.

# ఓ డిఫరెంట్ ఎక్స్‌పీరియెన్స్ 'వికటకవి'

ఓటీటీల్లో, వెబ్ సిరీస్‌లకు పని చేయటం అనేది యంగ్ టాలెంట్, యంగ్ టెక్నీషియన్స్‌కు గుడ్ ఫ్లాట్‌ఫామ్స్. అయితే వర్క్ పరంగా ఎప్పటికప్పుడు హిందీ, ఫ్రెంచ్, కొరియన్ వంటి ప్రాజెక్ట్స్‌ను చూస్తుంటాను. బిజీగా ఉన్నామని అప్‌డేట్ కావటం మానుకోలేం అని అన్నారు. **ఫ్యాషన్ డిజైనర్‌గా ఎలా మారారు?** జాబ్ రిజైన్ చేసిన తర్వాత బ్రేక్ తీసుకుందామని అనుకున్నాను. ఆ సమయంలోనే ఫ్యాషన్ డిజైనింగ్‌లో జాయిన్ అయ్యాను. ఇంట్లో కుట్లు, అల్లికలు నేర్పించటం వల్ల అయితే కూడా ఫ్యాషన్ డిజైనింగ్ చేస్తే బిజినెస్ పెట్టటానికి బావుంటుందని పించింది. నలభై ఏళ్లు వచ్చిన తర్వాత బోటిక్ బిజినెస్ పెడదామని అనుకుంటుండేదాన్ని. కానీ.. ఎలాగూ జాబ్ రిజైన్ చేశాం కదా.. ఇప్పుడు బోటిక్ బిజినెస్ పెడదామని నిర్ణయానికి వచ్చాను. దాంతో హాంస్టెగ్‌లో ఏడాదిపాటు ఫ్యాషన్ డిజైనింగ్ డిప్లొమా కోర్స్ చేశాను. **సినీ ఇండస్ట్రీలోకి ఎలా ఎంట్రీ ఇచ్చారు?** రెగ్యులర్‌గా ఇతర డిజైనర్స్ వచ్చి నా దగ్గర స్టిచింగ్ చేసుకుని వెళుతుండేవారు. అలా మొదలైన ఈప్రయాణంతో నేను కూడా మెల్లగా సినీఇండస్ట్రీలోకి అడుగుపెట్టాను. పలాస మూవీకి నేను డిజైనింగ్ మాత్రమే చేసిచ్చాను. షూట్‌కి వెళ్లలేదు. ఎందుకంటే ఓ ఫుల్ ఔట్‌డోర్ ప్రాజెక్ట్‌ని తక్కువ బడ్జెట్‌తక్కువ మ్యాన్ పవర్‌తో ఎలా హ్యాండిల్ చేయాలి అని తెలుసుకున్నాను. **పీరియాడిక్ సిరీస్ వికటకవికి వర్కింగ్ ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి?**




సర్వం శక్తి మయం సిరీస్‌కు పని చేయటం నాకు వికటకవి సిరీస్‌కు వర్క్ చేయటానికి ఎంతగానో హెల్ప్అయ్యింది. నిజానికి సర్వం శక్తిమయంసిరీస్ తర్వాత పీపుల్ మీడియా బ్యానర్ సంస్థ నిర్మించిన సిరీస్ హరికథకు వర్క్ చేశాను. డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. **సినిమాలు..సిరీస్‌లు.. రెండింటికి వర్క్ చేయటంలో ఉన్న వత్యాసం ఏంటి?** సిరీస్‌లకు వర్క్ చేసే సమయంలో బడ్జెట్‌కు సంబంధించిన పరిమితులుంటాయి. తక్కువ బడ్జెట్‌లో ఎక్కువ ఔట్‌పుట్ ఎదురు చూస్తారు. అయితే సినిమాల విషయానికి వచ్చే సరికి బడ్జెట్ విషయంలో కాస్త వెసులుబాటు ఉంటుంది. సిరీస్‌లకు వర్క్ చేసేటప్పుడు డైరెక్టర్‌తో పాటు ఓటీటీలకు సంబంధించిన ఇన్‌పుట్స్ చాలానే ఉంటాయి. కానీ సినిమాల్లో మాత్రం డైరెక్టరే ఫైనల్ డిసిషన్ మేకర్. **టెక్నీషియన్‌గా ఎలా అప్‌డేట్ అవుతుంటారు?** టెక్నిషియన్స్ ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుండాలి. నేను సినిమాలు చేసిన తర్వాత వెబ్ సిరీస్‌లకు వర్క్ చేయలేదు. సిరీస్‌లకు వర్క్ చేయటంతోనే కెరీర్ స్టార్ట్ అయ్యింది.

# 'ప్రొడక్షన్ నం1' యాక్షన్ షెడ్యూల్

హీరో నాగ శౌర్య తన నూతన చిత్రాన్ని డెబ్యూటెంట్ రామ్ దేశిన (రమేష్) దర్శకత్వంలో చేస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ వైష్ణవి ఫిలింస్ బ్యానర్‌పై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం షూటింగ్ షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీక్వెన్స్‌ని చిత్రీకరిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రసూల్ ఎల్లోర్ డీవోపీగా పనిచేస్తుండగా హారిస్ జయరాజ్ తెలుగు సినిమాకి కంబ్యాక్ ఇస్తూ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ను రాజీవ్ నాయర్ పర్యవేక్షించగా, కోటగిరి వెంకటేశ్వర రావు ఎడిటర్‌గా పని చేస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే ఈ చిత్రం 60శాతం షూటింగ్ పూర్తి చేసుకుంది. త్వరలో టైటిల్, ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేయడానికి టీం సన్నాహాలు చేస్తున్నారు.



నటీనటులు: నాగ శౌర్య, సముద్ర ఖని, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్ కుమార్, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, పృథ్వి, అజయ్, ప్రియ, నెల్లూరు సుదర్శన్, కృష్ణుడు, చమక్ చంద్ర, శివన్నారాయణ,

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రామ్ దేశిన (రమేష్), నిర్మాత: శ్రీనివాసరావు చింతలపూడి, బ్యానర్: శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ డీవోపీ: రసూల్ ఎల్లోర్, సంగీతం: హారిస్ జైరాజ్, ఆర్ట్: రాజీవ్ నాయర్, ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వర రావు, ఫైట్స్: రామ్‌లక్ష్మణ్, పృథ్వీ కొరియోగ్రాఫర్లు: రాజు సుందరం, ప్రేమ్ రక్షిత్, విజె శేఖర్, శోబి పాల్రాజ్, లిరిక్స్: చంద్రబోస్, రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్, కృష్ణకాంత్, పిఆర్వో: వంశీ-శేఖర్.


# మోక్షజ్ఞ చరిష్మాటిక్ న్యూ స్టిల్ రిలీజ్


విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు మనవడు, అగ్రహీరోపొలిటీషియన్ నందమూరి బాలకృష్ణ కుమారుడు నందమూరి మోక్షజ్ఞ, రీసెంట్ బ్లాక్‌బస్టర్ హనుమాన్ డైరెక్టర్ క్రియేటివ్ జెమ్ ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించే క్రేజీ ప్రాజెక్ట్‌తో గ్రాండ్‌గా అరంగేట్రం చేయబోతున్నారు. మోక్షజ్ఞ తొలి చిత్రం ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (పివిసియు)లో భాగం అవుతుంది. మెమరబుల్ పెర్ఫార్మెన్స్‌తో అలరించడానికి మోక్షజ్ఞ నటన, ఫైట్లు, డ్యాన్స్‌లలో ఇంటెన్స్ ట్రైనింగ్ పొందారు. మోడరన్, స్టైలిష్ లుక్‌లో అద్దంలోకి చూస్తున్న మోక్షజ్ఞ కొత్త స్టిల్ విడుదలైంది. ఈ స్టిల్ అతని నేచురల్ చరిస్మా, కాన్ఫిడెన్స్‌ని ప్రజెంట్ చేస్తోంది. పర్ఫెక్ట్ స్టైల్ చేసిన హెయిర్, గడ్డంతో, చెక్ షర్ట్ ధరించి అద్భుతంగా కనిపించారు. అతని స్లీక్ ఎప్పిరియన్స్ తెలుగు చిత్ర పరిశ్రమలో కాబోయే ప్రామిసింగ్ స్టార్‌ని సూచిస్తుంది. ఎమ్ తేజస్విని నందమూరి ప్రెజెంటర్‌గా, లెజెండ్ ప్రొడక్షన్స్‌తో కలిసి ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి భారీ బడ్జెట్ ప్రాజెక్ట్‌ను నిర్మించనున్నారు. మోక్షజ్ఞ పుట్టినరోజున అనౌన్స్ చేసిన ఈ చిత్రం ఇప్పటికే సంచలనం సృష్టించింది. పౌరాణిక ఇతిహాసం నుంచి ప్రేరణ పొందిన ఈ చిత్రం ప్రీప్రొడక్షన్ చివరి దశలో ఉంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన ఇతర వివరాలను మేకర్స్ త్వరలో అనౌన్స్ చేస్తారు.



# 'కేశవ చంద్ర రమావత్' చాలా అద్భుతం

విభూది ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై గ్రీన్ ట్రి ప్రొడక్షన్స్ ద్వారా ఈనెల 22వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం కేశవ చంద్ర రమావత్. గరుడవేగ అంజి సినిమాటోగ్రఫీ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి చరణ్ అర్జున్ సంగీతం అందించారు. జబర్దస్త్ నటుడు రాకింగ్ రాకేష్, అనన్య కృష్ణన్ ప్రధాన పాత్రలుగా తాగుబోతురమేష్, జోర్దార్‌సుజాత, తనికెళ్ల భరణి ధనరాజ్, మైమ్ మధు తదితరులు కీలకపాత్రలో పోషించారు. అయితే ఈ చిత్రాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సిద్దిపేట శాసన సభ్యులు శ్రీ హరీష్ రావు మరికొందరు పార్టీ కార్యకర్తలతో కలిసి చూడడం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, జబర్దస్త్‌తో అందరికీ పరిచయమై ఈరోజు వెండితెరకు చేరిన రాకేష్‌కి, అలాగే ఈచిత్రంలో పని చేసినకళాకారులకు, సినిమా టీంకు నా హృదయపూర్వక అభినందనలు. ఈ చిత్రం చాలా అద్భుతంగా తీశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందుకి ఆ తర్వాతకి ప్రజల జీవితాలు ఎలా ఉన్నాయి అనేది చూపిస్తూ ఓ మంచి ప్రేమ కథతో తెలంగాణ గ్రామీణ వాతావరణానికి జోడించి ఈ చిత్రం తీయడం జరిగింది. సెంటిమెంటులతో మంచి ఎమోషన్ తో ఈ చిత్రాన్ని ఎక్కడ బోర్ కొట్టకుండా చిత్రం తెరకెక్కించారు. ఒక వైపు తెలంగాణ అభివృద్ధి చేసిన తీరును చూపిస్తూ గ్రామీణ వాతావరణం జీవితాలను వారి జీవనశైలి చాలా అద్భుతంగా చూపించారు. మరొకసారి ఈ చిత్రాన్ని అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను. రాకేష్ ముందు ముందు మరెన్నో సందేశాత్మక సినిమాలను తీయాలని కోరుకుంటున్నాను అన్నారు. రాకింగ్ రాకేష్ మాట్లాడుతూ, ఈ సినిమాను మొదటి నుండి ఆదరించిన ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు. ఈ సినిమాకు ఎంత పెద్దఅవార్డు వచ్చిన హరీష్‌రావు రావడం అనేది అంతకంటే ఎంతో పెద్ద అవార్డు. హరీష్‌రావు వచ్చి ఈ సినిమాని చూడటమే ఈ సినిమాకు వచ్చిన ఆస్కార్ అవార్డుగా భావిస్తున్నాను. హరీష్ రావు వచ్చి ఈ సినిమాను చూడటమే ఒక అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. బిఆర్ఎస్‌పార్టీకి సంబంధించిన నాయకులు మాట్లాడుతూ, కెసిఆర్ సినిమా చూడటం జరిగింది. చిత్రబృందం ఏంతోఅందంగా గ్రామీణ వాతావరణం, అలాగే హైదరాబాద్‌లో చిత్రీకరించారు. కెసిఆర్ గారు తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరంలో తెలంగాణను ఎంతగా అభివృద్ధి చేశారో చూపిస్తూ ఈ సినిమా తీశారు.





# పింక్ బాల్ టెస్ట్‌కి రెడీ





## 6 నుండి భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా

### టీమిండియాలో కెప్టెన్ రోహిత్ శర్మ ఎంట్రీ

### పింక్ బాల్ టెస్ట్‌లో గెలిచేందుకు ఆసీస్ బిగ్ స్కెచ్

**న్యూఢిల్లీ:** భారత్-ఆస్ట్రేలియా మధ్య జరిగిన బోర్డర్ గవాస్కర్ 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించింది. పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో భారత జట్టు 295 పరుగుల తేడాతో ఆసీస్‌ను ఓడించి శుభారంభం చేసింది. ఈ విజయంతో భారత జట్టు సిరీస్‌లో 10 ఆధిక్యంలో నిలిచింది. ఇప్పుడు రెండో టెస్టుమ్యాచ్‌కి ఇరు జట్లు సిద్ధమవుతున్నాయి. బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో రెండో టెస్టు మ్యాచ్ డిసెంబర్ 6 నుంచి ప్రారంభం కానుంది. అడిలైడ్‌లోని ఓవల్ మైదానంలో వేదికగా జరగనున్న ఈ పింక్ బాల్ టెస్ట్ మ్యాచ్ డే/నైట్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియాకు రోహిత్ శర్మ నాయకత్వం వహించనున్నాడు. పెర్త్‌లో జరిగిన తొలి టెస్టుకు హిట్‌మ్యాన్ అందుబాటులో లేడు. వ్యక్తిగత కారణాలతో రోహిత్ శర్మ తొలి టెస్టుకు దూరమయ్యాడు. జస్ప్రీత్ బుమ్రా తన గైర్హాజరీలో టీమ్ ఇండియాను విజయవంతంగా నడిపించాడు. ఇప్పుడు రోహిత్ శర్మ జట్టులోకి రావడంతో కెప్టెన్ స్థానంతో ప్లేయింగ్ ఎలెవన్‌లో కనిపించనున్నాడు.

హిట్ మ్యాన్ రాకతో తొలి మ్యాచ్ ఆడిన దేవదత్ పడిక్కల్ ఔట్ తప్పుకోనున్నాడు. ఇక తొలి టెస్టులో టీమిండియా చేతిలో ఘోర పరాభం చవిచూసిన ఆస్ట్రేలియా, రెండో టెస్టులో ఆధిక్యం సంపాదించాలనే దిశగా బిగ్ స్కెచ్‌వేసింది. ఇందుకోసం జట్టులో కీలక మార్పులు చేసింది. భారత్‌పై సెంచరీ చేసిన ఆటగాడికి జట్టులో చోటు కల్పించింది. దీంతో పింక్ బాల్ టెస్ట్‌లో ఎలాగైనా గెలవాలని ఆస్ట్రేలియా భారీ మార్పు చేసింది. ఆసీస్ జట్టులో ఆల్ రౌండర్ బ్యూ వెబ్‌స్టర్‌కు చోటు కల్పించారు. మిచెల్ మార్ష్ గాయం దృష్ట్యా, ఈ టాస్మానియా ఆటగాడు అడిలైడ్ టెస్టు కోసం జట్టులో చేరాడు. అందుకు కారణం బ్యూ వెబ్‌స్టర్ ఇటీవలి ఫామ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఇటీవల ఇండియా ఎతో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకు న్నాడు. బ్యూ వెబ్‌స్టర్ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 12 సెంచరీలతో 5297 పరుగులు చేశాడు. ఈ కాలంలో అతని బ్యాటింగ్ సగటు 37 కంటే ఎక్కు వగా ఉంది. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో బంతితో 148 వికెట్లు తీశాడు. ఇండియా ఏతో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లోనూ వెబ్‌స్టర్ అద్భుత ప్రదర్శన చేశాడు. 2 మ్యాచ్‌ల్లో 4 ఇన్నింగ్స్‌ల్లో ఒక అర్ధ సెంచరీతో 150కి పైగా పరుగులు చేసి 7 వికెట్లు పడగొట్టాడు. న్యూ సౌత్ వేల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా బ్యూ వెబ్‌స్టర్ అద్భుత ప్రదర్శన చేశాడు.

ఈ మ్యాచ్‌లో టాస్మానియా 55 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఈ యంగ్ ప్లేయర్ బంతి, బ్యాట్ రెండింటితోనూ కీలక సహకారం అందించాడు. వెబ్‌స్టర్ రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 110 పరుగులు చేశాడు. అలాగే బంతితో 5 వికెట్లు పడగొట్టాడు. ప్రస్తుతం అతని ప్రదర్శనను పరిగణనలోకి తీసుకుని మార్ష్‌కు ప్రత్యామ్నాయంగా అతడిని జట్టులోకి తీసుకోవాలని ఆస్ట్రేలియా టీమ్ మేనేజ్‌మెంట్ నిర్ణయించింది.



## వన్డే సిరీస్ పాకిస్థాన్ సొంతం

### 2-1 తేడాతో జింబాబ్వేపై విజయం

**న్యూఢిల్లీ:** జింబాబ్వేతో జరిగిన మూడో వన్డేలో పాకిస్థాన్ సిరీస్‌ను కైవసం చేసుకుంది. బులవాయో స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జింబాబ్వేతో జరిగిన మూడో వన్డేలో 99 పరుగుల తేడాతో పాకిస్థాన్ ఘన విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను 2-1 తేడాతో పాకిస్థాన్ సొంతం చేసుకుంది. ఇక 304 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే 40.1 ఓవర్లలో 204 పరుగులకు ఆలౌట్ అయింది. అతిథ్య జింబాబ్వే బ్యాటర్లలో కెప్టెన్ క్రెయిగ్ ఎర్వైన్ 51 పరుగులతో అర్ధ సెంచరీ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే బెన్నెట్37 పరుగులతో ఫర్వాలేదనిపించాడు. మిగిలిన బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. పాకిస్థాన్ బౌలర్లలో సైమ్ అయూబ్ 2 వికెట్లు, అర్బర్ అహ్మద్ 2 వికెట్లు, హ్యారీస్ రౌఫ్ 2 వికెట్లు, జమాల్ 2 వికెట్లు పడగొట్టారు.

ఇక ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 303 పరుగుల భారీ స్కోర్ సాధించింది. పాకిస్థాన్ బ్యాటర్లలో కమ్రాన్ గులాం 103 పరుగులు చేసి తొలి వన్డే సెంచరీ సాధించగా, షఫిక్ 50 పరుగులతో అర్ధ సెంచరీ చేసి మెరిశాడు. అలాగే మహ్మద్ రిజ్వాన్ 37 పరుగులు, సల్మాన్ అఘా 30 పరుగులు చేసి జట్టు స్కోరును పెంచారు. జింబాబ్వే బౌలర్లలో రజా 2 వికెట్లు, నగరవా 2 వికెట్లు దక్కించుకోగా, ముజాబ్‌రనీ, అక్రమ్ చెరో వికెట్ పడగొట్టారు.. ఇక ఇరు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ డిసెంబరు 1వ తేదీ నుండి ప్రారంభం కానుంది.

## హాకీ టోర్నీలో భారత్‌కు మరో విజయం



**న్యూఢిల్లీ:** ఆసియా కప్ జూనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ జట్టు వరుసగా రెండో విజయం నమోదు చేసింది. మస్కట్‌లో జరిగిన గ్రూప్ ఎ మ్యాచ్‌లో భారత జట్టు 3-2 గోల్స్ తేడాతో జపాన్‌ను ఓడించింది. భారత్ తరపున థోక్‌చోమ్ కింగ్సన్ సింగ్ 12వ నిముషంలోను, రోహిత్ 36వ నిముషంలో, అరిజిత్ సింగ్ హుండల్ 39వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. జపాన్ జట్టుకు నియో సాటో 13వ నిముషం, 38వ నిముషాల్లో 2 గోల్స్ అందించారు. ఈ మ్యాచ్‌లో జపాన్ జట్టుకు ఏకంగా 16 పెనాల్టీ కార్నర్‌లు లభించాయి. అయితే జపాన్ రెండింటిని మాత్రమే గోల్స్‌గా మలిచింది. భారత్ జట్టుకు 5 పెనాల్టీ కార్నర్‌లు దక్కగా, ఇందులో రెంటిని సద్వినియోగం చేసుకుంది. ఆడన రెండు మ్యాచ్‌ల్లోనూ నెగ్గిన భారత్ జట్టు 6 పాయింట్లుతో గ్రూప్ ఎలో అగ్రస్థానంలో ఉంది. ఇక శనివారం జరిగే మూడో లీగ్ మ్యాచ్‌లో చైనీస్ తైపీ జట్టుతో భారత్ హాకీ జట్టు తలపడుతుంది.



## లంక 42 పరుగులకు ఆలౌట్

**న్యూఢిల్లీ:** స్వదేశంలో శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో దక్షిణాఫ్రికా పేసర్ మార్కోజాన్సెన్ (7/13) బెంబేలెత్తించడంతో లంకేయులు విలవిల్లాడారు. జాన్సెన్‌తో పాటు గెరాల్డ్ కొయెట్జీ (2/18)ధాటికి తొలిఇన్నింగ్స్‌లో లంక 13.5 ఓవర్లలో 42 పరుగులకే ఆలౌట్‌అయింది. టెస్టులలో ఇది వారికి అత్యల్ప స్కోరు (అంతకుముందు పాక్‌పై 71). జాన్సెన్ 6.5 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసి 13 పరుగులే ఇవ్వగా ఓ మెయిడిన్‌తో పాటు 7వికెట్లుతీసి లంకను కోలుకో లేని దెబ్బ కొట్టాడు. జాన్సెన్ ధాటికి శ్రీలంక బ్యాటర్లలో ఏకంగా ఐదుగురు డకౌట్ అవగా మరో నలుగురు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. కమిందు మెండిస్ (13), లాహిరు కుమార (10) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో సఫారీలకు 149 పరుగుల ఆధిక్యం దక్కగా రెండో ఇన్నింగ్స్‌లో 40 ఓవర్లలో 130/3 పరుగులు చేశారు.

## ఖేలో ఇండియాలో 323 కొత్త స్పోర్ట్స్ ప్రాజెక్ట్‌లు

### కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మండవీయా


**న్యూఢిల్లీ:** ఖేలో ఇండియా నేషనల్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ 2016-17 కింద 323 కొత్త స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని కేంద్ర క్రీడా మంత్రి మన్సుఖ్ మాండవియా రాజ్యసభకు లిఖితపూర్వకంగా తెలిపారు. వీటి విలువ 3,073.97 కోట్ల రూపాయల విలువైన ఈ ప్రాజెక్టులను త్వరలో చేపడుతున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా క్రీడలలో విస్తృత భాగస్వామ్యాన్ని, నైపుణ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. 2017-18 నుంచి 2019-20 వరకు 1,756 కోట్ల రూపాయల ఆర్థిక వ్యయంతో ఈ పథకానికి 328.77 కోట్ల రూపాయల బడ్జెట్ అందించగా, 2020-21 వరకు ఒక సంవత్సరం పాటు మధ్యంతర పొడిగింపు ఇచ్చారు. ఖేలో ఇండియా పథకానికి సంబంధించి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించడం ద్వారా దేశ వ్యాప్తంగా క్రీడల అభివృద్ధికి గణనీయంగా దోహదపడ్డాయి. 323 కొత్త క్రీడా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆమోదంతో 1041 ఖేలో ఇండియా కేంద్రాలు ఉన్నాయి.



ఇందులో భాగంగా పిల్లలకు శిక్షణ అందించడం, మాజీ క్రీడాకారులకు మద్దతు ఇవ్వడం, అట్టడుగు స్థాయిలో క్రీడా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

## తగ్గుతున్న వేతనాలు..పెరుగుతున్న ఆర్థిక ఒత్తిడి

**న్యూఢిల్లీ, నవంబరు 29:** భారత వృద్ధికి వెన్నెముకగా ఉంటున్న మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ద్రవ్యోల్బణం, గృహ ఖర్చులు, రవాణా ఖర్చులు పెరగడం.. వంటి విభిన్న అంశాలు ఇందుకు కారణమని ఎలరా సెక్యూరిటీస్‌ని అందించారు. జులైసెప్టెంబర్ త్రైమాసికంలో ద్రవ్యోల్బణం వల్ల లిస్టెడ్ నాన్ ఫైనాన్షియల్ కంపెనీల్లో పతనాలు 0.5 తగ్గినట్లు ఎలారా గుర్తించబడింది. ఎలరా సెక్యూరిటీ వివరాల ప్రకారం.. గ్రామీణ ప్రాంతాలతోపాటు పట్టణ ప్రజల ఆదాయాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మధ్యతరగతి, పేద ప్రజలు రోజువార్ నిత్యావసర వస్తువుల కొనుగోలుకు ఇబ్బంది పడుతున్నారు. ఆదాయాల్లో మంద గమనం ప్రారంభమైంది. హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా వంటి కంపెనీలకు చెందిన వస్తువుల పట్టణ డిమాండ్ క్షీణిస్తోంది. ఆయా కంపెనీ త్రైమాసిక వృద్ధికి సంబంధించి ముందుగా అంచనావేసిన దానికంటే బలహీనమైన వృద్ధి నమోదు అవు తోంది. దేశంలోని అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకి 202425 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధ భాగంలో గ్రామీణ విక్రయాలు 8 వృద్ధి చెందగా, పట్టణ విక్రయాలు 2 తగ్గాయి. ప్రభుత్వం వస్తువుల డిమాండ్‌ను పెంచేందుకు వడ్డీరేట్ల కోతలు ప్రారంభించాలని యోచిస్తోంది. అయితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్రవ్యోల్బణ నియంత్రణ కు ప్రాధాన్యతనిస్తూ వివిధ మార్గాలను



కొనసాగిస్తోంది. దాంతో వడ్డీరేట్ల కోత నిర్ణయం వాయిదా పడుతోంది. సెప్టెంబర్ త్రైమాసికంలో జీడీపీ వృద్ధిని 7 శాతం నుంచి 6.5 శాతం కట్ చేశారు. అంచనా ల కంటే భిన్నంగా జీడిపి వృద్ధి నమోదవుతుండడం ఆందోళన కలిగించే అంశం. మెట్రో నగరాల్లో ఇంటి ఖర్చులు భారీగా పెరుగుతున్నాయి. ఈ ఏడాదిలో రియల్ ఎస్టేట్ ధరలు ఇప్పటికే 23 పెరిగాయి. ఇంటి అద్దెలు పట్టణ ప్రజల


## అల్టర్నేటివ్ వేదికగా ఎన్ఎస్ఇ, బిఎస్ఇ

**ముంబై, నవంబరు 29:** మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి)తాజాగా ప్రముఖ ఎక్స్ఛేంజీలు ఎన్ఎస్ఇని అండ్ బిఎస్ఇని అల్టార్నేటివ్ ట్రేడింగా వ్యవహరించాలని జారీ చేసిన సర్క్యులర్ ద్వారా ఆదేశించింది. ఈ ఆదేశాలు 1 ఏప్రిల్ 2025 నుండి అమలులోకి రానున్నాయి. ఎక్స్ఛేంజీలతో చేర్చించిన తరువాత బిఎస్ఇకి ఎన్ఎస్ఇ అల్టార్నేటివ్ ట్రేడింగా ఉంటుంది, ఈరెండు ఎక్స్ఛేంజీలు జాయింట్ ఎస్ఒపిని రెడీ చేస్తాయి, అలాగే ఎక్స్ఛేంజ్ అండ్ అలెర్నేటివ్ ట్రేడింగ్ అవెన్యూ ఒకదానికి ఒకటి బాధ్యత వహిస్తాయి అని సెబీ తెలిపింది. ఎస్ఒపి సర్క్యులర్ జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల లోపు సెబీకి అందించాలి అని తెలిపింది. క్యాష్ మార్కెట్, ఈక్విటీ డెరివేటివ్‌లు, కరెన్సీ డెరివేటివ్‌లు, ఇంట్రెస్ట్ రేటు డెరివేటివ్‌లు ఉన్న ఎక్స్ఛేంజీల ఇంటర్‌ఆపరబుల్ విభాగాలకు కూడా రెగ్యులేటర్ ఈ ఆదేశాలు జారీ చేసింది. నోటిఫికేషన్ ప్రోటోకాల్ అంతరాయం ఏర్పడితే ఎక్స్ఛేంజ్ 75 నిమిషాలలోపు ఇతర ఎక్స్ఛేంజ్ అండ్ సెబీకి తెలియజేయల్సి ఉంటుంది. ఇది మార్కెట్ స్థిరత్వాన్ని పెంపొందించడం ఇంకా అంతరాయాలను తగ్గించడంపై సెబి దృష్టిని నొక్కి చెబుతుంది, స్టాక్ మార్కెట్ ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ లాభాలతో ప్రారంభమయ్యాయి. గ్లోబల్ ఈక్విటీలలో మిశ్రమ ధోరణి మధ్య అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఎన్టీపిసి గ్రీన్ ఎనర్జీ లాభాలతో కొనసాగుతుండగా వొడాఫోన్, జొమాటో షేర్లు రెడ్ మార్క్‌లో ఉన్నాయి. బిఎస్ఇ బెంచ్ మార్క్ సెన్సెక్స్ 740 పాయింట్లు ఎగిసి 79,043.74వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 160 పాయింట్లు లాభంతో 24,275 వద్ద కొనసాగుతుంది.



## ట్యాక్స్ కోడ్‌ను సరళీకరించాలి: మస్క్

**వాషింగ్టన్, నవంబరు 29:** అమెరికాలో ట్యాక్స్ విధానాలను మరింతగా చేయాలనేలా యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ట్రంప్ విజయం సాధించాక తన కార్యవర్గంలో మాస్క్ వివకరామస్వామిని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిసియన్సీ (పేజీ) సంయుక్త సారథులుగా నియమించిన విషయం తెలిసింది. రానున్న ట్రంప్ పాలన కాలంలో అమెరికాలోని పన్ను విధానాలను సరళీకృతం చేయడం మాస్క్ యోచిస్తున్నారు. అఫ్లోర్ సిట్ కెన్ అపాస్ మోస్ ఫ్రీకియావో గేమేనే అనే రీ గ్రామీ ప్రపంచంలోని వివిధ దేశాల్లో ప్రధానంగా ఉన్న పన్ను విధానాలను ప్రస్తావిస్తూ ఎక్స్‌లో వెలసిన పోస్టిక్‌కు ఎలాన్‌మస్క్ స్పందించారు. పాశ్చా దేశాల్లో యూకి తర్వాత పన్ను అమలుకు సంబంధించిన విధానా లను గరిష్ఠంగా అమెరికా అనుసరిస్తుందని, దాన్ని మరింత హేతుబద్ధీకరించి సరిగ్గా మార్చాలని యోచిస్తున్నట్లు తెలిపారు. వెస్టర్న్ దేశాల్లో ట్యాక్స్ కోడకు సుబంధించిన విధానాలు యూకేలో 17,000 ప్లస్ పేజీలున్నాయి. తర్వాతి స్థానంలో యూఎస్ 6,800 పేజీలు ఉన్నాయి. ట్యాక్స్ విధానాలపై చెల్లింపుదారులలో రుదంగోళం నెలకొనకుండా చాలా దేశాలు వాటిని సరళీకరిస్తున్నాయి. స్వీడన్ కనిష్ఠంగా కేవలు 100 పేజీల పన్ను విధానాలను అమలు చేస్తోంది.



## ఎన్విరో ఇన్‌ఫ్రా లిస్టింగ్ అదుర్స్

## వాణిజ్యం


**ముంబై, నవంబరు 29:** సీవేజ్ ట్రీట్‌మెంట్ సొల్యూషన్స్ ప్రొవైడర్ ఎన్విరో ఇన్‌ఫ్రా ఇంజినీర్స్ దలాల్ స్ట్రీట్‌లో ఘనంగా ఎంట్రీ ఇచ్చింది. శుక్రవారం ఈ కంపెనీ షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.148 కాగా, ఎన్ఎస్ఇలో 48.65శాతం ప్రీమియంతో రూ.220 వద్ద అరంగేట్రం చేసింది. అటు బిఎస్ఇలో 47.3శాతం లాభంతో రూ.218 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టింది. ఇటీవల ముగిసిన ఈ కంపెనీ ఐపిఒకు భారీ స్పందన లభించిన విషయం విదితమే. నవంబరు 26తో ఈ ఐపిఒ ముగియగా, 89.90 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. మొత్తం 3 కోట్ల షేర్లను అందుబాటులో ఉంచగా, రూ.276 కోట్ల షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 157.05 రెట్లు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 153.80 రెట్లు, రిటైల్ పోర్షన్ 24.48 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యింది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి ఇప్పటికే రూ.195 కోట్లు సమీకరించింది. రూ.650 కోట్ల ఐపిఒలో భాగంగా ధరల శ్రేణిని రూ.140-148గా నిర్ణయించింది. 3.87 కోట్ల ఈక్విటీ షేర్లను ఫ్రెష్ ఇష్యూ ద్వారా జారీ చేయగా, ప్రమోటర్లు 52.68 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించారు. ఫ్రెష్ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను మూలధన అవసరాలకు, రుణాలు తిరిగి చెల్లింపులు, అనుబంధ సంస్థ ఇఇఐఎల్ మధుర ఇన్‌ఫ్రా ఇంజినీర్స్‌లో పెట్టుబడులకు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు సంస్థ వినియోగించనుంది. ఎన్విరో సంస్థ వాటర్, వేస్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ల



నిర్వహణ బాధ్యతలను చూస్తుంది. దేశవ్యాప్తంగా ఈ సేవలు అందిస్తోంది. హోమ్ సెక్యూరిటీస్ సంస్థ బుక్ రన్నింగ్ మేనేజర్‌గా వ్యవహరిస్తోంది.

## 17వేలకుపైగా వాట్సాప్ అకౌంట్లు బ్లాక్!

**ముంబై, నవంబరు 29:** కేంద్రం 17,000 కంటే ఎక్కువ వాట్సాప్ ఖాతాలను బ్లాక్ చేసింది. ఈ ఖాతాలన్ని ఇక్కడివి కావు. ఆగ్నేయాసియాకు చెందిన హ్యాకర్లవిగా గుర్తించింది. పలువురు కేటుగాళ్లు ఇన్వెస్ట్‌మెంట్ ప్రాఫిట్ ఆఫర్లు, గేమ్‌లు, డేటింగ్ యాప్‌లు, ఫేక్ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌ల పేరుతో ఖాతాలు తెరిచి ప్రజలను ఆకర్షిస్తూ మోసగిస్తున్నారని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ కలిసి అలాంటి వాట్సాప్ ఖాతాను బ్లాక్ చేయాలని నిర్ణయించుకున్నాయి. ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌ను నాశనం చేయడమే లక్ష్యం నివేదికల ప్రకారం సైబర్‌డోస్ట్, టెలికమ్యూనికేషన్స్ విభాగం సహకారంతో ఆగ్నేయాసియాలో సైబర్ నేరాలకు పాల్పడే వ్యక్తుల జాబితాను రూపొందించినట్లు తెలిపారు. ఆ తర్వాత వారి వాట్సాప్ ఖాతాలను బ్లాక్ చేశారు. సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌లకు అంతరాయం కలిగించిన వాటిని తొలగించి, భారతదేశ డిజిటల్ భద్రతను బలోపేతం చేయడమే ఈనిర్ణయం లక్ష్యమని అధికారులు అన్నారు. మే 2024లో కంబోడియా, మయన్మార్, ఫిలిప్పీన్స్, లావోస్ వంటి సౌత్‌ఈస్ట్ ఆసియా దేశాల నుంచి సైబర్ నేరాల ఘటనలు వెలుగులోకి వచ్చిన తర్వాత భారత హోం మంత్రిత్వ శాఖ ఓ దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ విచారణలో భారత్‌లో 45శాతం సైబర్ నేరాలు ఆగ్నేయాసియా దేశాలకు చెందిన వ్యక్తులే చేస్తున్నారని తేలింది. దీంతో భారతీయులు భారీగానష్టపోతున్నారు. ఈ క్రమంలోనే హ్యాకర్లు పెట్టుబడిపెట్టడం ద్వారా భారీ లాభాలను సంపాదించవచ్చని ఆకర్షిస్తున్నట్లు గుర్తించారు. ఆన్‌లైన్ గేమ్‌లతో ప్రజలను ఆకర్షిస్తూ డబ్బును లాగేస్తూ మోసం చేస్తున్నారు.



## ఒటిపిల ఆలస్యంపై ట్రాయ్ క్లారిటీ

**న్యూఢిల్లీ, నవంబరు 29:** బ్యాంకింగ్ సేవలు, ఇ-కామర్స్ సంస్థల ఒటిపి సందేశాలు డిసెంబరు 1 నుంచి ఆలస్యమవుతాయంటూ జరుగుతున్న ప్రచారంపై టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ స్పష్టత ఇచ్చింది. మోసాలను అరికట్టేందుకు సంక్షిప్తసందేశం ఎక్కడి నుంచి వస్తుందో గుర్తించడంపై టెలికాం సంస్థలకు ఇచ్చిన కారణంగా మెసేజ్‌ల డెలివరీలో జాప్యం ఉండబోదని పేర్కొంది. ఓటీపీలు కూడా ఎప్పటిలానే సత్వరం అందం అందించింది. ఆలస్యమవుతుందని ప్రచారంలో నిజం లేదని. ఈ మేరకు ట్రాయ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. గత కొన్ని రోజులుగా స్పామ్ కాల్స్, సందేశాలకు చెక్ పెట్టేందుకు ట్రాయ్ చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా బల్క్ ఎస్సెమ్మెస్‌లు ఎక్కడి నుంచి వస్తున్నాయో తెలుసుకు నేందుకు టెలికాం కంపెనీలకు మార్గదర్శకాలు జారీ చేసింది. మోస పూరిత, అవాంఛిత సందేశాలు అరికట్టడమే లక్ష్యంగా ట్రెసబిలిటీని ప్రవేశపెట్టింది. ముందుగా నవంబర్ 1 నుండి దీన్ని అమలు చేయడానికి సిద్ధంగా ఉంది. డిసెంబర్ 1 నుంచి వచ్చిన ప్రతి సందేశం తాలూకా మూలాల్ని టెలికాం కంపెనీలు గుర్తించాల్సి ఉంటుంది. ఈ విధంగానే ఒటిపిలు ఆలస్యం అవుతాయంటూ వార్తలు రావడంతో ట్రాయ్ వివరణ ఇచ్చింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.